భూగర్భ శాస్త్రంలో అజోయిక్ యుగం, పాలియో అజోయిక్ యుగం అను రెండు యుగాలు అతి ప్రాచీన కాలానికి చెందినవి ! అనాడు ప్రపంచమంతా అత్యుష్ట వాతావరణంతో నిండి ఉండుటచే ప్రాణులు జీవించుట అసంభవమని శాస్త్రజ్ఞులన్నారు. వారే మరో మాట కూడా చెప్పారు ఏమిటంటే, ఆనాటి కాలంలో కూడా ఒక్క భారత దేశయం మాత్రం నాతి శీతోష్ణస్థితి కల్గి ప్రాణివాసయోగ్యంగా ఉంది, అని, అందున అత్యంత ప్రాచీన కాలంలో ఉత్తర భారత దేశంలో చాలా భాగం మంచుచే కప్పబడి అత్యంత శీతలంగా ఉండేదని కూడా శాస్త్రజ్ఞులు తెలిపారు.

ఆ ప్రాంతంలో నేటికి మంచుకురుస్తోనే ఉందన్న విషయం ప్రత్యక్ష ప్రమాణమే. ఈ ప్రమాణాన్ని బట్టి, అన్నికోట్ల సంవత్సరాల క్రితం ఆ ప్రాంతం ఎలా ఉండోదో ఊహిస్తే, అట్టి స్థితిలో అక్కడ ప్రాణికోటి పుట్టుట అసంభమనే అనాలి! అయితే కొంతకాలం తర్వాత కొంత ప్రాంతం ప్రాణి వాసయోగ్యంగా ఉండి ఉండవచ్చు.

ఇన్ని కోట్ల సంవత్సరాల తర్వాతనే ఉత్తర భారతంలో ఇలా ఉంది అంటే, ఆనాడు ఎలా ఉండి ఉండేదో! నాడు ప్రాణికోటి పుట్టే అవకాశం ఏ మాత్రం లేదనే సత్యం విజ్ఞులు తప్పక గ్రహిస్తారు. మరి భారత దేశంలో నాటి శీతోష్ణస్థితి కల్గిన ప్రాంతం ఏది? అను ప్రశ్న పుట్టి ఉంటే – దక్షిణ భారతాన గల గోదావరీ ప్రాంతమే ప్రాణికోటికి వాసయోగ్యమని తెలుస్తోంది! అత్యంత అనుకూలమై, ప్రాణి పుట్టుకకు జీవనానికి దోహదం చేసిన పుణ్యస్థలి తెలివాహ ప్రాంతమేనని, వారి సంతతి వృద్ధి పొందినంత, కొంతకాలానికి వాతావరణం అనుకూలించటంతో వీరలే దక్షిణ భారతాన పలు ప్రాంతాలలో స్థిరపడి

ఉంటారు. వీరిలో కొందరు ఉత్తర భారతం వెడలి అచటి సింధూనది ప్రాంతంలో వసించి, అర్యులుగా గుర్తింపు పొందివారు వసించిన ప్రాంతాన్ని ఆర్యావర్తంగా చెప్పికొని ఉంటారు!

ఇక్కడో విషయం గమనించాలి, ఉత్తర ధృవ ప్రాంతం కూడ, భారతదేశం కంటే తర్వాతనే ప్రాణి జీవన వాతావరణం కల్గి ఉండేదని, మిడిల్‌కాట్ అను శాస్త్రజ్ఞుడు Manual of the Geology of India తన అను గ్రంథంలోని పీఠికలో గల 32వ పేజిలో స్పష్టంగా వ్రాశాడు.

బ్లాఫోర్డు, అను శాస్త్రజ్ఞుడు కూడా ఇలాగే వ్రాశాడు! అజోయిక్ యుగంలో నివసించిన జంతువుల చిహ్నాలు భారతదేశంలోనే లభించాయి. ఇంతటి ప్రాచీన తమములైన జంతు శిధిల భాగాలు ప్రపంచంలోని ఏ ప్రాంతంలో కూడ దొరకలేదు. అందుకే, భారత దేశమే మొట్ట మొదటి ప్రాణి నివాస దేశమని డా॥ ఒల్డామ్ అనే శాస్త్రవేత్త నిర్ణయించారు.

జల ప్రళయానికి అన్యవధాన పూర్వకాలంలో ఉత్తర ధృవ ప్రాంతాన ప్రాణి కోటి నివశించి, యుండవచ్చుచని కొందరన్నారు. ఇది నిజం కావచ్చు! ఎందుకంటే... అంతకు పూర్వమే గడచిన అజోయిక్, పాలియో అజోయిక్ యుగాల్లోనే భారతదేశంలో ప్రాణులు నివసించినట్లు శాస్త్రవేత్తలు నిస్సంశయంగా చెప్పారు. కనుక, ఇచటి ప్రాంతమే తొలి ప్రాణుల జన్మస్థలి అని కూడ నిర్ణయించవచ్చు!

ప్రాచీన కాలంలో ప్రికాం బ్రియాన్‌యుగంలో నేటి భారతదేశంలో గల ప్రదేశం భూభాగంలోనే ఉందా ? లేదా సముద్రంగా ఉందా ? అని కొందరు శాస్త్రజ్ఞులు శంకిస్తే – మిడిల్‌కాట్ వంటి పండితులు భూ భాగంలోనే భారతదేశం ఉందని నొక్కి వక్కాణించారు.

ప్రొఫెసర్ రైస్ – భారతదేశమే ప్రాచీన తమమైన ప్రాణి నివాసయోగ్య ప్రదేశంగా ఉండేందుకు సంపూర్ణావకాశం కలదని నిర్ధారించాడు. భూగర్భ శాస్త్రవేత్త దావా తన Manual of Geology అనే గ్రంథంలోని 53వ పేజిలో – భారతదేశానికే అది నుండి ప్రాణి నివాస యోగ్య పరిస్థిని కలదని నిరూపించాడు.

వీరి సిద్ధాంతాలన్నింటిని పరిశీలిస్తే తొలుత ప్రాణులు పుట్టిన ప్రాంతం భారత దేశమనే చెప్పాలి. ప్రాణుల్లో విశిష్ట ప్రాణి మానవుడు కనుక ఆది మానవుడు కూడ భారతదేశంలోనే పుట్టాడనేది నిజం!

తొలి పలుకుగా వినబడిన ఋగ్వేదంలోని ద్వితీయ మండలంలోగల 41వ సూక్తంలోని 21ఋక్కులను పరిశీలిస్తే, సరస్వతి నదీ తీరముననే ప్రాణి సృష్టి ప్రారంభమాయెనని, వినబడుతోంది! అయితే ఈ సనాతన సరస్వతీ నది ఏది ? అన్నది పరిశీలించాలి.

మహాభారతాన్ని, పురాణేతి హాసాలను పరిశీలిస్తే భారతదేశంలోనే సృష్టి ప్రారంభమైనట్లు స్పష్టమౌతోంది!

పై సిద్ధాంతాలన్నింటినీ సూక్ష్మ పరిశీలన చేస్తే, సృష్టి ప్రారంభమైనది భారతదేశంలోనే, అదీ సరస్వతీ నదీ తీరంలోనే అని విశదమైనట్లు స్పష్టమౌతున్న ఆ

సరస్వతీ నది తీరం ఏది అనే విషయం తెలియవలసి ఉంది. అది నిర్ధారిస్తే, ఆది మానవుని జస్మస్థలి తెలిసినట్లే!

వేదం సనాతనమైనది ! అంటే ఎల్లప్పుడు ఉండేది! సదాతనం సనాతనం కదా! కనుక వేద మందు తెలుపబడిన సరస్వతీ నది నాటి నుండి నేటి వరకే కాదు, ఎల్లప్పుడు ఉండేది కావాలి ! మరి ఈ సరస్వతీ నది ఏది ? అన్నదే పెద్ద ప్రశ్న? "సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి – అంటూ స్మరించే సంస్కృతి మనదే !

ఋగ్వేదంలో దక్షిణ సముద్ర ప్రసక్తి ఉందని, కొన్ని మంత్రాలను శ్రీ అవినాశచంద్ర దాసుగారు చూపి, సప్త సింధు నదీ తీరంలో అర్యులు ఋగ్వేదాలను గానం చేస్తున్నప్పుడు వారికి దక్షిణంగా సముద్రం ఉండేదని తేల్చి చెప్పారు. అది పంజాబ్ ప్రాంతమని కూడ వారన్నారు. అంతేకాదు పంజాబ్‌లోని లవణ శ్రేణిలో (Salt Range) అజోయిక్ యుగం నాటి జంతు శిధిలాలు లభించాయి. ఆ యుగానికి పూర్వమే ప్రాణి పుట్టిందన్నారు. శాస్త్రజ్ఞులు.! పైగా నేటికి పంజాబ్ ప్రాంతానికి దక్షిణంగా సముద్రం లేదు కదా ! అవి కూడా పరిశీలించి ఆది మానవుడు పుట్టిన ప్రాంతం నిర్ణయించాలి. అదే ఈ నా శ్రుతి సాహిత్య పరిశోధన.

పాశ్చాత్యులు భూగర్భ శాస్త్రాన్ననుసరించి, వేల వేల ఏండ్ల క్రితం పంజాబుకు దక్షిణంగా రాజపుతానా ఏడారి ప్రాంతం సముద్ర గర్భంగా ఉండి ఉండవలెనని తేల్చారు. ప్రాచీన కాలంలో సట్లజ్ (శతధ్ర) యమునా నదుల మధ్య ఉండే శివాలిక్ పర్వత శ్రేణుల నుంచి సరస్వతీ నదీమ తల్లి ప్రవహించేదని, ఇది వేదకాలం నాటిదని పెద్దలన్నారు! కానీ చాలామంది నేటి వరకూ నమ్మలేదు. కొందరు నమ్మారు. ఈనాడు శాటిలైట్ చిత్రాల రూపంలో నాడు సరస్వతీ నది ఉండేదని చూపించటం విశేషం. సరస్వతీ నది ఇండస్ నదికి సమాంతరంగా వేద కాలంలో ప్రవహించేదని, ఆ నది చుట్టూ వేద కాలమునాటి నాగరికత వెల్లివిరిసిందని తెలుస్తోంది. ఆర్యులీవేద నాగరికతను విశృతి పరచిన ప్రాంతం ఈ సింధూనదీ తీరంలోనే అని అన్నారు. ఇది కొంత సత్యమే కావచ్చు. అందుకే సింధునాగరికత అన్నారు. ఇది బి.సి.3300–1800 ప్రాంతానికి చెందిందంటారు. కానీ నిజానికి వేద నాగరికత అంతకు పూర్వకాలంలోనే ఉంది. అదీ కొన్ని వేల వేల ఏండ్ల క్రితం ! ఈ విషయం కూడ పరిశీలించాలి. ముఖ్యమైన విషయమేమంటే – నిజానికి వేదాలకు కాలం లేదు! సనాతనములు.

సృష్టికి పూర్వం, సృష్టి తర్వాత, సృష్టిలోనూ – ప్రళయంలోనూ ఎల్లవెళలా ఉండేవి వేదాలు! భగవంతుని నిఃశ్వాస రూపాలే వేదాలు. ఆయన నిత్యుడు, శాశ్వతుడు, వేదాలు, సరస్వతి నది కూడా అంతే కదా ! ఈ సత్యాన్ని బ్రహ్మజ్ఞులందరూ అంగీకరిస్తారు, అపౌరుషేయాలను వినియే బ్రహ్మ సృష్టి చేస్తూంటాడని శ్రుతి చెప్తోంది. "ధాతాయధా పూర్వమకల్పయత్" అని శ్రుతి ప్రతిపాదిస్తోంది.

వేదాలనేవి ఆర్యులతోనూ, హిందూత్వంతోనూ పెనవేసికొన్నాయి !

అరకలు కట్టి, పొలాలు దున్ని, అన్నాన్ని (అంధస్సు/ అంధ) సంపాదించే వారే

అరకారులు, వీరినే ఆర్యులుగా వేదం పేర్కొని ఉండవచ్చు/ వీరే ఆంధ్రులు, తెలుగువారు.

విజానీ హ్యార్యాన్	ఋగ్వేదం	1-51-8
జ్యోతిశ్చక్రధురార్యాయ	ఋగ్వేదం	1-117-21

వీరే అగ్న్యారాధకులైన ద్రావిడులని శ్రుతి వలననే తెలుస్తోంది. వీరలే అంధస్సును పండించేవారని,ఈప్రాంతానికి ఆంధ్ర ప్రాంతమని-శ్రుతులను బట్టి గుర్తించాల్సి ఉంది.

"తేనదేవా అజయన్త.. సాధ్యాఋషయశ్చయే.. తస్మాత్ యజ్ఞాత్ సర్వహుతః ..ఋచస్సామాని జజ్ఞిరే".. అంటూ వినబడిన యజుర్వేద మంత్రాన్ని పరిశీలిస్తే, అగ్నికై అరణి మధనం చేసి, స్థాలీపాకం చే హోమాలు చేసింది. అంధకులేనన్నది శ్రుతి రహస్యం. అంధకులు వసించిన ప్రాంతమే ఆంధ్రప్రాంతం.. "ఆంధ్రకాః కృష్ణా గోదావర్యోర్యధ్యే విద్యమావో దేశః" కృష్ణా గోదావరి నదులు ప్రవహించే ప్రాంతమంతా ఆంధ్ర దేశమనే తెలుస్తోంది. బౌద్ధుల పాళీ వాఙ్మయంలో అంధకులని ఉంది. అంధకరట్ట శబ్ధాన్ని కూడ బౌద్ధులు ప్రయోగించారు. వీరే ఆంధ్రులు మంచి పైర్లు పండించే భూములున్న వారనే అర్థంలో అంధకులని పిలిచి ఉంటారు. అంధ అనే ప్రాచీన తెలుగు పదాన్ని అంధస్‌గా సంస్కృతీకరించి ఉండవచ్చు. అంధస్సు= అన్నం - అని సూర్య రా.ని.1-43 పుట అమృతాంధనులు - ప్రయోగం. అంధ - అనే మూల తెలుగు పదానికి "కు" అనే (=నేల) మూల తెలుగు పదం జేరిస్తే అంధకులు=వరి పైరు పండించే నేల గలవారు = వీరే ఆర్ ఆర్ = వ్యవసాయం చేయుటకై కర్ = దున్నే గట్టి కర్రనుపయోగించిరి కనుక అరకాడులుగా పిలువ బడ్డారు. వీరే అర్యకులుగా పిలువబడ్డారు. దున్నుటకై సిద్ధం చేసిన నాగలిని "అరక" అనేవారు! మేర్ = నాగలికర్ర, మంచి నాగలి కర్రనుపయోగించి దున్ని వంటలు వండించే వారు కనుక, వీరినే సుమేరులని కూడ పిలచేవారు. మేర్ నే నేడు "మేడి" అంటున్నాం! బాగా భూమిని మేడించు ఆంధ్రులే. సుమేరులుగా ప్రసిద్ధి చెందారు. వీరు తెలుగు వారే! సుమేరు నాగరికతను పరిశీలిస్తే ఆంధ్రుల నాగరికతయేనని సృష్టమౌతుంది! ఈ పదాలన్నీ తెలుగు పదాలే! మేర అంటే ప్రదేశం, చోటు అని కూడ ఉంది. మర్యాద తెలిసినవారు అని కూడ చెప్పవచ్చు. మొత్తానికి ఆంధ్రులే మొట్టమొదటి అన్నం వుత్పత్తి చేసినట్లు తెలుస్తోంది. అందుకే, విశ్వామిత్ర మహర్షి తన సంతానాన్ని అన్నాన్ని ఉత్పత్తి చేసేవారు కండని దీవించాడని ఐతరేయ బ్రాహ్మణం వల్ల తెలుస్తోంది. ఇది ఋగ్వేదంలోనిది. ఈ కథాంశం విషయంలో వాద ప్రతివాదాలున్నా సానుకూలంగానే స్పందించాలి! సప్తసింధు గోదావరియే సరస్వతి నది. అదే వృద్ధ గౌతమి. దీని ప్రాంతమే ఆదిమానవుడి జన్మస్థలి.

హవిస్సు = అన్నమే ! దీన్నే "అంధ" అని మూల తెలుగులో అంటారు. హవిర్దాతలగు ఆంధ్రులు కండని - విశ్వామిత్రుని దీవెన! మాధవీ విశ్వామిత్రులకు నూర్గురు సంతానం. వీరిలో కొందరు వైశ్వామిత్రులు దర్శులు కూడా అయ్యారని, ఋగ్వేద కాలంనాటి విషయాన్ని ఆ బ్రాహ్మణమే చెప్తోంది. నిజానికి ఇది విశ్వామిత్రుని శాపం కాదు. అన్నాన్ని వృద్ధి పొందింపుడని ఆ మహర్షి పలికిన దీవెనలుగా గ్రహించాలి. యజ్ఞాయాగాది క్రతువులు చేసేలా కొంతమంది పుత్రుల్ని తీర్చిదిద్దిన మహర్షి విశ్వామిత్రుడు! సృష్టికే ప్రతిసృష్టి చేసిన

ఋషివాక్కు అమోఘం! "ఏతే ఆంధ్రాః" ఇత్యుదన్వా బహవో భవన్తి, వైశ్వామిత్రాదస్యూనాం భూ యిష్ఠాః ... అని ఐతరేయ బ్రాహ్మణంలోని శునశ్శేవ వృత్తాంతం। ఋగ్వేద కాలానికే అంధ్రులున్నారన్నమాట। వీరు అన్నాన్ని ఉత్పత్తి చేశారు. సృష్టిలో మొట్టమొదటి అన్నాన్ని వృద్ధి చేసిన వీరే, హవిర్దాతలై అగ్నిని ఆరాధించిన ఆదిమానవులు. అన్నం ఉత్పత్తి చేసే ఈ స్థలంలోనే అన్నం కారణంగా ఆది మానవులు పుట్టిన ప్రాంతం కనుక ఇది ఆంధ్రగా పిలువడిందన్నమాట. "అన్నాని భూతాని జాయన్తే" అన్న శ్రుతి రహస్యంకూడ వీరికి తెలుసన్నమాట। అగ్ని ఆరాధ్యుడనే విషయాన్ని తొలుత తెలుసికొన్నవారు ఆంధ్రులే। అందుకే వీరు అగ్నిని ఆరాధించారు. అన్నం ఉత్పత్తి చేసి హోమాదులు చేశారు. అలనాటి సంస్కృతి నేటికీ ఆంధ్రలో కొనసాగుతూనే ఉండుట అందరికి తెలిసిందే! పైగా అగ్నిని ఆరాధించే సంస్కృతి, ప్రపంచ వ్యాప్తంగా నేడుంది. అంటే, దానికి కారణం కూడ మన తెలుగు వారే। సుస్వరంగా వేదం నేటికి సప్తసింధు గోదావరీ పరీవాహ ప్రాంతంలో ఉంది. ఋత్విజులున్నారు. ఋగ్వేద కాలం నాటికే అగ్నిని ఆరాధించే ఆంధ్రులను ద్రావిణులుగా వేదం పేర్కొన్నది. ద్రవిణమంటే అగ్ని (హవిస్సు) హవిస్సు ఇచ్చేవాడు అగ్ని। అందుకే హవిర్దాత ద్రావిణుడు। భాషా శాస్త్రరీత్యా ద్రావిడుడంటారు. "ద్రవిడ" శబ్దమే ద్రవిణ శబ్దంగా పేర్కొనటం విశేషం। ఈ తెలుగు వారే పంచ ద్రావిడులుగా, విభిన్న ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వీరే అర్యులుగా పిలవబడి, మన జాతిని సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేశారు.

ఈ విషయాలన్నీ పరిశీలిస్తే వేదాలు వినబడే కాలానికే మానవులున్నారని, వీరు ఆంధ్రులని సృష్టమౌతోంది. వీరిలో కొందరు అగ్ని కార్యాలు చేస్తూ చక్కని పంటలు పండిస్తూ, వ్యవసాయమే వృత్తిగా జీవిస్తూ, వినబడిన వేద మంత్రాలను వేద ధర్మాలను తెలియని వారికి బోధిస్తూ, వేద విహిత ధర్మాలనాచరింపజేయిస్తూ వేదాలను గౌరవించిఆర్యులుగా పిలువబడి ఆస్తికులయ్యారు.

మరి కొందరు పంటలు పండించక, తిని కూర్చుంటూ, వేద ధర్మాల నాచరింపక, అగ్ని కార్యాలు చేయక, వేదాలను నిందిస్తూ అనార్యులుగా పిలువబడే నాస్తికులయ్యారు.

సప్తసింధు గోదావరి ప్రాంతంలో పుట్టిన ఈ మానవ జాతి, ఆర్యులుగా, అనార్యులుగా రెండు తెగలై తమ తమ సంతతిని వృద్ధి పొందిస్తూనే కలహాలతో కాలుదువ్వడం ప్రారంభించారు. దాంతో కొందరార్యులు ఉత్తర భారతంలోని సింధునదీ తీరం చేరి సంస్కృతిని పునరుద్ధరించారు. కొందరు గోదావరీ పరివాహ ప్రాంతాంలోనే అనార్యులను పారద్రోలి యజ్ఞయాగాది క్రతువులు సాగించారు. ఇలా ద్రావిడులైన ఆంధ్రులే అర్ష సంస్కృతిని విశ్వవ్యాప్తం చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నేటి ప్రజలందరికీ మూలపురుషులు ఆంధ్రులే। వీరే ఆర్యులు "ఆర్యః ఈశ్వర పుత్రః" నిరుక్తం 6-26 దుష్కార్యాలను దూషిస్తూ వాటిని తిరస్కరిస్తూ వేద విహితములైన మంచి పనులను ఆచరించి, శ్రుతి ధర్మాలను ఆచరింపజేసిన వారవటం చేతనే, ఆనాటి ఆర్యులు తామే హిందువులమని సగర్వంగా చాటిచెప్పినట్లు పురాతనమైన మేరు తంత్ర గ్రంథంలో సృష్టంగా ఉంది. "హీనంచ దూషయత్యేవం హిందూరిత్యుచ్యతే బుధైః" అను మేరు తంత్ర గ్రంథస్థ విషయాన్ని బట్టి, భారతదేశ

మందుగల ఆర్య సంతతే హిందువులని, వీరు వ్యాప్తి చేసిన సంస్కృతియే హైందవ సంస్కృతియని గుర్తించాలి। హిందువులనే ఖ్యాతికి గల కారణం. ఇదే అయి వుండాలి। కాని చరిత్రకారులు, ఈ విషయాన్ని గుర్తించక మరోలా చిత్రీకరించారు.

నిజానిజాలు గుర్తించే విజ్ఞులీ రహస్యాన్ని గమనించి, ఆర్షసంస్కృతియే మన హైందవ సంస్కృతిగా గుర్తించి ఈ సంస్కృతిని రక్షించి మానవాభ్యుదయాన్ని కోరాలి। అపుడే సామాజిక న్యాయం చేకూరుతుంది। శాంతి, సౌఖ్యాలు లభిస్తాయి.

ఇంతవరకూ చర్చించిన విషయాన్ని సింహావలోకనం చేస్తే ఆంధ్రులే ఆది మానవులనిపిస్తోంది. అన్నం వలననే ప్రాణులు పుడతాయని వేదనాదం। తొలుత అన్నాన్ని ఉత్పత్తి చేయబడిన ప్రాంతంగా దీన్ని ఆంధ్ర అన్నట్లు శబ్దార్థం వల్ల, ఋగ్వేదాంతర్గత ఐతరేయ బ్రాహ్మణం వల్ల స్పష్టమౌతోంది. ఋగ్వేద కాలానికే ద్రవిడారాధకులైన ఆంధ్రులున్నట్లు కూడ ఋగ్వేదం వలననే తెలుస్తోంది.

"అగ్నిం ద్రావిణోదసమాహేతి, ఋత్విజోఽ త్ర ద్రవిణో దస ఉచ్యన్తే" అను యాస్క నిరుక్తాన్ని బట్టి "అగ్నింధారయన్ ద్రవిణోదాం..." అను ఋగ్వేద ఆశీర్వచన మంత్రాన్ని బట్టి ", ద్రవిణో దారాసతే దీర్ఘమాయుః - అను శ్రుతిని బట్టి, పంచ ద్రావిణులకు మూలపురుషులు ఆంధ్ర ద్రావిడులే కనుక, ఆది మానవుడు ఆంధ్రుడనే చెప్పాలి. పైగా తొలుదొల్త యజ్ఞ భూములు కూడా సప్తసింధు గోదావరీ పరివాహప్రాంతాలే! ఇచటనే కృష్ణ మృగ సంచారమున్నట్లుగాను, ఆ ప్రాంతమే యజ్ఞార్హమైనట్లుగాను మనుస్మృతి2-23 తెలియజేస్తోంది.

సరస్వతీ నదీ తీరంలోనే యజ్ఞాది కర్మలాచరించే వారని శ్రుతి "ఋషయో వై సరస్వత్యాం సత్ర మాసత" ఐ.బ్రా 2-19 సరస్వతీ నదీ తీరంలోనే ప్రాణి సృష్టి ప్రారంభమైందని ఋగ్వేదం చెపుతోంది. యస్సప్తసింధుగ్ం రధదాత్ పృధివ్యామ్ ఇత్యాది శ్రుతులను పరిశీలిస్తే సప్తసింధు నివాసస్థానం భారతదేశమని ఆ సప్తసింధు సరస్వతి నది అని ఆ తీరమందే తొలిపలుకులైన వేదాలు వినబడినవని, అచటనే ఆదిమానవుడు అవతరించినట్టు శ్రుతులే ప్రమాణాలు. అయితే, ఈ సరస్వతీ నది ఏది ? అంటే గోదావరీ నదియే నని పరిశీలన వలన తెలుస్తోంది. ప్రాచీనంలో గౌతమ మహర్షివలన ఈ సరస్వతీ నది అవిర్భవించి, గౌతమిగా వృద్ధ గంగగా పేరుగాంచి, గోముఖాన ప్రవహించి గోదావరి యైంది. ఈ విషయాన్ని పరిశీలించే ముందుగా ఐదు నదులు సరస్వతీ నదిలో కలిపిన దేశమొకటి పంచనదమైనట్లు అచట ప్రాణులు వసించినట్లు, ఆదియే ప్రాణికి జన్మనిచ్చిన దేశమని - ఆ సరస్వతీ నది పర్వతముల నుండి సముద్రం వరకు ప్రవహిస్తోందని శ్రుతియే దానికి ప్రమాణమని కొందరు వివరించారు. ఈ విషయాన్ని కూడా పరిశీలించాల్సిందే।

"సరస్వతీతు పంచధా, సోదేశోఽ భవత్ సరిత్" అని వాజసనేయ సంహిత వివరించింది। ఐదు నదులుగల ప్రాంతం పంజాబ్।

"ఏకాచేతత్ సరస్వతీ నదీనాం శుచిర్యాతీ గిరిభ్య ఆసముద్రాత్" ఋగ్వేదం 7-95-2 ఈ శ్రుతి విషయాన్ని ఇందలి "ప్రక్షోదసా... ఏషా సరస్వతీ ధరుణ మాయసీ పూః .... 7-95-1 ... విశ్వా ఆపో మహినా సింధు రన్యాః" రాయశ్చేతన్తీ భువనస్య

భూరేః ధృతం పయో దుదృహే నాహు పాయ... 7-95-2 ఇచ్చటి మంత్రాలను కూడా పరిశీలించాలి. సరస్వతి అంటే సర్వదా సర్వత్రా ప్రసరణ శీలేత్యర్థః।। నిరంతర సరళశీలా నది సరస్వతి అనే విషయాన్ని పరిశీలకులు గుర్తిస్తే నిరంతరం ప్రవహించే సరస్వతి నది సప్తసింధు గోదావరియే. ఇదే సత్యం. ఋగ్వేదంలో దక్షిణ సముద్ర ప్రసక్తి ఉందని, కొన్ని మంత్రాలను శ్రీ అవినాశచంద్ర దాసుగారు చూపి, సప్త సిందువుల్లో ఆర్యులు, ఋగ్వేదములను గానం చేస్తున్నప్పుడు వారికి దక్షిణంగా సముద్రం ఉండేదని తేల్చారు. అది పంజాబ్ ప్రాంతమే అన్నారు. కానీ ప్రస్తుతం ఆ ప్రాంతానికి దక్షిణంగా సముద్రం లేనే లేదు, అని వారే అన్నారు.ఇది స్వవచోవ్యాఘాతమే! శాట్‌లైట్‌లో నది నాడు ఉండేదని నేడు చూపింది. కానీ శ్రుతి సనాతనము సరస్వతీ నది కూడ సనాతనమే కదా!

పాశ్చాత్యుల భూగర్భ శాస్త్రాన్ననుసరించి, కూడా పరిశీలించాలి। నదీ చరిత్ర అనేది దేశ చరిత్ర కాలగతిలో ముడిపడి వుంది. నదీ తీరాల్లోనే నాగరికత వర్ధిల్లింది. మానవుని జన్మస్థలి మాత్రం సరస్వతీ నదీ తీరమే। అయితే ఈ సరస్వతీ నది ఏది ? ఇది పరిశోధించాల్సి ఉంది. సరస్వతీ నదీ తీరంలోనే ప్రాణి సృష్టి ప్రారంభమవటం, ఆది మానవుడు పుట్టడం, పెరగటం, సంతతిని వృద్ధిపరచుకోవటం, కొంత పరిజ్ఞానాన్ని సముపార్జించుకోవటం, సరసవతి సప్తసింధు గోదావరి ప్రాంతంలో వినబడిన వేదాలను మననం చేసికోవటం అర్థాలను గ్రహించటం అగ్ని కార్యాలు చేయించటం, అగ్ని కార్యాలు చేయటం, సంస్కృతిని వృద్ధిపరచటం, వలస వెళ్ళటం, అర్ష సంప్రదాయాలను విశ్వవ్యాప్తం గావించటం జరిగిందని శ్రుతి సాహిత్య చారిత్రాత్మిక వైజ్ఞానిక ఆధారాలను బట్టి సృష్టమౌతోంది! సరస్వతీ తీర నాగరికత కాలం నాటి వ్రాతలను పరిశీలిస్తే ఆనాటి వ్రాతలు ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనవిగా ప్రొఫెసర్ మీడో (Meadow) 1999లో కనుగొన్నారు.

సరస్వతీ నది అదృశ్యం కావటంతో బాటే ఆనాటి నాగరికత కూడా మాయమైందన్నారు. కొందరు మేధావులు। ఇపుడా ప్రాంతమంతా ఎడారియే।

సి.ఎఫ్.ఓల్డ్. హేమ్ (C.F.OLD.HAM) – 1983లోనే సరస్వతీ నది గురించి పరిశోధనకు శ్రీకారం చుట్టి ప్రాచీనంలో సర్వసతీ నది ఉండేదన్న నమ్మకాన్ని బలపరిచాడు. నేడది ఎండిపోవటానికి గల కారణాలు ఎన్నెనో ఉన్నాయని నేటి పరిశోధకులు చెప్తున్నారు. రాజస్తాన్‌లో వచ్చే పెనుగాలులు వల్ల దుమ్ము ధూళి వల్ల ఆ నది అంతరించిందంటారు. భూకంపాల వల్ల మట్టిలో కప్పబడిందంటారు. అచటికి ఆర్యులు రానప్పుడు కూడ అచట భూకంపాలు ఉండి ఉండాలి కదా ! ఇవ్వన్నీ ఆలోచిస్తుంటే, ఆ ప్రాంతంలో ఆర్యులు నివసించే వారని సుప్పష్టమౌతోంది. కాని ఇట నివసించటానికి ఆర్యులెక్కడ నుండో వచ్చి ఉండాలి ! అలా అయితే మరి వీరు పుట్టిన ప్రాంతం ఏది ? అనేది ప్రశ్న ?

ఈ ప్రాంతానికి వారెందుకు వచ్చారు ? అని కూడా యోచించాల్సి ఉంది. వేదాలే ప్రమాణాలు. అవి శ్రుతులు ! పైగా వేద కాల నిర్ణయం అసాధ్యమైన విషయం కదా ! విషువత్సంపాతం వేదకాలంలో మృగశీర్షా నక్షత్రంలో జరుగుచుండెనని చెప్తూ, వారు ఋక్కులను ఉదహరించారు. వేదాల్లోగల జ్యోతిషాంశాల ననుసరించియే 6,500 సం।। క్రితం ఋగ్వేద రచన జరిగిందన్నారు. తిలక్ గారు శ్రుతులు అపౌరుషేయాలు.

ఇప్పుడు విషువత్సంపాతం పూర్వాభాద్ర నక్షత్రంలో జరుగుతోందనుకుంటే, సంపాతం ఒక నక్షత్రం నుండి మరో నక్షత్రానికి జరుగుటకు సుమారు వేయి సంవత్సరాల

కాలం పడుతుంది కనుక ఋగ్వేద కాలం నుండి ఇప్పటి ఆరున్నర నక్షత్రాలు జరిగాయి కనుకనే 6,500 సంవత్సరాల క్రితం ఋగ్వేద రచన జరిగిందని తేల్చారు.ఇది అసత్యం.

ఈ సంపాతం 27 నక్షత్రాలను చుట్టి వచ్చి యుండడానికి వీలుంది ! ఒక్కసారి చుట్టి వస్తేనే ఋగ్వేద రచన అనంతరం 26 వేల 500 సం॥ గతించి ఉండవచ్చునని వారి గ్రంథాన్ని బట్టియే గుర్తించటానికి వీలుంది. పైగా మనం లెక్కపెట్టలేనన్నిసార్లు సంపాతం జరిగితే కొన్ని కోట్ల సంవత్సరాల వెనక్కి ఋగ్వేద కాలం వెళ్తుంది. (26000+6500) కనుక ఋగ్వేద కాలం మనం ఊహించ లేము వేదాలకి కాలమేమిటి ? నిజానికి కాలం కూడా ఒక్కటేనంటారు తార్కికులు ! అది ఆదిమధ్యాంత రహితమైందని సరిపెట్టుకోవాలి. 'అతీతాది వ్యవహార హేతుః కాలః, స చైకో విభుర్నిత్యశ్చ' – తర్కశాస్త్రం. అయితే ఆంధ్రయందలి గోదావరీ తీరంలో పుట్టిన ఆది మానవులైన ఆర్యులే, కొందరు ఈ నదీ తీరం చేరి తమ సంస్కృతిని వృద్ధి పరచుకొన్నారనుట నిజం ! ఇట నుండి వీరిలో కొందరు ఆయా దేశాలకు వలస వెళ్లి, మన ఆర్య సంస్కృతిని విస్తృత పరచారన్నదీ నిజమే ! ఇదంతా నిస్పక్ష పాత పరిశోధన వల్ల సుస్పష్టమౌతుంది.

ఆర్యులు పై దేశాల నుండి భారత దేవానికి వచ్చారనే వాదాలు కూడా చాలా ఉన్నాయి ! సత్య శోధన చేస్తే ఆ వాదాలన్నీ నిరాధారాలే !

ఆర్యుల ఆదివాసం ఏది ? అని చాలామంది పరిశోధించారు ! ఆర్యులు – ఆదిలో మధ్యాసియాలోనో, యూరప్‌లోనో, ఉత్తర ధ్రువ ప్రాంతంలోనో, లేదా మరెక్కడ నుండో భారత దేశానికి వచిచ సప్త సింధు ప్రాంతాన్ని ఆక్రమించారని, తర్వాత దక్షిణ భారతాన్ని కూడా క్రమంగా ఆక్రమించినట్లు కొందరు చరిత్ర పరిశోధకులు అభిప్రాయ పడ్డారు. ఇవే చాలామంది వ్రాస్తూ వచ్చారు. అవే పాఠ్యాంశాలుగా చదువుతూనే వస్తున్నారు.

ఇటీవల ఆధునిక పరిశోధకులు కొందరు, ఆర్యులు – పై దేశాల నుండి వచ్చియుండరని తలంచి, ఆ ధృక్పథంతో పరిశోధనలు ప్రారంభించారు. భారత దేశమే ఆర్యుల ఆది నివాసమని, వారు ఇక్కడ ఉండే ఇతర దేశాలకు వెళ్ళినారని నిరూపించారు. ఈ విషయం పాశ్చాత్య విద్వాంసులలో కొందరికి దుర్భరంగా తోచిందేమో ! ఆర్యులు భారతీయులు కారనీ, ఇతర దేశాల నుండే వచ్చారని నిరూపించడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆర్క్‌టిక్ హోం – అనుగ్రంథంలో – ఆర్యుల నివాసం గూర్చిన సిద్ధాంతాలన్నీ ఊహా మాత్రములే – అని తిలక్ గారన్నారు. ఆర్యుల నివాసం భారతదేశమేనని, కలకత్తా యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ అవినాశ చంద్రదాస్ – "ఋగ్వేదిక్ ఇండియా" అనే గ్రంథంలో వ్రాసి 1921లో ప్రచురించారు. మహారాష్ట్ర విద్వాంసుడు, పావగీ – "ఆర్యావర్తిక్ హోం" అనే గ్రంథంలోను (1915) ; " దిహోం ఆఫ్ ది ఆర్యాన్ " అనే గ్రంథంలో ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ లక్ష్మీ ధర కల్లా గారు (1936) ; పాశ్చాత్యుల వాదనలను త్రిప్పికొట్టి, అనేక ఉదాహరణలతో ఆర్యులు భారతీయులేనని స్వసిద్ధాంత స్థాపన చేశారు. అయితే, ఈ భారతీయ విద్వాంసుల అభిప్రాయాలను నేటి చరిత్ర గ్రంథాలు మరింతగా వెలుగులోనికి తీసుకొని రావాలి. మన భారతీయ విశ్వవిద్యాలయాలు కొన్ని, నేటికి కూడ తప్పుడు సమాచారాలనందజేయు పాశ్చాత్య విద్వాంసులకే పట్టం కట్టడం శోచనీయం ! నూతన సిద్ధాంతాలను కూడా మరింతగా ప్రచారం చేయాలి. ఎప్పటికైనా సరే ఆది మానవుల జన్మస్థలి ఆంధ్ర ప్రదేశమందలి సప్తసింధు గోదావరీ పరీవాహ ప్రాంతమేనని

వీరే ఆర్యకులుగా యజ్ఞయాగాది క్రతువులు చేసిన ఆర్యులని, వీరే ద్రావిడులుగా పిలువబడి, పంచ ద్రావిడులుగా దక్షిణ భారతాన పలుచోట్ల స్థిరపడిరని, వీరిలో కొందరు ఉత్తర భారతం చేరి, మన సంస్కృతిని విస్తరింప జేయుటకై ప్రపంచంలో పలుచోట్ల స్థిరపడిరన్న నిజం తెలియక మానదు. ఈ సత్యాన్ని నద్యోమర్శిక బ్రహ్మలు విశ్వ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖిస్తారు. " సత్యమేవజయతే, నాఒ నృతం" – శ్రుతి.

ఎందరో విద్వాంసులు, ఆర్యులు భారతీయులేనని తేల్చిచెప్పారు. అందుకే ఆయా వాదాలు జోలికి పోక, నేరుగా భారతీయులైన ఆర్యుల జన్మస్థలి ఏది ? ఆది మానవుల పుట్టుక ఎక్కడ ? ఏది మన సంస్కృతి ? అనే విషయాలను యథాశక్తి సహృదయ విమర్శక శిరోమణులకు, పాఠక దేవుళ్లకు, తెలియజేయటానికి ప్రయత్నిస్తున్నా. రసజ్ఞులు, విజ్ఞులు, శాస్త్రజ్ఞులు ఆదరించి ఆశీర్వదిస్తారని అంజలి ఘటిస్తూ నా అభిప్రాయాన్ని నివేదిస్తున్నాను.

"ఆయమాత్మా బ్రహ్మ" – అను శ్రుతిని బట్టి, ఆత్మయే పరబ్రహ్మమని తెలుస్తోంది. ఆ పరమాత్మ నుండియే ఆకాశము, వాయువు, అగ్ని, జలం, పృధ్వి, – అను పంచభూతాలు పుట్టాయి ! పుడమి నుండి ఓషధులు, ఓషధులు నుండి అన్నం – అన్నం వలన పురుషుడు పుట్టినట్లు శ్రుతులు వినబడుతున్నాయి. అందుకే "ఆత్మాతత్త్వ మసి శ్వేతకేతో" అని ఉపనిషత్తులు వివరించాయి. ఆ ఆత్మయే సత్యం, జ్ఞానం, అనంతం, బ్రహ్మమని కృష్ణయజుర్వేదం! కనుక ఆత్మ నుండియే సమస్తం పుట్టిందనేది సత్యం!

ఓం ఋతంచ సత్యం చాభీధాత్తపసోధ్య జాయత, తతోరాత్ర్యా జాయత, తతస్సముద్రో అర్ణవః, సముద్రాదర్ణవాదధి, సంవత్సరో అజాయత అహోరాత్రాణి విదధద్విశ్వస్య మిషతో వశీ॥... ఋగ్వేదం 10 మం. అనాది జ్ఞానమయగు ఋగ్వేదంలో సృష్ట్యారంభక్రమం ఈ విధంగా విశదీకరింపబడినది. ఉజ్జ్వలమగు ఆత్మ – తపస్సు యొక్క తేజం నుండి ఋతం, సత్యం అను పేర్లు కల్గినట్టియు, సర్వకాలాలందు ఉండునట్టియు, ఎల్లవేళల ఉండునది (సార్వభౌమికము), సర్వస్వతంత్రమైనది – అను నియమాలు ముందు పుట్టాయి. తర్వాత ప్రళయ రాత్రి పుట్టింది ! అంటే అహోరాత్రములు పుట్టాయి ! మూల ప్రకృతిలోంచి వికృతి పుట్టింది ! తర్వాత ఆకాశస్థమగు సముద్రం సంక్షోభం చెందిన తర్వాత – పరమేశ్వరుడు అహోరాత్రములను నిర్మిస్తూనే సంవత్సరాన్ని కల్పించాడు. ఇది పరమాత్మ సంకల్పం !

ఓం సర్వేషాంతు సనామాని కర్మాణిచ పృధక్ పృధక్ ।

వేద శబ్దేభ్య ఏవాదౌ పృధక్ సంస్థాశ్చ నిర్మమే ॥ – మనుస్మృతి

సృష్టారంభంలోనే పరమాత్మ సర్వ పదార్థాలను వేర్వేరు పేర్లు, కర్మలను, వ్యవస్థలను వేద శబ్దాల మూలమున ప్రకటించెను. – అని స్మృతి రహస్యం !

చైత్రేమాసి జగద్బ్రహ్మా ప్రథమేహని

శుక్లపక్షే సమగ్రస్తు, తదా సూర్యోదయే సతి ॥..... హేమాద్రి జ్యోతిష గ్రంథం

చైత్ర మాసపు శుక్ల పక్షము నందలి మొదటి రోజున సూర్యోదయ కాలాన బ్రహ్మ ఈ జగత్తును సృష్టించెను.

"..... ఉదయాచ్చ భానౌ, తస్యైవవారే ప్రథమం బభూవ, మధో స్సితా

దేర్దిన మానవర్షం యుగాదికారం యుగపత్ ప్రవృత్తిః । సూర్యుడుదయించిన నాడు, అదే ఆదివారమున, చైత్రమాసపు శుక్లపక్ష ప్రథమ దివసమున, దినమాసవత్సర యుగాదులన్నీ ఒకే మారు ప్రారంభమాయ్యాయి. ఈ సృష్టి రహస్యాన్ని జ్యోతిషాచార్య భాస్కరాచార్యుడు తన సిద్ధాంత శిరోమణిలో ప్రతిపాదించాడు. ఆ రోజే యుగం ఆవిర్భవించింది. కనుక యుగాదియై పర్వదినంగా వెలసింది. సత్య స్వరూపుడైన పరమాత్మయే స్త్రీ పురుష రూపాలను దరించి తొలిజంటగా వెలసి ప్రకృతిలోనే షడ్రుచులనాస్వాదించి శృంగారాది నవరసాలను అనుభవించేవాడనేది శ్రుతి రహస్యం.

"రసోవైనః", స్వాద్విధా విధాయ సర్వాన్ రసాన్ సమాహరతి – అనే బుక్, సామశ్రుతులు సమన్వయం చేసికొంటే, తొలిజంట వెలసిన రోజే యుగాదిగాను, ఆరోజే ఉడు (నక్షత్రం) గమనానికి ఆది కనుక ఉగాదిగాను, ఉర్వి గమనం ప్రారంభమైన తొలిరోజుగా ఉగాదిగాను ప్రసిద్ధి చెందింది.

"సా న ఆయుష్మతీ ప్రజాః.....' అను అధర్వణ వేద మంత్రాలననుసరించి ప్రజలు ఈ ఉగాదినాడు ఆటపాటలతో శుభారంభం చేసి, సుఖశాంతులతో వర్ధిల్లాలని, చతుర్విధ పురుషార్థాలు పొందాలని తెలుస్తోంది. ఈ విధంగా, ఆదిలో మానవులు ఎలా పుట్టారనేది వేదం తెలియజేస్తోంది. ఆ దేవీ భాగవతంలోనే " మేదిని" పుట్టుక కథా రూపంలో ఉంది. అదే మధుకైటభ వృత్తాంతం! వారి మెదడే మేదిని అని ఆ కథలోని సారాంశం !

ఆ దేవీ భాగవతంలోనే సరస్వతీ నదీ తీరంలో వ్యాసుడు తపస్సు చేసినట్లుంది. సరస్వతీ నదీ తీరంలోనే ఆది మానవుని పుట్టుకయని ఋగ్వేదంలో ఉంది. ఈ సరస్వతీ నది పంజాబు, నదీ సమీపంలోనిదని అంటే సింధునదికి సమీపంలోనిదని అచటనే ఆర్యులు వసించినట్లు ఆచటనే తొలి మానవుడు పుట్టి యుండవచ్చునని కొందరు ఊహించారు. గంగ యమున నదులయందంతర్వాహినిగా సరస్వతీ నది ప్రవహిస్తోందని త్రివేణి సంగమ తీర్థంగా ప్రసిద్ధిగాంచిన క్షేత్రం ఉంది. దీని ప్రసక్తి ఎవ్వరూ లేవనెత్తలేదు కనుక ఈ సరస్వతీ నదీ తీరం మాత్రం మానవుని పుట్టుకకు కారణం కాదని తెలుస్తోంది.

మరి, సింధునది సమీపాన గల సరస్వతీ నది గురించి చర్చించాల్సి ఉంది. అది ఈనాడు మృగ్యం! మరి దక్షిణ భారతానగల గోదావరి నదికి సరస్వతీ నదియని నామాంతరం ఉంది. ఈ నదీ తీరమే తొలిమానవుని జన్మస్థలియా ?..... ఈ విషయాలు చర్చించే ముందుగా ఈ భూమి పుట్టుపూర్వోత్తరాలు మరొక్క మారు చర్చించాలి. అవి కూడ కొంత బలాన్నిస్తాయి.

"అణో రణీయాన మహతో మహీయాన్" – అని కదా శ్రుతి పరమాణువుతో సృష్టి ప్రారంభమైంది. ఇది ప్రళయంతో అంతమవుతుంది. ఈ ప్రళయం నాలుగు వేల యుగాలకొక మారు వస్తూంటుంది. అంటే 432 కోట్ల సంవత్సరాల కొకసారి వస్తుంది. శ్రీ శౌనకుల వాణి ననుసరించి, ఋగ్వేదంలోని మంత్రాక్షరాలు 4,32,000. వేయికి ఒక కోటి. అలా 432 కోట్ల సంవత్సరాలకు ఒకసారి ప్రళయం వస్తుంది.

ఇప్పుడు మనం నివసిస్తున్న భూమి పుట్టి 195,58,85,120 సంవత్సరాలైందని దైవజ్ఞుల వాణి! భూ పరిమాణం 50 కోట్ల యోజనాలని పురాణాలు చెప్తున్నాయి. ఇది యదార్థమేనంటున్నారు. నేటి మేటి శాస్తజ్ఞులు! వీరు భూ వ్యాసం 8 వేల మైళ్ళంటున్నారు.

మన వారి పరిమాణాన్ని భూమి యొక్క ఘన ఫలంగా గుర్తిస్తే 50 కోట్ల యోజనాలకు సరిపోతుంది. యోజనానికి సుమారు 8 మైళ్లు. మైళ్లను వెయ్యి యోజనాలుగా మార్చి –

4/3 × 22/7 × వ్యాసార్ధం × వ్యాసార్ధం × వ్యాసార్ధం – అంటే

4/3×22×7×500 ×500×500 = 50 కోట్లు

భూమి తన చుట్టూ తాను తిరుగుతోందని మొదటి చెప్పినవాడు ఆర్యభట్టు! భారతీయ పండితులు చెప్పిన భూమి వయస్సును ప్రొ॥ ఆర్టర్ హెూమ్స్ తన **"The Age of Earth"** అనే గ్రంథంలో అంగీకరించినారు. సూర్యునకు ఉదయం లేదు. అస్తమయం లేదు. అని ఐతరేయ బ్రాహ్మణంలోని "కదా వాస్తవమేతి, నోదేతి" 3–44 మంత్రం సృష్టం చేసింది. భూ భ్రమణమే వాటికి హేతువని ఋగ్వేదం చాటింది. చాలామంది సూర్యులున్నారని "సప్త దిశోనానా సూర్యా" అనే అరుణ మంత్రం వివరిస్తోంది.

తొలుత 12వ శతాబ్ధిలోనే భాస్కరాచార్యులు, భూమ్యాకర్షణ గురించి తన గ్రంథంలో వివరించారు. వీరి పరిశోధనలన్నింటికి వేదమే మూలం అందుకే వేదాలనే పరమ ప్రమాణంగా తీసుకొని, ఆది మానవుడు పుట్టింది ఎక్కడో నిర్ణయిద్దాం!

శ్రీ కృష్ణుని నిర్యాణంతో ద్వాపర యుగం పూర్తయింది. కలియుగం ప్రారంభమైంది. 5120 సంవత్సరం క్రీ.శ.2020 నాటికి జరుగుతోంది. ఇంకా సుమారు 236 1/2 కోట్ల సంవత్సరాలు గడిస్తే కాని ప్రళయం రాదు. అది జల ప్రళయ కాలంలో అపుడొక నావ వస్తుంది. అందులో మనువు సృష్టి బీజాలన్నింటిని ఉంచి, మేరు పర్వతం చెంత వారిని కాపాడెనని శతపథ బ్రాహ్మణంలో చెప్పబడింది. ఇది శుక్ల యజుర్వేదానికి సంబంధించినది. మన వేదాల్లోని ఈ కథనే బేబిలన్ ప్రాంతంలోగల సెమిటిక్ జాతివారు హీబ్రూ భాషలో వ్రాసికొన్నారు. మనగాథ వేద కాలానికి సంబంధించినది. మరి ఈ హీబ్రూగాథ క్రీ.శ. ఒకటి రెండు శతాబ్ధాల్లో వ్రాసింది.

మహా ప్రళయానికి మధ్యలో చిన్న చిన్న ప్రళయాలు కూడ వస్తుంటాయి. భూకంపాలు, త్సునామీలు ఇంకా ఎన్నెన్నో అంటంకాలు ఎదురవుతున్నా, వీటన్నింటినీ తట్టుకొని, ఈ భూమి 195 1/2 కోట్ల సంవత్సరాల నుండి ఉంది.

ఇన్ని వడిదుడుకులను తట్టుకొని ఉన్న పుడమిలో తొలి ప్రాణి పుట్టుకకు కారణమైన సరస్వతీ నదీ తీరం – మన సప్తసింధు గోదావరి తీరమేనని, కొన్ని కారణాల వలన సృష్టమౌతుంది. సనాతనమైన వేదమంత్రం కూడా ఎల్లప్పుడూ ఉండేదే! మంత్రార్థం కూడ, సదా ఉంటుంది. శబ్దార్థములు పార్వతీ పరమేశ్వర్లు వంటివి కదా! కనుక సరస్వతీ నది కూడ నాడుండి నేడు లేకుండుట పొసగదు. అదియు ఆది నుండి అంతము వరకు ఉండి తీరాలి. ఇదే శ్రుతి రహస్యం.

సింధు ప్రాంతంలోని సరస్వతీ నది ఇంకిపోయి, నేడు ఆ ప్రాంతం ఏడారిగా మారిపోయింది। కనుక వేదకాలం నాడు ఈ నది ఉన్నా తొలి మనిషి పుట్టుటకు ఈ ప్రాంతమే కారణమై ఉండదనుట నిశ్చయము. పైగా సప్త సింధు ప్రాంతముననే గల సరస్వతీ నదీ తీరమే తొలి మానవుని పుట్టుకకు కారణమనిరి. పంజాబ్ కు విడిగానున్న మరో రెండు నదులు కలిపిన గాని సప్త సింధువు కాదు। సరస్వతీ నది ఒకటి ఉందన్నారు. ఇలా కలుపుకోకుండా ఉన్న సప్త సింధు (నది) వులుగల నదీ తీరమేది ? అనునది

ప్రశ్న! ఆ నదీ తీరమే తొలి మానవుని జన్మస్థలియని శ్రుతి హృదయం।

ఇలాంటి నది, భారతదేశంలో ఒక్కటే ఉంది. అదే సప్తగోదావరీ నది। సప్త సింధు. సప్త మహర్షులగు – కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వశిష్ఠ, జమదగ్ని – సప్త గోదావరులను సాగరములో కలియుటకు హేతుభూతులైరి. నదియే సింధువుగా చెప్పబడింది. ఈ సప్తసింధు ప్రాంతమే గోదావరీ తీరం। దీనినే వృద్ధ గంగయని, గౌతమి యని పిలుస్తారు। నిజానికిది సరస్వతీ నది। సరసవతి – ఈ సప్తసింధు గోదావరియే – ఈ పేర్లెలా వచ్చినవో తెలిసికొంటే, విషయమంతా కరతలామలకమే।

పంచభూతాల్లోను జలం (ఆపః) గొప్పది "ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణావా ఆపఃపశవ అపోన్నమాపోఽ మృతమాప, సమ్రాడాపో విరాడాపః..."అంటూ వేద మంత్రాలు జల వైశిష్ట్యాన్ని ప్రశంసించాయి. సత్య స్వరూపమే జలం. జలంతో కూడిన నదుల్లో గంగానది శ్రేష్టం. అంతకన్నా మిగులశ్రేష్ఠమైంది. గోదావరీ నది – అని పురాణాలు ప్రశంసించాయి. " గౌతమీ తత్రపావనీ " అని గోదావరీ నదీ పవిత్రతను శ్రుతులు చాటి చెప్పాయి. కనుక పంచ గంగలలోనూ గోదావరి శ్రేష్ఠత మమైనది.

కావేరి తుంగభద్రాచ, కృష్ణ వేణీచ గౌతమీ,ః

భాగీరధీ చ విఖ్యాతా, పంచగంగాః ప్రకీర్తతాః।

కావేరి, తుంగభద్రా, కృష్ణవేణి, గౌతమి / సప్తసింధు గోదావరి, భాగీరధి (గంగ) ఇవే పంచ గంగలు! వీటిలో గౌతమీ నదియే సప్తపాయలుగా ప్రవహించింది. అదే సప్త గోదావరీ నదియగు సరస్వతీ నది సప్త సింధు / హప్త హిందు గలది హిందూ దేశము.

కశ్యపుడు – వృద్ధ గౌతమిని ముక్తేశ్వరం నుండి తీర్థాల మొండి వరకు జేర్చారు. అత్రి మహర్షి – అత్రేయనదిని కపిలేశ్వరాన్నుండి కోటి ఫలి మీదుగా కోరంగి జేర్చారు.

భరద్వాజుడు – భరద్వాజపాయను, కపిలేశ్వరం నుండి కోటి ఫలి మీదుగా తీర్థాల మొండి జేర్చారు. విశ్వామిత్రుడు – కౌశికపాయను మందపల్లి నుండి బెండ్లమూర్లంక మీదుగ కొమరగిరి పట్నం సమీపానగల రామేశ్వరం దగ్గర సాగరంలో జేర్చారు. గౌతముడు – గౌతమ పాయను, త్ర్యంబకం నుండి తీర్థాల మొండి వద్ద సాగరంలో కలిపారు. వశిష్ఠ మహర్షి–వశిష్ఠ పాయను విజ్జేశ్వరం నుండి అంతర్వేది మీదుగా సాగరంలో కలిపారు। జమదగ్ని–తుల్యభాగ పాయను ధవళేశ్వరం నుండి చొల్లంగి మీదుగా సాగరంలో కలిపారు.ఇలా సప్తమహర్షులచే సప్త సింధువులు (నదులు) సాగరంలో కలిసాయి. సప్తర్షీ నదీ ప్రవాహం కలదియే సప్త సింధు. దక్షిణ కాశీగా పేరు పొందిన ద్రాక్షరామ క్షేత్రంలో గల చెరువుకు సప్త గోదావరీ తీర్థమని నేటికి పేరుంది. "సప్త గోదావరీ..గౌతమీ సింధు"

త్రియంబక జటోద్భూతే గౌతమ స్యాఽ ఘనాశినీ।
సప్తధా సాగరం యాంతి గోదావరి నమోఽ స్తుతే।।
దేవీ మానస సంభూతే సరస్వత్య ఘనాశినీ,
గృహాణార్ఘ్యం మయాదత్తం గౌతమ్యాం సన్నిధింకురు ।।

అని ఈ గౌతమీ గంగయే పాపాలను నాశనం చేసే సరస్వతీ నదిగా కీర్తించబడింది. ఈ నదినే "సరస్వత్యై నమః" అని మహర్షులు కీర్తించి తరించారు. ఇవే సప్త సింధువులు (నదులు) గా ప్రవహించిన గోదావరీ నది. ఈ సప్తసింధు గోదావరి గల దేశాన్నే పారశీకులు

జెండవెస్తాలో హప్త హిందూ గా పేర్కొన్నారు. పూర్వమే మేరు తంత్రాది గ్రంథాలలో హిందూ దేశంగా పేరొందినదే పారశీకుల వలన మరింత ప్రఖ్యాతి చెందిన హిందూ దేశమే ఇండియాగా, వేదభారతి వినబడిన ప్రాంతమగుటచే ఆసేతు శీతాద్రి భారతదేశంగా ప్రసిద్ధి చెందుటకు సప్త సింధు గోదావరియే! హిందూ పేరుతో గలదే హిందూ మహా సముద్రము. ఈ సప్తసింధూ నదీ తీరంలోనే మృకండ మహర్షి కుమారుడు మార్కండేయుడు, పరమ శివుని మెప్పించి, రప్పించి, మృత్యుంజయుడైనాడు. ఈ నదీ తీరంలోనే శుక్రాచార్యులు మద్రి చెట్టుకు తల క్రిందుగా వ్రేలాడి, ఉగ్రమైన తపస్సు చేసి, శివుని అనుగ్రహంతో మృత సంజీవని విద్యను పొందారు.

గౌతమమహర్షి తపస్సుచే, ఈ సరస్వతీ నదియే గోముఖం ద్వారా ప్రవహించి, గోదావారి యని పేరు పొందింది. గో ప్రదేశాన్ని ఆవరించి ప్రవహించిన జలం గలది గోదావారి – యైంది "గోదా", శబ్దానికి చాలా అర్థాలున్నాయి. వారి అంటే సరస్వతీ నది కనుకనే గోదావారి అన్నారు. వారి = జలం, నీరు, సరస్వతి, మాట వాక్కు మొ॥ సూర్య.రా నిఘంటువు 7–157 గోదావారియే గోదావరిగా మారింది. "నదీం గోదావరీంచైవ" – వాల్మీకి రామాయణం కి.కాం.41న–12 శ్లోకంలో గోదావరి స్మరింపబడింది.

ప్రాచీనతమమైన ఈ సరస్వతీ నదికి గోదావరి యని పేరు వచ్చుటకు అనేక కారణాలున్నాయి. తెలివాహ ప్రాంతానికే గోదావరి ప్రాంతం అని పేరు. గో – అంటే వేదవాక్కులు" గో భూమి వేద విదితో వేదితా" గోవధ బ్రాహ్మణం – గో భూమి వేదైర్విదితః – నారాయణ విరచిత దీపికావ్యాఖ్య. గో, భూమి, వేద వాక్కులకు గోవులని పేరు. వేదాలు వెలసిన ప్రదేశమే గోద. గోస్థానమైంది, కూడ గోదావరీ ప్రాంతమే " ఛందాంసి వై గోస్థానః" :– శ్రుతి. గోవులను (వేదాలను) ప్రసాదించినది–గోద, ఇదే గోదావరి – సూ.ని. 2–734. దీనికే గౌతమి యని పేరు. గో(వేద)పదాలు ప్రసాదించిన పుణ్యస్థలి. గోదావరీ ప్రాంతంలో గోష్పాద క్షేత్రం నేటికి ఉంది. ఇటకొన్ని శ్రుతులు వినియుండవచ్చు. ఇట వేదాలు వల్లించిన గోదావరి వారు, మునిఖండలో ఉన్నారు. వేదాల, వేదుల, ద్వివేదుల, చతుర్వేదుల, సామవేదం, మొదలగు ఇంటి పేర్లు గలవారున్నారు. ఈ గోదావరీ ప్రాంతంలో యజ్ఞయాగాది క్రతువులు చేసే వారు,ఆర్య సోమయాజుల వారు నేటికీ ఉన్నారు. యజ్ఞదీక్షలు పొందిన దీక్షితులవారున్నారు. ఇచటనే బ్రహ్మ సంవేద్యమున్నది.

పూర్వం దక్ష ప్రజాపతి, సప్త గోదావరీ తీర్థం చెంతనే యజ్ఞం చేసినట్లు పురాణ గాధ ఉండటమే కాదు దక్షారామమున్నది. భీమేశ్వర ఆలయం కూడ నేటికి విరాజిల్లుతోంది. అగ్న్యారాధకులైన ద్రావిణులు నాడున్నారని, వారే ఆర్యులైన ఆంధ్రులని చెప్పుటకు, వేదాలు వినబడిన ఆ ప్రాంతంలోనే దక్షుడు యజ్ఞం చేశాడనటానికి సాక్షి ఈ ద్రాక్షారామమే. నాడిచటనే తొలి పలుకులు వినబడ్డాయంటే, మానవ జాతి ఉండియునన్న దన్నదే సత్యం.

వేదాలు పరమ ప్రమాణాలు కనుక, ఇచటి వారిని ఆర్యులని, వేదమే సంబోధించి, వీరిని సరస్వతీ నదీ తీరస్థులుగా పలుకుట ప్రశంసార్హము. ఈశ్వర పుత్రులు గాను, వేద వాక్కులు ప్రసాదించిన (గోద) సరస్వతి (వారి) తీరవాసులే ఆదిమానవులుగా కీర్తింపబడుటచే తొలి మానవుని జన్మస్థలి సప్తసింధు ప్రాంతమే అనాలి! ఇచటి ఆర్యులే అనేక ప్రాంతాలకు వలస వెళ్ళి మన నాగరికతను ఆర్ష సంస్కృతిని విస్తరింపజేసిరి.

గోదావరి నదికి దక్షిణ తీరంలో మైత్రాయణీయ శాఖ నధ్యయనం చేసిన వాళ్ళు

ఒకప్పుడుండేవారని ఆర్ష విజ్ఞాన సర్వస్వంలో 201వ పుటలో ఉంది.

కోనసీమలో గల వ్యాఘ్రేశ్వరంలో యజ్ఞయాగాది క్రతువులు చేసే వారీనాటికి ఉన్నారు. కోనసీమ వేద పండితులు జగత్ ప్రసిద్ధులు స్వర్గానికి ఏ మాత్రం తీసిపోని కోనసీమలో అమృతాంధసులైన భూదేవులున్నారు. హవిర్దాతలైన ఆంధ్రులే, సప్తసింధు గోదావరీ తీరంలో శ్రుతులు విని క్రతువులాచరించినట్లు ద్రవిణ, ద్రావిణ శబ్దాల వల్ల అగ్న్యారాధకులైనట్లు, ఋగ్వేద మందలి మంత్రముల వలన సరస్వతీ నదీ తీరమే తొలి మానవుని పుట్టుకకు మూలమని తెలియపరచుట చేతను అంధాపధప్రయోగం వల్ల ఆది మానవుని పుట్టుకకు గోదావరీ తీరమే! తొలి మానవుని జన్మస్థలి అంధాపధమని, అందున సప్తసింధు గోదావరీ ప్రాంతమని, అచటనే వేదవాక్కులు వినబడ్డాయని, అది విన్నవారు సత్కర్మలాచరించి, ఆర్యులుగా పిలువబడ్డారని, వీరే తమ సంతతిని పెంచుకొని, ఉత్తర భారతం చేరి అచట సింధూనది తీరంలో వసించినారని వారిలో కొందరు తమ సంస్కృతిని నాగరికతను, విస్తృతపరచురచుటకై అనేక ప్రాంతములకు వలస వెళ్ళి, నివాసయోగ్యాలుగా ఉన్నచోట్ల వసించారని తెలుస్తోంది.

గౌతమ మహర్షి ద్వారా భువిలోకి వచ్చిన సప్తసింధు గోదావరియౌ సరస్వతీ నదియే ఋగ్వేద కాలం నాటి సరస్వతీ నది. ఎందుకంటే, ఈ నది పుట్టిన చాల కాలానికే భగీరథుడు జన్మించినాడు. అతని ద్వారా వచ్చింది. భాగీరథీ గంగ కనుక, మిగతా నదులన్నీ ఈ సరస్వతీ నదీమతల్లి తర్వాతనే కనుక ఈ అంధా పధంలో ప్రవహించిన ప్రాచీన నదీమ తల్లియౌఈ సరస్వతీ (గోదావరి) నదీ తీరముననే ప్రాణి సృష్టి ప్రారంభమాయెనన్నది ఋగ్వేదంలోని ద్వితీయ మండలంలో గల 41వ సూక్తములోగల 16,17,18వ ఋక్కుల లోని ఆంతర్యం.

ఈ గోదావరీ తీరంలో తొలిమానవుడు పుట్టడం, తర్వాత మానవ జాతి అభివృద్ధి చెందటం, వీరు ఇక్కడ శ్రుతులు విని, అగ్నిని ఆరాధించి, ఆర్షేయధనాన్ని పెంపొందించి, ద్రావిణులుగా తీర్చిదిద్దబడి ద్రవిడ జాతిని, ద్రవిడ భాషా సంస్కృతులను వృద్ధి పొందించుకొని పంచద్రావిడులుగా దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడి, వేదాలను వైదిక సంస్కృతిని పెంపొందించారన్నది సత్యము. అందుచేతనే ఋగ్వేదములో దక్షిణ సముద్ర ప్రసక్తి ఉండటానికి కారణం కావచ్చు! అదే హిందూ మహాసముద్రం!

పైగా సప్త సింధులో (అంటే సప్త గోదావరీ తీరంలో) ఆర్యులు ఋగ్వేదగానం చేస్తున్నప్పుడు, వారికి దక్షిణంగా సముద్రం ఉండెనని అవినాశ చంద్ర దాసుగారు చూపిన విషయం కూడ సత్యమౌతుంది. " ఆనో భద్రాః క్రతవోయన్తు విశ్వతః " అను శ్రుతియే మనకు శిరోధార్యం.

ఉభయ గోదావరి జిల్లాలలోని పుణ్యక్షేత్రాలను, గోదావరీ తీరప్రాంతాలను పరిశీలిస్తే తొలి మనిషి పుట్టింది సప్తసింధు గోదావరీ తీరంలోనేనని స్పష్టమౌతుంది. పైగా సరస్వతీ దేవి ఆలయం కూడ ఈ గోదావరీ తీరాన గల బాసర క్షేత్రములోనే వెలసింది. ఈ సరస్వతీ నదీ తీరంలోనే చదువుల తల్లి సరస్వతీ దేవి వెలయుటచేతను, తొలి ఋక్కులు వినబడిన భారతి ప్రాంతమిదేనని కూడ తెలుస్తోంది. ధర్మస్వరూపుడైన శ్రీరాముడు, గోదావరీ నదీ తీరాన భద్రాద్రి రామయ్యగా కొలువై యుండుట కూడ ఆర్ష సంస్కృతికి అద్దం పట్టినట్లే! అయితే భూగర్భ శాస్త్రజ్ఞులు సప్తసింధు గోదావరీ నదీ తీరప్రాంతాన్ని పరిశోధిస్తే,

తొలి మానవుడు పుట్టినది, వేద భారతి వినబడినది ఈ ప్రాంతమేనని ఋజువు చేయడానికి మరిన్ని సాక్ష్యాధారాలు లభిస్తాయి. నేను, మంత్రాలు, మంత్రార్థాలు, భౌగోళిక పరిస్థితుల్ని బట్టి యథాశక్తి వివరించాను. ఇందలి సత్యాన్ని తేల్చి చెప్పాల్సింది, సహృదయ శాస్త్రజ్ఞులు, పరిశోధకులే! " తరుః ప్రసూతే పుష్పాణి మరుద్వహతి సౌరభమ్" స్వస్తిశ్రీః – డా.ఆకొండి.

శ్లో॥ ఆకొండి విశ్వనాథేన ' సప్తసింధు ' కథా కృతమ్ ।
యే పఠన్తి చ శృణ్వంతి తేషాం ముక్తిపదం ధ్రువమ్ ॥

పైన చెప్పిన పరిశోధనలను ఋజువుపరుస్తూ ఋగ్వేదం నుంచి పాఠకుల సౌలభ్యం కోసం ఈ క్రింది మంత్రాలను పొందుపరచడమైనది.

ऋग्वेदः । अ० ५, अ० ६, व० १९] [४५४] [मं० ७, सू० ९५, मं० १

(९५)

६ मैत्रावरुणिर्वसिष्ठः । सरस्वती, ३ सरस्वान् । त्रिष्टुप् ।

प्र क्षोदसा धायसा सस्र एषा सरस्वती धरुणमायसी पूः ।
प्रबाबधाना रथ्येव याति विश्वा अपो महिना सिन्धुरन्याः १

एकाचेतत् सरस्वती नदीनां शुचिर्यती गिरिभ्य आ समुद्रात् ।
रायश्चेतन्ती भुवनस्य भूरेर्घृतं पयो दुदुहे नाहुषाय २

स वावृधे नर्यो योषणासु वृषा शिशुर्वृषभो यज्ञियासु ।
स वाजिनं मघवद्भ्यो दधाति वि सातये तन्वे मामृजीत ३

उत स्या नः सरस्वती जुषाणोपं श्रवत् सुभगा यज्ञे अस्मिन् ।
मितज्ञुभिर्नमस्यैरियाना राया युजा चिदुत्तरा सखिभ्यः ४

इमा जुह्वाना युष्मदा नमोभिः प्रति स्तोमं सरस्वति जुषस्व ।
तव शर्मन् प्रियतमे दधाना उप स्थेयाम शरणं न वृक्षम् ५

अयमु ते सरस्वति वासिष्ठो द्वारावृतस्य सुभगे व्यावः ।
वर्धा शुभ्रे स्तुवते रासि वाजान् यूयं पात स्वस्तिभिः सदा नः ६ [१९] (७६०)

अम्बितमे नदीतमे देवितमे सरस्वति ।
अप्रशस्ता इव स्मसि प्रशस्तिमम्ब नस्कृधि १६

त्वे विश्वा सरस्वति श्रितायूँषि देव्याम् ।
शुनहोत्रेषु मत्स्व प्रजां देवि दिदिड्ढि नः १७

इमा ब्रह्म सरस्वति जुषस्व वाजिनीवति ।
या ते मन्म गृत्समदा ऋतावरि प्रिया देवेषु जुह्वति १८

प्रेतां यज्ञस्य शंभुवा युवामिदा वृणीमहे ।
अग्निं च हव्यवाहनम् १९

द्यावा नः पृथिवी इमं सिधमद्य दिविस्पृशम् ।
यज्ञं देवेषु यच्छताम् २०

आ वामुपस्थमद्रुहा देवाः सीदन्तु यज्ञियाः ।
इहाद्य सोमपीतये २१ [१०](४२३)

SAPTA SINDHU GODAVARI BASIN
The Homeland of Primitive Man

- Written by Bharatee Ratna, Darsanacharya **Dr. Akondi Viswanadham**

It was propounded by Darwin long ago that the age of this planet earth is approximately 200 Crore years. According to our Puranas and Astrological books, from the time of creation to date it is almost 195,58,85,120 years and it is corroborated by our scientists also. The Intellectuals have faith in the Vedas.

"Yasya nisvasitam vedah" – Sruti. The Vedas are the breath of God and they are the basis and standard for the Knowledgeable. Veda means 'that which gives knowledge"

"Vedayatiti Vedah' what does it give knowledge of ?

Pratyakshenanumityava yastupayo na budhyatee |
Yetam vidanti Vedena tasmad vedasya vedataa ||

What cannot be understood or grasped through amopexical evidence or hypothetical statements can be brought to light by the Vedas. Hence, they are worthy of their name as teaching the murndane and supermundane knowledge.

The omniscient or the all knowing Eswara is 'Vedah'. He is a Visionary and so is extrolled as "Kavih" Vedah – Vedavitkavih – Vishnushasaranama Vedas have no boundaries or limits. These existed prior to the creation. They are self generated and (not written) by human hand. Brahma, the progenitor (creator) is supposed to rebuild the whole creation while assimilating the Vedas. The Vaidic (Vedic) cult is that which adheres to the tenets of the Vedas. This is timeless and what is taught accordingly by the Rishis as 'Arsha' (the vedic culture) and it is also the time honoured tradition which is the cause of human progress and universal peace. So, if one makes an indepth study of the concepts propounded by the Vedas, it may be inferred that the birthplace of the primitive man (Adimanava) is the Godavari Region in Andhra Pradesh. So dispassionate research must be carried out in this regard.

In order to come to a conclusion regarding the origin of the first man, proper analysis must be made of the intricacies of the Vedas. Geographical aspect, history of rivers, similarly the opinions of Scholars and scientists also must be taken into account.

Accordingly, to the Old Testament creation began 4004 years ago, As the Bible was written only 2000 years ago, it may be concluded that the creation began 6000 years ago. China and Egypt had their own version and opined that it must have begun even earlier. Thus there is a host of theories regarding the beginning of creation.

Coming to Hindu pandits, the Origin and evolution of creation must be as follows. This is embedded in the ancient books.

Krutayuga	-	17,28,000 Yrs
Tretayuga	-	12,96,000 Yrs
Dwapara Yuga	-	8,64,000 Yrs
Kaliyuga	-	4,32,000 Yrs

All these four "Yugas" put together are known as "Mahayuga" which, comprises 43,20,000 Yrs., 71 of these 'Mahayugas' are a 'Manvantaram'. So much so one 'Manvantaram' contains 30,67,20,000 yrs., 14 of these 'Manvantaras' sandhikala 2,59,20,000 = 432,00,00,000 are equal to the daytime of Brahma and his night time had the same duration. So Brahma's day and night are equal to 'Mahakalpa'. Thus Brahma's time concept is staggering and mind bogging.

The creation which began with the atom will come to an end with the deluge (mahapralayam) and creation would begin again. The deluge is said to occur once in four thousand yugas i.e., 432 crore years. So the next deluge may occur 2,36,50,000 Yrs., hence since 1,95,50,000 years have passed so far.

It is almost 195 ½ Crore years since Brahma's day time stated and till now 6 Manvantaras have rolled by and the 28th mahayuga in the 7th Manvantara is now running. It is Vaivasvta Manvantara and the 5,120 years 28th Mahayugas in on now, as per Salivahana Saka it is 1942 and 2020 A.D., this is the first phase (paada) of Kaliyuga and yet 4,26,810 years have to elapse before the Kaliyuga comes to an end and what great miracles future holds is unimaginable.

Perhaps, it is only our country which has a hoary history of more than 200 Crore year civilization. Therefore, the right source to determine the time or day of the birth of man is our Vedas. Considering the Vedas; the geographical changes the present day social conditions; the researches of scientists the famous piligrim centres of those days; the rivers; the place names and making a deep study of all these, one can conclude that the Sapthasindhu Godavari ba the sin must be homeland of the Primitive man. It is here the chanting of the hallowed Vedas reverberated; the first Yajans and rituals were performed where the seven saints (sapta rishis) lived the 'Sapta Godavari' / Sapta Sindhu (The seven tributaries of Godavari) joined the seas; it is also here 'Munikhanda'(Munganda) existed. It is here again the Vedic Scholars had their abode and these ploughed (arakulu) the land and produced food (andhassu) and hence were called Andhras. They called themselves Aryakas, multiplied their own race of Dravidas and settled down in South India as Panchadravidas. Some of them reached the Sindhu region and were honoured as Aryas and that place came to be known as Aryavarta. Later on they (some of them) travelled to the other parts of the world and spread our Vedic culture and civilization there and again a part of them returned to India. After all is said and done they were the fore fathers, the residents of the territory known as Tellagulu i.e., Telugus. All this is evident from a microscopic examination of various sources. All the knowledgeable acknowledge this fact. The theory that the Aryans migrated from some other places to our country is unfounded, for the arguments aforesaid arguments clearly point out something to the Country.

The Primitive Man was an Andhra

At the beginning of creation what was the region conducive to human life? The unanimous opinion of many scientists and scholars is that our country is the most favourable for human life to exist and no other region on the face of the earth. Again it is clear from a microscopic investigation of the geographical

conditions of that time that presentSapthasindhu Godavari basin must have been the fittest place for human life.

According to Geology there were two eras, Azoic and Palio Azoic in the long time past. At that time almost the entire world was a torrid zone and consequently not emendable to life. But, as per some experts, only the Indian Climatic conditions were conducive to human life. Also the Northern part of the country was very cold as most of the time it was covered by snow. Even today, during a particular season snowfall is there. If the ambient element is like that now in the Northern region, one can imagine how it would have been in the ages past. All the same even at that time there was only one region. According to some experts, worthy of human habitation and that was the Godavari basis and the then denizens of that land after settling down and multiplying their race should have migrated to the other parts of the Country calling themselves. Aryans and the land they inhabited Aryavarta.

In his book "Manual of the Geology of India', Middle Cott, the North Pole region became habitable only later than our country (preface, P32) Bloford also confirmed this. The animal fossils of the Azoic age were available only in India and now here else. Therefore it can be inferred that India alone was conducive to life from even at that time. This is the confirmed oipinion also of another eminent scientist Dr.Oldham from all this it can be affirmed without any fear of contradiction that viewed from angle India was the most favourable place for human as well as other life right from the beginning. As man is supposed to be the crown and glory of creation, he must have taken his birth only here as a primitive being. This is confirmed by Rigveda, 2nd canto 41 suktam, 21 Rukkus 'The first living being took birth only on the banks of Saraswati'. Now the million dollar question is "Where is this saraswati"?

There is a reference to South Sea (Dakhina Samudram) in Rigveda as stated by Prof. Sri Abinash Chandra Daas who has quoted some hymns to the effect, While Aryams chanted the Vedas on the banks of "Saptasindhu", there was sea to the south of this place and it was known as Punjab. Further, in the salt Ranges of Punjab a few fossile of animals of the Azoic era were found. Also it is theorized by scientists that there was life even before that.

According to the Western Geological science, so many thousands of years ago the southern part of the Punjab, the present Rajhasthan desert must have been a sea and the river Saraswati must have had its birth place in the sivalic mountain ranges. Further, it is also assented that the Saraswati flowed parallel to the Indus river and around it the vedic culture flourished. Hence, it is known as Indus civilization. It must be accepted that there was an inalienable association between Aryans and the Vedas and Hindutva and these Aryans were the producers of food (Arakadulu)

Vijanihyaryan – Rigveda 1-51-8

Jyotischakradhuraraya – (bid: 1-117-21)

So, the Aryans are the fire god worshippers Dravidas who are Andhras (Producers of 'Andhassu' = food) and it is also evident that there were existing even at the Vedic times. These Andhras were the Hindu Aryans as it is evident from "Merutantra".

"Hinamcha Dushayatyevam Hindu rityuchyate Budhaih", Those intellectuals, who hated unpious things were Hindus and the culture propagated by them was Hindu culture.

'again dravinodasa maaheti, rutvijotra dravinodass uchyante;, Yaska Niruktam.

'agnin dharayan dravinodam –Rigveda, Hymn of Benediction

'dravinodaraste dirghamayuh' – Sruti.

From the above it is clear that as Andhra Dravidas were the fore fathers of Panchadravidas, the primitive man should also be an Andhra, further the land of Yagna has been the Saptha Sinhdu Godavari basin from time immemorial, It is also said that Saraswati (river) region was also the hallowed land where Yajnas were performed

Rushayo vai saraswatyam satramasata – Itareya Brahmanam 2-19

Then it may be concluded that Saraswati is Saptha Sindhu Godavari. This is borne out by the fact that this river was made holy by Gouthama and came to be known as Gautami and Vruddha Ganga and flowing through the cow faced entrance became Godavari. It is also known from the scriptures that the tributaries joined the Saraswati and that place was called panchanadi where life existed and that was also the birth place of the first man.

'Saraswatitu panchadha sodeso-ఒ bhavat sarit", "Vijasaneya samhita, From the evidence available from Historical and scientific sources it can be gathered thatlife existed in and around the Saraswati basin and there the primitive man heard the Vedas and recited them and gained some knowledge and also developed culture and spread to the other parts also. But now there is no trace of that river because of the effect of the powerful winds touching Rajasthan as also the dust from other places submerging it under the layers of sand and clay.

The contention that the Aryans migrated from the other parts of the world to India seems to be baseless considering irrefutable evidence to the contrary. Many of the western scholars and historians are of the opinion that Aryans' native land is not India but it is somewhere else. But it is all wild conjecture according to Bala Gangadhara Tilak who commented on the book "Arctic Home", In his work "Rigvedic India" (1921) Prof. Aviansh Chandra of Calcutta University stated that the homeland of Aryans was India only. The Maharastrian Scholar Pro. Pavage in his "Aryavarthic Home (1915), similarly Prof. Lakshmidhara kalls of Delhi University in his work' The Home of the Aryas (1936) reiterated that India was the birth place of Aryans and thus countered the arguments presented by some western scholars.

Even if one goes to the root of creation one can easily understand that the Lord God created everything, giving each a specific name and assigning a specific purpose. Let us here trace the origin of creation.

'Ayamatmaa Brahma' – Veda

The soul (atma) is Brahman himself from the earth, water, light, wind, sky – five elements had taken birth. As the Bhagavadgita and the Vedas declare, man had emenated from food (annam) and so 'annam para Brahma swarupam' further.

'atmas tatvamsasi swetaketo' – Upanishads

And that 'atma' is also satyam (truth) Jnanam (Knowledge) anantam (boundless) and Brahman.

It is Brahman (Bhagavan) again who assumed the forms of man and woman and multiplied the human race. An indepth study of the scriptures gives one an idea regarding this creation and also the birthof the first human being on the banks of the river Godavari, the land of the Vedas (go=Vedas) In the process of creation many cataclisms also occurred in different yugas. Surviving all these catastrophes the first human being took his birth in this holy Godavari region. This Godavari is also known as saptasindhu (the seven tributaries of Godavari) each tributary being associated with one Rishi or the other. It is said that the seven saints (Saptarishis) Kasyapa, Atri, Bharadwaja, Viswamitra, Gauthama, Vasista and Jamadagni were instrumental in bringing all the seven tributaries to the sea. This Saptah Sindhu Godavari is nothing but Saraswati, which was held in high reverence by all. "Eka chetat Saraswathi nadeenam Suchiryathi Giribhya aasamudrat" – Rig 7-95-21.

'Saraswathyainamah' Saraswatyaghaasini, i.e., Saptha Sinhdu Godavari

It was here only, Markandeya, son of Maharashi Mrikanda ingratiated Lord Siva and become 'Mrityunjaya', (the conqueror of death) and sukrachrya, the mentor of the demons, hanging headlong did penance and received the grace of Shiva and acquired 'Mritasanjivini. It is also said that Daksha Prajapati performed 'Yajna' here and Draksharamam and Bhimeswaralayam being the standing monuments even today. So much so it can be affirmed without any hesitation that at that time the worshippers of firegod (agni) Dravidas existed and they subsequently became Aryas, spreading their culture and multiplying their race far and wide. Also that was the place called 'Andhapadham (Andhra) as the people there were producers of food (andhassu).

Making a survey of the pilgrim centres in both the districts of Godavari, it becomes clear that the birth place of the first human being is undoubtedly the Saptha Sindhu Gadavari basin. The Lord Srirama is consecrated as Bhadradri Ramayya on the banks of Godavari also stands out as an un mistable symbol of Aryan culture. After all is said and done this is to be corroborated by sympathetic scholars and more particularly the researchers.

శక నిర్ధేశకులు తెలుగు వారే !

శాలివాహనశకం 1942 - క్రీ.శ. 2020

సాహిత్య పరిశోధక ప్రబంధ : దర్శనాచార్య **డా॥ ఆకొండి విశ్వనాథం**

శ్రీ విలసిత విశ్వానికే విజ్ఞానాన్ని అందించే అపౌరుషేయాలైన తొలి పలుకులగు భారతి వినబడిన సప్తసింధు గోదావరి ప్రవహించు పుణ్యభూమి భారతదేశం. ఈ పవిత్ర భారతదేశ సౌభాగ్యాన్ని, ఎందరో విదేశీయులు హస్తగతం చేసికోవాలని విశ్వ ప్రయత్నాలు చేసారు. సిరి సంపదల్ని కొల్లగొట్టారు. కొందరు పరిపాలించారు. వారిలో కొందరు భారతీయుల్ని చిత్రహింసల పాలు జేసారు. అలాంటి వారిలో అతి క్రూరులు శకులు! వీరు, సర్దేరియా నుండి వచ్చి, భారతదేశంపై దండెత్తి, ఉజ్జయినీ గర్దభిల మహారాజును, చంపి ఉజ్జయినిని స్వాధీనం చేసికొన్నారు. తర్వాత మాళవ, సౌరాష్ట్రాలు కూడ జయించి, భారతీయుల్ని పీడించడం ప్రారంభించారు. దాంతో గుప్త రాజుల కాలం నుండే శకుల్ని ఎదుర్కోవడం జరిగింది. శకులతో భారత దేశీయపు రారాజులెందరో పోరాడారు. క్రీస్తు పూర్వం 230 సంవత్సరము నుండి పరిపాలన సాగించు, ఆంధ్ర శాతవాహనులలో పరాక్రమ శాలియైన విక్రమాదిత్యుడు, శకులను ఓడించి, విక్రమ శకాన్ని క్రీస్తు పూర్వం 57 సం॥ములో స్థాపించాడు. నాటి నుండి 135 సంవత్సరాల తరువాత, శకులు బలాన్ని పొంది దాడి చేయటంతో వారి నాయకుని చంపి, వారిని వశం చేసికొన్న మాఠరీపుత్ర శివస్వాతి క్రీ.శ. 78లో శాలివాహన శకాన్ని పునఃస్థాపితం చేసాడు. ఇతడు శక, యవన, పహ్లవ నిషూదనుడుగా చరిత్ర ప్రసిద్ధికెక్కాడు. క్షత్రియ దర్పమానమర్దనుడై, భారతదేశాన్ని సుభిక్షంగా పాలించి, ఇతర దేశాలతోపాటు భారత దేశాన్ని సుభిక్షంగా పాలించినాడు స్వతంత్రం వచ్చి డెబ్భైరెండు సంవత్సరాలు నిండినా, భారతీయులు సరియైన పంథాలో వారిని స్మరిస్తున్నారా ? ఇప్పటికైనా భారతీయులందరూ వారిని స్మరించి, తరించాలన్నదే, నా ఆవేదనాపూరిత వినమ్రపూర్వక నివేదన.

ఐతరేయ బ్రాహ్మణ కాలం నుండి, ఆంధ్రులున్నట్లు - శునశ్శేపుని కథవల్ల తెలుస్తోంది. అంటే, ఋగ్వేదకాలం నుండి, ఆంధ్రులున్నారన్నమాట. ఆ కథను బట్టి - విశ్వామిత్రుడు, తన సంతానంలో కొంత మందిని, ఆంధ్రులు కండని దీవించాడని తెలుస్తుంది. దాన్ని శాపంగా కొందరు మలచారు. నిజానికది, విశ్వామిత్రుని ఆశీస్సు, అంధత్ శబ్దానికి అన్నమనే అర్థం. " అమృతాంధసులు - " అంటున్నాం! అన్నాన్ని ఉత్పత్తి చేసి, హవిర్దాతలు కావాలన్నదే వారి ఆశయం. వారే ఆంధ్రులై నాటి నుండి, ఆర్షమతోద్ధరణ చేస్తూనే ఉన్నారు.

" ఆంధ్రకాఃు కృష్ణా గోదావర్యోర్మధ్యే విద్యమానో దేశఃు "- అర్యోక్తి ననుసరించి, కృష్ణా, గోదావరీ నదుల మధ్యనున్నదే ఆంధ్ర దేశమని ప్రసిద్ధి! ఆంధ్రుల నాగరికత, సంస్కృతి చాల గొప్పవని, మెగస్తనీస్ వారు చెప్పారు. ఈ ఆంధ్ర భాషా సంస్కృతులే ప్రపంచమంతా విస్తరిల్లాయి! అంతటి మహోన్నతమైన కీర్తి, ప్రతిష్ఠలు సంపాదించిన తెలుగు వారిలో ఆంధ్ర శాతవాహనులు సుప్రసిద్ధులు, శక నిర్ధేశకులు!

లబ్ద ప్రతిష్ఠులైన శాతవాహనులు, క్రీ.పూ. 230 సం॥ము నుండి క్రీ.శ. 225 సం॥ము

వరకు సుమారు 456 సంవత్సరాలు, ఆంధ్ర సామ్రాజ్యాన్నేలిన ధార్మిక చక్రవర్తులు! వీరిలో కొందరు, దక్షిణ భారతదేశంలో చాల ప్రాంతాన్ని పరిపాలించారు. మరి కొందరు యావద్భారత దేశాన్నే పరిపాలించినట్లు, మరి కొందరు ఇతర దేశాలను కూడా పాలించినట్లు శాసనాధారాలెన్నో ఉన్నాయి వారు, ఆంధ్ర శాతవాహనులనే పేరుతో కీర్తి, ప్రతిష్ఠలు పొందారు. వీరు, సుమారు ముప్పదియారు మంది ఉన్నారు. వీరి పరిపాలనా యుగం, స్వర్ణ యుగంగా ప్రకాశించింది. వీరి తొలి రాజధాని శ్రీకాకుళం అని నాడు శ్రీకాకొలను, సిరికొలనుగా ప్రఖ్యాతి పొందినదని పరిశోధకులు భావిస్తున్నారు. కృష్ణానదీ తీరాన గల శ్రీకాకులమని వీరి అభిప్రాయం. తర్వాత, ధాన్య కకటం, ప్రతిష్ఠానపురం (పైథాన్) ఉప రాజధానులుగా విరాజిల్లాయి.

వీరు వేయించిన శిలాశాసనాలను బట్టి, అలనాటి ఆంధ్ర వైభవం ఆంధ్ర జాతి శౌర్య పరాక్రమాలు, ఆంధ్ర సంస్కృతీ సంప్రదాయాలు ఊహాతీతములని, ఎంతో గొప్పగా రాణించాయని సుస్పష్టమౌతుంది. ఆంధ్రత్వాన్ని అందలం బెక్కించి భారత దేశమంతటా ఊరేగించిన లబ్ద ప్రతిష్ఠులు శాలి వాహన సార్వభౌములు ! వీరిలో కొందరు మగధ సామ్రాజ్యాన్ని కైవసం చేసుకొని భారత దేశాన్నే పరిపాలించారు. వీరు, శకుల గర్వాన్ని ఖర్వం చేసి, శక సేనా నాయకుని సంహరించి, శకసేనా వాహినిని వశం చేసుకొనిశక నిర్దేశకులైన శాశ్వత యశః కాయులు! వీరిలో ఒకరు విక్రమ శకాన్ని, మరొకరు శాలివాహన శకాన్ని, నిర్దేశించినా, శాలివాహన శకాన్నే చరిత్ర కారులు ఎక్కువ శాతం స్వీకరించారు. దానికి, మనమెన్నో కారణాలు ఊహింపవచ్చు!

క్రీస్తు పూర్వమే 57 సంవత్సరాల నాడు, మన భారతదేశంపై దండెత్తి వచ్చి అరాచకాలను సృష్టించే సర్దేరియా వాసులైన శకుల్ని ఎదుర్కొని కుంతల శాతకర్ణి వారలను చిత్తుగా ఓడించి, తరిమి కొట్టి శకాన్ని సృష్టించాడు. తర్వాత శక శబ్దం యుగంగా వాడటంతో క్రీస్తు కాలానికి కూడా క్రీస్తు యుగమనే భావంతో శక శబ్దాన్ని స్వీకరించి, క్రీస్తు కాలానికి కూడ క్రీస్తు శకంగా ఏర్పాటు చేసి పలకడం ప్రారంభించి, ఉంటారని ఊహింపవచ్చు! అయినప్పటికి, భారతదేశ స్వాతంత్ర్యానికి పూర్వం వరకూ శాలి వాహన శకాన్ని కూడ ఆంధ్రులు విస్మరించలేదు. ఇప్పుడు కూడ కొందరు స్మరించే వారున్నారు. రానురాను ఇది మరుగున పడకుండా, ముందు తరాల వారికి శక నిర్దేశకులు తెలుగువారేనన్న సత్యాన్ని తెలియజేయడమే కాకుండా, ఇటు భారత ప్రభుత్వం, ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వాలు, భారతదేశ ప్రజలు శాలిశకాన్ని విస్తృత ప్రచారం చేయాల్సి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దీనికి గుర్తింపు తెచ్చే గురుతర బాధ్యత తెలుగువారిదే ! అందుకే ఆ తెలుగు వీరుల చరిత్రను రేఖామాత్రంగానైనా స్మరిద్దాం! భావితరాలకి అందిద్దాం! దేశ, విదేశాల్లో చాటిద్దాం ! తెలుగు వెలుగులు మరింతగా విశ్వవ్యాప్తి గావిద్దాం!

కలియుగంలో వేల సంవత్సరాల నుండి తెలుగు రాజులెందరో ఆంధ్రజాతిని ఆంధ్ర సంస్కృతిని, ఆంధ్ర భాషను యధాశక్తి కాపాడుకొంటూనే వస్తున్నారు.మన భారతీయ సంస్కృతిని దెబ్బ తీయాలని ఇతర దేశస్థులు ఎందరెందరో యత్నించారు. సంస్కృతినే కాదు, మన ధనరాశుల్ని కూడ కొల్లగొట్టాలని తలచారు. కొన్ని వేల శిలావిగ్రహాలను వారు ధ్వంసం చేశారు. కొందరి శీలాలే దోచుకున్నారు. లక్షలాది మందిని మట్టు పెట్టారు. రత్న రాశుల్ని పట్టుకు పోయారు. గుడులు, గోపురాలు కూడ చాలా చోట్ల ధ్వంసం

చేశారు. ఇలాంటి పనులు చేసే ఆతతాయినుల్లో ప్రముఖులే సర్దేరియా నుండి వచ్చిన శకులు. ఆ రోజుల్లో శకులు, యవనులు, పల్లవులు – భారత దేశంలోని సంపదల్ని దోచుకున్నారు. వారిలో కొందరు భారతదేశ సౌభాగ్యాన్ని అనుభవించాలని, ఈ దేశంలోనే తిష్ట వేశారు. వారిలో శకులు భారతదేశంలోని చాలా భాగాలు ఆక్రమించారు. మహారాష్ట్ర మాళవ, విదర్భ, విదిశలు వశం చేసుకొని, అల్లకల్లోలములు సృష్టించారు. వారు, క్షత్రియోచితాలగు రాజ, మహారాజ బిరుదాలు తగిలించుకొని, పాలన చేయడం ప్రారంభించిన రోజులవి.

మగధ సామ్రాజ్యాన్ని కాణ్వులు పాలిస్తున్నారు. వారి రాజధాని పాటలీపుత్రం, అది ఉత్తరాపధాన గల గంగానదీ తీరంలో ఉంది. దక్షిణా పధాన గల సప్తసింధూ గోదావరీ తీరాన ప్రతిష్ఠానపురం ఉంది! ఇది కాణ్వుల శాఖానగరం! దీని సేనాధ్యక్షుడే శిముక శాతవాహనుడు. ఇతడే శిముక శాతకర్ణి! పైగా యజ్ఞ యాగాది క్రతువులు చేసిన బ్రాహ్మీమయ మూర్తి !

నాడు, మగధను పాలించే కాణ్వరాజు సుశర్మ! ఈతని పరిపాలనా పద్ధతి నచ్చక, శిముక శాతవాహనుడు, పాటలీపుత్రంలోని నిజస్వామి సుశర్మను సంహరించి ఆంధ్ర సామ్రాజ్యాన్ని స్థాపన చేశాడు. ఈతడు మహా బలశాలి యని భవిష్యోత్తర పురాణాల్లో స్పష్టంగా ఉంది. పైగా కాణ్వుడైన సుశర్మ సంహారంతో శుంగుల శేషం నాశనమైంది ! దాంతో ఆంధ్ర శాలివాహన శకం ప్రారంభమైంది!

సుమారు నాలుగున్నర శతాబ్దాలు తిరుగులేని రాజ్యంగా పేరు పొందింది. మధ్య మధ్యలో వచ్చిన ఎన్నెన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొని నిలబడ్డవారే ఆంధ్ర శాలివాహన సౌర్వభౌములు!

" శిముకః శాతకర్ణిస్తు యమాహుః బలినం జనాః । " అని భవిష్యత్పురాణ వచనం.

సాతవాహనులు – శాలివాహనులు

సూర్య వంశంలో పుట్టిన వారు కనుక వీరలే సప్తవాహనులని పిలువబడ్డారు. ఏడు గుర్రాలు వాహనములుగా కల్గిన వీరే సప్త వాహనులు. వీరు సూర్య వంశంలో జన్మించిన బ్రాహ్మణులని శాసనాల వల్ల స్పష్టమౌతోంది. సప్తవాహన శబ్దానికి ప్రాకృతాలే సత్తవాహన, సాతవాహన శబ్దాలు! వీరే సాత వాహనులని, ఏక బ్రాహ్మణులని నాసిక శాసనం వల్ల తెలుస్తోంది. సప్తసింధు గోదావరి పరీవాహక ప్రాంతం సుమారు 3 లక్షల కి.మీ. పైచిలుకే ఇక విరివిగా పండేవి శాలి (వరి) ధాన్యం. వీరు శాలి ధాన్యం వేయబడిన బండిని ధ్వజంగా స్వీకరించడంతో శాలి వాహనులని ప్రసిద్ధి చెందారు. భారత దేశాన్ని పరిపాలించడంతో రాజభాష ప్రాకృతమైంది. అయినప్పటికి వారి మాతృభాష తెలుగే! వారిలో కొందరు మహారాజులు, కవులు ప్రాకృతాల్లో గ్రంథాలు రచించినా, శాసనాలు చెక్కించినా, అందు తెలుగు పదాలెన్నో దొర్లాయి. కారణం వారి మాతృభాష తెలుగు భాష అనేది స్పష్టమే!

" తెలివాహ " ప్రాంతమైన సప్తసింధు గోదావరీ తీరప్రాంతంలో శాలి (వరి) ధాన్యం విరివిగా పండేవి. ఈ వరి ధాన్యపు సిరిని తెలియజేయడానికే వారు వరిధాన్యం (శాలి)

బస్తాలలో పోసిన బండిని ధ్వజంపై చిత్రీకరించుకొన్నారు. దాంతో శాలివాహనులని ప్రసిద్ధి చెందారు. వీరిలో తొలిరాజు శ్రీముఖ శాతవాహనుడు, ఇతడు మహారాష్ట్ర ప్రాంతాన్ని జయించాడు. అక్కడి కన్యనే వివాహమాడి, ఆంధ్ర సామ్రాజ్యాన్ని విస్తరింపజేసాడు. ఇతని తర్వాత ఇతని తమ్ముడు కృష్ణుడు పాలించాడు. వీరంతా పూర్వీకులవలే, యజ్ఞ యాగాది క్రతువులు శాస్త్రోక్తంగా చేస్తూ, అగ్న్యా రాధకులై అంధస్సును (అన్నాన్ని) హవిస్సుగా అర్పించిన ఆంధ్రులే! తెలివాహ ప్రాంతీయులగుటచే తెలుంగులుగా కీర్తి పొంది ఉంటారని కొందరంటారు. మొత్తానికి శాత వాహనులంతా తెలుగువారే! పుదుక్కోట సంస్థానంలోని " వార్తమలై శిలాశాసనం " లో " తెలుంగ కులకాల పురం " అనే గ్రామం ఒకటి ఉందని పేర్కొనబడింది. తెలుగు వీరులైన శాతవాహనులే, శకుల్ని వశం చేసుకొని శక నిర్దేశకులై కీర్తి, నార్జించారన్నది చారిత్రక సత్యం !

తెలుగు తేజాన్ని విస్తరింప జేసిన ఆంధ్రులలో క్రీస్తు పూర్వంఉన్న శ్రీముఖ శాతవాహనుడు సుమారు 23 సం॥ములు పాలించినట్లుగా, తరువాత అతని సోదరుడు కృష్ణ శాతవాహనుడు 18 సంవత్సరములు ఏలినట్లు శాసనాధారాలున్నాయి! తర్వాత సిముక శాతవాహనుని కుమార రత్నమైన మొదటి శాతకర్ణి, తరువాత వరుసగా పూర్ణోత్సంగ, రెండవ శాతకర్ణి, లంబోదర, ఆసీలక, మేఘస్వాతి, స్వాతి, స్కందస్వాతి, మృగేంద్ర శాతకర్ణి, కుంతల శాతకర్ణి, కర్ణి, స్వాతి కర్ణి, మొదటి పులోమావి, అరిష్టకర్ణి, హాల శాతవాహనుడు, పుత్తలక, పురేంద్ర సేన, సుందర శాతకర్ణి, చకోర శాతకర్ణి, శివస్వాతి, గౌతమీపుత్ర శాతకర్ణి, రెండవ పులోమావి, శాతకర్ణి, శివశ్రీ శాతకర్ణి, శివ స్కంధ, యజ్ఞశ్రీ శాతకర్ణి, విజయ, చంద్ర శాతకర్ణి, పులోమావి మొదలైన 36 ఆంధ్ర శాతవాహనులు క్రీ.శ. 225 వ సంవత్సరము వరకు పరిపాలించినట్లు శాసనాధారాలు లభిస్తున్నాయి. వీరులందరూ మన తెలుగు నేల తల్లి కన్న బిడ్డలే! విశ్వ మానవాభ్యుదయాన్ని కోరి, శక నిర్దేశకులై కొందరు ఇతర దేశాలతోపాటు భారత భూమి నేలిన తెలుగు తల్లి ముద్దు బిడ్డలే !

తెలుగు వీరులందరు, ఎన్నెన్నో విధాల శ్రమపడి ఆంధ్రమాత సౌభాగ్యాన్ని భారతమాత సౌశీల్యాన్ని కాపాడారు. భారతీయులు అష్టభోగాలతో అలరారే విధంగా పరిపాలించి శత్రు సమూహాన్ని చీల్చి చెండాడారు. ధర్మ సంస్థాపన కోసం పాటుపడే ఆ ఆంధ్ర తేజాలకు, ప్రజలు కూడ అన్ని విధాల సహకరించారు. ఆసియాలోని సర్దేనియా నుండి వచ్చిన శకులు భారత దేశంలోని ఈ అభివృద్ధిని, సిరి సంపదలను చూచి ఓర్వలేక, స్వార్థ బుద్ధితో సంపదలను స్వంతం చేసుకోవాలని తలచారు. దుర్మార్గులైన శకులు – ఆతతాయినులై భారతీయ సంపదను కొల్లగొట్టడం ప్రారంభించారు. వారి ఆగడాలకు అంతు లేకుండా పోతోంది, శకులలో కొందరు ఆధిపత్యం కోసం అడ్డదారులు త్రొక్కుతూంటే, మరికొందరు శకులు, సిరిసంపదలు దోచుకోవడం ప్రారంభించారు. మరి కొందరు అసహనంతో చెలరేగి, భారతీయ కళా సౌందర్యాన్ని భగ్నం చేస్తున్నారు. వారి వలన ఎన్నెన్నో గుడులు, గోపురాలు నేలమట్ట మయ్యాయి! మన సంస్కృతి సంప్రదాయాల్ని సర్వనాశనం చేయదలచిన శకుల్ని శాతవాహనులు ఎదిరించారు. వారి మదాన్ని అణచి వేశారు. శాతకర్ణి కళింగ ప్రభువైన ఖారవేలుని జయించాడు. దక్షిణాపథాధిపతియై సుస్థిర పాలన సాగించాడు. తర్వాత రెండవ శాతకర్ణి 58 సంవత్సరాలు

పరిపాలించి, శాలివాహన ధ్వజాన్ని మరింతగా తూర్పున కూడా ఎగిరేలా చేశాడు. తర్వాత వచ్చిన కుంతల శాతకర్ణి క్రీ.పూ. 57వ సంవత్సరంలో, అధికార మద మత్త చిత్తులై అక్రమాలు చేసే శక్తుల్ని చిత్తు చిత్తుగా ఓడించి, తరిమి తరిమి కొట్టి, తన రాజ్యాన్ని పాటలీపుత్రం వరకూ విస్తరింపజేశాడు. భారత దేశపు చక్రవర్తిగా పాలించి, ఆంధ్రుల శాలివాహన ధ్వజాన్ని పాటలీపుత్రంలో ఎగురవేశాడు. ఇతని కాలంలోనే గుణాఢ్యుడు – " బృహత్కథ " రచించాడు.

" శ్రీమాలవ గణామ్నాతే ప్రశస్తే కృతే " – అనే దాన్ని బట్టి విక్రమ శకం మాలవ గణ కృతమని నిర్ధారింపబడింది. దీన్ని బట్టి క్రీస్తు పూర్వం 57వ సంవత్సరంలో ప్రారంభమైన కాలమానం, తొలి చారిత్రాత్మక విక్రమాదిత్యుని పరమైనదన్న డా॥ ఆర్. భండార్కర్ అభిప్రాయాన్ని పరిశీలిస్తే, క్రీ.పూ. 57వ సంవత్సరంలో శకులను ఓడించి, విక్రమాదిత్య బిరుదాంచితుడై " విక్రమ శకాన్ని నిర్దేశించినవాడు, కుంతల శాతకర్ణియే ! అతడే శకుల్ని జయించడంతో ' శక ' కర్తగా చరిత్ర పుటలలో మిగిలాడు. నాటి నుండి విక్రమ శకం ప్రారంభమైంది. ఇలా " శక " శబ్దం పుట్టి వెలుగు చూసింది.

క్రీస్తు అనంతరం, కూడా పూర్వం నుండి వెలుగు చూసిన ఈ " శక " శబ్దాన్ని " యుగం " గా పరిగణించి, క్రీస్తు " శకం " – అని మనవారు పేరు పెట్టుకొని యుండవచ్చు. అదే ధోరణిలో యుధిష్ఠర (ధర్మరాజు) శకాదులు అనే శబ్దాలు వచ్చి ఉండాలి. " శక " శబ్దానికి – సుప్రసిద్ధుడగు రాజు రాజ్యారంభంతో పరిగణింపబడు కాలవిశేషమనే అర్థం నిఘంటువులో ఉంది.

క్రీ.శ. 1వ శతాబ్దిలో హాలుడు రారాజై " గాథా సప్తశతి " ని రచించి ప్రశంసలందుకొన్నాడు. తర్వాత వచ్చిన రాజులలో శివస్వాతి శాతవాహనుడు శత్రువులను జయించి, భారతదేశాన్నంతా పరిపాలించాడు. తర్వాత ఆ మాతరీపుత్ర శివస్వాతి, శక నృపుడైన "భూమకుని" సంహరించి, శకసేనను వశం చేసికొని శకసేనుడై " శాలివాహన శక కర్త " గా అయ్యాడు. అందుకే శాలివాహనశకం, మాతరీ పుత్ర శివస్వాతి శకసేన నిర్ణీతం! ఇది క్రీ.శ. 78 వ సం॥ము శాలివాహన శకం మార్చి నెల 21/22 వ తేదీలలో ప్రారంభమౌతుంది. తర్వాత ఆంధ్ర శాతవాహనులు చాలామంది పరిపాలించారు. క్రీ.శ. 225 సం॥లో అంటే శాలివాహన రాజులు 456 సంవత్సరాలు పరిపాలించిన తర్వాత, శాతవాహన సామ్రాజ్య సూర్యుడస్తమించాడు. కానీ, ఆ ఆంధ్ర శాతవాహనుల శౌర్య ప్రతాపాలు ఆచంద్రార్కం నిలిచేవే! గౌతమీ పుత్ర శాతకర్ణికి " ఏక బ్రాహ్మణస " – అనే విశేషణం వాసిష్ఠీ పుత్రశాతకర్ణి " నాసిక శాసనంలో సుస్పష్టంగా ఉంది. ఆ శాసనంలోనే ఏకకుసస, ఏక ధనుధరస, ఏక బ్రహ్మణస – ప్రాకృతం, – అని లిఖింపబడి ఉంది.

ఏకాంకుశస్య, ఏక ధనుర్ధరస్య, ఏక బ్రాహ్మణస్య – (సంస్కృతం)

అతడు, అశ్వమేధ, రాజసూయ యాగాలు చేసినట్లుగ శాసనాధారాలున్నాయి. అందుకే అతని ధర్మపత్నికి – " దీర్ఘ వ్రతయజ్ఞ దీక్షిత " – అనే బిరుదు కలదని శాసనంలో ఉ ంది. ఇవన్నీ పక్షపాతం లేకుండా పరిశీలిస్తే శక నిర్దేశకులైన శాతవాహనులు తెలుగు వారేనని, వారు సాటిలేని మేటి బ్రాహ్మణులేనని తెలుస్తుంది! కనుక శాతవాహనులు శక నిర్దేశకులైన తెలుగు బ్రాహ్మణులేననుట నిర్వివాదాంశము! శాతవాహనులలో కుంతల

శాతకర్ణి – ప్రజలను పీడించే శకుల్ని జయించి, భారత దేశానికే చక్రవర్తియై " విక్రమ " అనే బిరుదంతో ప్రప్రథమంగా శక నిర్దేశం చేసి విక్రమశకాన్ని స్థాపించాడన్నది సుస్పష్టమే. నేడు, విక్రమ శకం 2077 నడుస్తోంది. క్రీ.శ. 2020+57 క్రీ.పూ. = 2077 ఈ విషయమంతా విపులంగా బ్రహ్మగుప్తుని ఖండ ఖాద్యక జ్యోతిష గ్రంథానికి ఆమరాజు రచించిన " భావటీక " లో స్పష్టంగా ఉంది. ఇంకా మరికొన్ని గ్రంథాలలో కూడా ఉంది.

"శకానాం మ్లేచ్ఛ రాజానస్తే యస్మిన్ కాలే విక్రమాదిత్యేన వ్యాపాదితః "
న శక సంబంధీ కాలః శక ఇత్యుచ్యతే – భావటీక, ఆమరాజకృతం.

అయితే ఇదంతా ఈనాటి తరం వారికే చాలా మందికి తెలియదు. యేసుక్రీస్తు కాలమే శకంగా అంటే ఒక యుగంలో పశ్చిమ దేశాలచే గుర్తింపబడి, నేటికి క్రీ.శ. 2020 సం॥ము లవుతుంది. దీనినే స్వీకరించి అనుసరిస్తున్నారు. అయితే, అసలు మనకు "శక" గుర్తింపు తెచ్చినవారు, తెలుగు వారగు శాతవాహనులే! దాంతో శకాలెన్నో – ఆ తర్వాత యుగమనే అర్థంలోనే పుట్టుకొచ్చాయి.

ఆంధ్ర శాలివాహనుల కాలంలోని వాడగు కుంతలశాతకర్ణి శకుల్ని ఓడించి, విక్రమాదిత్య బిరుదాంచితుడై, విక్రమ శకాన్ని ప్రారంభించాడు కదా! నేడు, విక్రమ శకం 2077 నడుస్తుంది. 2020+57 =2077. ఈతడు, శక వంశీయుడైన సహపానుని జయించి, ఆనాడే శక నిర్దేశకుడైన తెలుగు వీరుడు. ఈ తెలుగు తేజం నాటిన బీజమే "శకం" !

ఈ సందర్భంలో, ఓ ముఖ్యమైన విషయాన్ని పరిశోధకులు గమనించాలి. శకుల్ని కుంతల శాతకర్ణి జయించాడే కానీ, అతడు శకుల్ని వశం చేసికోవడంకాని, వారి నాయకులను చంపడం కానీ చేయలేదు. అతని స్వభావ మట్టిది కాబోలు ! వారిని జయించి, తరిమి కొట్టాడు. పరాజయాన్ని పొందిన శక సేన చాలా బలిష్టమైంది. పారిపోయిన వారంతా ఏకమయ్యారు. మరలా కొంత కాలానికి పుంజుకొన్నారు. కుంతల శాతకర్ణి ఉన్నంత వరకూ, దాగి ఉన్నారు. అతని విక్రమం ముందు నిలువజాలక దాగిన శకులు, అతని మరణానంతరం వచ్చిన రాజులపై విరుచుకుపడ్డారు. సుమారు 135 సం॥ములు అడపా, తడపా పోరు సాగిస్తూనే ఉన్నారా శకులు! వారి మదాన్ని అణచే సర్వ సమర్థుడైన శాలివాహన వంశ వారసుడు తెలుగు జాతి జ్యోతి మాఠరీ పుత్ర శివస్వాతి – క్రీ.శ.78 సం॥ములో కరవాలం దూసాడు! పదునెక్కిన వాని కత్తికి, శకనాయకుని కుత్తుక తుత్తునియలైంది. దాంతో శక సేన భయపడింది. వాని బల పరాక్రమాలకు దాసోహమనే స్థితికి శకసేన వచ్చేలా చేసికొన్నాడు. శాశ్వత పరిష్కారంగా శకసేనను లొంగతీసికొన కలిగితే, శక నిర్దేశకుడై తాను భారత దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించవచ్చునని తలచి, అలాగే సాధించి, శకసేనాధీశుడై శక నిర్దేశకుడై తెలుగు వీర వజ్రంలా విశ్వ వినీల గగనాన ధృవతారగా నిలిచాడు. శాసనాల ఆధారంగా లభించిన శాతవాహనుల చరిత్ర పరిశోధిస్తే, శక నిర్దేశకులు తెలుగు వీరులే! సప్త సింధుజులే.

సౌరాష్ట్ర, మాళవ సామ్రాజ్యాలకు ప్రభువైన శకనృపుడు భూమక మహారాజు, ఈతడు అరవీర భయంకరుడు. ఈతడే గ్రీకు నౌకలను సౌరాష్ట్రానికి తరలించే రక్షక భట వర్గం కల మహావీరుడు! అతనిని జయించడం అంత సులభమేమీ కాదు, కానీ వానిని జయిస్తే కానీ, శక సేన వశం కాదు. శకసేన అత్యంత బలమైంది. ఎలాగైనా దాన్ని వశం

చేసుకొని తీరాలనే పట్టుదల కలిగింది. దాంతో మాఠరీ పుత్ర శివ స్వాతి తెలుగు తేజం ఉత్తేజాన్ని పుంజుకున్నది.

అప్పటికి – 135 సం॥ముల క్రితం అంటే – క్రీ.పూ. 57వ సంవత్సరంలో కుంతల శాతకర్ణి – " విక్రమాదిత్యుడై " – పరాక్రమ శాలియైన సహపానుని ఓడించి, ప్రసిద్ధ పట్టణమైన భరుకచ్ఛపాన్ని జయించి, నేటి (బ్రోచ్) తన సంస్కృత భాషా గురువైన శర్వ వర్మకు గురు దక్షిణగా సమర్పించాడు. ఈ విజయమే కుంతల శాతకర్ణిని, విక్రమాదిత్యుని చేసి, ఆనాడు తొలుదొల్త విక్రమ శక నిర్దేశం చేయించింది.

క్రీ.పూ. 57 సం॥ము నుండి క్రీ.శ. 78 సం॥ము లోపున – శకులు ద్విగుణీకృత బలశౌర్యాలను సముపార్జించి, భూమకుని సారధ్యంలో యుద్ధానికి సన్నద్ధులై ప్రజల్ని పీడిస్తున్న తరుణంలో – మాఠరీ పుత్ర శివ స్వాతి, భూమకునిపై యుద్ధాన్ని ప్రకటించాడు. మహాశూరుడు, అరవీర భయంకరుడైన భూమకుని ఎదుర్కొన్నాడు. నన్నెవడూ జయించలేడనే అహంకారంతో, మదాంధుడై భూమకుడు పోరు సాగించాడు. ఆ యుద్ధమే భయంకరంగా సాగుతోంది. రెండు కొండలు ఢీ కొన్నట్లుంది. ఆ యుద్ధానికి సాటి ఆ యుద్ధమే అనిపిస్తుంది. దిక్కులు పిక్కటిల్లుతున్నాయి. శివస్వాతి, అపర రుద్రుడైనాడు, ధర్మదేవత, అతని పక్షాన కాలూనింది. అంతే! మహావీరుడై విజృంభించాడు. దొరికిన వాడిని దొరికినట్టేనరికాడు. భూమకుని ఢీకొన్నాడు. అదును చూసి, పదునైన తన కత్తితో అతని కుత్తుక నరికేశాడు. ఆ చిత్ర వధను కనులారా చూసిన శకసేనా వాహిని వాని బలపరాక్రమాలకు, శక్తి యుక్తులకు చకచ్ఛకితమైంది. వేరు మార్గంల లేక శకసేన, శివ స్వాతికి వశమైంది. దాంతో మాఠరీ పుత్ర శివ స్వాతి "శక సేనుడై " శాలివాహన శకాన్ని సుస్థాపితం చేశాడు. 28 సంవత్సరములు, యావత్ భారతదేశాన్ని ఏకచ్ఛత్రాధిపతిగా పాలించి, శాలివాహన శక కర్తగా ప్రపంచ చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించపబడిన వాడే శివ స్వాతి ! ఈ తెలుగు తేజమే " శక " నిర్ధేశకుడు.

క్రీ.శ. 78 సం॥ము నుండి శాలివాహన శకం ప్రారంభమైంది. నేటికి 1942 వ శాలిశకం నడుస్తోంది. క్రీ.శ. 2020–78= 1942.

" రాజ్ఞః మాఠరీపుత్రస్య శక సేనస్య" – అని కన్హేరీ శాసనంలో ఉంది! అని శాసనంలో ఉంది! ఆంధ్ర శాలివాహన చక్రవర్తులలో భారత సామ్రాజ్యాన్ని ఏలిన తిరుగులేని సార్వభౌముడు, శాలివాహన శక నిర్ధేశకుడైన తెలుగు తేజం శివస్వాతి శక సేనుడు! శాలివాహనుల తర్వాత పాలించిన రాజులలో చాలా మంది తమ శాసనాల్లో శాలివాహన శక నిర్ధేశం చేశారు. ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు శ్రీ జయంతి రామయ్య పంతులు గారు తమ శాసన పద్య మంజరిలో శాలివాహన శక సంవత్సరాలు శాసనాలపై ఉన్నవి ఉన్నట్లుగా తెలిపారు. శాలి వాహన శక వర్షంబులగు 1502 (1502), శాలివాహన శక వర్షంబులు వేయినేనోట యిరువదియేడు చనిన ...మొదలగున్నవి. ప్రాచీన శాసనాలపై ఉన్నాయి. ఈ విధంగా విక్రమ, శాలివాహన శక నిర్ధేశకులిద్దరూ తెలుగు వారే! విక్రమ, శాలివాహన శకాల రెండింటినీ తెలుగువారే స్థాపించినప్పటికినీ మనం శాలివాహన శకాన్నే పరిగణ లోనికి తీసికొంటే కుంతల శాతకర్ణిని, శివస్వాతిని, ఇద్దరిని స్మరించినట్లే! అంతే కాదు వారి వంశాన్ని, ధ్వజాన్ని గౌరవించినట్లే కదా! పైగా తెలుగు వారమంతా మొన్నటి

వరకే కాదు, నేటికీ శాలి (వరి) ధాన్యాన్ని పండించి, బండ్ల కెత్తించి, పది మందికి పంచి ధర్మాన్ని స్థాపించేవారని, అంధస్సుచే (వరి అన్నం) దేవతలను, ఆ హవిస్సులచే తృప్తి పరచే వారని తెలిపే ఇంతటి అర్థాన్ని శాలి వాహన శబ్దంలో పొందుపరచినట్లు ధ్వనిస్తుంది. పైగా శాతవాహనులు, శాలివాహనులుగా ప్రసిద్ధి చెందిన భారత దేశాన్నంతటిని పరిపాలించిని విషయాన్ని గుర్తు చేసే శాలివాహన శకం, భారతీయులకు మరువరానిది, ఆంధ్రులే కాదు, యావద్భారత దేశ ప్రజాళి శాలివాహనులకు ఋణపడి ఉంది. అరాచకాలను సృష్టించే ఆతతాయినులైన శకుల్ని వశపరచుకోవడమే కాక, మన శివ స్వాతి సౌర్వభౌముల వారు శక నృపుని సంహరించి వారి దుర్మార్గాలను కూకటి వేళ్ళతో పెకలించి వేశారు! పైగా శక సేనను వశం చేసికొన్న మహానాయకుడని కీర్తింపబడినాడు! శక సేనలచే సేవలు చేయించుకొన్నాడు. ఏ విధంగా చూచినను కుంతల శాతకర్ణి విక్రమం కన్నా శివస్వాతి పరాక్రమం బుద్ధి చాతుర్యం ఊహాతీతాలు! అవి భారతీయులకు – అనుపమాన ప్రసాదాలు.

ఇంత మాత్రం చేత మూల పురుషుడైన వానిని విస్మరించుటయా! అతడే కదా మొదట శకుల్ని జయించింది, అనవచ్చు! కానీ, విక్రమాంక బిరుదాంకితులు చాలా మంది ఉన్నారు. 1. శకారియై తన పేర ఒక శకాన్ని స్థాపించిన విక్రమాదిత్యుడొకడు. 2. గర్ధభిలుని ఓడించి శకుల్ని ధ్వంసం చేసిన విక్రమాదిత్యుడొకడు (జైనుల గాథ). 3. మహాదాతగా వర్ణింపబడిన విక్రమాదిత్యుడొకడు (గాథా సప్తశతి). 4. గుప్త చక్రవర్తులలో ఒకడైన చంద్రగుప్త విక్రమాదిత్యుడొకడు. 5. విషమ శీలుడనే పేరుగల విక్రమాదిత్యుడొకడు (కథా సరిత్సాగరం). ఇలా ఎందరో విక్రమాదిత్యులున్నారు. విక్రమ వంశం అంటే ఎవరిదనే ప్రశ్న రావచ్చు. కానీ, శాలివాహన శకం అంటే వారిద్దరినీ మనం స్మరించి, గౌరవించినట్లే! అందుకే శాలివాహన శకం అన్నారు దైవజ్ఞులు. విక్రమ శకం అంటే శివస్వాతి రాడు, సరికదా, మొత్తానికి ఎవరోతేలదు! కనుక, తెలుగు వారి శౌర్య ప్రతాపాలకు చిహ్నంగా నిలిచిన శాలివాహన శకాన్ని కూడా స్మరించాలి. కొన్ని పత్రికలు కొన్ని పంచాంగాలు నేటికి ప్రచురిస్తున్నాయి. ఆయా పత్రికా సంపాదకులకు, దైవజ్ఞులకు, ఈ తెలుగు సాహిత్య పరిశోధనాత్మక వరివస్యా మర్మజ్ఞుడగు ఆకొండి విశ్వనాధాక్షుని వినమ్ర పూర్వక ధన్య వాదాలు.

నిజానికి పవిత్ర భారతదేశమే, జాతీయ స్థాయిలో శాలివాహన శకాన్ని మరింతగా గుర్తించి, ప్రజా హృదయాల్లో నర్తించేలా ప్రవర్తింప చేయాలి. శాలివాహన శక వైభవ ప్రాభవాలు భావితరాల వారికందించాలి! భారతీయులు నందించాలి. విశ్వ ప్రజాళి స్పందించాలి. అందుకే శక నిర్ధేశకులు, తెలుగు వారేనని సప్తసింధు గోదావరీమతల్లి ప్రాంతీయులేనని, కంచు ఢక్కా మ్రోగించి అక్షరాక్షర శంఖాన్ని పూరించి ప్రపంచానికి చాటి చెపుతున్నాడీ సద్వైమర్శిక రిరంసువు, డా॥ ఆకొండి విశ్వనాథాఖ్య శ్రౌతి.

శాలివాహన శకానికీ జై!

తెలుగు జాతికీ జై జై !! భారత మాతకీ జై జై జై !!!

అసతోమానద్గమయ- తమసోమాజ్యోతిర్గమయ - మృత్యోర్మాఅమృతంగమయ

ఓం శాంతిః శాంతిః శాంతిః

THE TELUGUS – THE INCEPTORS OF ' SAKA '

Salivahana Sakha – 1942 -2020 AD

- Written by Bharatee Ratna, Darsanacharya **Dr. Akondi Viswanadham**

Bharat is the sacred land where our vedas have gifted knowledge to the entire world. May aliens have relentlessly tried to grab the fabulous riches of this great country and have plundered the wealt. Some of them even ruled this land and subjected the natives to untold misery and suffering. Among them the most cruel were the sakeas. They migrated from surderia and invaded Bharat and assassinated Gardhabhila, the emperor and occupied Ujjain. Later on they conquered Malava and Sourashtra and started harassing the natives. So much resistance to their tyranny began from the Guptas' time, Many Indian kings fought against the sakas. Saptha Sindhu vasi Vikramadithya, the most valiant of Andhra Sathavhana Kigs, Vikramadithya defeated the sakas as far back as 57 BC and established the 'Viktramasaka'. One hundred and thirty five years, Hence the sakas once again regained their strength. However, Mathari putra Sivaswati killed the leader of the sakas and reestablished the salivahana saks in 78 A.D., He became historically renowned as saka, Yavana, Pallava, Nishudana. He ruled Bharat, Shining like a respledent gem in all its splendour. Many of this clan ruled the country ably and bequeathed our culture to the succeeding generations.

Satavahanas, the celebrated kings rules Andhradesa for 456 years from BC 230 to 225 Ad. and they were known for their peity. While some of them ruled Andhradesa, some others held away over entire Bharat which fact is borne out of edicts. They were famous as Andhra Satavahanas. Their Region was written down as a golden Era, their capital being Srikakula and scholars are of the opinion that the present Srikakulam was srikakulam sirkkolanu formerly. Later on Dhanyakataka and pratishtnapuram were the second capitals. As per their edicts it is clear that the valour, culture and glory of Andhra flournished during their region. They were instrumental in elevating the prestige of Andrha and spreading it the whole length and breadth of the Country. They even annexed Magadha Kingdom and ruled supreme. Conquering the sakas pride liquidating their leader and taking over their legions and establishing the Saka era they had their names inscribed in gold in the pages of history. Though some of them were responsible for vikram Saka and other salivahana saka, still salivahans saka is taken as the standard. Many reasons can be advanced in proof this theory.

Even 57 years prior to B.C. Kuntala Satakarmi subduced the anarchy perpetrated by the surderians and founded the saka. Subsequently as the saka came to be considered or written as Era (Yuga) Christian Era was also indicated as Christ Saka. All the same prior to the advent of freedom Salivahana saka was not under valued by Andhras. Even today there are people who still memorise that. So much so it behaves the Indian as well as Andhra Pradesh Govt., to perpetuate this truth that Andhras (Telugu) were the founders of Saka and pass it on to future generations also. It must gain currency and popularity at the National as also International level and the responsibility lies on the shoulders of the people of Andhra. So let us recapitulate their glorious history at least in an elementary manner. Hand it down to posterity and spread the message far and wide.

In the Kaliyuga, many Andhra kings safeguarded the culture and the language of Andhras down the ages. Many foreigners tried to malign our culture and rob our wealth and damaged countless idols and even pillaged the virginity of many women

and also massacred thousands of people. Among them the sakas were dominant. They came to this country with the intention of settling down here. They occupied the major part of the land. They created have in Raja's and Maharaja's, Malava, Vidarbha, vidisa etc., They styled themselves as 'Rajas' and ruled the land.

At that time Magadha was under the rule of 'kanvas' and their capital city was patalipura situated on the banks of Gangs. Pratishtanbapuram was on the banks of Godavari in the south and this was Kanvas's second capital. The Chief of army was Srimuka Satavahana. Simukasatakarni. He was a celebrity having performed Yagna and Yaga. The ruler of Magadha was susarms who was a bad rules. So simuka Satavahana liquidated him and established the Andhra Kingdom. This Simuka was an exceptional powerful person as mentioned in the "Bhavishyottara purna', Further with the climination of Susarma the last vestige of 'sungas' was eliminated and the way was paved for the founding of 'Andhra Salivahana Sakam', for about four centuries the region of Salivahanas went on uninterrupted despite a few hassles now and then. **"Srimukah Satakarnistu Yamahuh balinam janah "Bhavishyat Purana'.**

SALIVAHANAS / SATAVAHANAS:

Being born in the surya clan they came to be known as 'Saptavahanulu' having a seven, horse driven chariot. They were the Brahmins born in the surya clan according to certain edicts. The other forms of 'Saptavahana' are 'Sattavahana' and Satavahana' hence the affelation 'Satavahana' as affirmed by edicts. As they had adapted the 'saptavahana' as their insignia, they bacame famous as 'salivahanulu', Prakruta language came to be the national language as the salivahanas ruled Bharat. Not with standing this fact. Telugu was their mother tongue. Some of them wrote poetry and books in prakruta add inscribed edicts, still they contained many Telugu terms for their mother tongue was Telugu. The Saptha Sindhu Godavari delta abounded in paddy crop. As if to symbolize this the salivahanas carried the grainfilled cart on their standards (flags) as an insignia. Hence the name 'Salivahanulu', The first of their kings was srimukha Satavahanudu. He conquered Maharastra and marrying a Maharastrian expanded the Andhra Kingdom. He was succeeded by his brother Krishna. They all were Andhras who after the manner of their ancestors performed the vedic rituals like Yagna and Yaga and worshipping the fire God offered cooked rice. As they belonged to the Godavari territory (televahaka) they came to be known as Telugus. However all Satavahanas are Telugu people. In the 'Varthamali Stone edict, of Pudukkotai it is mentioned that there was a village called "Telunga kulakalapuram', So it is a historical fact that the Andhra warriors, Satavahanulu subdued the sakas and became famous by founding the 'Saka' era.

Prominent among the Satavahanas, Srimukha satavahana, who spread the fame and name of the Andhra glory, ruled for about 23 years and his brother Krishna for eighteen years later on the son of Simuka Satavahana and then a host of the Satavahans dynasty, purnotsangs, Satakarini II, Lambodara, Asilaka, Meghaswati, Swati, Skands swati, Mrugendraswati, Karni, Kuntala Swati Karni, Swati Kaml, Pulmavi 1. Aristakani Halastavshane, Puttelaka, purendrasena, Sundarasalakshmi, Chakra Satakarni, Siva Swathi, Gowthamiputhra Satakami, Pulomavi II, Satakarnl, Siva Sri Chatrapana Satakarni, Siva skands, Yagnasri, santakami, vijaya, Chandra Sri satakami, Pulo mavi ruled till 225 AD, as established by edicts. All of them were the beloved progeny of the Andhra Land, Many Andhra Warriors strove their best to safeguard the prosperity of their land and the integrity of the Country. They reveled in riches and the kings ruled to the joy of people and annihilated the enemies. They cooperated in all ways for the establishment of 'Dharma'. The sakes hailing/migrating from surderia in Asia were so

jealous of the affluence of the people of Bharat and ravaged the country with selfish interest and tried to occupy this rich country. They ravaged our temples and plundered our wealth and indulged in all sorts of vandalism. It reached a saturation point and became insufferable. Then our Satavahanas resisted them, subdued them and put an end to their devastain. Not only that, they (Satakarnis) established Andhra rule and held the flag of Victory high. They ruled the land for many years satakami defeated the King of Kalinga and established a steady rule in the south region. It was Kuntala Satakarni who droce, away the arrogant sakas in 57 B.c., and it was during his regionn Gunadhya, the renowned poet wrote "Bruhatkadha'.

'Srimalva Ganamnate pasate krute', it is evident from this that the Saka era (was the fruit of) owned it estsablishment to Srimalva. According to Dr. G.R.Bhandarkar also Kuntala Satakami was the king who founded the Vikrama saka era defeating the sakas in 57 BC. Thus 'Saka' had its beginning and became vogue and saw the light of day. After the death of Christ the word 'Saka' was mistakenly identified with 'yuga' and Christian era came to be considered 'Kristu saka' In the same manner 'Yudhistara saka' must also have come into existence. Subsequently it might have been given the meaning 'the beginning of the rule of a great king'.

During the first century AD., Hala becoming the emperor wrote "Gandhasapta Sati", and earned accolades, Sivaswati Satavahana among the succeeding Kings conquered the enemies and established his rule over Bharat. That Matariputra Sivaswati, defeated the saka king Bhumaka and taking into account his control saka army became 'Sakasena', the founder of 'salivahana Saka, Therefore 'Salivahana Seka' was ordained by Matariputra Sivaswati Sakasena. This would have begin on 21/22 March of Salivashana saka in 78 AD. The Andhra Satavahanas ruled for about 456 years and the Sun of their region set, but their valour and bravery would remain permanently in Andhra History as long as the Moon and the Stars is there. Gauthami Balasri was the queen of and wife of Sivaswati and their son was Gauthami putra Satakarni and his wife was Vasista. Gautami Blasri was not only a queen wife, but also a queen mother. Gauthami Putra Satakarni had the sobriquet "Ekabrahmanasa' according to the 'Nasika' edict. It was mentioned in that edict as 'Ekakusasa'. 'Ekadhnudhrasa', 'Ekabrahmanasa'. He also performed 'Aswamedha' and Rajasurya. So much so his wife was known as 'Dirghvratayagna dikshita', If all these are studied dispossionates, it becomes clear that the founders of the 'saka Era' were Telugus and were also Brahmins. As at present the 2077 year of Saka era (2020 AD =57 BC) All this clearly mentioned in the preface of Amaraju to Brahmagupta's book on Astrology, 'Khadakhadyaka' and also in some other books.

'Sakanaammlecha rajanaste Yasmin kale vikra madityena vyapaviditah sa Saka sambandhi kalah saka ityuchyate - Amaraja Krutha Bhava Teeka.

Unfortunately many of the moderns are not aware of this. So they accept the life span of Christ as Saka (Yuga) and following. So, the present year 2020 AD. But the thing is that it was only Satavahanas who gave recognition to 'Saka'. So many subsequent Sakas were identified as 'Yugas'. Among the Satavahanas, Kuntala Satakarni was prominent and he defeated Saka king Sahapana and sowed the seed of Saka era.

At this juncture an important point is to be remembered. Kuntala Satakarni merely defeated and drove away the sakas, but didn't indulge in their messacre or suppression. May be, it was his nature. The sakas remained dormant as long as Kuntala Satakarni was alive, as he was powerful. However, they mustered strength and attacked the weak successors of Kuntala Satakarni. For almost 135 years they

have persistently persecuted the natives till another powerful king Matariputra Siva Swati came along in 78 AD and liquidated the then leader of the sakas and made the sakas bow down before him and consolidated the state rule.

The emperor of Saurastra Malava Kingdom, Saka king Bhumaka was a formidable person. He was the leader of the army that diverted the Greek ships to Saurastra. He was not easily conquerable. Unless he was defeated, the Saka army could not subdued. Consequently Matariputra Sivaswanti resolved to conquer the saka army. Even 135 years before i.e., 57 BC., Kuntala satakarni, called Vikramaditya' defeated the mighty Sahapana and occupied the famous harbor town Bharukachapa and made a gift of it to his Sanskrit Teacher Sarvavarma and became instrumental in establishing Saka era.

During 57 BC and 78 AD, the sakas regained their strength and under the leadership of Bhumaka started harassing people. The Matari Putra Sivaswati encountered Bhumaka. The battle went on fiercely. It was a clash of Titans. The battle field was reverberating with battle cries. Sivaswati went on the rampage and as Dharma was also on his side he encountered Bhumaka and beheaded him. Taking this as the clue the soldiers of Sivaswati made short work of Bhumaka's army and in no time the enemy surrendered. It was a magnificent Victory.

It was also the beginning of a glorious era, the 'Salivahana saka' sivaswati ruled for 28 years without any hitch or hassle and his name as the founder of 'saka era' would be inscribed in flaming letters in the annals of Andhra history.

'Rajgnah Matariputrasya Sakasenasya]', Kanheri edict. The enowned histrorian Sri Jayanti, Ramaiah Pathulu in his poetic compositions on edicts mentioned about 'Saka' years as they were.

Thus Vikrama and salivahana 'saka' Founders were Andhras. Even if only the salivahana saka is taken into recokoning kuntala satakarni and sivaswati, both of them are perpetuated in our memory. It is also honouring the standard (flag) of their clan. Moreover all the Telugus are even today Sali (Paddy) vahanas. So much it meant by Salivahana i.e., the Andhras are the producers of paddy (Sali) and offer cooked rice as offering (havissu) in the performing of Vedic rituals like Yagna and yaga. Further the fact, that the salivahanas ruled the land with aplomb (self assurance) and were also the founders of the salivahana ska, can never be forgotten. Not only Andhras but the entire people of Bharath are indebted to them. The valour of Kuntala Satakami and the intellectual eminence and war strategy blessing of God to Andhra, as the two noble and renowed Kings gave a local habitation and a name 'to Andhras of this Land'.

Another interesting fact is that beside the Vikramadityas mentioned above, there are quite a few other vikramadityas also, equal great and glorious. Some of them are 1. The one who established the saka era 2. One who demolished Gardabbila and the sakas (jain Stories) 3. The one who was extolled as a person known for his chartiable nature (Gadhasaptasati) 4. The one known as Chandragupta Vikramaditya among the Gupta kings 5. The one with the name vishamaswela (Kathasaritsagar). Therefore the appellation 'Vikrama Saka' army raise may doubts regarding the progenitor. So much so salivahana saka the symbol of the red out able velour of Andhra Must be honoured by every News paper, Monthly and all Journals by adapting the Salivahana Saka along with the Christian era. It is the bounded duty of both the State and Central Govts., to see to it that Salivahana saka is duly respected thereby paying due homage to the ancestors of Andhra and the founders of this glorious era.

Victory to Salivahana Saka! Victory to Telugus! Victory to Bharath !

శ్రీ సూక్తి ప్రకాశిక

'సహజ పాండిత్య 'తర్కకోవిద' 'విద్యావిభూషణ' 'తత్త్వ శాస్త్ర పారంగత'
శ్రీ గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజులు శర్మ, పుష్పగిరి సంస్థాన పండితులు

శ్లో॥ శ్రీ పుష్పగిరి పీఠేశం చన్ద్రమౌళీశ సేవకమ్।
నృహింహ భారతీం వన్దే వేదవేదాన్త సేవధిమ్॥

శ్లో॥ ఆకొండి విశ్వనాధేన కృతా శ్రీ సూక్త దీపికా।
పీఠికా రచ్యతే ఽస్మాభిః శ్రీ సూక్తీనామ్ ప్రకాశికా॥
"జాయ మానో వై బ్రాహ్మణ స్త్రి భి ర్ఋణై ర్ఋణవాన్ జాయతే
"యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః స్వాధ్యా యేన ఋషిభ్యః"

బ్రాహ్మణుడు పుట్టుక తోడనే మూడు ఋణములతో బుట్టును మొదటిది దేవ ఋణము. రెండవది పితృ ఋణము. మూడవది ఋషి ఋణము. ఈ మూడు ఋణములను దీర్పని వానికి మోక్షము లభింపదని వేదము చెప్పుచున్నది.

శ్లో॥ ఋణాని త్రీణ్యపాకృత్య మనో మోక్షే నివేశయేత్।
అనపాకృత్య మోక్షం తు సేవ్యమానో వ్రజత్యధఃll (మను-6-35)

బ్రాహ్మణుడీ మూడు ఋణములను దీర్చి మనస్సును మోక్షమునందు యోజింప వలయును. ఈ మూడు ఋణములను దీర్చకుండ మోక్షమునకై ప్రయత్నించు వాడధోగతి పాలగును.

శ్లో॥ అధీత్య విధివద్వేదాన్ పుత్రాం శ్చోత్పాద్య ధర్మతఃl
ఇష్ట్వా చ శక్తితో యజ్ఞైర్మనో మోక్షే నివేశయేత్॥ (మను - 6-36)

విధి పూర్వకముగా వేదముల నధ్యయనింపవలయును. దీని వలన ఋషి ఋణము తీరును. ధర్మపత్ని యందు బుత్రులను గనవలయును. దీని వలన బితృణము తీరును. యధాశక్తిగా యజ్ఞములు చేయ వలయును. దీని వలన దేవ ఋణము తీరును. ఇట్లు మూడు ఋణములను దీర్చిన పిమ్మట మనస్సును మోక్షము వైపునకు మఱలింప వలయును.

శ్లో॥ అనధీత్య ద్విజో వేదా ననుత్పాద్య తథా సుతాన్।
అనిష్ట్వాచైవ యజ్ఞైశ్చ మోక్ష మిచ్ఛన్ వ్రజత్యధఃll (మను - 6-37)

వేదాధ్యయనము గావింపక యనగా ఋషి ఋణము దీర్చక, సుతులను గాంచక యనగా బితృఋణము దీర్పక, యజ్ఞములు చేయకయనగా దేవ ఋణము దీర్పక మోక్షమును గోరువాడధోగతిని బొందునని మనువుపదేశించినాడు.శ్లో॥ వేదోఽఖిలో ధర్మమూలమ్ ॥ (మను - 2-6) వేదమే సకల ధర్మములకు మూలము. వేద మేవ సదాభ్యసేత్ (మను

2-166). వేదమేవాభ్యసేన్నిత్యమ్ (మను -4-147), నిత్యము వేదమునే యభ్యసింప వలయును. వేదా భ్యాసోఽ స్వహం శక్త్యా (మను-11-245) యధాశక్తిగా బ్రతి దినము వేదాభ్యాసము చేయువాని పాపము లన్నియు నశించును. వేదాభ్యాస స్తపో జ్ఞానమ్ (12-31) వేదాభ్యాసమే సాత్త్విక లక్షణము. వేదాభ్యాస స్తపోజ్ఞానమ్ (12-83) వేదాభ్యాసమే మోక్షప్రదము - అని యీ విధముగా మనువు తన స్మృతిలో వేదాధ్యయన మహిమను బదే పదే యుగ్గడించినాడు. "బ్రాహ్మణేన నిష్కారణో ధర్మః షడంగోవేదోఽ ధ్యే యోజ్ఞేయశ్చ' షడంగ సహితముగా వేదాధ్యయనము గావింపవలయును. వేదార్థమును నేర్వ వలయును. ఇది బ్రాహ్మణుని నిష్కారణ ధర్మము. అనగా ఫలాపేక్ష లేకుండ వేదాధ్యయనము గావింప వలెనని శ్రీపతంజలి భగవానుడు మహా భాష్యములో నుపదేశించినాడు. 'వేద ఏవ ద్విజాతీనాం నిశ్రేయసకరం శుభమ్' వేదమే ద్విజులకు నిశ్రేయసము ననగా మోక్షమును గల్గించునని శ్రుతిస్మృతులు ఘోషించుచున్నవి. వేదములు జ్ఞాన రాశులు. 'విద్-జ్ఞానే' యను ధాతువు నుండి వేదశబ్దము నిష్పన్నమైనది.

శ్లో॥ ప్రత్యక్షే ణానుమిత్యా వా యస్తూపాయో న విద్యతే।
ఏనం విదంతి వేదేన తస్మా ద్వేదస్య వేదతా॥

ప్రత్యక్షముచే గాని యనుమానము చే గాని తెలియ రాని యలౌకికోపాయములను బోధించుటచే వేదమునకు వేదత్వము సిద్ధించిన దని శ్రీ విద్యారణ్యులు వేద భాష్యములో నిర్వచనము చెప్పి - 'ఇష్ట ప్రాప్త్య నిష్ట పరిహార యోరలౌకిక యుపాయం యో గ్రంథో వేదయతి స వేదః' ఇష్టమైన వానిని బొందుటకు, నిష్టము లేని వానిని బరిహరించుటకు న లౌకికమైన యుపాయమును బోధించునది వేద మని లక్షణము చెప్పినారు. ఈ వేదములన్నియు నపౌరుషేయములని భారతీయుల సిద్ధాంతము. భారతీయ విద్య లన్నింటికి వేదములే మూలము లగుటచే నివి జ్ఞానరాసులైనవి. ఈ వేదములు (1) ఋగ్వేదము (2) యజుర్వేదము (3) సామవేదము (4) అధర్వవేదము నని నాల్గు విధములు. మఱల బ్రతి వేదము నందు ననేక శాఖలు గలవు.

'ఏకశత మధ్వర్యు శాఖాః, సహస్రవర్త్మా సామవేదః,
ఏక వింశతిధా బాహ్వృభ్యం, నవధాఽ థర్వణో వేదః'

యజుర్వేదమునకు 101 శాఖలు, సామవేదమునకు 1000 శాఖలు, ఋగ్వేదమునకు 21 శాఖలు, అధర్వణ వేదమునకు 9 శాఖలు నున్నవని పాతంజల మహాభాష్యము చెప్పుచున్నది. ఇన్ని శాఖలతో నున్న వేదముల నన్నింటి నధ్యయనము చేయుటకు మన పురుషాయుషము చాలదు.

శ్లో॥ వేదా నధీత్య వేదే వా వేదం వాపి యథాక్రమమ్।
అవిప్లుత బ్రహ్మచర్యో గృహస్థాశ్రమ మావసేత్॥ (మను - 3-2)

స్వశాఖాధ్యయన పూర్వకముగా నాల్గు వేదములు చదువ వలయును. లేనిచో మూడు వేదములైనను రెండు వేదములైనను జదువవలయును. లేక కనీసము స్వశాఖనైనను పఠింపవలయును. వేదాధ్యనానంతరమే బ్రహ్మచారి గృహస్థాశ్రమమును స్వీకరింప వలెనని మనువు చెప్పుచున్నాడు. అందువల్లనే "తపశ్చ స్వాధ్యాయ ప్రవచనే చ" తపస్సు స్వాధ్యాయ ప్రవచనములు ముఖ్యములని తైత్తరీయ శ్రుతి పదే పదే యుపదేశించినది. ఈ రహస్యము నెఱిగిన శ్రీ వాల్మీకి మహర్షి "తపః స్వాధ్యాయ నిరతమ్" తపః స్వాధ్యాయ నిరతుడు నారదుడను శ్లోకముతో శ్రీమద్రామాయణ మహాకావ్యము నారంభించినాడు.

'అధీత్య స్నాయాత్' వేదాధ్యయనమును బూర్తి చేసి వివాహమునకై స్నాతకమును జేసికొనవలయునని శ్రీ బోధాయన మహర్షి చెప్పినను శ్రీ జైమిని మహర్షి 'అథాతో ధర్మ జిజ్ఞాసా' యను మీమాంసాప్రారంభ సూత్రములో వివాహమునకు ముందే వేదార్థమును గూడ దెలిసికొనవలెనని సూత్రించినాడు. 'వేద మధీత్య న త్వరితేన స్నాతవ్యమ్. అనన్తరం ధర్మో జిజ్ఞా సితవ్యః, వేదాధ్యయనము గావించిన వెంటనే వివాహమునకు త్వరపడగూడదు. వేదార్థము నెఱిగి ధర్మమును గూడ జిజ్ఞాసింపవలెనని మీమాంసా భాష్యములో శ్రీ శబరస్వామిపాదులు వివరించినారు. కాని నేడు వేదాధ్యయనము సన్నగిల్లినది. వేద భాష్యజ్ఞులు గూడ వ్రేళ్ళపై లెక్కపెట్టవలసిన వారుగానున్నారు. మీమాంసాభ్యాసము కూడ నర్థ సంగ్రహ – మీమాంసాన్యాయ ప్రకాశ పర్యవసానమైయున్నది. భాట్టదీపికా – శాబరదీపికాది గ్రంధములు చదువు వారు గాని మీమాంసా సూత్ర–శాబర భాష్య – భాట్ట వార్తికాది గ్రంధముల జోలికి వెళ్ళువారు గాని మృగ్యులుగా నున్నారు. నా చిన్నతనములో గోనసీమ యందు నేబది మంది ఘన పాఠులుండెడి వారు. నేడు వారి సంఖ్య మిక్కిలి తగ్గినది. సకల భాష్యవేత్తలు శ్రీమదుప్పులూరి గణపతి శాస్త్రి గారు, సర్వవేద భాష్యజ్ఞులు, షడంగ స్వాధ్యాయులు, దర్శనశాస్త్ర పండితులు, ధర్మశాస్త్ర మర్మజ్ఞులు శ్రౌత స్మార్త క్రియా నిపుణులు బ్రహ్మశ్రీ లంక వేంకట రామశాస్త్రి సోమయాజులుగా రుండెడి వారు. వారిరువురు పరమపదించిరి. వేదార్థమును సభారంజకముగా జెప్పుటకు బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రిగా రుండెడివారు. వారు కూడనిటీవలనే స్వర్గస్థులైనారు. శ్రీయుతులీమని రామకృష్ణ ఘనపాఠులు, శ్రీశ్రీపాద శీనప్ప ఘనపాఠులు దివము నలంకించినారు. కృష్ణా మండలములో సాంగ స్వాధ్యాయ భాన్కరులు బ్రహ్మశ్రీ కుప్పా లక్ష్మావధానులుగారుండెడివారు. భారతీ నిరుక్తికర్తలు హరి సోదరులుండెడి వారు. వీరందరును బ్రహ్మ సాయుజ్యమును గాంచినారు.

నేడు కూడ మూడు వేదముల నధ్యయనించిన శ్రీ జాగర్లపూడి కేదారేశ్వర శాస్త్రి గారు, సలక్షణ ఘనపాఠులు శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు, సాంగస్వాధ్యాయ భాస్కరులు, మీమాంసా విద్యా ప్రవీణులు, వేద భాష్యవేత్తలు బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్త్యవధానులుగారు వంటి కొలది మంది పండితులు వేదములను వేద భాష్యములను నిలబెట్టు చుండుట సంతోషదాయక మగు విషయము.

19, 20 శతాబ్దములలో భారతీయుల కంటె పాశ్చాత్య పండితులు గావించిన వేదవాఙ్మయ సేవ ఎనలేనిది. F.Max Muller, Roth, Albrecat Waber, A.a. Macdonell, A.B. Ketha, W.D. Witney, H.H. Wilson, W. Caland, R.T.M. Griffith, H.G. Ranade, M. Oldent Berg, H. Bloom Field, R.L. Thomson, M. Winternitz, George Thibant. మొదలగు ఋషికల్పులగు పండితులు వేదములను, వేద భాష్యములను వేదాంగములను పరిష్కరించి, యాంగ్లాది భాషలలోని కనువదించి వేదవాఙ్మయ చరిత్రలు రచించి నామానుక్రమణికలను నిఘంటువులను నిర్మించి వేదవాఙ్మయమును వెలుగునకు దెచ్చి ప్రపంచ గ్రంథ జాతములో వేదములే ప్రాచీనములనియు సంస్కృత భాషయే ప్రాచీన భాష యనియు వేదములు జ్ఞాన, విజ్ఞాన భాండాగారములనియు ప్రపంచమునకు జాటినారు. శ్రీ దయానంద సరస్వతి, అరవింద యోగి వంటి మహానుభావులు నూతన దృక్కోణములతో వేద భాష్యములను రచించినారు. శ్రీ రామకృష్ణ వివేకానందులకు దెలియని వేదశాస్త్ర రహస్యములు లేవు గదా! బ్రహ్మశ్రీ బంకుపల్లె మల్లయ్య శాస్త్రిగారు, శ్రీరామవరపు కృష్ణమూర్తి శాస్త్రిగారు, గోపదేవ పండితులు, దాశరధి రంగాచార్యులు వంటి వారు నిరుక్తాది శాస్త్రములకు వేదములకు నాంధ్రానువాదములు వెలయించుట ముదావహ మగు విషయము. శ్రీ వేంకటేశ్వర స్వామి కరుణాకటాక్ష వీక్షణముల వలన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారి పుణ్యము వలన వేద పాఠకుల సంఖ్య దేశములో బెరుగుచున్నది.

నూతిలోని కప్పల వలె మేమే గొప్పవారమనియనుకొను వారి యహంకారమునకు గాలము చెల్లినది. నిజముగా మనము గొప్పవారమైనచో మన సంస్కృతి గొప్పది యైనచో నా గొప్పతనమును ప్రపంచమునకు వెల్లడి చేయవలయును. నేడు విజ్ఞాన శాస్త్రము మిక్కుటముగా బెరుగుచున్నది. మూఢాచారములు తుడిచి పెట్టుకొని పోవుచున్నవి. ప్రపంచ దేశ సంస్కృతులన్నియు నొకదానితో నొకటి పోటీపడుచున్నవి. మన భారతదేశ మార్థికముగా వెనుక బడియున్నది. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయములు పెరుగు చున్నను నిరక్షరాస్యుల సంఖ్య యట్లేయున్నది. విద్యావంతుల సమయ మంతయు నుద్యోగము నందే గడచి పోవుచున్నది. వారి కాంగ్ల భాషతోనే కాని సంస్కృతాంధ్ర భాషలతో బరిచయ ముండుట లేదు. సంస్కృతము వచ్చిన వారికి గూడ వేదశాస్త్రములు చదువుటకు దీరిక యుండుట లేదు. పెద్ద పెద్ద పుస్తకములు చదువుటకు వారి కోపిక చాలుట లేదు. ఇట్టి క్లిష్ట పరిస్థితిలో మనమేమి చేయవలయును? సంస్కృత గ్రంథములను సులభశైలిలో దేశ భాషలలోని కనువదింప వలయును. మన శక్తి కొలది వేదశాస్త్రములను గాని వాని యందలి భాగములను గాని రోచక శైలిలోననువదించి స్వల్ప మూల్యముతో నక్షరాస్యుల కంద జేయవలయును. 'మహామహోపాధ్యాయ' శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు మొదలగు వారీ విషయములో ముందంజ వేసి కృతకృత్యులగుచున్నారు. శ్రీ రావి మోహనరావు గారు నిర్విరామముగా ప్రాచీన సంస్కృత గ్రంథములనాంధ్ర వ్యాఖ్యానములతో బ్రకటించుచున్నారు. అట్లే పెక్కుమంది వేదమును పూర్తిగా చదువక పోయినను

నమక-చమకములు, శ్రీ సూక్త, పురుష సూక్తములు, మంత్ర పుష్పము మొదలగు వానిని నేర్చుకొనుచున్నారు. శ్రీ విష్ణు సహస్రనామములు, శ్రీ శివసహస్రనామములు, శ్రీ లలితా సహస్రనామములు పారాయణము చేయుచున్నారు. ఇది శుభపరిణామము. వీని కర్థములు వ్రాసి చక్కగా ముద్రించి జనులకు బంచవలయును. ఈ ప్రయత్నములోని భాగమే 'శ్రీసూక్త భావ దీపిక'.

శ్రీ సూక్తము ఋగ్వేదములోనిది. ఋగ్వేదములో 10 మండలములు, 85 అనువాకములు 1017 సూక్తములు గలవు. ఋగ్వేదములో మొత్తము 10,580 ఋక్కులు, 1,58,856 పదములు, 4,32,000 అక్షరములునున్నట్లు శ్రీ శౌనక మహర్షి చెప్పినాడు. కలియుగ ప్రమాణము కూడ 4,32,000 సంవత్సరములు అనగా, ఋగ్వేదములోని యొక్కొక్క యక్షరము కలియుగములోని యొక్కొక్క సంవత్సరమును రక్షించుచున్నదన్నమాట. ఋగ్వేదము దేవతా సూక్తములకు గని యని తెలిసినది కదా! వానిలో శ్రీ సూక్త - పురుష సూక్తములు రత్నములు. శ్రీ సూక్తము శ్రీ మహాలక్ష్మీదేవిని వర్ణించుచున్నది. పురుష సూక్తము శ్రీ మహావిష్ణుని విరాట్ స్వరూపమును వర్ణించుచున్నది. వేద మంత్రముల కర్థమును దెలిసికొని పఠించినచో నాయానందమునకు మితియుండదు. శ్రీ సూక్తమునకు వ్యాఖ్యానమే యీ శ్రీ సూక్త భావదీపిక. ఈ శ్రీ సూక్తములో.....

శ్లో॥ యాసా పద్మాసనస్థా విపులకటితటీ పద్మ పత్రాయతాక్షీ..

శ్లో॥ లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం...

అను రెండు శ్లోకములు గలవు. మొదటిది స్రగ్ధరావృత్తము. రెండవది శార్దూల విక్రీడితము. దేవాలయములలో వేదపండితులు ప్రాతః సాయం సంధ్యలలో మంత్ర పుష్పమును జెప్పుదురు. శ్రీ సూక్తమును బఠింతురు. మంత్ర పుష్పమును జెప్పుచున్నంత సేపువారి కంఠము లఘుస్థాయిలో నుండును. శ్రీ సూక్తము వచ్చు నప్పటికి వారి కంఠ ధ్వని మారును. 'యా సా పద్మాసనస్థా, లక్ష్మీం క్షీర సముద్రరాజతనయామ్' అను శ్లోకములను జదువునప్పుడు వారి కంఠనాదము తారస్థాయికి జేరుకొనును. దేవాలయ మంతయు ఖంగుమనును. శ్రోతల మనస్సులలో శ్రీ లక్ష్మీదేవి సాక్షాత్కరించును. దేవాలయ మంతయు దాండవించును. ఈ శ్లోకార్థమును బట్టియే మన శిల్పులు శ్రీ లక్ష్మీదేవి విగ్రహములను జెక్కినారు. రెండు వైపుల నేనుగులు క్షీరాభిషేకము చేయుచుండగా వెలుగొందు పద్మాలయను, పద్మహస్తను, పద్మ పత్రాయతాక్షిని, విశ్వప్రియను, విష్ణుమనో-నుకూలను శ్రీ మహాలక్ష్మీదేవిని - అమ్మవారిని జిత్రించినారు. ఈ శ్రీ సూక్తమును వినుచున్నంత సేపు శ్రోతల మనస్సులు తన్మయత్వముతో నానంద జలధిలో మునుగును. పరమానందడోలలో నూగును. శ్రీ లక్ష్మీదేవి భక్తులతో వచ్చి వారి యిండ్లలో ప్రవేశించును. ఇది వేద రహస్యము 'లక్ష్మీం క్షీర సముద్ర రాజ తనయామ్' అను శ్లోకము నందలి మూడవ పాదమునకు మురిసి యప్పకవి -

శా. శ్రీ మన్మంద కటాక్ష వీక్షణముపై జిల్కన్ బయోజే క్షణు
డామోదంబున నర్మగర్భసరసేష్టాలాపముల్ వల్కగా
వేమాఱు దరహాస మాననమునన్ బెంపొందగా గొల్చు శ్రీ
భూముల్ నిచ్చలు మా కొసంగుదురుసంపూర్ణంబుగా నిచ్చలన్
(అప్ప - 1-10) అను పద్యమును రచించినాడు.

శ్రీ సూక్తమునకు విద్యారణ్యులు, పృధ్వీధరాచార్యులు, శ్రీ కంఠాచార్యులు రచించిన భాష్యములు గలవు అవి యన్నియు సంస్కృతములో రచింపబడినవి. కావున 'తెలుగువారికి సులభ రీతిలో నర్థమగుటకు తెలుగు వ్యాఖ్య యవసరమైనది. ఈ కొఱతను దీర్చుటకై యీ గ్రంధము రచింపబడినది. ఈ శ్రీ సూక్తభావదీపికలో రెండు భాగములు గలవు. మొదటిది శ్రీ సూక్త ఫలశ్రుతి. రెండవది శ్రీ సూక్తము. ఇందలి మంత్రములకు ప్రతి పదార్థతాత్పర్యములు విశేషములు నీ గ్రంధములో గలవు. దీనిని రచించినవారు శ్రీయుతులు దర్శనాచార్య ఆకొండి విశ్వనాధము గారు. వీరు సంస్కృతాంధ్రాంగ్ల హిందీ భాషలలో మంచి పండితులు. దర్శనములలో శాస్త్రములలో బురాణములలో గావ్యములలో నవిరళ కృషి గావించినవారు. వీ రింతకు ముందే శతాధికముగా గ్రంధములను వెలువరించినారు. శతకములు, దండకములు, రూపకములు, కథలు, నవలలు, కవితలు, కృతులు, పద్యకావ్యములు, శ్రీ శంకర రామానుజ-మధ్వాది మహా పురుషుల జీవిత చరిత్రములు వీనిలో గలవు. వీరు శ్రీ సూక్తము నందలి ప్రతి పదమునకు నర్థము చెప్పినారు. తాత్పర్యమును వివరించినారు. విశేషములను వెల్లడించినారు. విశేషార్థములను క్రోడీకరించినారు.ఇది విశ్వనాథం గారి శ్రుతి సాహిత్య పరిశోధనాత్మక సద్గ్రంథ రత్నము.

శ్రీ ముత్తుస్వామి దీక్షితులమృత వర్షిణి నాలపించి వర్షమును గురిపించి రనియు, అక్బరు పాదుషా కొలువులో 'దానేసాన్' దీపకరాగము నాలపింపగనే మంటలు రేగిన వనియు వారి కుమార్తె సరస్వతి మేఘమల్హారరాగము నాలపించి మంటల నార్పిన దనియు జరిత్ర సత్యముల నుద్ఘాటించినారు. ఆవు నేతితో హోమము చేసినచో బ్రాణ వాయువులు లభించు ననియు బంచగవ్యములు ప్రాణశక్తిని బెంచుననియు, గోమూత్ర-గోమయములు వాతావరణమును శుద్ధి చేయుననియు వివరించినారు. నదులన్నియు సముద్రమున గలసినట్లే దేవతలందరు లక్ష్మీదేవితో నైక్యము పొందుదురనియు నామ యే బ్రహ్మశక్తియనియు నద్వైత తత్త్వమును సమన్వయము గావించినారు. శ్రీ విశ్వనాథము గారు బహుగ్రంధ పరిశీలకులు, సహస్రాధిక గ్రంధకర్తలు. ఈ చిన్ని గ్రంథములో 1. మంత్రాభిధానము 2. మాతృకాభిధానము 3. ఋగ్వేదము 4. పరివస్యారహస్యము 5. తైత్తిరీయసంహిత 6. లింగ పురాణము 7. వాయు పురాణసంహిత 8. షోడశీభాష్యము 9. గౌడ పాద సూత్రము 10.విద్యారణ్యభాష్యము 11.గీతాశంకరభాష్యము 12. స్వాత్మప్రకాశిక 13.నీలకంఠవ్యాఖ్య 14. తాండ్య బ్రాహ్మణము 15. సాయణభాష్యము 16.దేవీపురాణము 17.విశ్వకోశము 18.వేదాంతచతుస్సూత్రి 19.త్రిపురోపనిషత్తు 20. తర్కసంగ్రహము 21. అర్ధ సంగ్రహము 22.ధాతుపాఠము 23. శివపురాణము 24. సౌందర్యలహరి 25. ఛాందోగ్యశ్రుతి 26. బ్రహ్మాండపురాణము 30. శీక్షావల్లి 31.పద్మపురాణము 32.కేనోపనిషత్తు మొదలగు గ్రంధములను బ్రమాణముగా

నుదాహరించినారు. "కాత్యాయన్యాః శమీజాతా, బిల్వో లక్ష్మ్యాః కరోఽ భవత్" శమీ వృక్షము (జమ్మిచెట్టు) పార్వతి నుండి పుట్టిన దనియు, బిల్వ వృక్షము (మారేడు చెట్టు) లక్ష్మీ హస్తము నుండి పుట్టిన దనియు జెప్పినారు. అందువల్లనే భగవంతుడు శమీ ప్రియుడు, బిల్వప్రియుడు నైనాడు. శివుని వలెనే విష్ణువు కూడ బిల్వప్రియుడే. అందు వల్లనే 'పత్రమ్ పుష్పమ్ ఫలం తోయమ్' అను గీతా శ్లోకములకు భాష్యము వ్రాయుచు భేదాభేదమత స్థాపకులగు శ్రీ భాస్కరాచార్యులు 'పత్రమ్ బిల్వపత్రమిత్యర్థః' అని చెప్పినారు. శ్రీ విశ్వనాథము గారు బిల్వము, రావి, వేప, తులసి, పసుపు వ్యాధి హరము లని చెప్పుచు, మారేడు మా+తోడని చెప్పుట ముచ్చటగా నున్నది. వీరు రచించిన చతుస్సూత్రీ వ్యాఖ్యను శ్రీ విద్యాదండకమును బఠింప వలెనని పాఠకులకు గుర్తు చేసినారు. వీరిన్ని గ్రంథములను రచించి ప్రకటించుటకు ప్రధాన కారణము – వీరి ధర్మపత్ని శ్రీమతి యమరజ్యోతి. ఈమె నిజముగా శ్రీ విశ్వనాథము గారి భాగ్య జ్యోతియే. వీరి సహకార సాహాయ్యములు లేనిచో నాకొండి వారిన్ని కార్యములు సాధించెడి వారు కారు. శ్రీమతి జ్యోతిగారు స్వయముగా వీదుషీమణి. భర్తగారు రచించిన మహేశశతక, మావుళ్ళమ్మ శతకములకు, రామలింగేశ్వర, భోగలింగేశ్వర శతకములకు వ్యాఖ్యలు సంతరించుటయే కాక, 'శ్రీవారి సాహిత్య' మను పేరుతో నాకొండి వారి సాహిత్యము నంతటి నాలోడించి వారి 1116 గ్రంథములను పాఠకులకు బరిచయము గావించిన వారు. ఈమె నిత్యము హోమియో మందులనుచితముగా బీద ప్రజల కందించుచు దీన జనసేవగావించు చున్న పుణ్యాత్మురాలు. ఇట్టి యుదారాశయములు గల సుగుణవతి సహధర్మచారిణిగా లభించుట శ్రీ విశ్వనాథము గారి పూర్వజన్మసుకృతము. పార్వతీ పరమేశ్వరుల వంటి యీ పుణ్య దంపతులకు 1. శివకుమారుడు 2.శ్రీకాంతుడు నను నిద్దరు పుత్రులు వినాయక, కుమార స్వాముల వలె విద్యావంతులై వినయ సంపన్నులై గృహస్థులై వృద్ధి పొందుచున్నారు. శ్రీ విశ్వనాథము గారు కేవలం గ్రంధకర్తలే కాదు. నిత్యము సంధ్యావందనము, నగ్నిగార్యమును గావించు కర్మనిష్ఠులు. మీదు మిక్కిలి నా కాబాల్యమిత్రులు. విద్యావయోజ్యేష్ఠులు. ఇంతకు ముందు వీరు రచించిన నాలుగు గ్రంధములకు బీఠికలు వ్రాసితిని. అవి కేవల సాహిత్య దృష్టితో రచించినవి. ఈ పీఠిక వారి ప్రేమవాత్సల్యములను బురస్కరించుకొని హృదయము నుండి వెలువడినది. వీరింకను నితోధికముగా బురుష సూక్తాదులకు వ్యాఖ్యలు వెలువరించి సరస్వతీ వరివస్యను గావింప వలెనని కోరుకొనుచు నీ పుణ్య దంపతులకు వీరి చిరంజీవులకు నాయురారోగ్య భోగ భాగ్యములను బ్రసాదింప వలెనని శ్రీ వాగ్దేవిని బ్రార్థించుచు నీ పీఠిక నింతటితో ముగించుచున్నాను.

శ్లో॥ రమ్యాకొండి కులాబ్ధి పార్వణశశీ జ్యోతిర్వధూహృద్వశీ
నానాశాస్త్ర పురాణ కావ్యపఠితీ శ్రీ విశ్వనాథః కృతీ ।
అస్మన్మిత్ర శిరోమణిః సుమధురాన్ గ్రన్థాన్ ప్రబన్ధాన్ వరాన్
గీర్వాణాస్త్రగిరా సదా విరచయన్ జీయాత్ సహస్రం సమాఃll

శ్రీమత్పరమేశ్వరార్పణమస్తు

భారతీరత్న "దర్శనాచార్య" డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచిత

శ్రీ సూక్త భావ దీపిక

హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజత స్రజామ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాత వేదోమమావహ।। 1

మంత్రార్థము :- జాతవేదః = అగ్నిస్వరూపరుద్రుడా! యజ్ఞపురుషుడవగు పరమేశ్వరుడా! త్వం=నీవు, హిరణ్యవర్ణాం = బంగారు కాంతిని బోలుకాంతి కల దానిని, హరిణీం = ఉపాసకుల పాపములను, దారిద్ర్యములను హరించునది. ఆడుజింక రూపము ధరించిన దానిని సువర్ణ రజతస్రజాం = బంగరు వెండి పూలదండలు దాల్చిన దానిని, చంద్రాం = చంద్రునివలె ప్రకాశించు దానిని, హిరణ్మయీం = శివశక్తిని, "హిరణ్యరేతసః శంభోః శక్తిః ప్రోక్తాహిరణ్మయీ – "శ్రీ పురాణము, లక్ష్మీం = శ్రీమహాత్రిపురసుందరిని, శివశక్తియైన ఉమనే లక్ష్మిగా దేవీపురాణమున గలదు. "లలితా శారదా లక్ష్మీరేకైవ భగవత్యుమా" –దేవీపురాణోక్తి, మమ = నా కొఱకు, ఆవహ = పిలుపుము. (మమ్ + ఆవహ = లక్ష్మిని పిలువుము. మే + ఆవహ = మఆవహ) అని పాఠాంతరము.

భావము : ఓ అగ్నిదేవా! బంగరు కాంతిగల దానిని, ఉపాసకుల పాపములను దారిద్ర్యములను హరించుదానిని, ఆడు లేడి రూపము దాల్చిన దానిని, బంగారు వెండి పూలదండలు ధరించి, వెన్నెలవలె ప్రకాశించు శివశక్తియగు శ్రీ మహాత్రిపురసుందరిని, సంపదలను ముక్తి సంపదను సమకూర్చి సంతోషపెట్టుటకై, నీవు నా కొఱకు పిలువుము. నీవు పిలచినచో, ఆదేవి వెంటనే సాక్షాత్కరించును.

"రుద్రో వాఽషయదగ్నిః" – శ్రుతినిబట్టి రుద్రుడే అగ్ని. "అగ్నిర్నారాయణో భగవాన్" – అను శ్రుతినిబట్టి నారాయణుడే "అగ్ని". వేదాస్త్వదర్థం జాతాశ్చ జాతవేదాస్తతో హ్యపి – అని మహాభారతము, కనుక, జాతవేదుడు రుద్రుడే! ఆతడే యజ్ఞపురుషుడు. శివకేశవులొక్కరే, లక్ష్మియు శ్రీదేవి ఉమయేయని అస్మదాదుల అభిప్రాయము. చంద్రాం = సంతోష పెట్టుతల్లి. చది = ఆహ్లాదనే, రవి = దీప్తౌ, జ్ఞానానంద స్వరూపిణి శ్రీదేవి. చాంద్రీ చంద్రికా, చంద్రాయని... సుశ్రుతము. సహస్రారమందు ధ్యానింపబడునదని భావము. సహస్రారమందున్న అమృత వర్షిణియగు పరాశక్తియే చాంద్రి. 72 వేల నాడులను అమృతముతో తడుపుశక్తియే శ్రీదేవి. "సోమ శిరసి స్థితా"... శివపురాణోక్తి. "అహమగ్ని శిరోనిష్ఠస్త్వం" – శివపురాణము. నేనగ్ని శిరస్సునందుండువాడను – శివుడు. శివాశివులచే విశ్వము అధిష్ఠింపబడినది కనుకనే, సౌందర్యలహరియందు "ప్రపంచం సించంతీ" – యని ఆదిశంకరులనిరి. ఆసాంత యోగ విద్యారహస్యమీ మంత్రమందున్నది. శ్రీదేవి దివ్యతేజస్సు మూలాధారమందు సువర్ణ కాంతితోను, అనాహతమందు విద్యుత్తుకాంతితోను, ఆజ్ఞాచక్రమున చాంద్రిగాను యుండునన్నది సౌభాగ్య విద్యా హృదయము. ఇదే ఆమూలాగ్రయోగ విద్య. కాది, హాది, పోడశీవిద్యల భావమిదియే! సర్వశక్తి స్వరూపిణియైన బ్రహ్మశక్తియౌ శ్రీదేవిగా శ్రీసూక్తమందు స్తుతింపబడినది ఈమెయే.

మహాలక్ష్మీ మహాసరస్వతీ, మహాపార్వతీ, త్రిశక్తి స్వరూపిణియనియే శ్రీ సూక్తభావము. ఇదియే శ్రీవిద్య తెల్పునది. **ఈ రహస్యమునే శ్రీవిద్యా దండకమున షోడశ బీక్షారములతో వర్ణించితిని. దానిని పఠింపుడు.** అదియే బ్రహ్మవిద్య. అదియే పూర్ణగాయత్రి. అదియే "రామ" మంత్రార్ధ రహస్యము. ఆ పరాశక్తియే ఓంకారోజ్జ్వలసింహ పీఠినిలయ. "ఏకంసత్" ఉన్నదొక్కటేనని తెలిసి, ఉపాసించి, తరించవలెను. అద్దానిని నిష్కలగానైనను ధ్యానింపవచ్చును. "స్త్రీ రూపం చింతయేద్దేవీం, పుంరూపంవావిచింతయేత్, అధవా నిష్కలాంధ్యాయేత్. "నేయంయోషిత్, నచపుమాన్, నషండో, నజడః స్మృతః"... ఇత్యాది వాక్యములందలి భావమును గ్రహించి, స్త్రీ సూక్త భావమును గ్రహించి ఉపాసించినచో భుక్తి ముక్తులు సులభతరము. "మ ఆవహ", "మమావహ" – అనురెండు పాఠములును గలవు. ''మమ అస్మత్ ప్రయోజనాయ'' – అనిపెద్దలనిరి. మే + ఆవహ – సంధిసూత్రవశాన "మ ఆవహ" – యనునది సాధుతరపాఠము. మే – అనుచతుర్థికి "మమ" – అనుషష్ఠి ప్రయుక్తము.

తామ్మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వమ్పురుషానహమ్॥ 2

మంత్రార్థము : జాతవేదః = ఓ పరమేశ్వరా! పుట్టు ప్రతిదానియందునుకల అగ్నిరూపరుద్రుడా! తాం = పైన తెల్పిన లక్షణములతో సుప్రసిద్ధమైనదియు, "తదమృతమభయం" – ఛాందోగ్యశ్రుతి. తతవతీ విద్యారహస్యమిందు గలదు. ఓంతత్సత్ – శ్రుతి. "తత్" బ్రహ్మనిర్దేశము. స్త్రీలింగమున ద్వితీయైకవచనము "తాం" – ఆ పరబ్రహ్మ వస్తువైనదియు, లక్ష్మీం = యోగీశ్వరులచే లక్షింపబడునదియు (పరాశక్తియే లక్ష్మీ శబ్దవాచ్యురాలు. సర్వశుభ లక్షణ సంపన్నాలక్ష్మీః, లక్ష్యతే యోగిభిరితి లక్ష్మీః, నీతిశాలినం లక్షయతీతిలక్ష్మీః – అనునవి విశేషార్థములు) నీతిశాలురను లక్షించునదియు, యస్యాం = ఏ శ్రీదేవికాగా, హిరణ్యం = తేజస్సును, గాం = వాగ్వికాసమును, స్వర్గమును, "స్వర్గేషు పశువాగ్వజ్రదిజ్నేత్ర ఘృణి భూ జలే..గౌః" – అమరకోశము. అశ్వం – ఇంద్రియమును, (అశ్వం = గుఱ్ఱమును, ఇంద్రియములను గుఱ్ఱములుగాపోల్చి చెప్పుట విద్యారణ్య భాష్యమునగలదు. "ఋజుకాయ శిరోధరో యతాత్మావిషయేభ్యో వినివర్తితేంద్రియాశ్వః" – త్రిపురాసారం) పురుషాన్ అంతః కరణములను (అంతః కరణశుద్ధిని) పుత్రపౌత్రాదులను, అహం = నేను విందేయం = పొందగలనో, తాం అనపగామినీం = వీటన్నింటిని విడువనిదియైన ఆ శ్రీదేవిని, మే + ఆవహ = నా ప్రయోజనము కొఱకై పిలువుము.

భావము : ఓ అగ్నిరూప రుద్రుడా! నిన్నెడబాయని, ఆ సర్వలక్షణ సంపన్నయైన శ్రీదేవిని నా కొఱకు పిలువుము. నేను బంగారమును, గోవులను, గుఱ్ఱములను పుత్ర మిత్రాదులను పొందగలను. కావున నా కొఱకై ఆమెను పిలువుము. ఇది సామాన్యార్థము. ఓ అగ్నీశ్వరా! నిన్నే నాడును విడిచియుండని శ్రీలలితా త్రిపురసుందరీదేవిని పిలిచినచో నాకు తేజస్సును, వాగ్వికాసమును, ఇంద్రియబలాన్ని, అంతఃకరణ శుద్ధిని, ప్రసాదించి, తుదకు ముక్తిని ప్రసాదించును – అని ఉపాసకుని అభ్యర్థన.

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీమ్।
శ్రియన్దేవీ ముపహ్వయే శ్రీర్మాదేవీ జుషతామ్।। **3**

మంత్రార్థము : అశ్వపూర్వాం = గుఱ్ఱములను ముందుగా గలదియు, ఆత్మశక్తి స్వరూపిణియై ఇంద్రియములచే వనిచేయించునదియు, రథమధ్యాం = రథములనడుమగలదియు, దేహమందు ఆత్మరూపమునసుండునదియు, హస్తినాదప్రబోధినీం = ఏనుగుల ఘీంకార ధ్వనులచే మేల్కొల్పబడినదియు, సాధకుని, కుంభకస్థితియందలి ధ్వనితో మేల్కొనునదియు, "నిషాదం బృంహతేగజః" – హస్తినాదమిది. శ్రియం = ఆశ్రయింపతగినదియు, విజ్ఞానానందైశ్వర్య స్వరూపిణియైన దేవీం = ప్రకాశించునదియు అను శ్రీదేవిని, ఉపహ్వయే = సమీపమునకు పిలుచుచున్నాను. దేవీం = ప్రకాశించెడు శ్రీఃమా=ఆ శ్రీమాత, మా జుషతాం = నన్ను సేవించునుగాక, ప్రేమాస్పదుని చేయుగాక!

భావము : శ్రీదేవి, గుఱ్ఱములు పూన్చబడిన రథములనడుమనున్నట్టిదియు, ఏనుగులధ్వనులచే మేల్కొనునట్టిదియును, ఆశ్రయింపతగిన శ్రీదేవిని పిల్చుచున్నాను. ఆ శ్రీమాత నన్ను అనుగ్రహించుగాక! ఓతల్లీ! నీవు నాశరీరమందుండి ఇంద్రియములను బాగుగ పనిచేయించుము. యోగానుభవములను ప్రసాదించి, కృతార్థునిజేయుము. నీ దర్శన భాగ్యమును ప్రసాదింపుము. "రథం శరీర మిత్యాహుః ఆత్మానం రథినంవిదుః", రథస్థం మాధవీం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే".

"ప్రియమిత్యేన దుపాసీత – బృహదారణ్యక శ్రుతి. 4–1–3.

శ్రీదేవిని – ప్రేమస్వరూపిణిగా ఉపాసింపవలెనని వేదము ప్రతిపాదించు చున్నది.

"ఆత్మానగ్ం రథినం విద్ధి శరీరం రథమేవతు,

బుద్ధింతు సారధిం విద్ధి మనః ప్రగ్రహమేవచ।। – కఠశ్రుతి. 1–3–3–.

శరీరం అనే రథంమీద జీవాత్మ అనే రథికుడు ఎక్కి ఇంద్రియాలనే గుఱ్ఱాలను రథానికి కట్టి, తన మనస్సనేపగ్గంతో వాటినిలాగుచు, తనబుద్ధి అనెడిసారథితో రథమును తోలించుచున్నాడు – అని శ్రుతి.

కాంసోస్మితాం హిరణ్యప్రాకారా మార్ద్రాజ్వలన్తీన్తృప్తాన్తర్పయన్తీమ్।
పద్మేస్థితాప్పద్మవర్ణాన్తామిహోపహ్వయెశ్రియమ్।। **4**

మంత్రార్థము : కాం = మనస్సునకు, వాక్కునకు అందని దానిని, అనగ బ్రహ్మశక్తి స్వరూపముగలదానిని, "క ఇతి బ్రహ్మణోనామ, కాతచ్ఛక్తిరుదీర్యతే" – కావున బ్రహ్మశక్తియనియు

సరసవతియనియు భావము. "యతోవాచోనివర్తంతే అప్రాప్యమనసాసహ"– శ్రుతి.

సోస్మితాం = ఇంచుకంత చిఱునవ్వుతో కూడుకొన్నదానిని, ఆనంద స్వరూపిణియని భావము. హిరణ్యప్రాకారాం = బంగారపుటావరణము కలదానిని, ఆర్ద్రాం = ఆర్ద్రా నక్షత్రమున పుట్టిన దానిని, పాలసముద్రమున పుట్టుటచే మార్దవము, శీతలస్వభావముగల తల్లియని భావము. రుద్ర రూపిణియైనదనియు భావము. "ఆర్ద్రయా రుద్రః ప్రథమానఏతి" – దర్శనశాస్త్రము. జ్వలన్తం = ప్రకాశించుదానిని, ఈం = ఈ మహాశక్తి, తృప్తాం = తృప్తినొందిన దానిని, తర్పయన్తీం = ఉపాసకుల కోర్కెలనుతీర్చి, తృప్తినొందించుదానిని, (సాధకునికి దివ్యానందానుభూతినొందించు అమృతేశ్వరియో శ్రీదేవియని భావము)

పద్మేస్థితాం = కమలమునందున్నదానిని, సహస్రారపద్మము నందున్నదాననినిభావము. పద్మవర్ణాం = కమలము వంటి కాంతి కలదానిని, పుండరీకము (తెల్లతామర)గా యోగులు దర్శించి వర్ణింతురనిభావము. తాం = తత్ శబ్ద పరబ్రహ్మ స్వరూపిణియైనట్టి, శ్రియం = శ్రీదేవిని, జ్ఞానానంద స్వరూపిణిని, ఇహ= ఇచ్చటకు, ఉపహ్వయే = పిలుచుచున్నాను.

భావము : శ్రీదేవి అవాఙ్మానసగోచరమగు పరబ్రహ్మస్వరూపిణి. చిఱునవ్వుకలది. బంగారు ఆవరణముకలది. సముద్రతనయ కావున శీతల స్వభావముకలది. ప్రకాశించునది. తృప్తిగలది. సాధకులకు తృప్తి కల్గించునది. తామరపువ్వున నివసించు, పద్మమువంటి రంగుగల శ్రీదేవిని, దర్శించుతలంపుతో పిలుచుచున్నాను. శ్రీదేవి, నాదబ్రహ్మస్వరూపిణి. పశ్యంతీ మధ్యమా వైఖరీరూప వాక్స్వరూప పరాశక్తియౌ అమృతస్వరూపిణి శ్రీదేవియే. ఆమెనే సాక్షాత్కరింప జేసికొనుటకై పిలచుటయే ముక్తికి మూలమని భావము. పరాశక్తియౌ మహాలక్ష్మీబీజము "ఈం" – స్మరణమే తరణోపాయమని భావము.

చన్ద్రాప్రభాసాం యశసాజ్వలన్తీం శ్రియంలోకే దేవజుష్టాముదారామ్।
తాంపద్మినీ మీం శరణ మహంప్రపద్యే అలక్ష్మీర్మేనశ్యతాన్త్వాంవృణే।। 5

మంత్రార్థము : చంద్రాం = చంద్రునివలె ప్రకాశించునట్టిదియు, ప్రభాసాం = అధికముగా ప్రకాశించునట్టిదియు, యశసా = కీర్తిచే, జ్వలంతీం = ప్రకాశించునట్టిదియు, లోకే = స్వర్గలోకమునందలి, దేవజుష్టాం = ఇంద్రాది దేవతలచే ఉపాసింపబడునదియు, ఉదారాం = దాతృత్వ మహత్త్వముకలట్టియు, (ఉపాసకులకు భుక్తి ముక్తులను ప్రసాదించుతల్లి శ్రీదేవి) పద్మినీం = తామరతీగవలె వెలయునదియు, ఈం = "ఈం" బీజోపాస్యవు – "ఈ కారోబ్జదళే లక్ష్మ్యాం వాణ్యాంకమలకేసరే"–రత్నమాలాభిధానం, తాంశ్రియం = అట్టి ఈ శ్రీదేవిని, లోకే = ఈలోకమున, శరణం = శరణముగా, అహం = నేను, ప్రపద్యే = ప్రపత్తి చేయుచున్నాను. కావున శ్రీదేవీ!, మే = నాయొక్క, అలక్ష్మీః = దారిద్ర్యము / దౌర్భాగ్యము నశ్యతాం= నశించుగాక! త్వాం = అట్టి సౌభాగ్య లక్షణములుగల నిన్ను, వృణే = కోరుచున్నాను.

భావము : శ్రీదేవి చంద్రునివలె ప్రకాశించునది. ఆతల్లి కీర్తి చతుర్దశ భువనములందు ప్రకాశించును. స్వర్గమున ఆమెను ఇంద్రాదిదేవతలు సేవింతురు. శ్రీదేవి ఎడతెగని ఈవికలది. తామరలత వలె వెలయునది. అట్టి శ్రీదేవి నన్ను రక్షించు దేవతగ ఉపాసింతును. ఓ శ్రీదేవీ! నా దౌర్భాగ్యము నశించుగాక! నిన్ను నేను రక్షకురాలుగ కోరుచున్నాను.

''ఉపాసనైవ నిష్ఠేతిగీయతీ'' – ఉపాసనయే నిష్ఠ. ఇదే బ్రహ్మనిష్ఠ. శ్రీ విద్యోపాసకులగు 12 మందిని తెల్పిన దానియందు ఇంద్రాదులుగలరు. వీరలచే ఉ పాసింపబడు బ్రహ్మశక్తి శ్రీదేవియే!

"మనుశ్చంద్రః, కుబేరశ్చ, లోపాముద్రాచమన్మథః,
అగస్తిరగ్నిః సూర్యశ్చ ఇంద్రః స్కందః శివస్తథా
క్రోధ భట్టారకోదేవ్యా ద్వాదశామీ ఉపాసకాః" –

"అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి" – శ్రీ శంకర భగవత్పాదుల సౌందర్యలహరి. ఇంద్రియములను జయించిన యోగ సాధకుని సహస్రారమునుజేరిన

అమృత స్వరూపిణివి గావున నీవే దేవజుష్టవు. శ్రీచక్ర బిందుస్థానమున "ఈం" బీజముతో ఉపాసింపబడు శ్రీదేవియే, లక్ష్మియై సంపదలను, సరస్వతియై విద్యలను, పార్వతియై శక్తిని ప్రసాదించుచున్నది. దుర్గతిని తొలగించునది ఆతల్లియే! అందుకే హరిహర బ్రహ్మలు – హృదయమందున, శరీరమందున, జిహ్వాగ్రమున శక్తిని ధరించి ఉపాసించుచున్నారు. హరికి హృదయమందు – ఐశ్వర్యాధి దేవతయౌ సౌభాగ్యలక్ష్మిగ, శివునికి శక్తిగాను, బ్రహ్మకు వాగ్రూపమున అనుగ్రహించిన శ్రీదేవియే శ్రీసూక్తమందు స్తుతింపబడిన అమృతవర్షిణియని భావము. "తదమృతమభయ మేతద్బ్రహ్మేతి" – ఛాందోగ్యశ్రుతి. ఈ అమృతమయ ఆనంద స్వరూప పరబ్రహ్మశక్తిని, జ్ఞానముచేత ఉపాసించి ధీరులగువారు బాగుగా చూచుచున్నారన్నది శ్రుతి రహస్యము. "తద్విజ్ఞానేన పరిపశ్యన్తిధీరాః, ఆనందరూపమమృతం యద్విభాతి" – ముండకోపనిషత్తు. "రసోవైసః" పరమాత్మ ఆనంద స్వరూపమని శ్రుతి. ఉపాసకుడగు జీవుడు – ఆ ఆనంద రసమును పొంది, ఆనందము కలవాడగుచున్నాడని శ్రుతి. "రసగ్గ్ం హ్యేవాయం లబ్ధ్వా ఆనందీ భవతి" – శ్రుతి

కావున, మానవునిజన్మ, ఆనందము పొందుటకేకాని, దుఃఖపడుటకు కాదని భావము. అందుకే శ్రీసూక్త భావదీపిక భక్తులకు కరదీపిక, ముక్తులకు జ్ఞానదీపిక!

ఆదిత్య వర్ణే తపసోధిజాతో వనస్పతిస్తవవృక్షోథ బిల్వః।
తస్యఫలాని తపసానుదన్తుమాయాన్తరాయాశ్చబాహ్యా అలక్ష్మీఃll 6

మంత్రార్థము : ఆదిత్యవర్ణే = సూర్యనికాంతివంటి కాంతి గల శ్రీదేవీ! తవ=నీదగు, తపస = నియమముచేత, దివ్యానుగ్రహముచే వనస్పతిః = పూతపుట్టకయే పండ్లు ఫలించెడి బిల్వః = బిల్వమనుపేరుగల, అనగమారేడుచెట్టు, పాపములనే రోగములను పోగొట్టు చెట్టుయే – మారేడు. ఇది శ్రీదేవి అంశము వలన పుట్టినది అని పురాణోక్తి. పార్వతీదేవి అంశతో పుట్టినది జమ్మి చెట్టు. "కాత్యాయన్యాః శమీజాతా బిల్వోలక్ష్మ్యాః కరోభవత్" కరమనగా అంశమని కోశము. "బలిహస్తాంశవః కరాః" – కోశము. అధిజాతః = శ్రీదేవి అంశయందు పుట్టినది మారేడుచెట్టు. కనుకనే ఇది శివాశివులకు ప్రియమైనది. అధ = పిమ్మట తస్య = ఆ మారేడు చెట్టు యొక్క, ఫలాని = పండ్లు, మా = నన్నుగూర్చి, అంతరాః = అంతరింద్రియములకు చెందినట్టి, అజ్ఞాన పాపాదిసంబంధము లైనవియు, బాహ్యాః = బహిరింద్రియములకు చెందిన, యాశ్చ అలక్ష్మీః = ఏవైతే దారిద్ర్యాదిరూప దుర్గతులుగలవో వానిని, తపసా = నీశక్తిచేత (శ్రీసూక్తమంత్ర పారాయణ శక్త్యనుగ్రహముచే) అనుదంతు = అపనుదన్తు = పోగొట్టునుగాక!

భావము : సూర్యతేజస్సుగల శ్రీదేవీ! నీ ఇచ్ఛాశక్తిచే నీయంశముతో పుష్పించకయే ఫలించు మారేడు చెట్టు పుట్టినది. పిమ్మట నీ తపమువలనను, నే సేవించు శ్రీవృక్షఫలములు – నా అంతరేంద్రియ బాహ్యేంద్రియముల అభాగ్యమును నశింపజేయుగాక!

శ్రీదేవి అంశచే పుట్టినదగుటచే శ్రీవృక్షమైవెలయుచున్నది. దానిఫలములు తినుచు, బిల్వదళములచే ఆమెను పూజించుటచే పాపములనే రోగాలు నశించును. అంతేకాదు కామక్రోధాది అరిషడ్వర్గాలు, అవగుణాలు పోతాయి. అలక్ష్మి నశించును, అంటే దౌర్భాగ్యము తొలగును. కావున శ్రీ సూక్తమును పఠించినచో, సకల దారిద్ర్యములు పోవుటయేకాదు, ముక్తి కూడ లభించునని భావము. జ్ఞాన ప్రదాయిని శ్రీవృక్షము. దీనిచెంత కూర్చుండి యుపాసించుట ఉత్తమము. దానిపండ్లు తినిసచో పాపవ్యాధులు హరించును. మారేడు

దళములతో శివుని, శివశక్తిని, శ్రీచక్రమును పూజించుట, పండ్లను దళములను, ఆజ్యయుక్తముగా హోమము చేయుట, వలన అలక్ష్మి తొలగునని భావము. అంతేకాదు, "జ్ఞానదం ముక్తిదం లక్ష్మీభోగ భాగ్యవివర్ధనం" – తత్ఫలసేవనం...అని బ్రహ్మాండపురాణము. బిల్వము, రావి, వేప, తులసి, పసుపు, వ్యాధిహరములు, జ్ఞానప్రదములు. మా+ఱేడు, మాఱేడని భావము. విశ్వపతి యని అంతరార్థము. విశ్వేశ్వరి, శ్రీదేవియే!

ఉపైతు మాన్దేవసఖః కీర్తిశ్చ మణినా సహ।
ప్రాదుర్భూతో స్మి రాష్ట్రే స్మిన్ కీర్తిమృద్ధిందదాతుమే॥ **7**

మంత్రార్థము : హే శ్రీః = ఓదేవీ!, దేవసఖః = మహాదేవుని సఖుడగు కుబేరుడును, కీర్తిశ్చ = కీర్తిదేవతయగు నీవును మణినాసహ = చింతామణితోకూడి, మాం + ఉపైతు = నన్ను పొందునుగాక, అనగ అనుగ్రహించుగాక! అహం = నేను, అస్మిన్= ఈ, రాష్ట్రే = దేశమునందు, ప్రాదుర్భూతోస్మి = పుట్టినవాడనైతిని. దేవసఖః = దేవతలకు మిత్రుడైన అగ్నిరూప రుద్రుడు మే=నాకొఱకు, కీర్తిం = యశస్సును, ఋద్ధిం = సమస్తవస్తు సమృద్ధిని, జ్ఞాన సమృద్ధిని, శక్తిని, దదాతు = ఇచ్చుగాక!

భావము : శ్రీదేవీ! నవనిధులకు అధిపతియగు ధనపతికుబేరుడును, చింతామణితో కీర్తియు నన్ను చేరుదురుగాక! నేను ఈ దేశమున జన్మించితిని. నిన్నుపాసించునాకు, కీర్తియు, సకలసంపదలు లభించుగాక! అగ్నిః భారతః – అగ్నికార్యము చేయుటచే భారతదేశమైనది.

కుబేరుని శాశించునది శివశక్తియే కనుక, ఆ బాలాత్రిపురసుందరీ దేవ్యనుగ్రహంచే దక్షకన్యయౌ కీర్తియు, పంచ దశాక్షరీ విద్యారత్నమౌ చింతామణి "సతం మణిమవిందత్" – అనిశ్రుతి. సమస్త సంపదలు లభించునని భావము. ఇది సత్యమని మనందరకు తెలియును. ఏడుకొండలపై వెలసిన ఆ బాలయే ఇందులకు ప్రత్యక్ష సాక్ష్యము. ఆ **బాల** యనుగ్రహంచే తిరుపతిలో కనకవర్షం కురుస్తోందికదా! శ్రీపతియే శ్రీదేవి. శ్రీయః పతియే బాలాజీ.

ఈ విశ్వమంతా పరమాత్మలోనుండి వచ్చినది. దానివలన పోషింపబడుచున్నది. తిరిగి లయమై పరమాత్మలోకి చేరును. పరమాత్మ అంతట వ్యాపించియుండెను. ఇదియావత్తు బ్రహ్మాత్మకమే – అని శాంతమనస్కుడై ఇంద్రియ నిగ్రహంకల్గి భక్తుడుపాసింపవలెనని శ్రుతి ప్రమాణము కలదు.

"సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలానితి శాన్త ఉపాసీత" – ఛాందోగ్యశ్రుతి. 3-4-1.

"సత్యం జ్ఞాన మనన్తంబ్రహ్మ, యో వేద నిహితం గుహాయాం పరమేవ్యోమన్ సోశ్నుతే సర్వాన్ కామాన్సహ బ్రహ్మణా విపశ్చితేతి" – తైత్తిరీయశ్రుతి. పరమాత్మ సత్యమని ఏ ఉపాసకుడు, తన హృదయ గుహయందు కూడ ఆత్మను చూచుచున్నాడో, ఆతడా పరమాత్మ సహాయమున అన్ని మంచికోరికలననుభవించి, పరమేశ్వరుని చేరును – అని శ్రుతి.

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీర్నాశ యామ్యహమ్।
అభూతిమ సమృద్ధించ సర్వాన్ని ర్ణుదమే గృహాత్॥ **8**

మంత్రార్థము : హే శ్రీః = ఓ శ్రీదేవీ! క్షుత్పిపాసా = ఆకలిదప్పికలచే, మలాం =

మలినమైనదియు, జ్యేష్ఠాం = నీకంటె ముందు పుట్టిన పెద్దమ్మయగు, అలక్ష్మీం = దౌర్భాగ్యమనెడి దానిని, అహం = నేను, నాశయామి = నశింపజేసెదను. అందు కొఱకు, అభూతిం = అనైశ్వర్యమును, సర్వాం = సర్వవిధములుగల, అసమృద్ధిం = అనభివృద్ధులను, మే = నాయొక్క, గృహాత్ = ఇంటినుండి, నిర్ణుద = తొలగింపుము.

భావము : శ్రీదేవీ! ఆకలిదప్పికలచే మలిన రూపురాలగు పెద్దమ్మయగు దరిద్రమును నేను రూపుమాపెదను. అభాగ్యమును, అసమృద్ధిని అంతను, నాయింటినుండి తొలగింపుము.

సాధకులను లక్షించుటచే లక్ష్మివైన బాలాత్రిపురసుందరీ! ఓ శ్రీదేవీ! నిరంతరము నిన్నే ఆరాధించు నేను, నీకృపచే దరిద్రమును నాశనము చేసెదను. శ్రీసూక్త పారాయణచే లభించిన జ్ఞానానందామృతము త్రాగిన నన్ను ఆకలి దప్పికలేమీ చేయజాలవు. నాయింటి యందున అనగా నాలో ఈశ్వర భావమును కల్గించి, అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశత్వ, వశిత్వములనిమ్ము – ఇది సామాన్య భక్తుని భావన. శ్రీవిద్యోపాసకుడు, జ్ఞానసంపదలను, శివోహం – అను భావసంపదలను పొంది, ఆకలిదప్పులను మరచి, త్రికాలజ్ఞానియై, దేహత్యాగముచేసి ముక్తిపొందును.ఇట్టిస్థితిని కల్గించునది శ్రీసూక్తము. సాధకుని ఉపాసనాపద్ధతిపై నిది సిద్ధించును. సాధకుని తీవ్రతరోపాసనచే జీవన్ముక్తియు సిద్ధించును.

శ్రీసూక్తోపాసనచే, జరావిజయము, పరలోకవార్తాజ్ఞానము, దూరదృష్టి, దూర శ్రవణాదులు, స్వేచ్ఛా మరణము సిద్ధించునని, భావము. అభూతినాశనం, విభూతి దర్శనం లభించునని భావము. అభూతి నాశనమనగా – ఇహంలో దరిద్రం ఉండదు, జన్మలుండవు. విభూతి అనగ ఇహంలో సంపదలు లభిస్తాయి. పరలోకముక్తి లభించును. "విభూతిర్భూతి రైశ్వర్యమ్".

గంధ ద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వ భూతానాం తామిహోపహ్వయే శ్రియమ్॥ **9**

మంత్రార్థము : గంధ ద్వారాం = పరిమళ స్వరూపమైనదియు, పూర్వపుణ్య వాసనయే వాకిలిగాగలదియు, దురాధర్షాం = ఎవరిచేతను పొందనలవిగానిదియు, పుణ్యగంధంలేని చపలేంద్రియాలకు సులభ కానిదియు, నిత్యపుష్టాం = సర్వభూతాలయందు పుష్టిరూపంగా ఉండునదియు, నిత్యము సస్య సంపద నిండుగ కలదియు, "యాదేవీ సర్వభూతేషు పుష్టిరూపేణ సంస్థితా" – పురాణోక్తి. కరీషిణీం = ఆవులు, గుఱ్ఱాలు మొ॥ అనేక పశువుల సమృద్ధికలదియు మాయను తొలగించునదియు, సర్వభూతానాం = సర్వప్రాణులకు, ఈశ్వరీగ్ం = ప్రభ్వియైన, తాం = భూరూపమైనదియగు (ధరా – రాధాదేవిని), శ్రియం = గోలోకవాసినియైన శ్రీదేవిని, ఇహ = ఈ లోకమునందు, ఉపహ్వయే = ఆశ్రయించుచున్నాను. నా సమీపమునకు పిలుచుచుంటిని.

భావము : శ్రీదేవి పరిమళ స్వరూప యగుటచే "పృధ్వి" ఆమెయే. "గంధవతీ పృధివీ" – తర్క సంగ్రహము. ఆమెయే 'ధరా' కనుక, 'నిత్యాపరమాణురూపా' – అనుటచే ఆమెయే శక్తియౌరాధాదేవి. శ్రీదేవియే శ్రీరాధ. పొందశక్యముకానిది, సతతము పుష్ట అయినది. గోసంపద అధికముగాగలది. ఆమెయే సమస్త ప్రాణులకు రక్ష. ఆ భూరూపశ్రీ తన్ను చేరుగాక యని పిలుచుచున్నాడు. ధరాశ్రీయగు రసశ్రీ, శ్రీదేవియే అని భావము.

''విష్ణవత్నీం మహీందేవీం'' – భూసూక్తము. పూర్వపుణ్యావాసనచే, జితేంద్రియములకు దర్శింపశక్యమైనట్టి నిగ్రహానుగ్రహ సమర్థయౌ ప్రభ్వియగు శ్రీదేవిని, నా అవిద్యారూపమగు మాయను తొలగించి, జ్ఞానము నొసంగుటకై ఆశ్రయించుచున్నాను. ఆమెయే నాకు మోక్ష రక్షయని భావము! శ్రీదేవియే అపరాజితాదేవియగుటచే, ఈ ఉపాసకునకు అన్నింటను విజయ పరంపరలు లభించునని భావము. నే రచించిన 1008 గద్యపద్యాలుగల శ్రీ బృందావన మాహాత్మ్యంబను మహాకావ్యమును పరిశీలింపుడు. నే రచించిన గ్రంథాలు 1116 పైచిలుకు.

మనసః కామ మా కూతిం వాచస్పత్య మశీమహి।
పశూనాగ్ం రూపమ న్నస్యమయిశ్రీశ్శ్రయతాంయశఃశ్రీ॥ 10

మంత్రార్థము : హేశ్రీః = ఓ శ్రీదేవి! మనసః = మనసుయొక్క, నీ ఉపాసనచే కల్గుజ్ఞానమువలన, కామం = అభిలాషను, ఆకూతిం = ఇంద్రియార్థములను, వాచః = వాగ్వికాసమును, సత్యం = బ్రహ్మమును, పశూనాం రూపం = గోమహిష్యాది పశువుల పాలు మొ॥ వానిని, అన్నస్యరూపం = యవలు మొ॥ ధాన్యరూపములును, భక్ష్యభోజ్యాదికములనెడి నాల్గువిధములును, అశీమహి = పొందెదము. శ్రీః = సంపత్తియు, యశః = కీర్తియు, మయి = నాయందు, శ్రయతాం = ఆశ్రయించునుగాక!

భావము : శ్రీదేవీ! మనోరథసిద్ధిని, సంతోషమును, సత్యవాక్కును, పాడిపంటలును. మాకు సమృద్ధిగా లభించుగాక! సంపద, కీర్తి నాకు ప్రాప్తించుగాక!

శ్రీదేవిని ఉపాసించువారలకు బ్రహ్మలోకప్రాప్తియు, ఆత్మానాత్మవివేకము, వాగ్వికాసము, సత్కీర్తి, ముక్తి సంపద లభించునని భావము.

గురుశిష్య పరంపర విచ్ఛిన్నముకాకుండా, విద్యాసంతానము కొనసాగునట్లు చూడుమని అంతేవాసిని, ఆచార్యుడు శాసించుచున్న సత్యవాక్కును శ్రుతి ప్రతిపాదించినది. ఇట్టి కీర్తినే కోరవలెను. "ఆచార్యాయప్రియం ధనమాహృత్య ప్రజాతంతుం మావ్య వచ్ఛేత్సీఃశ్రీ" – ప్రజాతంతువు తెగకుండ చూడుమని శిష్యునితో గురువు పల్కినట్లు శీక్షావల్లియందుగలదు. నీవు నావలన పొందిన జ్ఞానము శిష్యపరంపరకవిచ్ఛిన్నముగానిచ్చి విద్యాసంతానము కొనసాగునట్లు చూడుమని గురువు వాణి. కనుక జ్ఞానసంపద శ్రుతులయందే కలదు. ఇయ్యది ప్రసాదించుతల్లి శ్రీదేవియేనని శ్రీసూక్త స్తుతి శ్రుతి భావము "సత్యంజ్ఞాన మనన్తం బ్రహ్మ", "అన్నం పరబ్రహ్మ" – శ్రుతి. శ్రీదేవిని ఆశ్రయించిన వారికి లభింపనిది లేదు. ముక్తి కూడా కరతలామలకమే.

కర్దమేన ప్రజాభూతా మయిసంభవకర్దమ।
శ్రియం వాసయ మేకులే మాతరం పద్మమాలినీమ్॥ 11

మంత్రార్థము : కర్దమేన = బ్రహ్మలలో నొకడవైన కర్దముడను పేరుగల నీవంటి సుపుత్రుని కనుటచేత, శ్రీః = లక్ష్మీదేవి, ప్రజాభూతా = పుత్రవతియైనది. కర్దమ = లక్ష్మీపుత్రుడవైన కర్దముడా! మయి = నాయందు, సంభవ = నివసింపుము. మాతరం = నీతల్లియు, పద్మమాలినీం = షట్పద్మ సంచారిణియగుటచే పద్మమాలగలట్టి, శ్రియం = శ్రీదేవిని మేకులే = నావంశమందు, వాసయ = నివసింపజేయుము.

భావము : కర్దమప్రజాపతీ! నిన్నుకనుటవలన శ్రీదేవి సుపుత్రవతియైనది. లక్ష్మీపుత్రుడవైన నీవు నాయింట వసింపుము. కమలహారయగు నీతల్లి శ్రీదేవి నావంశమున

ఎల్లప్పుడు నివసించునట్లు చేయుము.

ప్రజాపతులలో కర్దముడొకడు. ఇతడు సృష్టిచేయువాడు కనుకనే, కర్దముడైనాడు. "కరోతీతికర్దమః". శ్రీదేవి పుత్రులలో కర్దముడొకడు, మరొకడు చిక్లీతుడు – అనుపేరుగల మదనుడు ఆనందపుత్రుడొకడు. వీరుమువ్వురు త్రయీమూర్తులైన శ్రీదేవిపుత్రులు.

"ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతివిశ్రుతాః ఋషయస్తేత్రయః పుత్రాః స్వయం శ్రీరేవ దేవతా"! "శ్రీ దేవ్యాస్తనయోజజ్ఞే చిక్లీతో నామ మన్మథః" అని స్మరణము. శ్రీదేవీపుత్రులను, ఉపాసనాసిద్ధికై సాధకుడు మునుముందుగ ప్రార్థించుట ముదావహమే ఇది ధర్మసూక్ష్మమని అస్మదాదుల యభిప్రాయము.

ఆ పస్రజస్తు స్నిగ్ధాని చిక్లీత వసమే గృహే।
నిచ దేవీ మ్మాతరం శ్రియం వాసయ మేకులే॥ **12**

మంత్రార్థము : ఆపః = జలాభిమానులగు దేవతలు, స్నిగ్ధాని = స్నేహయుక్తములగు, పనులను, స్రజన్తు = సృజింతురు పుట్టింతురుగాక! చిక్లీత = చిక్లీతుడవగు లక్ష్మీపుత్రుడా! మన్మధుడా!, మే = నాయొక్క, గృహే = ఇంటి యందు, వస = నివసింపుము. దేవీం = ప్రకాశించునదియు, మాతరం = నీతల్లియునగు, శ్రియం = శ్రీదేవిని, మే కులే = నా వంశము నందు, నివాసయ చ = బాగుగ నివసింపజేయుము.

భావము : దేవతలు స్నేహయుక్త కార్యములను కల్గింతురుగాక! చిక్లీతుడా! నీవు లక్ష్మీపుత్రుడవు. నీవు యింట నుండి, నీతల్లి శ్రీదేవిని, నా వంశమందు స్థిరముగా నుండునట్లు చేయుము. శ్రీస్మరణ దర్శన సౌభాగ్యమును ప్రసాదింపుమని భావము.

ధర్మముతో కూడిన అర్థకామములను కోరువారు చిక్లీతుని ప్రార్థింతురు! పుత్రుడే యింట నుండునో అచటకు తల్లివచ్చియుండునని భావము. అందుకే పుత్రత్రయిని త్రయీ సాధనకై అర్థించెను. జగన్మాతకంటె వేఱుకానిది "శ్రీ" "శ్రీర్మా రమాచ కమలా మాతాలక్ష్మీశ్చ మంగళా" – విశ్వకోశము. శ్రీదేవి మంత్ర స్వరూపిణి యగుటచే బీజాక్షరములతో శ్రీసూక్తము వినబడినది.

ఆర్ద్రామ్పుష్కరిణీ మ్పుష్టిం పింగళాం పద్మమాలినీమ్।
చంద్రాం హిరణ్మయీంలక్ష్మీం జాతవేదోమ మావహ॥ **13**

మంత్రార్థము : జాతవేదః = రుద్రస్వరూప యజ్ఞపురుషుడా!, ఆర్ద్రాం = తడిసిన దేహము కలదియు, పుష్కరిణీం = దిగ్గజముల తొండములయందలి నీటిచే అభిషేకముచేసి కొనబూనినదియగు శక్తియైనట్టిదియు, పుష్టిం = పుష్టికి అభిమాన దేవత అయినదియు, పింగళాం = పసుపు వన్నె కలదియు, పద్మమాలినీం = కమలముల దండలు కంఠమందు కలదియు, సూర్యతేజః స్వరూపిణియు. (పద్మమాలీ = సూర్యుడు), చంద్రాం = చంద్రునివలె మనోల్లాసమును కల్గించు జ్ఞానానందస్వరూపిణియు హిరణ్మయీం = బంగారు రూపముకల దానిని, లక్ష్మీం = శ్రీదేవిని, శివశక్తిని, మమ = నాకొఅకు, ఆవహ = ఆహ్వానింపుము.

భావము : యజ్ఞపురుషుడవగు, అగ్నీశ్వరా! దిగ్గజముల తొండములయందలి నీటిచే తడిసినట్టియు, పుష్కరిణియు, పుష్టికలదియు, తామరదండలను దాల్చి చాంద్రివలెశోభించు, బంగారువన్నెగల శ్రీదేవిని, నాకు బ్రహ్మానందమునొసంగుటకై ఆహ్వానింపుము.

'చంద్రాం' అనుటచే, ఆజ్ఞాది సహస్రారాంతంగా అమృతమయునివలె ప్రకాశించి సంతోషపెట్టుతల్లియనియు, 'హిరణ్మయీం' అనుటచే, శివశక్తియౌ శ్రీదేవిని పిలుపుమని భావము. "శంభోః శక్తిః ప్రోక్తా హిరణ్మయీ". పుష్కరః = శివః – కనుక శివశక్తియే పుష్కరిణి. ఇది మహాయోగము. 12 వత్సరాలకొకసారి వచ్చు తీర్థము కూడ పుష్కరమే.

"విశాఖస్థో యధాభానుః కృత్తికాసు చ చంద్రమాః।
స యోగః పుష్కరో నామ పుష్కరేష్వతిదుర్లభః। – పాద్మము.

శ్రీదేవియే బ్రహ్మశక్తి. ఆమెయే ఆనందదాయి. "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్...." శ్రుతి.

"యచ్చక్షుషా న పశ్యతి, యేన చక్షూంసి పశ్యతి, తదేవబ్రహ్మత్వంవిద్ధి" – కేన.ప్ర.1. ఏది కనులకు కనబడదో, దేనివలన కన్నులు చూచుచున్నవో, అదియే పరబ్రహ్మమని తెలిసికొనుము. శ్రీదేవియే షోడశియని శ్రుతి. "యస్మిన్నేతాః షోడశకళాః ప్రభవన్తీతి" – ప్రశ్నోపనిషత్ 6–2.

ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ।। **14**

మంత్రార్థము : జాతవేదః = రుద్రస్వరూప యజ్ఞపురుషుడా!, ఆర్ద్రాం = తడిసినదేహము కలదియు, యః కరిణీం = కీర్తిని కల్గించునట్టిదియు, యష్టిం = ధర్మదండముకలదియు దారమువలె సన్ననైనదియు, సువర్ణాం = సువర్ణములు కల్గిన, హేమమాలినీం = కనకమాలికలు కలదియు, సూర్యాం = సూర్యప్రవేశము కలదియు, హిరణ్మయీం = శివశక్తినియగు లక్ష్మీం = శ్రీదేవిని, మమ = నాకొఱకు, ఆవహ = పిలువుము.

భావము : జాతవేదా! దిగ్గజాలచే అభిషేకింపబడినదియు, సత్కీర్తిని కల్గించునదియు, ధర్మదండమును ధరించి సూర్యప్రవేశము కలదియై, సువర్ణములచే స్తుతిరూపయైన హేమమాలినినియగు శివశక్తి స్వరూపిణియౌ జగన్మాత శ్రీదేవిని నా కొఱకు పిలువుము.

దండధారిణియగుటచే శిష్టరక్షణ, దుష్టశిక్షణచేయు తల్లియని భావము. యష్టిం – అను పదప్రయోగముచే, దారము అను అర్థమందు ప్రయుక్తము కనుక, సుషుమ్నా మార్గ సంచారంలో తామరతూటిదారంపు వలె సన్నగానుండునదియని భావము. "బిసతంతు తనీయసీ"–యని శ్రీ లలితా సహస్రనామ స్తోత్రమునందు వర్ణితము.

"తదంతర్గతం బ్రహ్మరంధ్రం సుసూక్ష్మం మృణాలాంతరాలోల్ల సద్యష్టితుల్యమ్" – నాగభట్టు, తేజస్సునకు స్థానము శ్రీదేవియే యని శ్రుతి. "శుద్ధమపాపవిద్ధమ్" – ఈశావాస్య శ్రుతి. పాపరహిత, పరిశుద్ధ పవిత్ర. మరియు ధర్మమునకు మూలస్థానమని శ్రుతి.

"ధర్మావహం..." శ్వేతాశ్వతరశ్రుతి... "శాశ్వతధర్మగోప్తా" భగవద్గీత. 11–18.
ధర్మస్వరూపిణి శ్రీమాతయే! "ధర్మాత్ పరంనాస్తి... సత్యంవైతత్...." బృహదారణ్య శ్రుతి.

తామ్మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనప గామినీమ్।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావోదాస్యో శ్వాన్ విందేయం పురుషానహమ్।। 15

మంత్రార్థము : హే జాతవేదః = ఓ అగ్నిరూప పరమేశ్వరా! యజ్ఞపురుషా! తాం = పై మంత్రములలో తెలుపబడినట్టి శుభలక్షణములు కల బ్రహ్మశక్తియు. లక్ష్మీం = యోగీశ్వరులచే లక్షింపబడునదియు, యస్యాం = ఏ శ్రీదేవికాగా, హిరణ్యం = తేజస్సును, ప్రభూతం = అధికముగా, గావః = ధేనువులును (వాగ్విలాసములగు), దాస్యః = పరిచారకులు, అశ్వాన్ = గుఱ్ఱములును, పురుషాన్ = పుత్రపౌత్రాదులను, అహం = నేను, విందేయం = పొందగలనో, అనపగామినీం = వీటన్నింటిని విడువనిదియైన, తాం = ఆ శ్రీదేవిని, మ = నాకొఅకు, ఆవహ = పిలువుము.

భావము : ఓ జాతవేదా! పరాశక్తియౌ శ్రీ సౌభాగ్యదేవి నన్ను అనుగ్రహించినచో, నాకు అధికమగు బంగారము, గోవులు, పరిచారకులు, గుఱ్ఱములు, పుత్రపౌత్రాదులు ప్రాప్తించును. కావున, శ్రీదేవిని నాకొఅకు నీవు ఆహ్వానింపుము.

శ్రీ యనగా బ్రహ్మశక్తి. "సా హిశ్రీః అమృతా సతాం" – అను యజుర్వేద మంత్రము ననుసరించి, శ్రీ యన అమృతమయ బ్రహ్మము. ఆ బ్రహ్మశక్తియే రెండు విధములై, సర్వ రసములను సంపూర్ణముగ ప్రకాశింపజేయుచున్నదని సామవేద రహస్యము. "సా ద్విధా విధాయ సర్వాన్ రసాన్ సమాహరతి". ఆ బ్రహ్మశక్తియే లక్ష్మీనారాయణులుగా, వాణీహిరణ్య గర్భులుగా, పార్వతీ పరమేశ్వరులుగ మారి, ఆరాధ్య దైవం బాయె. ఆ పరాశక్తియే బ్రహ్మానందస్వరూపిణి. ఆమెయే జ్ఞానానంద స్వరూపిణి. ఈ మహామాయయే ఐశ్వర్యాధిదేవత! ఆమెయే మూలపుటమ్మ, జగజ్జనని.శ్రీమాతా, శాశ్వతై శ్వర్యా, శ్రీవాణీ, శ్రీ వశంకరీ!! లలితా సహస్ర నామ స్తోత్రం. సు + ఉక్తము = సూక్తము, సంశయములేకుండునట్లు చక్కగ చెప్పబడినది. ఊ = మహావిద్యేశ్వరీమాతయని, "మహావిద్యేశ్వరీ శాంతిర్భూరూర్వాణీ మహేశ్వరః" – మంత్రాభిధానము. సు+ఊ+ఉక్తము = చక్కగా మహావిద్యేశ్వరీ మాతను గూర్చి చెప్పబడినది. శ్రీ+సూ+ఉక్తము = పరాశక్తియౌ శ్రీమహాలక్ష్మిని గురించి తెలుపబడినది శ్రీసూక్తము. శ+ ృ +ఈ = శ్రీ శవర్ణము ఆనందమును, రేఫము తేజస్సును, "ఈ" మహాలక్ష్మిని తెలుపును. "వదంతి శం సుఖం శ్రేయః" "ప్రకాశోదర్శనోదీపోరేఫోకృష్ణః పరంబలీ;" "ఈ" త్రిమూర్తిర్మహామాయాలక్ష్మీరీకార ఉచ్యతే" – మాతృకాభిధానము.బ్రహ్మజ్ఞానానంద స్వరూపిణియైన మహాలక్ష్మిని గూర్చి నిస్సంశయముగా చెప్పబడిన మాటల మూటయే శ్రీసూక్తము. ఈ బ్రహ్మమును తల్లిగ ఉపాసించుటచే శీఘ్ర ఫలసిద్ధి.లక్ష్మీదేవియే "శ్రీ" శబ్దవాచ్య. లక్ష్మీబీజము – శ్రీం. ఇదియే శ్రీవిద్య. వేదకళా స్వరూపిణియౌ ఈ శ్రీవిద్యయే అమృత స్వరూపిణి "శ్రీఃˮ – అమృతాశ్రీః – ఐహికాముష్మిక జ్ఞానమును ప్రసాదించు శ్రీదేవియని, "తతవతీ" వాక్యని ఋగ్వేదము ప్రశంసించినది. తతవతీ శ్రీః – బృహస్పతే ప్రథమంవాచో అగ్రం – ప్రేణాతత్ఏషాం" – ఋగ్వేద 10-71-1 ఐ.ఆ.1.3.3.4. తత్-శ్రీఃˮ, ఓం తత్ సత్-శ్రుతి.

అర్థజ్ఞానము తెలిసి, ఉపాసన చేసినచో, సంసార మూలకారణనాశకజ్ఞానము లభించును. అదియే ముక్తి. అందుకే శక్తిని తెలిసికొనవలెను. శ్రీకాముడైనసాధకుడు, శ్రీదేవీ స్వరూపాన్ని తెలిసికొని ఉపాసింపవలెను. కనుకనే శ్రీసూక్తమున శ్రీదేవీ స్వరూపవర్ణనము, ఉపాసనామార్గములు, ఫలితములు గల మంత్రములు గలవు. మంత్రార్థము, దానిభావము తెలిసికొని, మననము చేసినచో వెంటనే ఫలితము లభించునని తంత్రా గమము. అందుకే నా ఈ ప్రయత్నము. నీవు తెలిసికొనవచ్చును కదా? పుస్తక

రూపమున యిచ్చుట ఎందులకందురేమో? పెద్దలు, వండితులు చెప్పినవి ఆకళింపుచేసికొని, యథాశక్తి ఈ సూక్తముల యందలి భావములను తెలిపినచో కొందరైనను గ్రహించి కృతార్థులగుదురని తలంచియే ఈ సాహసము చేసితిని. "స్వయంతీర్ణాః పరాంస్తారయంతి"– యనికదా! ఈ ధర్మము ననుసరించియే, అర్థజ్ఞానావశ్యకతను తెల్పి, శ్రీవిద్యను వివరించి, శ్రీసూక్త ఫలశ్రుతిని వివరించి, శ్రీసూక్తమునకు భావదీపిక నందజేసితిని. విద్వత్కవులీ అంతేవాసియౌ ఆకొండి విశ్వనాథ నామధేయుని ఆశీర్వదింప ప్రార్థన. శ్రీసూక్త భావదీపిక రచించుటకు సహకరించిన గ్రంథములకు తద్రచయితలకు నా కృతజ్ఞతాభి వందనములు. నే రచించిన 1116 రచనలకు సహకరించిన నా తుల్యశీల శ్రీమతి అమరజ్యోతి సతికి సౌభాగ్యాశీస్సులు.

అర్థజ్ఞానావశ్యకత : వేదమంత్రములు, తత్త్వదర్శినులైన సద్గురువులనుసేవించి, గురుకులక్లిష్టులై ఉపదేశము పొంది, మంత్రార్థము తెలిసికొని జపించుట ఉత్తమోత్తమము. అర్థము తెలియని చదువు వ్యర్థముకదా! అర్థముతెలిసి, తాదాత్మ్యభావముతో జపించినచో మంత్రసిద్ధి సులభతరము. అందుచేతనే వరివస్యారహస్యమునందిట్లు అర్థజ్ఞానావశ్యకత నిరూపింపబడినది.

"నార్థజ్ఞాన విహీనం శబ్దస్యోచ్చారణం ఫలతి।
భస్మని వహ్ని విహీనేన ప్రక్షిప్తం హవిర్యథాలతి।। వరివస్య 2.1

అర్థము తెలిసికొనక శబ్దమునుచ్చరించుట నిష్ఫలము. అగ్నిలేని బూడిదలో హోమము చేసినట్లే ఫలములేదు.

అర్థజ్ఞాన మజానానాం నానావిధ శబ్దమాత్ర పాఠవతామ్।
ఉపమేయశ్చ క్రీవాన్మలయజ భారస్యవోద్దైవ।। వరివస్య 2.2

అర్థమునెఱుంగక పలువిధములైన శబ్దములను మాత్రమే పఠించువారికి, మంచిగంధపు కట్టలను మోయుచున్న గాడిద ఉపమేయమగుచున్నది. అనగ, గాడిదవలె, వాని సారమును గ్రహింపలేరని భావము. కనుక అర్థజ్ఞానమవసరమని వరివస్యారహస్యము.చతుర్విధపురుషార్థ సాధకుడు, అర్థముతెలిసి ఆచరణలో పెట్టుటవలన త్రికరణశుద్ధి ఏర్పడును, బుద్ధి ప్రబోధనకల్గును. అపుడు కల్గినజ్ఞానము అనుభవైకవేద్యము. సంగీతమెందరో పాడవచ్చును. కాని సంగీత జ్ఞానముతోపాటు తదర్థజ్ఞానముకల్గి, దివ్యానుభూతిని అంతరంగమున రంగరించి పాడినచో, తద్రసానుభూతి – అవాఙ్మానసగోచరమగునట్లు, శ్రీసూక్త భావార్థముచే పొందు ఆనంద మనిర్వచనీయము.వేదమంత్రములకు స్వరజ్ఞానము కూడ అత్యంత ఆవశ్యకము. ఇయ్యది గురుముఖతః అధ్యయనము చేయవలెను. ఏలన, ఇంద్రశత్రుః స్వరతో పరాధాత్ – అని తెల్పిరి. ఇంద్రశత్రుర్వర్ధస్వ – తై.సం. 2-12-4-1. ఇంద్రశత్రుః – ఇందు చివర ఉదాత్త స్వరం చెప్పినచో, తత్పురుష సమాసార్థం వస్తుంది. ఇంద్రుని శత్రువు (చంపేవాడు) అని. కాని, ఆద్యుదాత్తంగా ఇట ప్రయోగింపబడుటచే, తత్పురుష – బహువ్రీహిగా మారినది. ఇంద్రుడు చంపేవాడుగా ఎవరికి ఉన్నాడో వాడు వృద్ధిపొందుగాకయనే విరుద్ధార్థం ఏర్పడినది. అందుకే స్వరజ్ఞానం ఉండితీరాలి.

"యన్మనసాధ్యాయతి, తద్వాచావదతి, తత్కర్మణా కరోతి" – శ్రుతి. మనస్సుచేత ధ్యానించుచు, వాక్కుచేత ఉచ్చరించుచు, కర్మచేత లిఖించుచు లేదా నమస్కార పూజాదులు చేయుచు, శ్రీ సూక్తమును మననముచేయుమని వేదము ప్రతిపాదించుచున్నది.

అర్థజ్ఞానం లేకుండా కూడ కొన్నిమంత్రాలు, శ్లోకాలు, దండకాలు పారాయణ

చేస్తుంటారు. ఉచ్చారణచేత కొంత ప్రయోజనం ఉంటుంది. కాని శ్రీసూక్తాది మంత్రములు మాత్రం అర్థజ్ఞానం పొందినట్లయితే విశేషంగా ఉపయోగం ఉంటుందనటంలో సందేహంలేదు. ఒక్కొక్కసారి మహత్తర ప్రయోజనం సాధింపవచ్చు, జీవన్ముక్తి లభింపవచ్చు, ముక్తియువచ్చు. తేలు కుట్టినను, పాము కాటుకు మంత్రాలవంటివి – ఉపాసకుల ఉ చ్చారణ మాత్రం చేతనే శబ్దతరంగ స్పందనవలన అవతలవానిలో మార్పువచ్చి బాధోపశమనం కల్గవచ్చు. ఒక్కొక్కసారి మంత్రోచ్చారణ గాలి ప్రభావమేచాలు. ఒక్కొకసారి మంత్రోచ్చారణచేయు వానినన్నిధియేచాలు. వీటికి అర్థప్రసక్తిలేదు. అందుకే, మంత్రపారాయణను తక్కువ చేయరాదు. పారాయణ చేయువానిలో సత్య సంధత, శీలసంపత్తి, నీతి నిజాయితీలు ఉండవలె. ఇవి లోపించిన వాడు పారాయణచేసినచో, వానికే నష్టము వాటిల్లును. గాయత్రి, కాది హాది శ్రీవిద్యాదిమంత్రాలకు, అర్థజ్ఞానం ఉ ంటే, ఉపాసన స్వల్పకాలంలోనే సిద్ధిస్తుంది. కనుక, అర్థజ్ఞానయుత మంత్రసాధన సద్యఃఫలితాన్నివ్వటమేకాదు, జీవన్ముక్తుని, ముక్తునిగావించును. మంత్రాలకు సద్గురూపదేశం విధిగా కావాలి. గురుశిష్యులిద్దరూ గురుకులక్లిష్టులైనపుడే ఇవి రాణిస్తాయి. అర్ధ శృంభుః శివావాణీ – లింగపురాణము. శబ్దార్థములు పార్వతీపరమేశ్వరులవంటివి

"శబ్దజాతమశేషం తు ధత్తే శర్వస్య వల్లభా।

అర్ధరూపం యదఖిలం ధత్తే ముగ్ధేందుశేఖరః॥ – అని వాయుపురాణసంహిత. శబ్దమువలననే అర్థము గ్రహింపబడునని, షోడశీభాష్యము.

"హే దేవి త్వాం వినాలోకే, మాం భజన్తోవిచేతనాః, నార్హంతి మమసాయుజ్యం....." ఓ దేవి! నిన్ను విడచి, కేవలము నన్ను భజించువారు నా సాయుజ్యమును పొంద లేరు. – అని భాష్యమున కలదు కావున, శబ్దార్థములు రెండింటిని ఉపాసించవలెను.

శబ్ద జ్ఞానముతోబాటుగ, అర్థజ్ఞానము లభించినపుడే, తదంతర్గత చిచ్ఛక్తి ఉ పాసకునకు ఆనందము కల్గించును. చిదాత్మయందలిశక్తి చంద్ర చంద్రికలవలె పరస్పరము విడువక ఉండునది. చిచ్ఛక్తి మోక్షస్వరూపము.

"కైవల్యం స్వరూప ప్రతిష్ఠా చితిశక్తేః" – గౌడపాదసూత్రము.

"సా తేజః ప్రజాకృతి శ్శక్తిరేవ అనామాఖ్యా శ్రీవిద్యా" – విద్యారణ్యభాష్యము. తేజఃపుంజ రూపమగు చిచ్ఛక్తియే అనామాఖ్య (నిర్గుణ)యను శ్రీవిద్య.

"ఇయమేవ సా యా ప్రథమా"... శ్రుతి. ఆశక్తియే చిత్. ఇదియే శ్రీవిద్య. ఈ చిచ్ఛక్తి ఇతరాపేక్షలేకయే సకల ప్రపంచము యొక్క సృష్ట్యాదులు చేయుచుండును. ఈ చిదగ్ని – మాయాకార్యములను కట్టెలను దహించును. హృత్పద్మమందు సూక్ష్మరూపముగనున్న ఈ చిచ్ఛక్తికంటె ప్రపంచము వేఱుకాదు. అదియే శ్రీవిద్య. ఇయ్యది తెల్పునదియే శ్రీసూక్తము. ఇది శ్రీ దేవిని వర్ణించినది. శ్రీని వర్ణించిన మంత్రములు 15. ఫలశ్రుతి తెల్పినవి 15 మంత్రాలు.

మనస్సును రక్షించునది – మంత్రము. మననాత్ త్రాయతే ఇతిమంత్రాః – మననము వలన రక్షణ కల్గించునని కూడ తెల్పిరి.

"మకారం మన ఇత్యాహుః, త్రకారం త్రాణమేవచ,

మనః ప్రాణసమాయుక్తో మంత్ర ఇత్యభిధీయతే॥.

మంత్రాన్ని జపిస్తే వచ్చే శబ్దతరంగాల ప్రభావంతో మనోవ్యాధితోబాటు, శారీరిక

వ్యాధులు కూడా నయమవడానికి అవకాశాలున్నాయి. శ్రీ సూక్తాన్ని జపించుటవలన, ధన సంపత్తితో పాటు, ఆరోగ్యాదులు చేకూరును, విజయము సిద్ధించును, ముక్తి వరించును.

శ్రీ ముత్తుస్వామి దీక్షితులు, వర్షాలురాక పంటలు లేక పడరానిపాట్లుపడే ప్రజల కష్టాలు తీర్చడానికై ఆ గ్రామం వెళ్ళి, శ్రీదేవిని. 'అమృతవర్షిణి' రాగంలో, ఆనందామృతాకర్షిణి – అన్న కీర్తన గానం చేస్తే, ప్రకృతి పులకించి హర్షంతో వర్షం కురిపిస్తే, పంటలు పండి ప్రజలు సంతోషించారని నే విన్నది సత్యం. అక్బర్ షాదుషా బలవంతంపై 'దీపక్' రాగాన్ని 'తాన్‌సేన్' ఆలపించి దివ్వెలు వెలిగిస్తే ఆతని శరీరం దహించుకొనిపోయేస్థితిలో, ఆతని కుమార్తె సరస్వతి – 'మేఘమల్హార్' రాగాన్ని ఆలపించి వర్షాన్ని కురిపింపజేసి, తండ్రిని రక్షించుకొన్నదన్నది చారిత్రక సత్యము.

ఇప్పటికి జపముచేయించియో, లేక తామె జపించియో, ఫలితాన్ని పొందిన వారున్నారు. జపము – అంటే, జ–జన్మలేకుండ, ప–పాపమును నశింపజేయునది. జన్మకర్మల రెండింటిని హరింపజేసి, జ్ఞానశక్తిని ప్రసాదించేది జపము. భక్తి శ్రద్ధలతో జపించాలి. "శ్రద్ధావాన్ తత్పరః" = శాంకర భాష్యం. "శ్రద్ధావాన్‌లభతే జ్ఞానం" భ.గీ. 4–39. కనుక, శద్ధతో, మంత్రానుష్ఠానముచే – సంసారమూలకారణ నాశక జ్ఞానమును పొందవలెను. అదియే మోక్షము. ఈ జ్ఞాన రహస్యమును తెలిసికొనుటకే మంత్రతంత్ర యంత్రాదులు. జ్ఞానమును విస్తరింపజేయునవి తంత్రములు. "తన్యతే విస్తార్యతే జ్ఞానం ఇతి తంత్రః". తత్త్వమును, మంత్రార్థాన్ని కూడా విస్తరింపజేసేవి తంత్రాలు. శ్రీచక్రాది యంత్రాలున్నాయి. కనుక మంత్రాలు తంత్రాలు యంత్రాలు – వాటి భావదీపికతో జ్ఞానజ్యోతిని పొంది. అజ్ఞానపు చీకటిలేక, అమృతత్వమును పొందవలెనను సదుద్దేశ్యముతోనే, సద్గ్రంధములను, భాష్యములను పరిశీలించి, రచించిన శ్రీసూక్త భావదీపికను సహృదయులైన విద్వత్కవిశిరోమణులకందించుచున్నాను. కామకామేశ్వరుల విభూతులే "శ్రీం" యని బ్రహ్మకల. శివా శివ శక్త్యుభయాత్మకంహితదితిచ బ్రహ్మకల. మంత్రద్రష్టలు మహర్షులు. అపౌరుషేయములగు వేదమంత్రములను ఋషులు వినిరి. నాటినుండి ఇవి శ్రుతులైనవి "ఋ" = సత్యమున, ష=మునిగిన సిద్ధహస్తులే ఋషులు. సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ–శ్రుతి. సత్యమే పరబ్రహ్మ. బ్రహ్మమొక్కటియే! "ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" శ్రుతి. 'అహంబ్రహ్మాస్మి', 'తత్త్వమసి, సోహం', 'అయమాత్మాబ్రహ్మ', 'ప్రజ్ఞానం బ్రహ్మ', 'నేహనానాస్తికించన', 'ఐతదాత్మ్యమిదంసర్వం', 'సర్వంఖల్విదంబ్రహ్మ' – ఇత్యాది మహా వాక్యములు, ఒకేఒకటి బ్రహ్మశక్తియున్నదనియు, ఏకంసత్ ఆసత్ యే బ్రహ్మమనియు, అదియే "శ్రీ" అనియు, దానినే శ్రీదేవిగా మంత్రదష్టలు కొల్చుచున్నారు. సృష్టి స్థితిలయాదులన్నింటికి మూలమాశక్తియేయని బ్రహ్మజ్ఞులంగీకరించిరి. ఇది అద్వైత సిద్ధాంత రహస్యము. తత్త్వమసి జీవుని దివ్యత్వాన్ని సూచిస్తుందని, బ్రహ్మైకత్వం చెప్పదని ద్వైతసిద్ధాంతం. త్వం తత్ అసి– నీవు ఆ పరమాత్మయొక్క అధీనుడవైయున్నావని మాధ్వులందురు. ఆత్మాతత్త్వమసి శ్వేతకేతో – అని ఛాందోగ్యశ్రుతి. ఆత్మా+అతత్+త్వం+అసి – కనుక త్వం అతత్ అసి – నీవు ఆ పరమాత్మకంటే భిన్నుడవు. జీవపరమాత్మల భిన్నత్వాన్నే సూచిస్తోందని ద్వైతసిద్ధాంత రహస్యము. స్వరూప సుఖానుభూతియే ముక్తియని వారి సిద్ధాంతము. ఘటమఠాకాశములు మహాకాశమందు, ఘటమఠోపాధి కల్పనతో కల్పితములైనట్లే, అఖండ చిదాత్మయందు, మాయోపాధికల్పనచే

గల్పితులైన జీవేశ్వరులు సమ్యక్ దర్శనముతో నిరాకరింపబడిన తనే నిర్విశేషాఖండ చిదాత్మయే వెలుగొందుచుండునని శ్రీశంకర భగవత్పాదుల వారు స్వాత్మప్రకాశికలో తెల్పినారు.

"ఘటాకాశ మఠాకాశౌ మహాకాశే ప్రకల్పితౌ,
ఏవంమయి చిదాకాశే జీవేశౌ పరికల్పితౌ"... స్వాత్మప్రకాశికా 42 ॥

సచ్చిదానంద స్వరూపిణిని తెలిసికొనుట, శ్రీసూక్తమంత్రోపాసన వలననే సాధ్యము. "...త్రిపదాత్రయీశ్రీఃʼʼ-వేదమాతృస్తవము. ʼʼఋచఃʼ సామానియజూగ్ంషిసాహిశ్రీరమృతాసతామ్" - శ్రుతి. ఋగ్యజుఃసామాత్మకమంత్రరాశిని "శ్రీఃʼ - అనియు, పరమేశ్వరునకు "శ్రీవర్ధనఃʼ - అను పేరు ప్రసిద్ధమైనట్లుగ నీలకంఠవ్యాఖ్య, భార. 13-17-53.

త్రయీ విద్యయనగా - శ్రీవిద్య. వాగగ్ర విద్యయే "శ్రీ". ఇదియే శ్రీవిద్య, బ్రహ్మవిద్య.
"శ్రీర్వై వాచో గ్రగ్ం శ్రియమేవాస్మిన్ దధాతిʼ - తాండ్య బ్రాహ్మణము 6-9-12.
"...స శ్రీర్వై శ్రీరేవఖలు..." సాయణభాష్యం.

శ్రీ, శ్రీదేవి, భూ, దుర్గా, ధరా, రాధ, ఆంభృణీ, హ్రీ, మహాలక్ష్మీ, నిత్యముక్త. సత్యభామాద్యనేకావతారములుగా చెప్పుచున్నారు.త్రిమూర్తి మూర్తియైన ఈ మహామాయయే మహాలక్ష్మియౌ బ్రహ్మశక్తి. ఇది స్త్రీకాదు, పురుషుడును కాదని వేదనాదము. "న స్త్రీ న చ పుమాన్" - శ్రుతి. కావున ఏ రూపముగానైనను తలచి, సేవించిన ముక్తి పొందవచ్చును. ఈ శ్రీయే శ్రీచక్రాధిష్ఠానదేవత. దీనినే పరబ్రహ్మ చక్రమని వేదము."శ్రీగురుఃసర్వకారణభూతాశక్తిఃʼ - శ్రుతి. కావుననే, సర్వకారణభూతయై శ్రీశబ్దవాచ్యయగు మద్ బ్రహ్మశక్తిని గుఱించి పలుకునదియే శ్రీసూక్తము. ఆసత్ ఒక్కటియేయని శ్రుతి. "ఏకంసత్ʼʼ - శ్రుతి. కావున, లక్ష్మి, ఉమా, వాణీ - ఐశ్వర్యం, శక్తి, వాక్కు - ఈ మూడింటి సమాహారరూపమగు త్రిపురసుందరియే శ్రీదేవి. ఈమెయే శ్రీసూక్త మంత్రములతో వర్ణింపబడి. వికసించి, అనుగ్రహించి వరములనిచ్చు జగన్మాత.

శివశక్తియైన ఉమనే లక్ష్మిగా పల్కుట తగినదా? యనినచో త్రిమూర్తులు త్రిమూర్తుల భార్యలు ముగ్గురును ఒకేశక్తి స్వరూపిణియౌ త్రిపురసుందరియేయని దేవీపురాణమునందు కలదు. శ్రుతి ప్రమాణము ననుసరించియు ఒక్కటే కదా!

"లలితా శారదా లక్ష్మీరేకైవ భగవత్యుమా।
తత్తల్లక్షణ సంయుక్తా పురుషార్థ ప్రదానృణామ్॥ - దేవీపురాణోక్తి.

లలితా శారదా లక్ష్మి - ఈపేరులతో ప్రకాశించు శివశక్తియే త్రిపురసుందరి. ఉపాసకులెటుల ప్రార్థింతురో, అటులనే పురుషార్థములనిచ్చును. త్రిపురము లనగా - బ్రహ్మవిష్ణు శివరూపము లెవనియందున్నవో ఆతడే త్రిపురుడు. ఆతని సుందరియే త్రిపురసుందరి. ఈమెయే శ్రీమాత. ఈమె నుపాసించునదియే శ్రీవిద్య - ఇదియే శ్రీసూక్తము నందలి భావము. గోవునందు నెయ్యి ఉన్నట్లే, ఈ సచ్చిదానంద స్వరూపిణి మనయందే ఘృతమువలెనున్నది. గోవును చక్కగ మేపవలెను. పాలు తీయవలె. కాచవలె, తోడుపెట్టవలె, మథించవలె- వెన్నతీయగావలె. దానిని కాచవలె. అటుపై కదా ఘృతము లభించుట. అటులనే శక్తిగల అక్షరరూప శ్రీసూక్త అర్థమును తెలిసికొని మంత్రమును ఉపాసించి, జ్ఞాన ఘృతమును పొందవలె. శ్రీదేవీ యజ్ఞమందు జ్ఞానఘృతమును కరగించిన ఆ ఆజ్యమును సమర్పించి ముక్తి పొందవలెను.

శ్రీసూక్తమనగా, శ్రీశబ్దవాచ్యమై, సమస్తమును ప్రసవించి పెంచుతల్లిగా తలంచు బ్రహ్మశక్తియౌ శ్రీదేవియే. మాతృరూపమున భజించుటలో గలకారణము, ప్రజలయందు అనగ సంతానమందు తల్లికే ప్రేమ ఎక్కువయనునది నిస్సందేహము. అపౌరుషేయమగు వేదమునే శ్రుతిమాతయనుచున్నాము. 'వేదమాతా తు గాయత్రీ' – గాయత్రీ మాతయే. భరతమాత, ఆంధ్రమాత, గోమాత, గంగామాత, భూమాత, మనకన్నియు మాతృరూపముగనే భాసించుచున్నవి. అందులోనే విశుద్ధ ప్రేమగలదు. బ్రహ్మోపదేశము కాగానే బ్రహ్మచారియును ముందుగ తల్లికే నమస్కరింపవలెను. ముందు మాతృపూజయే శ్రుతి సమ్మతము. 'మాతృదేవోభవ', తర్వాతనే 'పితృదేవోభవ'; 'ఆచార్యదేవోభవ', 'అతిథి దేవోభవ'! అనునవి శ్రుతులు.

ఎవ్వరికిని నమస్కరింపగూడని సన్యాసి గూడ, తల్లికి మ్రొక్కక తప్పదు కదా! ఇందుకు ఆదిశంకరులే సాక్ష్యము. మాతా పృధివ్యా అపి మహీయసీ'' – అని మహాభారతమున యక్ష ప్రశ్నములందనినాడు. తల్లిదండ్రులు, అత్తమామలు, సీతారాములు, రాధాకృష్ణులనియే అందుము. అగ్రస్థానము మాతృరూపశక్తికే కదా! తండ్రి కన్నను తల్లిఏల గొప్పదందురా! నవమాసములు మోసి కని, పాలిచ్చి పెంచిన తల్లియే తండ్రికన్న మిన్న! – ''గర్భధారణ పోషాభ్యాం పితు ర్మాతా గరీయసీ'' – కనుక మాతృరూపశక్తిగా శ్రీసూక్తమునుపాసింపవలెను. ఉపాస్య – శ్రీ శబ్దవాచ్యయౌ సౌభాగ్యలక్ష్మియగు శ్రీదేవి! శోభనమైన భగము గలదియే సుభగ. సుభగ యొక్క భావమే– సౌభాగ్యము. సౌభాగ్యము గల లక్ష్మి – సౌభాగ్యలక్ష్మి. ఆమెయే శ్రీశబ్దవాచ్య ''మహేశ్వరీ మహాదేవీ మహాలక్ష్మీర్మృడ ప్రియా''– లలితా సహస్రనామ స్తోత్రము.

శ్లో॥ ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసశ్శ్రియః

జ్ఞానవైరాగ్యయో శ్చైవ షణ్ణాం వర్గో భగస్మృతః'' – ఇందలి ఆఱు లక్షణములు కలదియే భగవతి. ఆమెయే లక్ష్మి, సరస్వతి, పార్వతి, ఈ మువ్వురిని సృజించిన మూల స్వరూపమే శ్రీదేవీమాత.

శ్లో॥ ''భగమైశ్వర్య మాహాత్మ్య జ్ఞానవైరాగ్యయోనిషు,

యశోవీర్య ప్రయత్నేచ్ఛా శ్రీధర్మరవిముక్తిషు'' – విశ్వకోశము. సకలజన్మస్థానమే యోనియని భావము. బ్రహ్మసూత్రములందలి చతుస్సూత్రిలో ''శాస్త్రయోనిత్వాత్''–3, శాస్త్రం నామ సకల విద్యాస్థాన సహితం ఋగ్వేదాదికం, తస్యయోనిః కారణం। అతః సకలస్య వేదస్య వేదవిజ్ఞానరాశి సంవర్ధకస్య శాస్త్రజాతస్యచ పరమం మూలం బ్రహ్మభవతి, ఇతివక్తుం శక్యం। ఏవంచ జగజ్జన్మాది కారణతయా, సకలశాస్త్రకారణ తయాచ, బ్రహ్మ సర్వజ్ఞం సర్వశక్తి సంపన్నం, నిత్యం, అప్రమేయం ఇతి చ సుష్ఠువిజ్ఞాయతే॥ – సంస్కృతంలో నే రచించిన ''చతుస్సూత్రి'' – వ్యాఖ్యను పరిశీలింపుడు–శ్రీవారి సాహిత్యం అను గ్రంథంలో 299 పు.ట. రచయిత్రి – డా॥ శ్రీమతి అమరజ్యోతిర్విశ్వనాథసతి. ఈ విశ్వనాథాఖ్యనిచే రచింపబడిన ''గాయత్రీ దర్శన'' గ్రంథమును పఠింపుడు.

శ్రీదేవ్యుపాసనమును బోధించు త్రిపురోపనిషత్తును మించినది శ్రీసూక్తము. ఏలన ఇందలి మంత్రాక్షరములయందు సౌరశక్తిగలదు. ''త్రయీమయీ విష్ణుశక్తి రవస్థానం కరోతివై'' – త్రయీమయుడు సూర్యభగవానుడు. ఈ భగునిశక్తియే ''సుభగ'' – తద్భావమే సౌభాగ్యశ్రీ. ఈ శ్రీ–సురలచే సేవింపబడుచు, అనుగ్రహింపబడుచున్నదన్న సత్యము,

శక్తిరహస్య మందుగలదు. "పూజ్యతే యా సురైః, సర్వైస్తాంశ్చైవ భజతేయతః సేవాయాం భజతిర్ధాతు ర్భగవత్యేవసా స్మృతా॥"–ఈ "శ్రీ" పరాశక్తియే శ్రీసూక్తమునందలి 15 మంత్రములచే స్తుతింపబడినది. అద్వితీయ బ్రహ్మాత్మాపరోక్ష ప్రబోధముతో అవిద్యా తత్కార్య రూప సంసారబంధ విమోచకుడగు, మోచకగురువు లభించినచో, శ్రీసూక్త గుప్త విషయములు తెలియుటతోబాటు, శ్రీసూక్తము–పూర్ణగాయత్రీ, షోడశి, శ్రీవిద్య, కాది, హాదివిద్య మున్నగు పేర్లతో పిలువ బడుచున్నదన్న రహస్యము తెలియును. అంతే కాదు ఆ మహాశక్తియే శ్రీ లలితా త్రిపుర సుందరియని గ్రహించి జీవన్ముక్తులై, ముక్తులగుదురు.

శ్రీయన బ్రహ్మశక్తి. లలితయనగ, జగన్మాత – లలిత > తలిల – తల్లియే. త్రిపురయనగ:– పురమనగా శరీరము. స్థూల సూక్ష్మకారణ శరీరములు మూడు. ఈ మూడు శరీరాల్లోను, జాగ్రత్ స్వప్న సుషుప్తులనే మూడవస్థల్లోను సాక్షియైన సచ్చిదానంద సుందరియే శ్రీలలితా త్రిపురసుందరి. ఆ బ్రహ్మశక్తిని ధ్యానించుటచేతనే మోక్షము లభించునని శ్రుతి. "ధ్యాత్వా పునర్గచ్ఛతి భూతయోనిం సమస్త సాక్షిం తమసః పరస్తాత్" వేదవాణి. "అపి సంరాధనే"... అను బ్రహ్మసూత్ర భాష్యంచే, బ్రహ్మశక్తిని ధ్యానించి ముక్తి పొందవలెనని తెలియుచున్నది. మనయందే ఆబ్రహ్మశక్తియున్నను, అజ్ఞానావరణచే కనబడుటలేదు. మెడయందే నగ ఉన్నా, మరపున వెదకికొంటున్నాం కదా! దీనినే విస్మృత కంఠగత చామీకర న్యాయం అంటారు. అలాగే, మనయందుగల శక్తిని, తెలియకయుండి, శ్రీసూక్తోపాసనచే జ్ఞానోదయమై దర్శింపగలము.

శ్రీసూక్తము పఠించువాడు, మూడుపూటల సంధ్యావందనము చేయవలెను. "అహరహః సంధ్యాముపాసీత" – సంధ్యాదేవియే గాయత్రీదేవి! "యా సంధ్యా సైవగాయత్రీ" – సంధియనగా – ముక్కుమొదలు గల కనుబొమ్మల మధ్యయే సంధి. బొట్టుపెట్టుచోటు. ఇదియే ఆజ్ఞాచక్రము. ఈ సంధ్యను స్మరించి వందనము చేయుటయే సంధ్యావందనము. ఇందొక చక్కని భావము కలదు. తనలోని నేనును తెలిసికొనుటకై ధ్యానించునది. సౌరశక్తియందవచ్ఛిన్నమైయున్న చైతన్యమునకు తనకు అభేద భావమే సంధ్య.– ఈ సంధ్యాశక్తి గ్రహణమే ముక్తి. "భ్రువోర్మధ్యస్యచయః సంధిస్తత్రహి సంధ్యాం బ్రహ్మవిద ఉపాసతే" – బ్రహ్మరంధ్రం లోంచి ప్రవేశించిన చైతన్య శక్తి యిచటనుండుటచే, దీనిని బ్రహ్మజ్ఞులుపాసించుచున్నారు. ఆ సంధ్యా శక్తియే "శ్రీ". అందుకే "నగాయత్ర్యాఃపరంమంత్రం", "నమాతుఃపరదైవతం" – అన్నారు. ముందుగ ఉపాసకునకువలసినది అభేద బుద్ధితో "శ్రీ"యే సర్వశక్తియను దృఢ విశ్వాసము. ఆమెయే త్రిపురాంబ!, శ్రీదేవి! భర్గః, షోడశీమాత! పంచదశాక్షరీ, గాయత్రీ, సావిత్రీ, ఓంకార హ్రీంకార క్లీంకార, శ్రీంకార, సర్వస్వమను సద్భావన. షోడశియేబాల! ఏడుకొండలపై వెలసిన బాలాజీ శ్రీదేవియే! దృష్టి ఎట్టిదో – సృష్టి అట్టిది. "సైసాషోడశీ శ్రీవిద్యా పంచదశాక్షరీ" – 'గాయత్రీ సావిత్రీ బ్రహ్మానందకలా", – శ్రుతి. "...పరదేవతాలలితా, భగఃశక్తిఃభగవాన్ కామ ఈశః" – శ్రుతి. "సచ్చిన్మయఃశివస్సాక్షాత్తస్యానందమయీ శివా" – భర్గఃశ్రుతి ఇత్యాది శ్రుతి ప్రమాణములచే, పరాశక్తి శ్రీశబ్దవాచ్యయైన ఉపాస్యదేవత, ఆత్మస్వరూపిణియైన బాల శ్రీలలితా త్రిపురసుందరియే! ఈ "శ్రీం"యే కుండలినీ పరాశక్తి స్వరూపిణి!

మూలాధారం చెంతనున్న కుండలినీ శక్తి – సుషుమ్నా మార్గం ద్వారా మూలాధార మణిపూరక స్వాధిష్ఠాన అనాహత విశుద్ధి ఆజ్ఞాచక్రాలను షట్చక్రాలను ఛేదించుకొంటూ

చిట్ట చివరకు సహస్రారంలోనున్న పరాశక్తితో ఐక్యం చెందుతుంది. అదే ముక్తి, ఇదే ఆమూలాగ్రంగా తెలియుట. ఇదే ఆసాంతయోగ విద్యారహస్యము.షోడశీ, పంచదశీ బ్రహ్మవిద్యల రహస్యమిదియే! క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం, సకల హ్రీం – ఇది పంచదశి, శ్రీం జేర్చిన షోడశి! ఇందలి రహస్యమే శ్రీసూక్త శ్రుతి.

శ్రీసూక్త భావమును తెలిసికొని, శ్రీదేవిగా ఉపాసించి ముక్తిని పొందుడు. ముందుగ, శ్రీసూక్త ఫలశ్రుతిని తెలిసికొని, భావమును ఆకళింపుజేసికొని, గురుముఖతః, శ్రీసూక్తమును సుస్వరముతో పఠించి, తదుపరి ఉపాసన చేసినచో శక్తియుక్తులు భుక్తి ముక్తులు లభించుట తథ్యము. ఇదియే శ్రుతిదానుడౌ ఆకొండి విశ్వనాథ విరచిత శ్రీసూక్త భావదీపికాహృదయము.

శ్రీసూక్త ఫలశ్రుతి

యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయాదాజ్యమన్వహమ్।
శ్రియః పంచ దశర్చంచ శ్రీకామ స్సతతం జపేత్।। **16**

శ్రీ కాముడైన సాధకుడు, శుచియై శ్రద్ధా భక్తులతో ప్రతిరోజు, శ్రీసూక్తమునందలి పదునైదు మంత్రములను చదువుచు, నేతితో హోమమును చేయవలయును. తర్వాత ఈ పదునైదు ఋక్కులను జపించవలయును అనగ పారాయణ చేయవలయును.

ఇహలోక సంపదలతోపాటు, పరలోక సంపదయగు ముక్తి సంపదనుకోరువాడే శ్రీకాముడు. ఇతడు శ్రీదేవిని శ్రీసూక్త ఋక్కులతో ఉపాసించుటకు ముందుగ శుచియై యుండవలె. స్నానాదికముచే బాహ్య శరీరమును శుభ్రముచేయవలె. కామక్రోధలోభ మోహమద మాత్సర్యములనెడి శత్రువులను వదలి, లోపల పవిత్రుడు కావలె. చంచలమైన మనస్సును కట్టడచేసి, నిశ్చయాత్మికమైన బుద్ధితో భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఉదయమే సంధ్యావందనముచేసి, గాయత్రినారాధించి, శ్రీసూక్తమునందలి పదునైదు మంత్రములతోను, పంచదశాహుతులతోను, నేతిని, అగ్నిహోత్రమందు హోమము చేయవలెను. తర్వాతనే శ్రీసూక్త పారాయణ గావింపవలెను.

అగ్నిని ఏర్పాటుగావించి, కామధేనువు యొక్క ఆజ్యమునే హోమము చేయవలెను. ఘృతమును చేయుటకు వీలుపడదు. ఏలన గడ్డకట్టిన నేయి ఘృతము. దీనిని కరగించినచో అది ఆజ్యము. ఇదియే హోమము చేయుటకు తగినది. ఈ ఆజ్యము, ఆవుదే కావలెను. అదియు కామధేనువునదైనచో ఉత్తమోత్తమముకదా. అది మనకు లభించునా? కనుక ఏ ఆవు నెయ్యియైనను, దానిని కరగించి, హోమమునకుపయోగింపవలెను. కావున ఆవులను పోషింపవలె. **ఆవునెయ్యి తులం హోమం చేస్తే, ఒకటన్ను ఆక్సిజన్ లభిస్తుంది.** పంచగవ్యాలు **మానవుని ప్రాణశక్తిని పెంచుతాయి.** ఆరోగ్యాన్నిస్తాయి, వాతావరణ కాలుష్యాన్ని పోగొడతాయి. ఒక్కమాటలో మానవులపాలిటి సంజీవని గోమాత! గోసేవయు శ్రీదేవి సేవయే! గోసంరక్షణ – విశ్వప్రగతికే రక్షణ! గోరక్ష – ధాత్రీసురక్ష! విశ్వశాంతిని, మానవాభ్యుదయాన్నికోరే, శ్రీదేవ్యుపాసకులు శ్రీసూక్తాన్ని పఠిస్తున్నారు, హోమాలు చేస్తున్నారు. అందుకు సహకరించే వారంతా సుఖసంతోషాలు పొందుతారు. శ్రీసూక్తరూప శ్రీవిద్య భుక్తిముక్తులు రెండును ప్రసాదించును. "భోగమోక్ష కరీవిద్యా" – అందుకే, **శ్రీవిద్యాదండకమును రచించి పొందు పరచితిని, పఠించి తరింపుడు.** "శ్రీ విద్యాకామసేవితా"–లలితాసహస్రనామస్తోత్రము.

ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః।
ఋషయస్తేత్రయః పుత్రాస్వయం శ్రీదేవి దేవతా।। 17

శ్రీదేవి కుమారులు ముప్పురు. ఆనందుడు, కర్దముడు, చిక్లీతుడు. వీరే శ్రీసూక్తమునకు ఋషులు. శ్రీదేవియే దేవత. శ్రీమహాలక్ష్మీ, శ్రీమహాసరస్వతీ, శ్రీమహాపార్వతీ–త్రయీ స్వరూపిణిమైన శ్రీలలితా త్రిపురసుందరియగు శ్రీదేవియే శ్రీసూక్త దేవతయని ఫలశ్రుతి యందు సుస్పష్టము. శ్రీదేవీ స్వరూపమంత్రములగు శ్రీసూక్త పఠనముచే ఆనందాదులు కల్గునని తెలియుచున్నది. బ్రహ్మానందప్రాప్తియేముక్తి.

పద్మాననే పద్మ ఊరు పద్మాక్షి పద్మసంభవే।
త్వమ్మాంభజస్వ పద్మాక్ష్మియేన సౌఖ్యం లభామ్యహమ్।। **18**

పద్ముఖీ! శ్రీదేవీ! పద్ములవలె మృదువైన తొడలుగల తల్లీ! నీ నేత్రములు పద్ముల వంటివి. పద్మునందు పుట్టిన తల్లీ! నీవు నన్ను అనుగ్రహింపుము. ఓ పద్మాక్షీ! నిన్ను నేను సేవించినచో నాకు అన్నివిధాల సుఖము లభించును. శ్రీదేవిని సేవించువారలకు సిరి సంపదలతోబాటు, సకల సుఖములు లభించును. అందుకే శ్రీసూక్తం పారాయణగావించి, బాలను దర్శించి, ధనవశీకరణ యంత్రమును ప్రతిష్ఠించిన ఆదిశంకరుల దివ్యానుగ్రహంతో నేటికిని, శ్రీ బాలాజీ చెంత ధనం వర్షించుట విజ్ఞులగు భక్తులకు తెలసినదే.

అశ్వదాయిచ గోదాయి ధనదాయి మహాధనే।
ధనం మే జుషతాం దేవీం సర్వకామార్ధ సిద్ధయే।। 19

శ్రీసూక్తము పఠించినచో శ్రీదేవి యనుగ్రహించి, గుఱ్ఱములను ప్రసాదించును. అనగ చక్కని వాహనములు లభించును. గోవులు, సిరి సంపదలు, సమస్త కోరికలు సిద్ధించును. కనుక ఇట్లు స్తుతి చేయుచున్నాడు. స్వయంభువియౌ శ్రీదేవి నారాధించినచో సమస్తము లభించును. ఓ శ్రీదేవీ! నీవు గుఱ్ఱములను, గోవులను, ఐశ్వర్యమును ప్రసాదింతువు. అన్నికోరికలు తీర్చుకొనుటకు, నాప్రయోజనములను సిద్ధింపజేసికొనుటకు నన్ను ధనమును అనుభవింప జేయుము. శ్రీదేవి నుసాపించినవారికి, ఇహపర సౌఖ్య సంపద లభించును. ధనమనగా జ్యోతి, కనుక, ఉపాసించిన వారికి చైతన్య జ్యోతి శ్రీయైన ధనశ్రీ శ్రీదేవి శాశ్వతానంద ధనశ్రీని యొసంగను. ఇదియే ముక్తిశ్రీ!

పుత్రపౌత్ర ధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథమ్।
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతంకరోతు మామ్।।
చంద్రాభాం లక్ష్మీ మీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్।
చంద్రసూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీ ముపాస్మహే।। 20

శ్రీదేవీ! నీవు జగన్మాతవు! నీవు విశ్వజనులకు, పుత్రులను, మనుమలను ధనధాన్యములను, ఏనుగులను, గుఱ్ఱములను, మేకలను, గొఱ్ఱెలను, రథములను ప్రసాదింతువు. నన్ను ఆరోగ్యము గల దీర్ఘాయుష్మంతునిగ చేయుము. చంద్రునివలె చల్లని కాంతికలదియు, సర్వేశ్వరియు, సూర్యప్రకాశము కలదియు, శ్రీదేవియు, పరమేశ్వరియు, చంద్రసూర్యాగ్నులవలె ప్రకాశించు శ్రీమహాలక్ష్మీదేవిని నేను ఉపాసింతును. అనగ ఆ బ్రహ్మశక్తినుపాసింతును. చంద్ర సూర్యాగ్నులవలె ప్రకాశించు శ్రీదేవిననుటచే, మనస్సునకు సంతోషమును, సదా ఆరోగ్యమును, పవిత్రతను ప్రసాదింపుమని ఉ

పాసకునికోరిక. మానసోల్లాస కారకుడు – చంద్రుడు, దాంపత్య ధర్మమును కాపాడువాడు. ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్ – కనుక సూర్యుని, అనగ సౌరశక్తి సావిత్రి ననుగ్రహంపుమనియు, అగ్నిపవిత్రతను కాపాడును కనుక అగ్నిని, మరియు పాపములను దగ్ధముచేసి, సచ్ఛీలసంపత్తి నొసంగుమని ఉపాసించుటయే భావము.

ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యోధనంవసుః।
ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే।। 21

శ్రీదేవీ! నీ దివ్యానుగ్రహ సంపత్తిచే, అగ్ని, వాయువు, సూర్యుడు, వసువులు, ఇంద్రుడు, బృహస్పతి, వరుణుడు ధనమును పొందుచున్నారు. అనగ శ్రీమాత దివ్యానుగ్రహంవలన, అగ్నికి ఉష్ణసంపద (ఉష్ణ స్పర్శవత్తేజః), వాయువునకు స్పర్శ సంపద (రూపరహిత స్పర్శ వాన్వాయుః) సూర్యునకు సౌరశక్తి సంపద, వసువులకు ఇంద్రునకు ఐశ్వర్యాధికారాది సంపదలు, గురునకు సౌరశక్తి విద్యాసంపద, వరుణునకు శీతస్పర్శ సంపదలను అనుగ్రహించినట్లుగ, నాకును, వీటన్నింటి ననుగ్రహింపుము. శ్రీదేవియే కాలస్వరూపిణి! **అతీతాదివ్యవహారహేతుః కాలః।।** –తర్కసంహిత. భూతభవిష్యత్ వర్తమాన వ్యవహారములకు హేతువైనదియే కాలము. సచ ఏకః. అది ఒక్కటియే నిత్య సత్యమైన బ్రహ్మశక్తి. ఆ శక్తియే బాలాత్రిపురసుందరీదేవి. శ్రీసూక్తోపాసనచే దర్శనమొసంగు తల్లి శ్రీదేవి! ఈమెయే ధనదాయిని, అనగ ప్రాణ, ధనము నొసంగు దివ్యజ్యోతి స్వరూపిణి. అన్నియు సమకూర్చు చిచ్ఛక్తియౌ ఆదిపరాశక్తి!

వైనతేయసోమం పిబసోమం పిబతు వృత్రహా।
సోమం ధనస్యసోమినో మహ్యం దదాతు సోమినిః।। **22**

శ్రీదేవి దివ్యానుగ్రహమున, వినతాపుత్రుడవైన ఓ గరుత్మంతుడా! నీవు సోమరసమును త్రాగుము. వృత్రాసురుని చంపిన దేవేంద్రుడు, పాప పరిహారార్థము సోమమును త్రాగెను. "సోమేనయజేత"–శ్రుతి. **సోమవతా యాగేన ఇష్టంభావయేదితి వాక్యార్థబోధో భవతి– అర్థసంగ్రహము.** సోమలత రసం తీసి యాగం చేసినవారే సోమయాజి. దయతో, నాకును, సోమినుల ధనమగు పవిత్రమగు సోమరసమును ప్రసాదింపుము.

నక్రోధో నచ మాత్సర్యం నలోభో నాశుభామతిః।
భవంతి కృతపుణ్యానాం భక్తానాం శ్రీసూక్తం జపేత్సదా।। **23**

ఎల్లప్పుడు శ్రీసూక్తమును జపించు పుణ్యాత్ములగు భక్తులకు కోపం, మాత్సర్యం, లోభం, అశుభాలోచనలు ఉండవు. శ్రీసూక్తాన్ని జపిస్తే, ఆ శ్రీదేవి దివ్యానుగ్రహం కలిగి, క్రోధం నశిస్తుంది. మాత్సర్యం మాయమవుతుంది, లోభం పారిపోతుంది, మంచిబుద్ధికల్గి, సదాలోచనలతో మంచినే ఆచరించి, మంచిలో జీవించి ముక్తి పొందుదురు.

వర్షంతు తే విభావరిదివో అభ్రస్య విద్యుతః।
రోహంతు సర్వబీజాన్యవ బ్రహ్మద్విషోజహి।। **24**

శ్రీదేవీ! నీ ఆకాశ సంబంధమైన మేఘముల విద్యుత్తులు చక్కగ వర్షించుగాక! "అగ్నేరాపః"–శ్రుతి. ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్నినుండి జలము, జలము నుండి భూమి పుట్టుచున్నవని యజుర్వేదము. ఆవృష్టిచే సమస్త ఓషధుల బీజములు మొలకెత్తును. ఓ తల్లీ! నాజ్ఞానమును రక్షింపుము. నాశత్రువులను నాశనము

చేయుము. జ్ఞానములేకపోవుటయే అజ్ఞానము. జ్ఞానమున్నచో అజ్ఞానమేది? 'తేజోభావస్తమః' అను తార్కికవాక్కుననుసరించి వెలుతురున్నచో చీకటియుండ దన్నట్లుగా, జ్ఞానమున్నచో అదియే మోక్షరక్షకదా! కనుకనే జ్ఞానమును రక్షింపుమని, కామక్రోధాది శత్రువులను నాశనమొనరింపుమని భక్తుని విజ్ఞప్తి.

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి!
విశ్వప్రియే విష్ణు మనో నుకూలే త్వత్పాద పద్మంమయి సన్నిధత్స్వ। **25**

ఓ పద్మప్రియా! పద్మినీ! పద్మహస్తా! పద్మాలయా! పద్మదళాయతాక్షి! విశ్వప్రియా! విష్ణుమనోనుకూలా! నన్ను అనుగ్రహించి, నీపాద పద్మముల సన్నిధిలో నన్ను నిలువనిమ్ము! బ్రహ్మానందలహరిలో నన్ను ఓలలాడునట్లు అనుగ్రహింపుము తల్లీ!

యాసా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షి!
గంభీరావర్త నాభి స్తనభరనమితా శుభ్ర వస్త్రోత్తరీయా।
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణి గణఖచితైస్స్నాపితాహేమకుంభైః।
నిత్యంసా పద్మహస్తామమవసతు గృహే సర్వమాంగళ్య యుక్తా। **26**

శ్రీదేవి పద్మమున కూర్చుండియుండును. విపులమైన కటిప్రదేశము కలది. పద్మ పత్రాలవలె విశాలమగు నేత్రములుకలది. నీటి సుడిగుండములవలె లోతైన నాభికలది. ఉరసిజ భారమున వంగియుండును. శుభ్రమగు వస్త్రమే ఉత్తరీయముగా గలది. మణిగణ ఖచితములగు కనక కుంభములచే శోభించు దివ్యమైన ఐరావతములచే అభిషేకింపబడెడి యాదేవి చేతులందు తామరపూలుండును. భక్తుల ననుగ్రహించుటకై సమస్త శుభములతో కూడినట్టి యాశ్రీదేవి ఎల్లప్పుడు నా గృహమందు స్థిరముగనుండుటకు, నన్ను అగ్రహించుటకు ప్రార్థించుచున్నాడను. శ్రీమహాలక్ష్మీ, శ్రీమహాసరస్వతీ, శ్రీమహాపార్వతీ స్వరూపురాలైన యాబ్రహ్మశక్తియగు శ్రీదేవి సదా ఐశ్వర్యమును, వాక్కును, శక్తిని ప్రసాదించుచు నాయింటి యందు స్థిరముగ యుండవలెనని కోరుటయేగాక, అనుగ్రహింప ప్రార్థించుటలో ముక్తినిమ్మని కోరుచున్నాడు. కావున శ్రీదేవీమాత ఇహపర సుఖదాయిని. శాశ్వత బ్రహ్మానంద ప్రదాత్రి. ఆ సనాతనియే మనకు సర్వస్వము.

లక్ష్మీం, క్షీర సముద్ర రాజతనయాం, శ్రీరంగ ధామేశ్వరీం,
దాసీభూత సమస్త దేవ వనితాం, లోకైక దీపాంకురామ్।
శ్రీ మన్మంద కటాక్ష లబ్ధవిభవ బ్రహ్మేంద్ర గంగా ధరాం,
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందేముకుంద ప్రియామ్। **27**

శ్రీ మహాలక్ష్మీ స్వరూపురాలగు శ్రీదేవి, క్షీర సముద్రరాజుపుత్రిక. వైకుంఠమున ఈశ్వరి. సమస్త దేవకాంతలు, ఆమెకు సమస్త ఉపచారాలు చేయుదాసీజనులు. ఆమె సమస్తలోకాలను ప్రకాశింప చేయగలదీపకళిక! ఆమె క్రీగంటి చూపులచే బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు – వైభవాలను పొందిరి. ఆమెకు ముల్లోకములే కుటుంబం. విష్ణుమూర్తి ప్రియురాలగు పద్మజకు నమస్కరింతును. శ్రీదేవి అష్టఐశ్వర్య స్వరూపిణి. ఆమె లక్ష్మిగా అవతరించిన మనోహర దృశ్యమును మనోనేత్రమున దర్శించి, ప్రార్థించుట ముదావహము.

శుద్ధలక్ష్మీర్మోక్షలక్ష్మీర్జయలక్ష్మీ స్సరస్వతీ।
శ్రీర్లక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నామమసర్వదా। **28**

శ్రీ దేవియే, శుద్ధలక్ష్మి, మోక్షలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, అంతటి శ్రీదేవి ఎల్లప్పుడు, నాకు ప్రసన్నురాలు అగుగాక!

వరాంకుశౌ పాశమభీతి ముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థామ్।
బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహమంబాం జగదీశ్వరీం తామ్॥ 29

జగదీశ్వరియగు శ్రీదేవి, తన రెండు చేతులయందు పాశమును, అంకుశమును ధరించియుండును. తక్కిన రెండు చేతులలో ఒకటి వరముద్రతోను, రెండవది అభయ ముద్రతోను ప్రకాశించుచుండును. ఆమె కమలమునందు కూర్చుండును. కోటి బాలసూర్యుల కాంతి వంటి కాంతి కలది. త్రినేత్రములుగలట్టి యాజగదంబను నేను సేవించెదను.

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యేత్ర్యంబికే దేవి నారాయణి నమో స్తుతే॥ 30

నార–జ్ఞానమునకు, అయణి = నెలవైనది = నారాయణి. జ్ఞాననిధియే శ్రీదేవి. ఆమెనుపాసించు సూక్తమే శ్రీసూక్తము. జలములు, అయనముగాగలది లక్ష్మియని కూడ తెలుపవచ్చును.శ్రీదేవి సర్వమంగళ స్వరూపముకలది. ఆమె శివా, పరమేశ్వరీమాత. ఆ పరమేశ్వరి – శ్రీ మహాలక్ష్మి, శ్రీ సరస్వతీ, శ్రీ ఉమాదేవేరుల స్వరూపిణి. ఈ ముగురమ్మల మూలపుటమ్మయే శ్రీదేవి. ఆమె సర్వ ప్రయోజనములను సాధింపగల శ్రీదేవి. ఆమె నారాయణుని సోదరియగు నారాయణి! త్రినేత్రములు గలది. త్ర్యంబకుడగు పరమేశ్వరుని అర్ధాంగలక్ష్మియౌ జగదీశ్వరి శ్రీదేవిని శరణము పొందుదును. ఆమెయే పరమాత్మ స్వరూపిణియగుటచే, స్వయంభువి. ఉన్న శక్తి ఒక్కటేయగుటచేతను, ఆశక్తియే శ్రీసూక్తోపాసనచే లభ్యమగుటచేతను, **ఎన్ని నదులున్నను, అన్నియు సముద్రమునందే కలియునట్లుగ, ఎందరు దేవేరులున్నను, అందరు, శ్రీదేవియందే లయమగుదురు. ఉన్నదొక్క బ్రహ్మశక్తియే. ఆ శక్తియే శ్రీదేవి! ఆమెయే శ్రీసూక్తమున స్తుతింపబడినది. బ్రహ్మజ్ఞులీ భావమును గ్రహించి తరింతురుగాత!!** శ్రీ బాలాత్రిపురసుందరియే అనుగ్రహించినచో అణిమాద్యనేకసిద్ధులు లభించును. అంతేకాదు, ఆమె పరిచారికుల శక్తులు కూడ లభించును. కీర్తి, మతి, బల, ఆరోగ్య, విజయ, స్మృతి, తుష్టి, పుష్టి, మేధాదులు లభించును. ఏలన వీరలు శ్రీదేవి పరిచారికలు. శ్రీదేవి అనుగ్రహముతో వీరందరు నాయందు కొలువైయుందురని భావము. శ్రీసూక్తోపాసన ఐహికాముష్మిక ఫలప్రదము. **ఓం తత్సత్ శ్రీఃం.**

శ్లో॥ ఆకొండి విశ్వనాథేన రచితా భావ దీపికా।
యే పఠన్తి చ శ్రీసూక్తం, తేషాం ముక్తి సుఖం ధ్రువమ్॥

ఇతి శ్రీమదాత్రేయార్చనానస శ్యావాశ్వ త్ర్యార్షేయ ప్రవరాన్విత ఆత్రేయ సగోత్ర, పవిత్ర ఆకొండి వేంకటశాస్త్రి ప్రపౌత్ర, శంకరశాస్త్రి పౌత్ర, దుడ్డు బ్రహ్మయ్యశాస్త్రి దౌహిత్ర, సావిత్రీ సూర్యనారాయణ పుత్ర, అమరజ్యోతిఃకళత్ర, విద్వత్కవిమిత్ర, విశ్వనాథవిరచిత **"శ్రీ సూక్త భావదీపికా"** సుసంపన్నమ్! **హరిఃం**

ఓం తత్సత్ స్వస్తి!!
శ్రీఃశ్రీఃశ్రీఃశ్రీఃశ్రీఃం.

శ్రీరామచంద్రాయనమః

భారతీ రత్న, దర్శనాచార్య డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచిత **<u>వేద వాణీశతకము</u>**నకు **వరివస్య**

శ్రీ పుష్పగిరి సంస్థాన పండితులు, సహజ పాండిత్య, తర్కకోవిద, విద్యా విభూషణ,
గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజులుశర్మ

కం॥ వాణీ ! వీణా పుస్తక పాణీ పాదార వింద వందారు సుర
శ్రేణీ ! ద్వాదశ శతక శ్రేణీ కృతి కర్తబ్రోవు శ్రీ "ఆకొండి" న్.

శ్రీయుతులు డా॥ ఆకొండి విశ్వనాథం గారు, నాకాబాల్య మిత్రులు. వీరు, సంస్కృత ఆంధ్ర, హిందీ మొ॥ భారతీయ భాషలలోనే కాక ఆంగ్లము, జర్మనీ మొదలగు భారతీయేతర భాషలలో కూడ నిష్ణాతులు. షడ్దర్శనములు చదివి, ఆచార్య డా॥ దివాకర్ల వారిచే "దర్శనాచార్య" బిరుదము, బ్ర॥వే॥మూ॥ వెంపరాల వారిచే భారతీరత్న బిరుదము నందిన వారు. వీరి రచనలు చిన్నవి పెద్దవి కలిపి మొత్తము సహస్రాధికముగా నున్నవి. వీరు, శతకములు, కావ్యములు, నవలలు, జీవిత చరిత్రలు, కథలు కథానికలు కృతులు, దండకములు, గేయాలు, వ్యాసాలు, రూపకములు, సమీక్షలు మొ॥ అన్ని ప్రక్రియలను చేపట్టి, రచనలు సాగించిరి.

శతక సాహిత్యము, ఆంధ్ర భాషకు నపూర్వాలంకారము. తెలుగు భాషలో నున్నన్ని శతకములు మరి ఏ ఇతర భారతీయ భాషలలోను లేవు. ప్రాచీన కవులు చేయి తిరుగుటకై శతకములు రచించెడి వారు. తెలుగులో వేల కొలది శతకములున్నవి. నూట యెనిమిది పద్యములుండుట, మకుట నియమము కల్గియుండుట, ఏ పద్యమున కాపద్యమే ముక్తకముగా నుండుట తెలుగు శతకములకు ప్రత్యేక లక్షణములు. మన విశ్వనాథ సుకవి సుమారు పండ్రెండు శతకములు రచించి ముద్రించినారు. **1.** వేద వాణీ శతకము, 138, **2.** హైబుక్ శతకము 108, **3.** క్రీస్తు శతకము 108, **4.** మావుళ్ళమ్మ శతకము 108, **5.** జ్యోతిశ్శతకము 108, **6.** భోగలింగేశ్వర శతకము 109, **7.** మహేశ శతకము 108, **8.** రాధికా శతకము 116, **9.** కనికలింగేశ్వర శతకము/కనికేశ్వర శతకము/128, **10.** శ్రీ శిరిడీశ్వర శతకము 171, **11.** కన్యకా పరమేశ్వరీ శతకము 131, **12.** రామలింగేశ్వర శతకము 108 పద్యాలు. వెరశి 1441 పద్యాలు.

వేద వాణీ శతకము, వీరి శతకములలో మొట్ట మొదటిది. సాధారణముగా మన తెలుగు శతకములు నీతి శృంగార భక్తి జ్ఞాన వైరాగ్యములను బోధించుచున్నవి. ఈ వేద వాణీ శతకములో ఈ లక్షణములన్నియు కలగలుపుగా నున్నవి. "విశ్వనాథ వాణి వేదవాణి" అని ఈ శతకమునకు మకుటము.

శ్రీ గణేశుఁదలఁచి, శివకేశవులఁగొల్చి భరత మాత పరమ పదము మ్రొక్కి
తొలి పలుకుల హృదిని తెలుపడే యాకొండి విశ్వనాథ వాణి వేదవాణి..

ఈ శతకములోని మొట్టమొదటి పద్యము.

మన తెలుగు కవులు సాధారణముగా ఇష్ట దేవతా ప్రార్థనము జేసి తమ కృతులను మొదలు పెట్టినారు. కాని 1920 శతాబ్దములో నున్న కవులు దేశభక్తి ప్రధానములైన కావ్యములను పెక్కింటిని రచించినారు. ఈ పద్యములో వినాయకుని శివుని కేశవుని కొలిచిన పిమ్మట, ఈ కవి భరతమాత పదములకు కూడ నమస్కరించి శతకము మొదలు పెట్టినారు. ఇది భగవద్భక్తితో పాటు దేశభక్తికి కూడ తార్కాణము. ఈ శతకములో భక్తి భావముతో పాటు, అనేక నీతులు కూడ చెప్పబడినవి. ఇందలి పద్యములన్నియు నాటవెలఁదులు.

జన్మభూమి, తల్లి, చదువు నేర్పుగురుడు, మాతృ భాష మనల మాన్యుఁజేయు,
భారతమున నివియె ప్రత్యక్ష దైవాలు ..... 4 పద్యము,

మనకు జన్మనిచ్చిన భూమి, కన్నతల్లి, చదువు చెప్పిన గురుడు, మనకు మాటలు వచ్చినప్పటి నుండి మాట్లాడిన మాతృభాష, మనకు ప్రత్యక్ష దైవములని ఈ పద్యములో చెప్పినారు. భగవంతుని ఎన్ని విధములుగా పూజించినను, భక్తి లేనిచో ముక్తిరాదు. ఈ విషయము ఈ క్రింది పద్యములో చెప్పబడినది.

పూల రాశిఁ దెచ్చి పూజలు చేసినా భక్తి లేని యెడల ముక్తి రాదు
భక్తితోడ హృదయ పద్మమిచ్చుట మేలు ! విశ్వనాథ కవి, ఈ శతకములో ప్రాచీన కవులననుకరించిన పద్యములెన్నియో కలవు.

ఇక్షు రసము కన్న ద్రాక్షా రసముకన్న, పనస తొనల కన్న పాలకన్న
నామ మెన్న "రామ" నామామృతమె మిన్న ! ఈ పద్యం చదివినపుడు,
పనస తొనల కన్న పంచదారల కన్న జుంటి తేనె కన్న జున్ను కన్న
చెఱకు రసము కన్న చెలిమాట తీపిరా... అను వేమన పద్యము గుర్తుకు రాక తప్పదు. వేమన పద్యము స్త్రీ పరముగా నుండగా, విశ్వనాథ పద్యము రామనామ పరముగా నున్నది. కొన్ని పద్యములలో, ఆకొండి వారు సంస్కృత శ్లోకములు కూడ తెనిగించినారు.

శ్లో ॥ విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం ।
నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవ వేదనా !! .... ఈ శ్లోకమునకు విశ్వనాథ కవి, అనువాదమిది.

చదువులోని శ్రమను చదువరియె యెఱుంగు
నితరుడేమి యెఱుగు నితని శ్రమను
ప్రసవ వేదనలను వంధ్య తెలియనట్లు !
ఆది కవి, నన్నయ శకుంతలోపాఖ్యానములో
ఎట్టి సాధ్వులకును పుట్టిన యిండ్లను
పెద్ద కాలముంట తద్ద తగదు... అని చెప్పినాడు.
ఈ పద్యము దృష్టిలో పెట్టుకొని విశ్వనాథ కవి,
ఎట్టి సాధ్వియైన పుట్టిన యింటిలో
పెద్ద కాలమున్న పేర్మిచెడును !
మెట్టినింట నుండ మేలయా సాధ్వికి.... అను పద్యము రచించినారు.

ప్రాచీన కాలములో బాల్య వివాహములు ఎక్కువగా నుండెడివి. వీనిని ప్రభుత్వము నిషేధించినది. అయినను అక్కడక్కడ ఇవి జరుగుచునే యున్నవి. విశ్వనాథ కవి కూడ బాల్య వివాహములకు వ్యతిరేకి.

పిన్న వయసులోన పెండ్లి తంతులవేల ?
వారి కేమి తెలియు వయసులేక !
ప్రభుత తెలిపినట్టి వయసున చేయుమా !....44

విశ్వనాథ మహాకవి లౌకిక వాఙ్మయము నందే గాక, ఉపనిషత్తులను, భాష్యములను బాగుగా చదివిన పండితులు. ఆత్మ ఒక్కటే సత్యమనియు, తక్కిన దంతయు అసత్యమనియు, ఆత్మకు జనన మరణములు లేవనియు వేదాంతములు చెప్పుచున్నవి.

విశ్వనాథ మహాకవి ఈ విషయమునే, ఈ క్రింది పద్యములో చెప్పినారు.

సచ్చి దాత్మ నిత్య సత్యమౌ పరమాత్మ !
సత్యమైన యాత్మ చచ్చుటెట్లు ?
బ్రహ్మమెఱుగ నాత్మ పరమాత్మ కాఁడొకో !....77
బ్రహ్మ సత్యం జగన్మిథ్యా జీవోబ్రహ్మైవ నాఽ పరః ....!

జ్ఞానా దేవతుకైవల్యం... ఇతి వేదాంతడిండిమః ... అని శంకరభగవత్ పాదాచార్యుల అద్వైత సిద్ధాంతము. దీనినే విశ్వనాథ కవి ఈ పద్యములో బోధించినారు.

జగము మిథ్యయౌను, సత్యంబు బ్రహ్మమౌ
జీవి బ్రహ్మమగును, చావు మాయ !
నిజము తెలిసి పలుక నిగమ సారంబిదే ! 78

శ్లో। రాజపత్నీ గురుపత్నీ జ్యేష్ఠపత్నీ తథైవచ !
పత్నీమాతా స్వమాతాచ పంచైతా మాతరః స్మృతాః ॥

రాజు గారి భార్య, గురువు గారి భార్య, అన్న గారి భార్య, భార్య తల్లి, కన్న తల్లి – వీరైదుగురు మనకు తల్లులని భారతీయ సుభాషితము. తల్లి దండ్రులయందు, అత్తమామల యందు, భక్తితో మెలగవలెనని ఈ వేద వాణీ శతకములో పెక్కు పద్యములలో విశ్వనాథ కవి గారు బోధించినారు.

మాతృ పితలు నత్త మామ లాత్మీయులు,
తిట్ట వలదు, బాధ పెట్ట వలదు
మంచి కోర మీరు మాన్యులౌదురు గదా !! 81

ఈ విధముగా నీ వేద వాణీ శతకములో ననేక నీతి పద్యములు కలవు. భారతీయ మహిళలను గౌరవింపవలెనని, బాలికలకు కూడ విద్య అవసరమని, స్త్రీ పురుషులు కూడ శీలవంతులు కావలెనని, అపుడే మన భారత దేశము మరింతగా బాగుపడునని ఈ శతక కర్త నిశ్చితాభిప్రాయము. ఈ భావములనేక పద్యములలో గలవు. ఈ వేద వాణీ శతకములో భక్తి భావములకంటె నీతులెక్కువగా చెప్పబడినవి. అయినను ఈ శతక కవి ఈ శతకమును సరస్వతీ భక్తితోడనే మొదలు పెట్టినారు "భక్తి దెలుపు వేద వాణీ శతకమిది".

ఈ శతకము ముందుగా రచింపబడినను, ఆంధ్రులకు "అమరావతి" రాజధాని అయిన పిమ్మటనే ముగింపబడినది. ఆంధ్ర రాజధాని "అమరావతి" యనిన ఆంధ్ర జనులకదియె "అమరసీమ" ! విశ్వజనుల కదియ వేదియై వెలుగదా !.....88 ఈ పద్యములో కవి యొక్క దేశభక్తి ఎక్కువగా వెల్లడియగుచున్నది.

ఈ వేద వాణీ శతకమును పునః పునః పఠనము చేసి పాఠకులందరు, నీతిమంతులై దేశభక్తులై సాహిత్యరక్తులై వెలుగొందుదురని ఆకాక్షించుచున్నాను.

శ్లో। పరస్పర తపస్సంపత్ఫలాయిత పరస్పరౌ ।
"ఆకొండి" దంపతీ జ్యోతిర్విశ్వనాథ కవీ స్తుమః ॥ ...
శ్రీమత్పరమేశ్వరార్పణమస్తు

– – – –

శ్లో। **ఆకొండి వంశపాథోదేః। రాకాపూర్ణ సుధాకరః।**
చిరం శ్రీవిశ్వనాథాఖ్యః। వర్థతామభివర్థతామ్।।

– ఆచార్య సార్వభౌమ ప్రాచార్య **శ్రీ డా.వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి.**

దర్శనాచార్య డా॥ **ఆకొండి విశ్వనాథ** విరచిత **వేద వాణీ శతకము**

శ్రీ గణేశుఁదలఁచి, శివ కేశవులఁ గొల్చి
భరత మాత పరమ పదము మ్రొక్కి
తొలిపలుకుల హృదిని తెలుపఁడే యాకొండి
విశ్వనాథ వాణి వేద వాణి ! 1

అవని విశ్వనాథు డాకొండి తెలుపడే
వేద ధర్మములను విజ్ఞుడగుచు,
మంచి తెలిసి మసల మాన్యులొదురుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 2

భక్తి ఁదెలుపు వేద వాణీ శతకమిది
శక్తి నాదరింప ముక్తి దొరకు !
ఆర్య విశ్వనాథు డాకొండి కృతి కదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 3

జన్మభూమి, తల్లి, చదువు నేర్పు గురుడు,
మాతృభాష మనల మాన్యు జేయు,
భారతమున నివియె ప్రత్యక్ష దైవాలు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 4

పూల రాశి దెచ్చి పూజలు చేసినా
భక్తి లేని యెడల ముక్తి రాదు !
భక్తి తోడ హృదయ పద్మమిచ్చుట మేలు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 5

కలత దీర్చు హరుడు, కలలోన కన్పించి
ధ్యానమందు తోచి దరికిఁబిలచు
మనములోన నుండి మంచికి నడపించు
విశ్వనాథ వాణి వేద వాణి ! 6

భక్తి తోడ నొసగు పండైన కాయైన
నారగించి దైవ మాదరించు,
ఫలము కొఱికి యొసగి పరముజేరె శబరి !
విశ్వనాథ వాణి వేద వాణి ! 7

నీటి యందు బుట్టి నీటిలో తేలుచు
నీటి బుడగ యణగు నీటి యందె ।
నీటి బుడగ నరుడు నీరమే దైవంబు
విశ్వనాథ వాణి వేద వాణి ! 8

గ్రామసేవ యన్న రామసేవ యదియె
రామసేవ యున్న ప్రేమ పెరుగు ।
ప్రేమ పెరుగ, తెలియు ప్రేమైక విశ్వమే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 9

ఇక్షు రసము కన్న, ద్రాక్షా రసము కన్న
పనస తొనల కన్న పాల కన్న ।
నామ మెన్న, "రామ" నామామృతమె మిన్న !
విశ్వనాథ వాణి వేద వాణి ! 10

చదువులోని శ్రమను చదువరియె యెఱుంగు
నితరుడేమి యెఱుగు నితని శ్రమను
ప్రసవ వేదనలను వంధ్య తెలియనట్లు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 11

అంబు వంబువుననె ఐక్యమగు నటుల
గాలి, గాలిలోన కలియు నటుల
ఆత్మ విడుడును పరమాత్మను కలియడే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 12

దుర్గుణములు వీడి, దుడుకు తనము వీడి
చలము కలిగి ప్రణవ జపము సేయ
పశు గుణాలు వీడి పరమాత్మ కాదొకో !
విశ్వనాథ వాణి వేద వాణి ! 13

పదవి యేల? భువిని పాడి పశువు లేల?
బ్రహ్మపదము కొఱకు పాటు పడుము !
బ్రహ్మపదము దొరక, బ్రహ్మవు నీవులే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 14

ప్రేమ తత్త్వమందు భేద బుద్ధి నశించు
సమత మమత పెరుగు, సత్త్వ మబ్బు
సత్త్వమబ్బినంత, సత్యమే నీవులే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 15

నిఖిల లోకములకు నీవె జ్ఞాన మిడుదు !
అక్షరాల నీవు భిక్ష నిడుదు
అక్షరంబె రక్ష, అత్మతత్త్వమరయ.
విశ్వనాథ వాణి వేద వాణి ! 16

తోడు నీడ వాణి, తొలి పల్కులే వాణి
ఏడనుంటి వమ్మ యేలరావు !
తెలుగు పలుకు నొసగి తెలివి తేటలనిమ్ము !
విశ్వనాథ వాణి వేద వాణి ! 17

మంచి బాటలోన, మనుజుల నడపించి
మంచి మాట తెలిపి మనసు పంచి
మంచి చేయు నరులు మాన్యులౌదురుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 18

మగువ మనసు తెలిసి, మాతృభావన సేయు
వాడు భువిని పరమ పదము పొందు
అబల కాదు మగువ, సబలయై మెలగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 19

ఆడు వారి cగాంచి, అవహేళనము సేయు
మనుజుడెపుడు భువినె మ్రగ్గిపోవు.
సతుల సత్కరింప సద్గతి కలుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 20

భారతీయ మహిళ భావితరాలను
సంస్కరింప వలయు సాధ్వియగుచు,
ఆర్ష సంస్కృతి యపుడందలం బెక్కదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 21

మనుజులంత ధర్మమార్గానc చరియింప
నాల్గు పాదములను నడచు నీతి
ఒక్కరిద్దఱైన నుండదా ధర్మంబు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 22

తల్లి దండ్రులెపుడు తమ పిల్ల వారికి
మంచి తెలుప వలయు మమత పంచి
మంచి తెలిసి మసల మాన్యులౌదురుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 23

శీలవతులc గనిన కాలగతియె మారు
సూర్యగమనమాపె సుమతి నడత !
శీలవతుల మాట కాలమే వినునయా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 24

పుణ్యసతులు పుడమి పూజలందెడి చోట
దేవతాళి యుండి దీవెన లిడు
సతుల సేవ విబుధ జనముల సేవయౌ !
విశ్వనాథ వాణి వేద వాణి ! 25

న న్నసత్తు నుండి నడపి సత్తునొసగు
తమము నుండి వెలుగు ధామమొసగు
మృత్యు నుండి మాకమృత పథంబొసగుమా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 26

అత్త మామలన్న అసలైన దైవాలు
వారి మాట విన్న వరలు సుఖము
వారినాదరించు వారి కానందమే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 27

పతి మనస్సు తెలిసి సతి మెలగుట మేలు
సతుల మనము తెలిసి పతులు మసల
చిద్విలాస మొప్ప సిరులింట నిలువవా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 28

ఎట్టి సాధ్వియైన పుట్టిన యింటిలో
పెద్ద కాలమున్న పేర్మి చెడును !
మెట్టినింట నుండ మేలయా సాధ్వికే
విశ్వనాథ వాణి వేద వాణి ! 29

తల్లి శిశువులఁగని తనపతి చెంతనే
మెలఁగ గృహములోన మేలు కలుగు !
పుట్టి నింట నుండ పూజ్యత కల్గునా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 30

పుట్టినింటి వార లెట్టి ధనికులైన
అన్నదమ్ములంద అధికులైన
మగువ పుట్టినింట మసలిన హైన్యమే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 31

కలిమి లేములెపుడు కావడి కుండలై
కాంతి తమములటుల కలసి యుండు.
కష్ట సుఖములేల ఁగడదాఁక బ్రతుకుమా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 32

అడశిశువదేల? పాడు లోకమనుచు
గర్భమందె చంపు కాంతలున్న !
వారి కన్న భువిని పాములే నయమయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 33

పుత్రుడొక్కడున్న పున్నామ నరకంబు
దాటవచ్చునంచు తలచు చుఁద్రు
పుత్రియైన కూడ పుణ్య లోకములబ్బు!
విశ్వనాథ వాణి వేద వాణి ! 34

నేటి మగువలంత మేటి వారలుగదా !
ఎట్టి పనులనైన నిట్టె చేయ,
ధర్మమాచరించు తరుణులే ధన్యలు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 35

ఇంటి పనులు చేసి వంట వార్పులు చేసి
ఇల్లు చక్కదిద్దునింతు లెపుడు
మంచి నడత చేత మహితలౌదురు గదా!!
విశ్వనాథ వాణి వేద వాణి ! 36

చదువులందు ముందు సంస్కారమున ముందు
మంచి నడతలందు మహిళ ముందు
భారతీయ సతులు భవితకే బాటరా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 37

భారతీయ సతుల భక్తి భావనఁ జూచి
కట్టు బొట్టు జుట్టు కాటుక గని
విశ్వ మహిళ నడువ విశ్వశాంతియె కదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 38

తిండి రెండు రెట్లు, తెలివి నాలుగు రెట్లు,
నారి తెగువ లోన నాఱు రెట్లు,
కామ మష్ట గుణము కామిని కందురే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 39

నరుడు తనదు శక్తి నారికేమి తెలియు
ననుచు విర్రవీగు, కనగ తెలియు !
నరుని శక్తి కన్న నారి శక్తియె మిన్న !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 40

కడుపు కాలు కాంత పడుపు వృత్తిని జేయ
నిందలేసి తిట్టు నీచులార !
మీరు చెఱపఁగాదె వార కాంతగ మారె !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 41

మాయ జగమునందు మాధవ స్మరణచే
మాయనంట కుండ మసలినంత
పంకమందునున్న పద్మమౌదువు కదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 42

తరుణి పెండ్లియాడి తాతల కొనియాడి
శిశువుల గని, పుణ్యఁ జేయఁ బతిని !
మాతృమూర్తికెపుడు మధురానుభూతియే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 43

పిన్న వయసులోన పెండ్లి తంతులవేల?
వారి కేమి తెలియు వయసు లేక !
ప్రభుత తెలిపి నట్టి వయసున చేయుమా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 44

ఆలుమగలు కూడ నాఫీసులకుఁ బోవ
పిల్లవారినెవరు పెంచు చుంద్రు ?
పెద్ద దిక్కులేక పెడదారి పట్టరా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 45

స్త్రీ పురుషుల కెల్ల శీలమే ముఖ్యమౌ
శీలమేల యనిన చితికి పోవు !
చనువునిచ్చి నంత తనువునే ముంచరా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 46

ఏ మృగాళ్ళు స్త్రీల యెదలను దోతురో
అట్టి ఖలుల దరికి నరుగ వలదు !
పాము దరిని జేర పట్టి ముద్దాడునా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 47

పాము వంటి ఖలుని పాలిచ్చి పెంచగా
విషము గ్రక్క కాటు వేయునతడు !
ఖలుని నమ్మి కాంత కాటు పొందగనేల ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 48

బాలలెల్ల చదువ భారతావని లోన
భావి పౌరులగుచు వఱలు చుంద్రు !
స్వచ్ఛభారతాన బాలలే ధన్యలు !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 49

అడపిల్లలంద రక్షరాస్యులగుచు
వృత్తులన్నిపట్ట వృద్ధిచెందు !
ధర్మమార్గమేల ధన్యలొదురుగదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 50

అత్తమామలెపుడు నాత్మీయులేకదా !
అర్థభాగమిడిన ఆత్మ విదులు !
వారి సేవ చేయ, మీరు ధన్యలు గదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 51

రాజకీయమందు రాణించు రమణులు,
ఆకసాన నడపునతివ లంత
భరత భూమి వీర వనిత లొదురు గదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 52

కలహమేల మనకు కలసిపోవుట మేలు !
మంచి చేసి పలుకు మంచి పలుకు !
నరుని సేవ చేయ, హరుడవే నీవయా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 53

క్షణము మనది కాదు, రణముతో పనియేమి ?
ప్రేమ తెలిసి మీరు ప్రీతి గొనుడు !
ప్రేమతీపి తెలియ రాముడే నీవయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 54

ఆడు వారి కెపుడు నాడుదే శత్రువౌ
తూలనాడు నెపుడు గోల చేయు
నీతి తోడ నారి నిలచుట మేలయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 55

వేష భాషలందు వికృత చేష్టలు లేక
చదువు సంధ్యలన్ని చక్కబెట్టు
మనుజులెల్ల మంచి మర్యాద నొందరే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 56

తిట్టు వలన, బాధ పెట్టు రోగాదులు !
తిట్టకుండ నుండ పట్టు శాంతి !!
నోరు నదుపు జేయ నూరేండ్లు సౌఖ్యమే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 57

బాల బాలికలను బాగుగా చదివించి
మంచి బుద్ధి నొసగి మనసు మలచ
భావి భారతాన భాగ్యాలు పంచరా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 58

మాతృభాష విలువ మహిలోన వివరించి
తెలుగు వెలుగు జిలుగు తెలిపి నంత
దేశ భాషలందు తెలుగంత వెలుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 59

విశ్వ నరుల సేవ విశ్వనాథుని సేవ
విశ్వగురుని సేవ విశ్వసేవ !
విశ్వవృక్ష సేవ విశ్వేశు సేవయే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 60

మంచి మార్గ మందు మనుగడ సాగింప
పిన్న వాడె పెరిగి పెద్ద యగును !
చిన్న వారలెపుడు పిన్నలు కారయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 61

మాటకెదురు పలుక, మాటయే తెగులయా
నీటికెపుడు నాచుపేట తెగులు !
మంచి మాట పలికి మసలుట మేలయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 62

పడ్డవారలెపుడు చెడ్డ వారలు కారు !
పలుకు వారె బాధ పడుట నిజము !!
తెలివి కలుగువారు తిట్టుట లేదయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 63

మంచి పలుకులెపుడు మనసునే సుఖపెట్టు
పరుషవాక్కులెపుడు బాధ పెట్టు !
మంచి పలుకు పలికి మమతను పెంచుమా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 64

పాపి, సత్య మెఱుగ పరితప్త హృదయుడై
చెడ్డ పనులు మాని దొడ్డ యగును !
మంచి నాచరింప మహితాత్ము డాతడే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 65

డబ్బులున్న వాడు జబ్బలు చఱచడే !
డబ్బులేని వాడు జబ్బు పడడె !
డబ్బు మీద ప్రేమ, జబ్బు పడుట మేలు !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 66

కోపమేల మనకు కోరిక లేలయా
కామమేల? చెంత కాలుడుండ !
క్షణము మౌనియైన, శాంతి వర్ధిల్లదే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 67

దేవుడెక్కడనుచు దేవులాడగనేల ?
ఆత్మరూపుడగుచు హాయిగొలుప !
నిన్ను నీవు తెలియ, నిజమంత తెలియదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 68

గురుడు, తల్లి, తండ్రి గురుదేవ దత్తుడై
శిరిడిజేరి సాయి చింత దీర్చే !
పత్రిబుట్టి శిరిడి పదమిడి దీవించె !
విశ్వనాథ వాణి వేద వాణి ! 69

విశ్వశాంతి నొసగ విశ్వనాథుడె వచ్చి
శిరిడి సాయి యగుచు చెంత నిలిచె !
సాయి పదముపట్ల సద్గతి దొరకదా ? !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 70

శిరిడిలోన నాడు సిద్ధి పొందిన సాయి
సత్యసాయియగుచు జగతి వెలసె !
ప్రేమ సాయి యగుచు ప్రీతితో వెలయదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 71

సాయి పదము దలప సచ్చిదానందమౌ
సాయి రామ భజన శాంతి నొసగు !
సాయి నామ జపము, సర్వపాప హరమ్ము !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 72

ఖలుడు, సత్యమెఱిగి కల్మష రహితుడై
మంచి నాచరింప మహితుడగును !
బందిపోటు మారి వాల్మీకి కాడొకో !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 73

సతులు పూజలందు సమయాన దీవింత్రు
స్వర్గవాసు లెల్ల సంత సించి,
శీలవతుల దీక్ష శ్రీరామ రక్షయౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 74

ఆత్మలోని మాయ ఆత్మను చంపునా ?
జగతి నుండి జనుల చంపుచుండు !
పాము కోర విషము పామును చంపునా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 75

ఆత్మ చంపబడునె, అట్టి యాత్మ తెలియ
మోదమేలు ! మీకు వాదమేల ?
నిజము తెలియ, నాత్మ నిత్య సత్యంబయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 76

సచ్చిదాత్మ నిత్య సత్యమౌ పరమాత్మ !
సత్యమైన యాత్మ చచ్చుటెట్లు ?
బ్రహ్మమెఱుగ నాత్మ పరమాత్మకాదొకో !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 77

జగము మిథ్యయౌను, సత్యంబు బ్రహ్మమౌ
జీవి బ్రహ్మమగును, చావు మాయ !
నిజము తెలిసి పలుక నిగమసారంబిదే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 78

అడుపు లేని శిశువు, పొడుపు లేని గృహిణి !
గడియలేని తలుపు, గంత బొంత !
నీరు లేని బావి, నిరుపయోగములయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 79

చెడ్డవారి చెలిమి చేటునే కలిగించు
మంచి తోడు నీడ మనసు పంచు,
మంచి మిత్రులున్న మహనీయులే కదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 80

మాతృ పితలు నత్త మామలాత్మీయులు,
తిట్టవలదు, బాధ పెట్ట వలదు !
మంచి కోర మీరు మాన్యులౌదురు గదా!!
విశ్వనాథ వాణి వేద వాణి ! 81

పరుల మాటలందు పాము విషంబుండు,
చెడ్డ వారి తోడ చెలిమి వలదు !!
మంచి వారి నాదరించుట మేలయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 82

డబ్బు కలుగునాడు దప్పుల దరిజేరు
స్తుతులుజేయు, నతులు నుతులు జేయు,
డబ్బు కరగిపోవ టక్కరి తొలగదే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 83

మోసగించుకాంత మోసపోవదె తానె !
కపట మెపుడొ తెలియు కాలమందు !
సత్యమొకటె భువిని శాశ్వతంబగునయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 84

తరుణి, పిల్లల గని తనపతి చెంతనే
మెలగ, మెట్టి నింట మేలు జరుగు !
పుట్టినింట నుండ తిట్టిపోదురు గదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 85

అత్తమామల కెదురాడి పోట్లాడెడి
కోడలెపుడు, సుఖము వీడు గాదె !
మంచి మనసు కలిగి మసల నానందమే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 86

మంచి మగని చెంత మసలు కాంతకు మేలు !
భార్య మేలు కోరు భర్త కెపుడు
ఎంచ మంచి భార్య యింటికి లక్ష్మియౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 87

ఆంధ్ర రాజధాని "అమరావతి" యనిన
ఆంధ్ర జనుల కదియె "అమర సీమ"
విశ్వజనుల కదియ వేదియై వెలుఁగురా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 88

పుట్టు చావు లాత్మ పొందుట లేదయా !
సోఽహమనుచు తెలిపె శ్రుతులు మనకు !
తత్త్వమరసి నంత తన్మయులే కదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 89

పుడమి నేది కానఁ బడ కుండుఁ గనులకు,
కనులు దేని వలన కాంచు చుండు !
నదియె, జగతికి పరమాత్మయౌ తెలియుమా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 90

ప్రేమ రూపు దాత్మ ప్రేమించు సుజనాళి
రక్షసేయు ప్రేమ భిక్ష నొసగు,
ప్రేమలోన ముంచి ప్రేమించి మించదే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 91

త్రాడు చూచి పాము దరిజేరెనని దల్ప
భయము కల్గు, తెలియ భ్రాంతి తొలగు,
బ్రహ్మమొక్కటనగ పరమాత్మతానయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 92

తండ్రి ఋణము దీర్ప, తనయులున్నారయా !
చావు పుట్టుకలను, చంపువాడు,
తనకు మించి వేరు ధరణిలో లేరయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 93

సంతు కలిగి యుండ సంతోషమే కల్గు
చుట్టలెల్ల జేరి చెట్ట పట్టు !
సంతు లేని నాడు సంతసం బేదయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 94

చిలిపి చేష్ట లున్న శిశువును మంచిగా
మలచ వచ్చు సమత మమత జూపి,
మాయగాండ్ర మలచ మనిషికి సాధ్యమా?
విశ్వనాథ వాణి వేద వాణి ! 95

శాంతి దాంతులున్న కాంతుడే శ్రీ కాంతు
డనగ, ప్రజలకు సఖుడగుచు మురియు,
శాంతి దాంతులున్న శత్రుత్వముండునా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 96

బంతి వంటి ద్వేష భావమ్ము చెలరేగ
నెంతకొట్ట నంత నెగిరి వచ్చు !
ద్వేష బుద్ధితొలగ దేవుడే నీవయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 97

పిల్లలుండ వలయు, ప్రేమ పంచ వలయు
పుత్రపౌత్రులుండ పూర్ణుడౌను !
సంతులేని నాడు సంపద లేలయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 98

పుణ్యవతియు పుడమి పూజలందుచు నున్న
పతియు సుతులు సఖులు సంతసింత్రు
పతికి సేవ చేయు సతియె దివ్యాత్మయౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 99

మగువ లనిన నెవరు మాతృభావన నుండ్రు
వారలెల్ల పరమ పదము కొండ్రు !
మాతృ భావ మెపుడు మంచికే నడపించు !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 100

పడవ, నీటి పైన పయనింప దరిజేరు
నటుల, ధనము పైన నరుగ మేలు!
నీటి పాలు, ధనము నీలోన చొచ్చెనా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 101

వేష భాషలందు వికృత చేష్టలు లేక
మంచి నడత కలిగి సంచరింప
భవిత కెపుడు దొరకు బంగారు బాటయే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 102

ప్రార్థన పరమాత్మ పదసన్నిధికి జేర్చు
ధ్యాన మెపుడు నిన్ను ధన్యు జేయు
దీక్ష వలన నీకు దివ్యత్వమబ్బదే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 103

మంచి వారి నెపుడు మందలించెడి వారు,
ధీ నిధులను చూచి తిట్టువారు
కాలగర్భ మందు కలసి పోదురు గదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 104

సత్ప్రవర్తనంబు సత్యమ్మునే దెల్పు
సత్య మంత తెలిసి సత్త వగుమ !
సత్యమునకు జయము ! సత్యమే పరమాత్మ !
విశ్వనాథ వాణి వేద వాణి ! 105

కొట్ట వలదు పిల్ల ! పట్టి నెపుడు, నీకు
చేతులూర కున్న చితుక గొట్టు
గోడ ననెడి ముసలి గోడుకు తిట్టులా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 106

"పళ్ళ రాల గొడత, బట్టలూడగ దీస్త!
చెప్పుతోటి కొడత, ఛీత్కరిస్త,
తాట తీస్త" ననెడి బోంటికి కీర్తియా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 107

ప్రల్లదంబు లేల? కల్లోల పడుటేల !
పెద్దలన్న పెదవి విరచుటేల ?
చెట్ట బుద్ధి నొరుల తిట్టుట యేలయా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 108

మాట జారనేల? మనసు కలచనేల?
మంచి వారి మనము దంచనేల !
బలుపు తనమె కాని, బలమేమి కాదయా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 109

"తప్పు" ప్రోత్సహించు ముప్పునే రప్పించు
మనసు, చేత కాని తనము కాదె !
మనము నిగ్రహింప మంచియే జరుగదా !
విశ్వనాథ వాణి వేద వాణి ! 110

కోర్కెల నభివృద్ధి కూర్మితో చేయగా
జోలికట్ట వలయు జాలి మరచి,
కోర్కె నదుపు చేయ కోటీశ్వరుండవే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 111

మనము శాంతి కోర, మనకు శాంతి కలుగు,
శాంతి వలన మనకు దాంతి పెరుగు,
శాంతి దాంతులున్న సర్వేశ్వరుడవయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 112

స్వార్థపరుడవైన శాంతి దరికి రాదు
స్వార్థ రహితు లెపుడు శాంతినొంద్రు !
శాంతియుతుల సేవ సచ్చిదానందమే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 113

భక్తి శ్రద్ధలుండి భగవానునే నమ్మి
కర్మ చేయు వాడు ధర్మమూర్తి
కర్మవలన భక్తి కలుగు, ముక్తి దొరకు !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 114

సత్యమరయ, జనుల స్వప్నాను భవమిది
నిన్ను నీవు తెలియ నిజము నీవె !
ప్రణవ జపము చేయ, పరమాత్మవే కదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 115

ధ్యాన మొకటె ధనము, ధ్యాన యోగివగుమ !
ధ్యాన గుణమె మిన్న జ్ఞానమున్న,
జ్ఞానివైన, ముక్తిలోన నీ వుండవా?
విశ్వనాథ వాణి వేద వాణి ! 116

ధ్యాన ధనము పొంది జ్ఞానివై జీవించు
జ్ఞానివైన తెలియు ధ్యాన మహిమ.
ధ్యాన సిద్ధి ముక్తిధామమందించదే ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 117

విశ్వశాంతి కోర, వేదాంతివే గదా !
దాంతిమనము కలుగ శాంతి పొందు
శాంతి దాంతులున్న సాంబ శివుడ వీవు !
విశ్వనాథ వాణి వేద వాణి ! 118

నేతలెవ్వరైన నీతులు తెలుప రా
దనుచు పలుక తగునె? అవనిలోన !
బాలుడైన నీతి పలుక పాటింపరే !
విశ్వనాథ వాణి వేద వాణి ! 119

తల్లి యనెడి మాట తప్పుగా పల్కుట
పాడి గాదు మనకు పరువు గాదు !
తల్లి కన్న మిన్న ధరణిలో లేరయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 120

చెప్పవలదు మాకు, చెప్పుడుపన్యాస
ములను నీతులనుచు మూర్ఖులనగ,
మంచి చెప్పనేల, మాటలు పడనేల !
విశ్వనాథ వాణి వేద వాణి ! 121

బంతి వంటి ద్వేష పధము వీడక యున్న
నతని నంత మొందునట్లు జేయు
ద్వేషము విడనాడ దేవుడ వీవులే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 122

ధర్మ మార్గమెంచి ధరణిలో నడయాడ
దాంతి కల్గి మురియు, శాంతి కురియు !
సత్య పధము నొంద శాశ్వతానందమే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 123

రామనామ మెపుడు రక్తితో జపియింప
భక్తి కలుగు, ముక్తి పధము దొరకు !
జపము తపము నున్న జ్ఞానియే ముక్తుడౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 124

జనని, జన్మభూమి స్వర్గమునకు మిన్న
తనువునిచ్చి నట్టి తల్లి మిన్న !
తల్లిదండ్రుల కను తనయులే మిన్నలౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 125

తాత తండ్రులొసగు ధనము తనది కాదు
కష్టపడగ వచ్చు కాసు తనది,
అదియ ఖర్చు చేయుటానందమే కదా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 126

పెద్దలొసగు ధనము పేకాటలో పోవ
చిప్పచేత నుండు నప్పు మిగులు !
చేయి కాలినంత చిప్ప పట్టేదెలా ?
విశ్వనాథ వాణి వేద వాణి ! 127

చెడ్డ పనులు మాని మంచి పనులు చేయ
తోడి వారు మెచ్చు తోడు వచ్చు
మంచి పనులు చేయ మహితాత్ముడందురే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 128

భజన చేయువాడు భక్తుడైననునేమి?
ఎదుటి వారి నాదరింపకున్న
తోడు నీడ మనకు తోడి వారలెసుమా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 129

కొండ కెత్త రాయి కొంత కష్టం బౌను !
త్రోయుమన్న నదియె సాయపడును,
ఖ్యాతికై శ్రమింపుమపకీర్తికేలయా?
విశ్వనాథ వాణి వేద వాణి ! 130

శవమునకును నగలు సంతరించిన నేమి
కాలగమన మందు కంపుకొట్టు !
అవియ కాల్చినంత నారోగ్య మేనయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 131

కావుమనుచు కూయు కాకిని ఛీకొట్టు
కోకిలమ్మ కూయ కోరి పిలచు
కూత మంచిదైన కోరి సేవింపరే !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 132

వారు, వీరు, మేము, వలదట్టి భేదమ్ము
అందరొక్కటనిన విందు గాదె !
ఐకమత్యమున్న నభివృద్ధి సాధ్యమౌ !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 133

శ్రుతుల వలన వినిన సూక్తులు వినిపింప
నాట వెలది పద్య మాదరించె
హంసలైన జ్ఞానులార! మీకు నమోఽస్తు !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 134

అమ్మ ! విశ్వనాథుడాకొండి శ్రౌతియే
భక్తి గొలిచి వేదవాణి దలచి
వ్రాయ, శ్రుతియె వేద వాణీశతకమాయె !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 135

విభవ చైత్ర శుద్ధ విదియనాటి రచన,
వేద వాణియగుచు వెలుగు జూచె
హేమలంబమందు, హైమ సూక్తులగుచు.
విశ్వనాథ వాణి వేద వాణి ! 136

భక్తి కలిగి వేద వాణీ శతకమును
పఠనసేయ, సిరులు వరలు, పెరుగు
భక్తి, జ్ఞాన మబ్బి ముక్తి దొరకునయా !!
విశ్వనాథ వాణి వేద వాణి ! 137

మంగళమ్ము భరతమాతకు, శ్రుతులకు,
మంగళమ్ము తెలుగు మాటలకును,
మంగళమ్ము విశ్వమాకొండి కృతులకు,
విశ్వనాథ వాణి వేద వాణి !! 138

గద్యము : ఇది శ్రీమదాత్రేయార్చనానస శ్యావాశ్వత్రార్షేయ ప్రవరాన్విత ఆత్రేయసగోత్ర, ఆశ్వలాయన సూత్ర పవిత్ర ఋగ్వేది, కోనసీమాంతర్గత కాట్రేనికోన సీమవాసి; దర్శనాచార్య ఆకొండి విశ్వనాథ నామధేయ ప్రణీతంబైన సప్తసింధు సంహిత యందలి ***శ్రీ వేద వాణీ శతకము*** సుసంపన్నంబు. స్వస్తిశ్రీః

డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచిత కనికలింగేశ్వర శతకముసకు పీఠిక

శ్రీ పుష్పగిరి సంస్థాన పండితులు, సహజ పాండిత్య, తర్కకోవిద,
విద్యా విభూషణ, **గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజులుశర్మ**

కం॥ వాణీ ! వీణా పుస్తక పాణీ పాదారవింద వందారు సుర
శ్రేణీ ! ద్వాదశ శతక శ్రేణీ కృతికర్తబ్రోవు శ్రీ **"ఆకొండి"**న్ ॥

డాక్టర్ ఆకొండి విశ్వనాథం గారు రచించిన ద్వాదశ శతకములలో కనికలింగేశ్వర శతకమొకటి. విశ్వనాథం గారి జన్మస్థలం కోనసీమలోని కాత్రేనికోన. దీనికి కాత్రేనికోనయని ప్రాచీన నామము. ఈ గ్రామంలో వెలసిన స్వామి ఉమా కనికేశ్వరుడు. ఈ దేవాలయము నందలి క్షేత్రములలో కనికలింగేశ్వర అని కలదు. కొందరు కనకలింగేశ్వరుడని పిలచెదరు. అందువలననే వీరు కొన్ని పద్యములలో కనిక లింగేశ్వరుడని, కొన్ని పద్యములలో కనక లింగేశ్వరుడని రెండు విధములుగా వాడినారు. ఈ కాత్రేని కోన, కవి జన్మస్థలమైనట్లు, "జటిల కాత్రేని కోన నా జన్మభూమి, విశ్వనాథుడాకొండి సద్వేదగామి" !! అని వీరే చెప్పినారు. ఈ శతకము నందలి పద్యములన్నియు తేటగీతులు. ప్రతి పద్యమునందు... కోరి సేవింతు కాత్రేని కోన నిలయ ! కనిక లింగేశ్వరా! శుభంకర ! నమోఽస్తు !! అని రెండు పాదములు మకుట నియమము కలదు. విశ్వనాథ కవి ప్రధానముగా కనికలింగేశ్వరుని ఈకృతిలో కీర్తించినారు. కోనసీమ యందలి పలివెలలో నున్న కొప్పు లింగేశ్వరస్వామిని, దక్షిణ కైలాసముగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలోని శ్రీకాళ హస్తీశ్వర స్వామిని, ద్వాదశ లింగములలో నొకడైన విశ్వేశ్వరుని, అభేదముగా స్తవము చేసినారు. అనగా, భారత దేశము నందలి అనేక క్షేత్రములలో వెలసిన శివుడొక్కడేయని వీరి భావము.

కాళ హస్తులు నినుగొల్చి కాంచెముక్తి, ...14..కొప్పు లింగేశ ! కాత్రేని కోన ధీశ !
ఈశ ! ఘుశ్మేశ్వరేశ ! సర్వేశ ! శ్రీశ !! .....16..వారణాసీశ ! గిరిజేశ ! పార్వతీశ !శ్రీగిరీశ ! కైలాస వాసేశ ! శ్రీశ !! ...21 ...మొ॥ పద్యపాదములలో ఈ శివలింగములు స్తుతింపబడినవి.

ఈ శతకమంతయు నంత్యానుప్రాసములతో, వృత్త ్యనుప్రాసములతో నడచుట, యొకవిశేషము.వినత దశకంఠ ! వైకుంఠ వినుతికంఠ !కాలకుంఠ కంఠోత్కంఠ కంఠలుంఠ !! .....28ఖండ ఖండిత రిపుకంఠ కాలకంఠ !శుంఠ లుంఠన సోత్కంఠ ! సూక్తి కంఠ !! .....29అంతకాంత ! గజాంత ! భవాంత కాంత !మన్మథాంతక దాంత ! కామాంత కాంత !! ..30 మొదలగు పాదములు వృత్త ్యను ప్రాసమునకుదాహరణములు.

శ్రీ గణేశుని ప్రార్థించి, శ్రీని దలచి,ఇలనుమాదేవి, గంగల వలచి కొలచి 1
భూరి గుణనాథ ! కాత్రేనిపుర సనాథ !విగళి తామర్త ్యరిపుయోధ ! విశ్వనాథ !! 2
అఘుతతివినాశ ! కోటి సూర్య ప్రకాశ ! కాశి విశ్వేశ ! భవనాశ ! కాళికేశ !! 33

మొదలగు పాదములు నంత్యాను ప్రాసమునకుదాహరణములు.

ఈ విధములైన శబ్దాలంకారములేకాక, అర్థాంతర న్యాసము, ఉపమ మొదలగు అలంకారములు కూడ నిందు చక్కగా వాడబడినవి.

మదను మసిజేసి బ్రతికించు మనసిజారితలప, మృత్యుంజయునకసాధ్యంబు గలదె ? 8

ఈ పద్యములో మన్మథుని మసిజేసిన శివుడే, మరల మన్మథుని బ్రతికించెను. పరమశివుని కసాధ్యము కలదా?... అని చెప్పుటచే, అర్థాంతరన్యాసమలంకారము.. మన్మథుని మసిజేసిన శివుడు 'మనసిజారి' యని (మన్మథునకు శత్రువు అని), మన్మథుని

బ్రతికించిన శివుడు మృత్యుంజయుడని శివునకు వాడిన విశేషములిందు సాభిప్రాయము లగుటచే పరికరాలంకారము.

కొన్ని పద్యపాదములలో పూర్వ కవుల ప్రభావము కూడ కనబడుచున్నది.

తల్లి దండ్రులందు దయలేని పుత్రుండు..పుట్ట నేల వాడు గిట్ట నేల

పుట్టలోని చెదలు పుట్టవా గిట్టనావిశ్వదాభిరామ వినురవేమ... అను వేమన పద్యముననుసరించి, పుట్టలోన చెదలు పుట్టిగిట్టునటుల నిన్ను తలపని జనములు మన్ను టెటుల !....35....అని చెప్పినారు.భాగవతము తెలిసి పలుకుట కష్టంబు

శూలికైన తమ్మి చూలికైన.... అను పోతన గారి భాగవతపద్యము ననుసరించి, ... నిన్ను వర్ణింప నలవియే నిగమికైన, నలువకైన, వేశిరసుల చిలువకైన....61... అను పద్యమును రచించినారు.వీరి దృష్టిలో భారత దేశమున వెలసిన శివలింగములలో భేదము లేనట్లే, శివకేశవుల విషయములలో కూడ భేదములేదు.

మీరజామిళు బ్రోచిన మేటి వంటి !తొలి గజేంద్రుని రక్షించు వలపు వింటి !!....51 అను పద్యములో,అజామిళుని, గజేంద్రుని రక్షించినవాడు కూడ కాత్రేని కోన కనికలింగేశ్వరుడేనని వీరి అభిప్రాయము. ఈ రెండు కథలు భాగవతములో విష్ణువునకు సంబంధించినవని భక్తులకు తెలిసిన విషయమే.

భద్రుడే నిన్ను నర్చించి పరము జేరె !...73... అను పద్యమును భద్రాచలము నందలి భద్రుని పరముగా, వీర భద్రుని పరముగా కూడ నన్వయింపవచ్చును.

మున్ను కన్నప్పనే బ్రోచు తెన్నువింటి !....52 సాలెపురుగు నీడ నొసగి సరస జేరె !....73... అను పద్యములలో శ్రీకాళహస్తి కథలు చెప్పబడినవి. ఈ చిన్న శతకములో చక్కని జాతీయములు కూడ యథాసందర్భముగా వాడబడినవి.

"పరగు గురివింద చందమే పాపులంత"....75

"కన్నవారి సేవల కన్న మిన్నయేది?....96

"విధుడి కో నూలు పోగుగ పశుపతి....115....మొదలగు పద్యపాదములు దీనికి నుదాహరణములు.

భగవంతునికంటెను కూడ, భగవన్నామ మహాత్మ్యము గొప్పదని పురాణములు ఉద్ఘోషించుచున్నవి. ఈ భావమే "సోమ మహిమకు సాటియే నామ మహిమ.?

నామి కన్నను మిన్నయౌ నామ మహిమ !...94. అని చెప్పినారు.

ఆకొండి విశ్వనాథం గారు సహస్రాధిక గ్రంథములు రచించినను పాండిత్య గర్వము కలవారు కారు. వీనికి, కనిక లింగేశ్వరశతిని గొనుము జనక !

అర్థకావ్యక్త భాషల నలరు కనుక !! ... అని భగవంతుని ముందు తాను అర్థకునిగా భగవంతుని భాషముందు, తన భాష అవ్యక్త భాషగా చెప్పినారు.

ఈ శతక మాద్యంతము శబ్దాలంకారముతో నడచినది. ప్రతి పద్యపాదము నందు సంబోధనలలో భగవద్భక్తి ఉప్పొంగు చున్నది. ఇట్టి ఈశ్వర సంబంధమైన కాత్రేని కోన కనిక లింగేశ్వర శతకమును భక్తులు ప్రతినిత్యము పఠించి లౌకికమైన కావ్యానందమును పొందుటయే గాక, శాశ్వతమైన కైలాస శివానందమును కూడ పొందుదురుగాక !

శ్లో॥ ఆకొండి విశ్వనాథేన రచితం శతకం శివం ।

యే పఠన్తి చ శృణ్వంతి తేషాం ముక్తి పదం ధ్రువం !!.... అను ఫలశ్రుతిని కవియే చెప్పినారు. శ్రీమత్పరమేశ్వరార్పణమస్తు

సహస్రాధిక గ్రంథకర్త దర్శనాచార్య

డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచిత

కనిక లింగేశ్వర శతకము // కనికేశ్వర శతకము

శ్రీ గణేశుని ప్రార్థించి, శ్రీని దలచి,
ఇలను మాదేవి, గంగల వలచి కొలచి,
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 1

భూరి గుణనాథ ! కాత్రేని పుర సనాథ !
విగళితామర్త్యరిపు యోధ ! విశ్వనాథ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 2

బిల్వ పత్ర పూజలు నీకు ప్రీతియయ్యె !
అవని పున్నియ మొకరి సొమ్మొనె తలప !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 3

దేవదేవుడే భిక్షాం ప్రదేహి యనగ
జనులు దీర్తురె క్షుతు విశ్వంభరునకు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 4

ఆది భిక్షువాకలి దీర్చె నన్నపూర్ణ !
అమ్మ! యడుగక పెట్టునే యన్నమెపుడు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 5

ఇహపరములబ్బవే భువి నించుకేని
ప్రతిదినము నిన్ను స్మరియింప పాండురాంగ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 6

రుద్ర ! కారుణి కాగ్రేసరుండవగుట,
నిగ్రహానుగ్రహంబులు నీవెయగుట !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 7

మదను మసి జేసి, బ్రతికించు మనసిజారి
తలప, మృత్యుంజయున కసాధ్యంబు గలదె ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 8

సకల సంపదలను భక్త జనుల కొసగి
పునుక పేరులు, పులితోలు పూని నావ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 9

త్ర్యంబకాతోష ! చిత్పోష ! ఆశుతోష !
శత్రుజన తోష శోష ! సన్మిత్ర పోష !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 10

ఎన్ని జన్మము లెత్తిన నిన్నె దలతు !
ధరణి నిన్నె భజింతురు దాస గణము !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 11

శ్రీ మహేశుడే విశ్వమ్ము, సిరియు భవుడె !
పుడమి రుద్రుడే మాకేడు గడయు, ఱేడు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 12

శ్రీగిరీశుని సేవింప చెందదే య
శేష సంపత్తి, హుత విపచ్చిద్విపత్తి !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 13

కాళహస్తులు నినుగొల్చి కాంచె ముక్తి,
ఇహపరములందు సద్భక్తియే ప్రపత్తి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 14

జటిల కాట్రేని కోన నా జన్మభూమి !
విశ్వనాథుడాకొండి సద్వేద గామి !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 15

కొప్పులింగేశ ! కాట్రేని కోన ధీశ !
ఈశ ! ఘుశ్మేశ్వరేశ ! సర్వేశ ! శ్రీశ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 16

శివ శివ యనిన భక్తాళి భవము తొలగు,
భక్తి పెరుగ, జ్ఞానము కల్గి ముక్తి దొరకు !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 17

భక్తి బిలువక నీ వెట్లు ముక్తి నిడుదు ?
భక్తి కలుగంగ నీశ ! కైవల్య మిడుదు !
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 18

అభవ ! పరమేశ ! గంగేశ ! అంబికేశ !
ఈశ ! కాట్రేని కోన లింగేశ ! ధీశ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 19

వైరి కులనాశ ! భవనాశ ! పశుపతీశ !
దేవ దేవేశ ! కనికేశ ! పావనీశ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 20

వారణాసీశ ! గిరిజేశ ! పార్వతీశ !
శ్రీగిరీశ ! కైలాస వాసేశ ! శ్రీశ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 21

ప్రణవ జనక ! జ్యోతిః స్నేహ వర్తి వినుత !
భక్త మకరీంద్రు బ్రోచిన ముక్తి దాత !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు!! 22

నీదు నామ మహత్తు వర్ణింప దరమె ?
కింపురుష సిద్ధ సాధ్య నిలింపులకును !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 23

స్వామి ! నీ భక్త సులభత నేమి చెప్ప
జిత్రమోయప్ప ! సతత పోషిత కకుప్ప !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 24

విందు నప్పంబుల నిడుదు సుందరప్ప !
శంకరప్ప ! కుమారప్ప ! లెంకనప్ప !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 25

స్వస్తి, ఆకొండి విశ్వనాధాస్తి కతకు !
స్వస్తి, అమరావతికినాంధ్ర భారతులకు !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు!! 26

శాంతిరస్తు ! నిరంతరైశ్వర్యమస్తు !
ధ్యానమస్తు ! కుశలమస్తు ! జ్ఞానమస్తు !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 27

స్వస్తి, యౌనమర జ్యోతి యాస్తి కతకు !
స్వస్తి యాంధ్రకు, భారత సజ్జనులకు !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 28

వినత దశకంఠ ! వైకుంఠ వినుతి కంఠ !
కాల కుంఠ కంఠోత్కంఠ కంఠ లుంఠ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 29

ఖండ ఖండిత రిపుకంఠ కాలకంఠ !
శుంఠలుంఠన సోత్కంఠ ! సూక్తి కంఠ !!
కోరి సేవింతు కాట్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 30

అంతకాంత ! గజాంత ! భవాంత కాంత !
మన్మధాంతక దాంత ! కామాంత కాంత !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 31

అంధకాసుర హంత ! స్వస్సింధు కాంత !
త్రిపుర హంత ! మఖాంత ! రతిపతి హంత !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 32

ఈశ ! భూతేశ ! శ్రీశ ! లోకేశ ! ధీశ !
వైరి కులనాశ ! సర్వేశ ! పశుపతీశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 33

అఘుతవినాశ ! కోటి సూర్య ప్రకాశ !
కాశి విశ్వేశ ! భవనాశ ! కాళికేశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 34

నిన్ను గొలువని తలపని నీచ మతులు
పుడమిలో పుట్టి గిట్టుచు పోవు జనులు !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 35

పుట్టలోన చెదలు పుట్టి గిట్టు నటుల
నిన్ను తలపని జనములు మన్ను టెటుల ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 36

నిగమ నిగమాంత సూక్తుల నిన్ను గొల్తు
భక్తితో నిను సేవించి పరము గెల్తు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 36

భక్తతతినుత శీల ! కపాలపాల !
భద్రకాల ! మహాకాల ! భస్మఫాల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 37

నీవు లేక నొక్క ఘడియ నిలువ జాల !
కాల కాల ! సన్నుత పరిపాల శీల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 38

గరళ భూషిత సుగళ ! కంకాళ పాల !
భంజితాసుర జాల ! సద్భక్త పాల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 39

భక్త నుతశీల ! త్రైశూల ! భసిత ఫాల !
తీవ్ర కాల కాల ! విశాల ! తీక్ష్ణ హేల !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 40

శాంభవీలోల ! మదగజ చర్మ చేల !
దేవ ! జయభక్త నుతశీల ! దీన పాల !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 41

ఈశ ! పరమేశ ! యోగేశ్వరేశ ! ధీశ !
అరికుల వినాశ ! గౌరీశ ! అఘవినాశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 42

విష్ణు పాదోద్భవంబగు విమల గంగ !
పశుపతిసిగ నెట్లొదిగెనో పాండురాంగ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 43

శివుని సిగనెట్లొ దిగె గంగ, చిత్ర మవదె !
తలపగ స్వయంభువున కసాధ్యంబు గలదె ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 44

పంచవక్త్ర ! పవన మిత్ర ! ఫాలనేత్ర !
వేద వేదాంత వర్ణిత విపుల గాత్ర !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 45

స్మృతి పురాణాది సన్నుత శ్రుతి సుగాత్ర !
అత్రిపుత్ర ! పవిత్ర ! విచిత్ర వక్త్ర !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 46

పంచక క్షేత్ర ! సన్మిత్ర ! వహ్ని నేత్ర !
పాహిమాం ! పాహి ! మాంపాహి ! ఫాలనేత్ర !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 47

నిన్ను దలచిన మదిలోన నిల్తు వంట !
సేవ చేయంగ నిన్ననే జేరునంట !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర!నమోఽస్తు !! 48

మరుని మసి జేసినావంట ! సిరుల పంట !!
అభవ ! భక్తాళియే నాకు నాప్తులంట !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర!నమోఽస్తు !! 49

కన్న తండ్రి వటంచునే నెన్నుకొంటి !
నాకు నీవె దిక్కనుచునే నమ్మియుంటి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 50

మీరజామిళు బ్రోచిన మేటి వంటి !
తొలి గజేంద్రుని రక్షించు వలపు వింటి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 51

మున్ను కన్నప్పనే బ్రోచు తెన్ను వింటి !
మున్ను మార్కండేయుని గాచు ముక్తిగంటి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 52

శివుడ ! శితికంఠ ! శ్రీకంఠ ! భవుడ వీవ !
వేద వేదాంత వీధుల వెలుగు దేవ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 53

శాంత రసమూర్తి నిర్జర చక్రవర్తి !
శమిత సుజనార్తి పరహృత జనన జార్తి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 54

సంతత ద్యోధునీ జూట ! శరణు శరణు !!
సభ్య రక్షా నిరాఘాట ! శరణు శరణు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 55

సామ గాన జటాజూట ! శరణు శరణు !
సాధు సజ్జన రక్షకా ! శరణు శరణు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 56

పాప పరిహార సర్వేశ ! పార్వతీశ !
కాళి ! భక్తాళి ! కరుణించు కలుషనాశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 57

న్యాయమన్యాయమునకోడి నలిగి పోయె !
శమదమాదులు కృశియించు సమయమాయె !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 58

భవుడ ! సంసార సాగర భ్రాంతి మాన్పు !!
ప్రజల పీడించు దుష్టుల బలుపు మాన్పు !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 59

నిన్ను పూజించి ధ్యానించి నిన్నె కొలిచి
ముక్తి బొందిరి యోగులు భక్తి బిలిచి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 60

నిన్ను వర్ణింప నలవియే నిగమికైన
నలువకైన, వేశిరసుల చిలువకైన !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 61

సాంబ ! త్ర్యంబికా సంతోష ! సాధు పోష !
శ్రీ హవిష ! విశ్వ కవిపోష ! శేషభూష !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 62

జయము ! జయ భక్త నుతశీల ! నయవిశాల !
జయము ! అమరాపగాఖేల ! జాలమేల !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 63

జయము ! గజచర్మ వరచేల ! జ్ఞాన పాల !
జయము ! గోవింద నుతశీల ! చారుశీల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 64

ఓమ్ నమః శివాయ భవాయ !ఓం నమోఽస్తు !
ఓమ్ ! నమః శివాయ, హరాయ, ఓం నమోఽస్తు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 65

కాల ! కాల కారణ తీవ్ర కాల కాల !
జయము ! శాంభవీ లోల ! సచ్చంద్ర బాల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 66

కామ లోభాదులన్నియు కాల్చుమయ్య !
ఇంద్రియముల మనము నిగ్రహింపుమయ్య !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 67

తాండవోజ్జ్వల గౌరీశ ! ధవళ దేహ !
మదన సంహార ! హర ! సుకుమార దేహ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 68

లలిత తాండవ మంజుల కలిత దీప !
వేద వేదాంత శాస్త్ర సంవేద్య రూప !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 69

భద్ర రుద్రాక్ష మాలికా ముద్రితాంగ !
శాస్త్ర సంచార రూపాంగ ! సారసాంగ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 70

సరస సంగీత సాహిత్య సార్వభౌమ !
ఆది మధ్యాంత రహితాత్మ, అభవ భీమ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 71

సత్యమార్గాచరణలేని చదువులెల్ల
లీల గగన సౌధమ్ములై కూలు నెల్ల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 72

సాలెపురుగు నీడ నొసగి, సరస జేరె !
భద్రుడే, నిన్ను నర్చించి పరము జేరె !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర!నమోఽస్తు !! 73

ప్రాజ్ఞుడెన్నేని కష్టముల్ బడును భువిని
మించు భక్తి కలిగి, సుఖియించు దివిని !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 74

పాపి, సుజనుల తప్పులే పలుకు చుండు
పరగు గురివింద చందమే పాపులంత !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 75

నుదుటి కన్ను నిప్పంట ! తా నుఱుమునంట !
అందుకే మూసి యుంటి నే నంటి వంట !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 76

"బ్రహ్మ" నిను జెప్పలేనంచు పలికినంత,
అల్పమతిని నేనెంత ! సంకల్పమెంత ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 77

అమరనాథామరజ్యోతిరాత్మ నాథ !
విబుధ నాధ ! శ్రీగిరినాధ ! విశ్వనాథ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 78

కుంభ సంభవునకు శక్తి గూర్మినీయ,
సప్తజలధులు త్రావె దా జక్కజేయ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 79

నాదు జిహ్వాగ్రమున నీవు నాట్యమాడ !
భవ ! సహస్రాధిక రచనల్ వ్రాసినాడ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 80

రాజరాజేశ్వరీశ ! కైలాసవాస !!
కోటిలింగేశ ! కాత్రేని కోన వాస !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 81

మృత్యుసంహార ! శ్రుతిహార ! సత్యధీర !
వీర ! దురిత జాలకుఠార ! మేరుధీర !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 82

శర్వ ! కైలాస వాసేశ ! శాంతి వలతు !
భవుడ ! సర్వభూతమహేశ ! పరముదలతు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 83

రక్తిc విషము ద్రావితి వంచు భక్తి గొలుతు !
ముసిడి చొడప్పనే గాచు ముక్తి వలతు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 84

రాముడే సేనc రామేశ్వరంబు జేర్చె !
మిమ్ము పూజించి, రావణుమేనుగూల్చె !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 85

ఇహపరములందు సిరులెల్ల నిడెడి దేవ !
ఈశ ! మిముగొల్చు వారికి యేమి కొదవ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 86

శర్వ ! శోభాంగ ! అంగజ గర్వ భంగ !
పాప జన సముదయ భంగ ! పాండురాంగ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 87

కామితార్థంబు లీడేర్చు కాంత భవుడ !
విశ్వ విజ్ఞాన బోధక విభుడ ! గురుడ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 88

సత్సుఖము, సంపదలనిచ్చు సఖుడ ! హరుడ !
సచ్చిదానంద మూర్తివి ! సర్వ గురుడ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 89

పశుపతివనుటకీ విశ్వ శిశువె సాక్షి !
చంద్ర సూర్యాగ్నులును సాక్షి ! జలము సాక్షి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 90

మేను మరచితి, మనము మీలోన నుంట !
సకల శుభముల నొనగూర్చి సాకు మంట !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 91

విధి నిషేధములు తెలుప వేద బోధ !
విని చరించెడి భక్తాళి విందు గాధ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 92

కలియుగంబున శివనామ కథలు వెలుగు
భక్తి రగులు, రక్తి తొలగు, ముక్తి కలుగు !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 93

"సోమ" మహిమకు సాటియే నామ మహిమ
నామి కన్నను మిన్నయో నామ మహిమ !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 94

సాంబమూర్తిని మనమందు సన్నుతింతు !
విశ్వనాథుని లీలలు విన్నవింతు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 95

సజ్జనుల సేవ కన్నను సన్నుతి యెది ?
కన్నవారి సేవలకన్న మిన్నయేది ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 96

ముక్తి కన్నను మిన్నయౌ భక్తియేది ?
జపతపంబులకన్న విజ్ఞాన మేది ?
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 97

భక్త కన్నప్ప కన్నీయ భక్తి విరిసె !
భక్త సిరియాలు బ్రతికింప భవము మురిసె !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 98

అభవ! జ్ఞాన యోగము కల్గనట్టి వారె
మగుడ సంసార బంధాల తగులు కొనరె !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 99

అశుతోషుని దీవెన లందు కొరకు
వారివస్కృతుని దలప, భవుడె దొరకు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 100

"రుద్రమన్యవే" నమ యన భద్రమయ్య !
ఇంట గెలిచి రచ్చ గెలువనేలికయ్య !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 101

ధగ ధగ ద్ధగిత భసిత ధవళ దేహ !
మాన్య ! మండి తామర నదీమౌళి గేహ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 102

నాద లోల ! భసిత ఫాల ! వేదమూల !
శాంభవీలోల, వారణ చర్మ చేల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 103

కనక లింగేశ ! విశ్వేశ ! కాళికేశ !
ఈశ ! భూతేశ ! భీమేశ ! శ్రీశ ! ధీశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 104

క్రూర కల్మష చిత్త వికార నాశ !
నీదు భక్తాళి సేవలో నిల్తునీశ !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమో-స్తు !! 105

చాప ఖడ్వాంగ ధరహర ! శరణు శరణు !
సర్వ కర్మాలయస్తుష్ట ! శరణు శరణు !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమో-స్తు !! 106

వేద శాస్త్రార్థ తత్త్వజ్ఞ ! విశ్వమూర్తి !
లోకపాలాంతర హితాత్మ ! రుద్రమూర్తి !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమో-స్తు !! 107

జన్మ జన్మాల కనికేశు స్మరణ నిల్పు.
భక్తి నిరతిని హృదయాన పాదుకొల్పు !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమో-స్తు !! 108

విశ్వనాథుడాకొండి కవివరపోష !
త్ర్యంబకాతోష ! పన్నగరాడ్విభూష !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమో-స్తు !! 109

దాస జనవాస ! శ్రీశ ! కైలాస వాస !
రాస లోకేశ ! సర్వేశ ! రమణ వాస !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 110

కోటి లింగేశ ! పరమేశ ! హాట కేశ !
ఈశ రామలింగేశ ! రామేశ ! ధీశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 111

భవ దనుగ్రహ మహిమచే భక్తనైతి
దక్ష శిక్షక ! దిగ్వాస ! దాసనైతి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 112

అవని నాకొండి విశ్వనాధాఖ్య సుమతిం !
కనిక లింగేశ్వర శతక కర్త నైతి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 113

కనిక లింగేశ్వర శతిని గొనుమ, జనక !
అర్థకావ్యక్త భాషల నలరు గనుక !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 114

విశ్వమాకొండి కనికలింగేశ్వర శతిం
గొనుమ, విధుడికో నూలు పోగుగ పశుపతి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 115

ఆంధ్రికమరావతియనంగ నాదరింప,
శుభ పరంపర లెన్నియో సొంపు నింప !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 116

భక్తితో చదివెడి వారు, ముక్తి గొంద్రు !
ఆయురారోగ్య సంపత్తులవని గాంత్రు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 117

సర్వజిత్తు వైశాఖ మాసమున వ్రాసె,
నిందు మౌళి ముందాకొండి విందు జేసె !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 118

మంగళము జ్యోతి ! విశ్వమా మంగళమ్ము !
మంగళము లక్ష్మి ! కీర్తికే మంగళమ్ము !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 119

మంగళమ్మమరావతీ మంగళమ్ము !
మంగళంబాంధ్ర భారతీ మంగళమ్ము !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 120

కనిక పార్వతి తపముచే కనికరింప
వెలసితివి, కనికేశ్వరా ! విశ్వరూప !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 121

నిన్ను పరమాత్మగా కొల్వ నిన్నుజేరు !
నిన్ను దివ్యాత్మగా జూడ నీవె జేరు !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 122

అరుణాగ్ని భూషిత ఫాల ! ఆత్మలోల !
భక్తనుతశీల ! త్రైశూల ! భసిత ఫాల !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర!నమోఽస్తు !! 123

వినుత ఘుశ్మేశ ! విశ్వేశ ! విమత నాశ !
కనకలింగేశ ! గంగేశ ! కాలపాశ !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 124

భక్త కన్నప్ప సేవించి పదసె ముక్తి !
కాళ హస్తులు, శ్రీ గొల్చి కాంచె ముక్తి !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 125

మంగళమ్ము మా కనికేశ ! మంగళమ్ము !
మంగళంబంబ రాంబరా ! మంగళమ్ము !
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 126

మంగళము విశ్వ మాకొండి ! మంగళమ్ము !
మంగళ మమరజ్యోతికి మంగళమ్ము !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 127

మంగళము లక్ష్మి ! శివకుమార్ మంగళమ్ము !
మంగళము కీర్తి ! శ్రీకాంత ! మంగళమ్ము !!
కోరి సేవింతు కాత్రేని కోన నిలయ,
కనిక లింగేశ్వరా! శుభంకర! నమోఽస్తు !! 128

శ్లో॥ ఓంకారార్థ ప్రదాత్రేతే సర్వాభీష్టప్రదాయినే। సమస్త మంత్ర వాచ్యాయ కైలాసేశాయ మంగళమ్ ॥
శ్లో॥ ఋగ్యజు స్సామరూపాయ సచ్చిదానందహేతవే । మహేశ్వర స్వరూపాయ కైలాసేశాయ మంగళమ్ ॥
శ్లో॥ ఆకొండి విశ్వనాథేన రచితం శతకం శివం । యే పఠన్తిచ శృణ్వంతి తేషాంముక్తి పదం ధ్రువం ॥
శ్లో॥ కనికేశ ప్రసాదేన గ్రంథేస్మిన్ గ్రథితేమయా ! అల్పజ్ఞేన గుణాగ్రాహ్యాః క్షీరం హంసైర్యధాబుధైః !!
శ్లో॥ సావిత్రీ జననీ సాధ్వీ, పితానారాయణ స్సుధీ ! మమజాయామర జ్యోతిరాకొండి విశ్వనాథోఽహమ్ !!

గద్యము : ఇది శ్రీమదాత్రేయార్చనానస శ్యావాశ్వత్రార్షేయ ప్రవరాన్విత ఆత్రేయసగోత్ర, ఆశ్వలాయన సూత్ర పవిత్ర ఋగ్వేది, కోనసీమాంతర్గత పంచకక్షేత్ర కాత్రేనికోన సీమవాసి; శ్రుత్యవధాని, వేంకటేశ్వర శతక గ్రంథకర్త, శ్రీమతి సోమిదేవి శ్రీవేంకప్పయాజుల పౌత్రుడగు శ్రీమదాకొండి వేంకటావధాని ప్రపౌత్రుండును, బ్రహ్మవేత్త శంకరశాస్త్రి పౌత్రుండును వేదవిద్యాపారంగత బ్రహ్మశ్రీ దుడ్డు బ్రహ్మయ్యశాస్త్రి దౌహిత్రుండును, మహాసాధ్వి శ్రీమతి సావిత్రీ బ్రహ్మర్షి శ్రీ సూర్యనారాయణ మూర్తి పురాణ దంపతుల ద్వితీయ పుత్రుండును, ప్రాడ్వివాక వరేణ్య శ్రీ మంధా వేంకన్న పంతుల ప్రపౌత్రి శాంతిదాంతుల ప్రతిరూపమౌ న్యాయవాదశిరోమణి సభాపతిపౌత్రి, శ్రీమతి సంజీవనీ సతి శ్రీ కర్రి సూర్యనారాయణమూర్తి పుణ్యదంపతుల దౌహిత్రి, శ్రీమతి రామలక్ష్మీ సతి, న్యాయకళా ప్రపూర్ణ న్యాయమూర్తి బ్రహ్మశ్రీ మంథాశ్రీధరరావు పురాణ దంపతుల జ్యేష్ఠ పుత్రికారత్నమౌ తుల్యశీల బ్రహ్మవేత్రి శ్రీమతి అమరజ్యోతిర్వధూవల్లభుండును, శ్రీమతి సూర్యకాంత సతీమతల్లి పతి వేంకట సూర్యనారాయణ మూర్తి, శ్రీమతి సావిత్రీ సతీపతి శంకరశాస్త్రి, వర్ణి శ్రీ కృష్ణమూర్తి, శ్రీమతి గీతాలక్ష్మీ సతీపతి డాక్టర్ శ్రీరామచంద్ర మూర్తులను సోదర చతుష్టయంబునకు, శ్రీ తాతపూడి సుబ్బారావు ధర్మపత్ని శ్రీమతి పర్వత వర్ధనమ్మ, శ్రీ పెద్దింటి మహాదేవుని సతి శ్రీమతి వ్యాసమ్మ, శ్రీ పురాణపండ చలపతిరావు భార్య శ్రీమతి సూర్యకాంతం, శ్రీ సన్నిధి సత్తిబాబు అర్ధాంగ లక్ష్మీ శ్రీమతి వరలక్ష్ములను సోదరీ చతుష్టయంబునకును ఆత్మీయ వరివస్యా సహోదరుండును, కాత్రేని కోనసీమ వాసి, డా॥ఆకొండి విశ్వజ్యోతిర్భవన నివాసి, విద్వత్కవిశేఖర బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి అంతేవాసియు, గురుకులక్లిష్టుండును, సకలసుకవి విబుధజనవిధేయుండును, సహస్రాధిక గ్రంథకర్త, భారతఎక్సలెన్స్ అవార్డి, సువర్ణ గండపెండేర విభూషిత మకుటధారణ కనకాభిషిక్త, సువర్ణసింహకంకణ విభూషిత నవరత్నాభిషిక్త, భ్రూకళావధానస్రష్ట, విద్యావాచస్పతి, భారతీరత్న, విద్యావిభూషణ, ఇత్యాద్యనేక బిరుదాంచిత దర్శనాచార్య డాక్టర్ ఆకొండి విశ్వనాథ నామధేయ ప్రణీతంబైన సప్తసింధు సంహిత యందలి ***కనికలింగేశ్వర శతకము, కనికేశ్వర శతకనామంబున*** సుసంపన్నంబు. స్వస్తిశ్రీః

మధుర వాచస్పతి **మాగంటి శ్రీరామమూర్తి** నాథున కిడు పొగడ దండ

సీ॥ ఆకొండి విశ్వనాథార్యుని కృతి "సప్త సింధు" రాస లహరి క్షితిని నిండ ।
గజ్జెలు పట్టియల్ కట్టి నట్టింటిలో నడయాడు భారతి నవ్వు పండ ।
వేద నాదాలతో వెలుగొందు జ్ఞానంబు కోరు భక్తుల ముక్తి కోన కండ ।
సహ ధర్మచారిణి సతి యమరజ్యోతి వల్లించు సంహిత బ్రాహ్మి దండ ।

గీ॥ మధుర భాషణల్ చేసెడి మధుర కాండ! నిగమములెరిగిన నిగర్వి నిండు కుండ ।
పండు వయసున్న సత్కవి పండితుండ! విశ్వనాథు డాకొండి వే వెలుగు కొండ !

ఓమ్ గం గణపతయేనమః – ఓం నమః శివాయ

ఓం శ్రీ సమర్థ సద్గురు దత్తసాయినాథాయ నమః

శ్రీ శిరిడి సాయిసంభవకావ్య కథా సుధ /
శ్రీ శిరిడి సాయిబాబ దివ్యావతరణ చరితామృతము

అక్షర శిల్పి: **దర్శనాచార్య డాక్టర్ ఆకొండి అమరజ్యోతిర్విశ్వనాథ శ్రౌతి**

శ్లో॥ పత్రీ గ్రామ సముద్భూతం, ద్వారకామాయి వాసినం ।
విప్రశ్రేష్ఠం, జగద్గురుం సాయి దేవం నమామ్యహం ॥

సాయి గాయత్రి: ఓమ్ పత్రీశ్వరాయ విద్మహే శిర్డి దేవాయ ధీమహి, తన్నస్సాయీ ప్రచోదయాత్

శ్రీ సద్గురు శిరిడి సాయి జనన వృత్తాంతం:– అపౌరుషేయాలైన అనంత వేద రాశికి "భారతి" అని పేరు. ఆ వేద భారతి సప్తసింధు గోదావరి ప్రాంతమున వినబడి వ్యాప్తి చెందిన ప్రదేశమే భారతదేశం. ఇందు వసించు వారంతా భారతీయులే ! వీరు, అగ్ర్యారాధకులై భారతీ ప్రజగా ప్రసిద్ధి చెందారు. వీరినుద్ధరించుటకు, విశ్వశ్రేయస్సు కోరి పరబ్రహ్మయే త్రిమూర్త్యాత్మక శక్తియై, ఆధిభౌతిక, ఆధిదైవిక ఆధ్యాత్మిక తాపత్రయాలను తొలగించుకొనిన మహర్షిగా రూపుదాల్చి, "అత్రి"యై, కామక్రోధాది దుర్గుణాలకు మూలమైన అసూయ ఇసుమంతయేనిలేని అనసూయను వివాహం చేసికొన్నాడు. త్రిమూర్తులు ఒకే రూపుదాల్చి, అత్రి అనసూయలకు దత్తమై, **మార్గశిర పౌర్ణమి దత్తజయంతి నాడు** దత్తాత్రేయునిగా అవతరించారు. వారు ధర్మస్థాపనకు, సంసారంలో చిక్కుకొన్న భక్త జనుల నుద్ధరించుటకై ఎన్నెన్నో అవతారాలను ధరించారు. అందు ముఖ్యంగా, శ్రీపాద శ్రీవల్లభుడుగా 13వ శతాబ్దిలో పిఠాపురమందు **గణేశ చతుర్థినాడు** శ్రీమతి సుమతీ, అప్పల లక్ష్మీ రాజ నరసింహ శర్మల పుత్రునిగా అవతరించి, ఎందరినో తరింపజేసారు. పిమ్మట వారే శ్రీనృహింహ సరస్వతిగా శ్రీమతి అంబ, మాధవశర్మల పుత్రునిగా అవతరించి లోకానుగ్రహార్థం ఎందరికో జ్ఞాన భిక్షను ప్రసాదించి బహుధాన్య మాఘకృష్ణపక్ష శుక్రవారం శ్రీశైల పాతాళగంగ సమీపాన భక్తులననుగ్రహించి, అదృశ్యమైనారు. ఇలా దత్తాత్రేయుల వారెన్నియో అవతారములను దాల్చి భక్తాళినను గ్రహించు క్రమంలోనే, శ్రీ శిరిడీ సాయిబాబాగా అవతరించి, ఎన్నెన్నో మహిమలను జూపి, తరింపజేసిన ఆ సాయి దివ్యావతరణ గాధను రసహృదయులకు, సాయి తెలియజేసినంతలో కొంత మీచెంత వినిపింతును. పండిత పరమహంసలు, క్షీర నీర న్యాయమున, ఇందలి క్షీరామృతమునే గ్రోల వినమ్ర పూర్వక విజ్ఞప్తి. **"ఉత్తిష్ఠత ! మాస్వప్త, అగ్నిమిచ్ఛధ్వం భారతాః"** భారతులారా ! లెండు, నిదురింపకుడు, అగ్ని స్వరూప పరమాత్మనారాధింపుడు – అని వేద భారతి, భారతీయులను మేల్కొలుపుచున్నది. **ఉత్తిష్ఠత ! జాగృధ ! ప్రాప్యవరాన్ని బోధత !"** – అని కఠశ్రుతి. లేవండి, మేల్కొనండి ! సరియైన బోధపొంది గమ్యస్థానం చేరండి, మీ గమ్యస్థానం ముక్తి అని జాగృతి చేస్తూ బోధించే శ్రుతులను నిత్యం వల్లెవేస్తూ, త్రికాలాల్లోను

సంధ్యావందనం చేస్తూ, ప్రతినిత్యం అగ్నికార్యం చేయు సదాచార సంపన్నుడైన, గంగాభవార్యుడనే ఓ బ్రాహ్మణోత్తముడు, పవిత్ర సప్తసింధు గోదావరీ తీరప్రాంతమందలి 'పత్రి' అను పల్లెలో నివసిస్తూ ఉండేవాడు. పత్రి అగ్రహారంలో గల ఈ విప్రోత్తముడు, నిత్యానుష్ఠాన తత్పరుడు, శ్రోతి. ఈ పత్రి, నైజాం ప్రాంతంలో ఉండేది. ఆ గ్రామంలోని ద్విజులు, నిత్యమూ అగ్నిదేవుని ఆరాధించేవారు. ఆ భూసురులలో గంగాభవార్యుడనే శ్రోత్రియుడు, అరుణోదయాన్నే లేచి, కాలకృత్యాలన్నీ తీర్చుకొని సమీపంలో గల గోదావరీ నదీ ప్రవాహంలో స్నానమాచరించి, సూర్యునకు అర్ఘ్యప్రదానం చేసి, సమీపము నందలి శివాలయానికి వెళ్ళి, పరమశివుని అను నిత్యం అభిషేకించేవాడు. ఈశ్వరార్చన కళాశీలుండైన గంగాభవార్యుని పత్ని దేవగిరి. ఈమె మహాసాధ్వి. భర్త, అడుగుజాడల్లోనే నడుస్తూ, నిత్యం ఆది దంపతులనే ఆరాధిస్తూండేది. సమస్తమూ, ఆమెకు భర్తయే, భర్త సేవయే, ఆమెకు సర్వస్వం. ఆ సద్బ్రాహ్మణి, దేవినారాధిస్తూనే తన భర్తలో పార్వతీ పరమేశ్వరుల నూహించుకొని తన సతీవ్రతుని సేవించే మహాసాధ్వి.

ఆదర్శ దంపతులైన దేవగిరి, గంగాభవార్యుల శివభక్తి తత్పరతకు, పత్రి పల్లె ప్రజలంతా దాసోఽహమనేవారు. వారి భక్తి ప్రపత్తులకు, పత్రి పల్లె పరవశించేది. ప్రకృతి పులకించేది. చిగిర్చిన చెట్లు, పూసిన పూలు వారి వినయానికి ప్రతిబింబాలే ! పత్రి, పచ్చదనానికి, సంస్కృతీ సంప్రదాయాలకు, ప్రతీక ! ఆ ఆదర్శ దంపతుల భక్తి శ్రద్ధలకు పతాక ! సత్య భారత్ కృతాభిషేక !!

పంచాక్షరీ జపతత్పరుడైన, ఆ శ్రోత్రియ బ్రాహ్మణోత్తముడు, ఉదర పోషణార్థం పత్రిలో సప్తసింధు గోదావరి నదిలో పడవను నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన కష్టార్జితంతో సంపాదించే రూకలతోనే నూకలు కొనుక్కొని సంతోషంగా వండి వార్చి, భర్త తాను తృప్తిగాతిని, శివారాధనలో కాలం గడుపుతున్నారు. సాటి విప్రోత్తములను పిలచి యధాశక్తి సోమయాగం చేసిన సోమయాజి గంగాభవార్యుడు. సోమిదేవమ్మ దేవగిరి భక్తికి, ఓ రోజున, పత్రిలో పూలవాన కురిసింది. పత్రి ప్రజలు, మందార పారిజాత సంతాన కల్పవృక్ష హరిచందనములను పంచతరువుల సుమవృష్టిగా భావించారు. సాక్షాత్తు త్రిమూర్త్యాత్మకుడైన దత్త స్వామియే అవతరిస్తాడని ధరణి మురిసింది. భక్తాళి ఆనందసుమం విరిసింది. గంగాభవార్యుడు, పంచసూక్తాలు పఠిస్తూనే పడవను నడపుకొంటూ కాలాన్ని గడుపుతున్నాడు. దేవగిరి, పార్వతీ దేవినే స్మరిస్తూ, భర్తను హృదయమందిరంలో కూడ అర్చిస్తోంది.

"శివస్మరణే ధన్యోపాయం, నహిపశ్యామో భవతరణే" –అనుకొంటూనే శ్రుతులను వల్లెవేస్తూ, పవిత్రగోదావరీ నదిలో పడవ నడుపుకొను గంగా భవార్యునకు, ఓ రోజున, నదిలో పడవ నుండగానే చిటపట చినుకులు పడటం ప్రారంభించాయి. చినుకు చినుకు గాలివానగా మారటంతోనే, పడవను నదీ తీరానికి చేర్చి, అచటి రాటలకు కట్టేసాడు. ఇంతలోనే వాన అధికమైంది. పెను తుఫానుగా మారటంతోనే, కొండ కోనల్లో కురిసిన

వర్షపు నీరు వరదలైపారింది. దాంతో పడవ కొట్టుకుపోతుందేమోనని, వరద ప్రవాహానికి భయపడ్డాడు. శివారాధన మనస్సునందే చేస్తూ, కంటిపై కునుకు లేకుండా, ఆ రాత్రంతా, పడవను జాగ్రత్తగా కాపాడుకొంటూనే, గోదావరీ నదీ తీరమందు కాలం గడుపుతున్నాడు, గంగా భవార్యుడు.

తుఫాను భీభత్సాన్ని కళ్ళారాచూస్తూనే, భర్త క్షేమంగా ఉండాలని ఆది దంపతుల్ని త్రికరణ శుద్ధిగా స్మరించింది దేవగిరమ్మ. పూజామందిరం చెంతనే కూర్చుని, ఆ పురాణ దంపతులలో తన భర్తనే దర్శిస్తూ మనస్సునందే ప్రణవ జపం చేస్తోంది. మధ్య మధ్య భర్త రాకకై వీధి గుమ్మందాకా వెళ్ళి చూసివస్తూండేది. ఈ సమయంలో ఓ వృద్ధుడు చలికి వణకుతూ, తలుపు తట్టాడు. దేవగిరి తలుపు తెరచి, వృద్ధుని చూచింది. ఆతడు, ఈ వర్షానికి తట్టుకోలేనని, లోనపరుండుటకు కొంత చోటు చూపుమని కోరాడు. ప్రకృతి భీభత్సానికి, ఆ ముసలివాడు వణకిపోతుంటే చూడలేక, ఇంటిలోని వరండాలో పరుండుడని చోటు చూపింది. ఆ బాటసారి, అట్లేనని లోనికి వచ్చి, నడవలో పరుండినాడు. కాని వానికి నిద్రపట్టలేదు. కారణం, క్షుద్బాధ. ఆతడాకలికి తట్టుకోలేక, ఆమెను పిలచి, అమ్మా! కాస్తంత అన్నం పెట్టమ్మా ! ఆకలేస్తోందన్నాడు. అయ్యో ! అన్నం విషయము అడగలేకపోయానని తలచుటతో మాతృత్వం ఉప్పొంగింది. అమ్మా ! అన్న పిలుపుతో మాతృత్వం మేల్కొంది. వెంటనే, ఆ సతీమణి, పెరుగులో పిండి కలిపి, దానిని ఓ కంచంలో పెట్టి, ఆ వృద్ధుని చెంత ఉంచి, తినండి స్వామీ! అన్నది. ఆయన, ఆకలితో ఉన్నాడేమో, తృప్తిగా అంతా తిన్నాడు. సంతోషమమ్మా అన్నాడు. ఆ సాధ్వి కూడ చాలా సంతోషించింది. స్వామీ ! మీరిక సుఖంగా నిద్రింపుడని చెప్పి లోనికి వెళ్ళింది.

క్షుద్బాధ తీరిందేమో, సంతోషంతో నిద్ర పోదామని కాళ్ళు చాపుకొని పడుక్కొనుటకు సిద్ధమయ్యాడు. కాని, నిద్ర రావటంలేదు ఏమిటని ఆ వృద్ధుడాలోచించే లోపే ఆతని పాదాలను నొప్పి బాధిస్తోంది. పాదాల నరాలు లాగేస్తున్నట్లున్నాయి. పిక్కలు పట్టేస్తున్నాయి. చిన్న చిన్నగా ప్రారంభమైన పాదాల నొప్పి, ఎక్కువవటం ప్రారంభమైంది. ఆ తీవ్రమైన కాళ్ళ నొప్పుల బాధ భరింపలేక, భయంతో, ఆ వృద్ధుడు నోరువిప్పి, దేవగిరియమ్మను పిల్చినాడు. ఆ తల్లి ఆయన పిలుపునకు, తలుపు తెరచి వరండాలోనికి వచ్చింది. అమ్మా! నా పాదాలు నొప్పితో బాధిస్తున్నాయి. నొప్పి తగ్గాలంటే, పాదాలు పట్టాలి. కాళ్ళు వత్తితేగాని నొప్పి తగ్గదు. నొప్పి తగ్గితే కాని నిద్ర పట్టదు. ఈ బాధ భరింపలేనమ్మా ! అని వృద్ధుడు, తన తీవ్ర వ్యధను, గిరియమ్మకు తెలిపినాడు.

ఆయన పలుకులు విన్నదా పతివ్రతాశిరోమణి. వెంటనే లోనికేగి, తన పూజామందిరం చెంత నిలచి, శివుని తలచి, పార్వతిని కొలచి, మనస్సులో పతిని ధ్యానించి నమస్కరించి, స్వామీ ! భర్త పదసేవ చేయుట, భార్యకు ధర్మము. పరుల పదసేవ చేయుట న్యాయమా? ... అని అర్ధనారీశ్వరునే ప్రశ్నించినది. తలిదండ్రులవంటి అత్తమామలను, వారు ప్రసాదించిన పతిని సేవించుట సతికి ధర్మమని శ్రుతులు చెప్తున్నాయి. ఇతరుల

పాద సేవ చేయుట సతికి ధర్మము కాదని కూడ శ్రుతులే చెపుతున్నాయి. ఆ శ్రుతులే, అతిథి దేవోభవ – అని అతిథి మర్యాద నతిక్రమించరాదని కూడ చెపుతున్నాయి. నాకు, ధర్మసంకట మేర్పడినదయ్యా! అమ్మా! నీవైనా నా సందేహాన్ని తీర్పుమమ్మా ! నాపై దయ చూపుము.. అని ఆది శక్తిని మనసా అర్థించింది. ఇంతలోనే తలుపు చప్పుడైంది. ఎవరా అని వెళ్ళి తలుపు తెరచి చూసింది. ఓ వృద్ధురాలు వణకుతూ చేత కర్ర ధరించి, గుమ్మం చెంత నిలబడి ఉంది. ఆమెను చూసినంత, చెప్పలేనంత ప్రేమ కలిగింది. ఆమె చేతిని పట్టుకొని లోనికి తీసికొని వచ్చి, ఆమెనాదరించి, పండ్లు తినిపించి, సత్కరించింది. ఆమె సంతోషంతో దీవించింది. దీవెనలందుకొన్న దేవగిరి, అవ్వా ! నాదొక ధర్మ సందేహమమ్మా ! అంటూనే విషయాన్ని నివేదించింది. పతి సేవకే అంకితమైన దానని గిరియమ్మ చెప్పడంతో, అవ్వ బోసి నవ్వులతో, ఓసి! దీనికింత యోచన ఎందులకే? నేను, ఆయనను సేవింతును. ఆయన సేవకు నేను సంసిద్ధురాలనని ముదుసలి పల్కింది. దేవగిరి విని చకచ్చకితురాలైంది. ఆ అవ్వ పలుకులు, అయ్యాదిమశక్తి ఆదేశంగా భావించింది. ఆయన సేవకు ఆమె తొలి పలుకుల కంగీకరించింది. ఆయనకు నొప్పి లేకుండ సేవించి ధన్య నయ్యెదనని, పల్కిన వృద్ధ, ఆయన పాదములనొత్తుచు పరవశించినది. ఆమె సేవ జూచి, అమితానందము నొందిన దేవగిరియమ్మ, పార్వతీపరమేశ్వరులను తలచి, పతిని మనసా స్మరించి, ఆ వృద్ధుల పాదాలకు నమస్కరించినది. కృతజ్ఞతలంద జేసిన, దేవగిరియమ్మ పతిభక్తికి, శ్రుతి ధర్మాచరణకు సంతసించిన, ఆ వృద్ధులు, పార్వతీపరమేశ్వరులుగా దర్శనమిచ్చిరి. అంత, ఆ సాధ్వి నిర్ఘాంతపోయింది! ఆ వృద్ధ దంపతులే ఆది దంపతులని తెలిసి, అంబరచుంబితంబగు ఆనందంతో, వారల పాదపద్మాలు, పన్నీటితో కడిగి పాలతో అభిషేకించి, అర్చించి, ఆ పురాణ దంపతులచే ఫలాలను తినిపించింది.

ఆమె పరవశానికి పతిభక్తికి వశులైన అర్ధనారీశ్వరులు, దేవగిరి ధన్యయని మహాసాధ్వియని పల్కి, దీవించిరి. ఆమెకు కుమారుడు కుమార్తె కల్గునట్లు గౌరీ దేవి దీవింపగానే, శంకరుడు, తానే ఆమె మూడవ గర్భాన పుత్రునిగా పుట్టుదునని వరమొసంగినాడు. సాక్షాత్తు సాంబశివుడే తనకు పుత్రుడుగా నవతరింతునన్న మాట వినగానే, ఆమె వారి పాదములపై పడి పదములకు, ఆనంద బాష్పధారలతో అభిషేకించినది. కనురెప్పల చప్పుళ్ళతో రుద్రాభిషేకం చేసింది. అంత, సంతాన ప్రాప్తనంతరం, ఆ పుణ్యదంపతులు, తమలో ఐక్యమగునట్లాశీర్వదించిరి. ఈకైవల్యపు మాట వినగానే, తన్మయము చెంది, కొంతతడవునకు తేరుకొని చూచినంత, అర్ధనారీశ్వరులంతర్ధానమైరి.

మాతృత్వమునూహించుకొనుచు, ఓం **"నమశ్శివాయ"** యను పంచాక్షరీ మంత్ర రాజమును మనముననే స్మరించుచు, పతిని ధ్యానించుచుండ, ఆమె పతిభక్తికి జోహార్లర్పించి, రాత్రి తప్పుకొన్నది. అరుణోదయమైనది. ప్రకృతి శాంతించినది. వరద నీరు తగ్గుముఖం

పట్టింది. పడవ సురక్షితంగా ఉంది. దాంతో, గంగాభవార్యుడు, సూర్యోదయానికే ఇల్లు చేరుకొన్నాడు. సతి సోమి దేవమ్మ ఎదురొచ్చింది. స్వాగతం పల్కి, పాదాలు కడిగి, తనపైటతో, తడియొత్తి, సపర్యలు చేసిన సతి, వారి శివపూజ పూర్తయ్యాక, ఫలాలనిచ్చి, రాత్రి జరిగిన దంతా పూసగ్రుచ్చినట్లు చెప్పింది. విన్నాడు. సతి అదృష్టాన్ని కొనియాడాడు. గంగాభవార్యుని సంతోషానికి అంతులేదు. ఆమె శుశ్రూషలో కొంత విశ్రాంతి తీసికొని, సతీ ! నీవు ధన్యవు. సాక్షాత్తు ఆదిదేవి, ఆది యోగి నీకు దర్శనమిచ్చారు. నీవు పుణ్యవతివి.. అంటూనే, ఇదంతా కలలా ఉంది. ఇది మాహేశ్వరుని మాయ. శివలీల లెంచతరమా? చిననాటి నుండి పరమ శివుని స్మరించుచున్న నాకు, ఆ నటరాజు దివ్యదర్శనం లభింపలేదు. భక్తి శ్రద్ధలతో నిరంతరం సేవించుచున్నా, ప్రపంచ మాతా పితరులైన పార్వతీ పరమేశ్వరుల దర్శనం పొందని నా జన్మ వ్యర్థమే కదా! వారి దర్శనంబయ్యే వరకూ నేను తపస్సు చేస్తాను... అంటూనే రుద్రాక్షలు భూతి ధరించి, పంచాక్షరి జపిస్తూ నిత్యం రుద్రాభిషేకం చేస్తూ సాలగ్రామార్చనతో శివదీక్ష పూని శివార్చనలో కాలం గడుపుతున్నాడు. శివ దర్శనం కోసం శ్రుతి సూక్తులు వల్లిస్తున్నాడు. స్తోత్రాలు చేస్తున్నాడు. శివదీక్షలో మునిగి భవార్యుడు తన్మయుడౌతున్నాడు. కాల చక్రం తిరుగుతోంది. దాంపత్య ధర్మాన్ని పాటించు ఆ పుణ్యదంపతులకు, దేవి దీవెనలు ఫలించాయి.

మహాసాధ్వి గిరియమ్మ ఒక కుమారుని కన్నది. రెండవ కాన్పున కుమార్తెను కన్నది. పసిశిశువులను పెంచుతూనే, పతి సేవయే పరమార్థంగా భావిస్తూ, వారి శివదీక్షకు సహకరిస్తోంది. దేవగిరియమ్మ పార్వతీదేవి దీవెన ఫలితమని భావించి, పిల్లల్ని పెంచసాగింది. మూడవ గర్భం, ధరించినది. పంచాక్షరీ మంత్ర పఠన మహిమచే, ఆమె మూడవ గర్భాన పరమశివుడే పుత్రునిగా ఉద్భవించునని, ఆ పసి శిశువులో శంకరునే దర్శించి పరవశించి తరింతునని పరమశివుని స్మరించాడు భవార్యుడు. తపోవనానికి వెళ్ళాలనే తన మనోభీష్టాన్ని సతికి తెలిపినాడు.పతితోబాటే, తన పయనమని, నిండు చూలాలు, తన పిల్లలిద్దఱిని, సన్నిహితులను పిలచి అప్పగించింది. తపము చేయుటకై వెడలు భర్తననుసరించింది నిండుచూలాలు దేవగిరియమ్మ.

శివపార్వతులనే స్మరిస్తూ, భర్త వెన్నంటి అడవికి పయనమైంది. శక్తి లేకున్నా భర్తపై గల భక్తితో, ఇల్లు వాకిలి పసివారిని, బంధువర్గాన్ని అందరినీ వదలి, వెళ్తూనే ఆ గుర్విణి నడవ జాలక, ఒక చోట నలతచెంది, ఇంటి ఆవరణలోగల బాట ప్రక్కన చెట్ల నీడలో విశ్రమించింది. ఇంతలో పురిటి నొప్పులధికమయ్యాయి. శంకరుని స్మరించి, ఇంటి ముంగిట సుందర సుతుని కన్నది. ఆ రోజే రంజాన్ పండుగ. దత్తుడైన శంకరుడే, ఆమె గర్భాన ఉదయించాడు. శూలియే సుతునిగా అవతరించిన **ఆరోజే 28.09.1838 శుక్రవారం.** ఆమె సత్యవాక్కుకు భర్త సంతసించాడు. బాల శంకరుని చూచి సంబరపడ్డాడు. ఆమె బాబును ముద్దాడి, పాలిచ్చి పరవశించింది. ఆతడే సత్యం, శివం, సుందరం – అని స్మరించి హృదయానికి హత్తుకొన్నది. పాలు త్రాగిన మూతిని

ముద్దాడి, తన పైట కొంగుతో మూతి తుడిచింది. మరలమరల సొట్ట బుగ్గపై ముద్దు పెట్టిందా తల్లి. సాక్షాత్తు శంకరుని దర్శించడమే కాదు, శివునే సుందరసుతునిగా పొందిన ధన్య, తన సతియని కొనియాడాడు. శంకరుని చూడజాలని జన్మ తనకేల? యని పల్కి, సతీ ! పరమశివుని దర్శించి తరించాలనే తపన అధికమైంది. బాబుని వదలి తపో భూమికి వెళ్దాం, అని పల్కిన పతి మనస్సు తెలిసికొని, పతియే తనకు ప్రత్యక్ష దైవమని భావించి, బాబుకి పాలిచ్చి ముద్దాడి. పతిననుసరించి వెడలుటయే సతికి ధర్మమని తలచి, పొత్తిళ్ళలోనున్న బాలుని మురిపాల పాలమోము నొకసారి చూచి, శంకరుని మనస్సున స్మరించి తనపైట కొంగు చించి, అందు పసి శిశువును ఉంచి, వానిని పతిఱ్యందు గల తన యింటి తోటలోని మార్గ మధ్యంలోనే వదలి దేవగిరి, పతి పదములనంటి శ్రుతి ననుసరించిన స్మృతిలా వెన్నంటింది. వారు అడవికేగి, పంచాక్షరిని జపిస్తూ, తపస్సు చేసి పార్వతీ పరమేశ్వరులను మెప్పించి, రప్పించి, దర్శించి ముక్తి పొందినారు. శంకరుని దీవెనలు ఫలించాయి. భక్తులైన ఆ పుణ్యదంపతులు ధన్యలని, పత్రి ముక్తి ధాత్రియని దేవతలు స్తుతించారు. శ్రుతి సూక్తులు వల్లించారు. సత్యభారత భారతిని ప్రశంసించారు.

శివ భక్త దంపతులగు గంగా భవార్యుని, సోమిదేవమ్మయొ "దేవగిరియమ్మ"ల, సుతునిగా పుట్టి, తన ఇంటి తోట యందలి బాటలో ఏడుస్తూంటే పశుపక్ష్యాదులన్నీ కంట నీరు కార్చాయి. ప్రకృతియే యేడ్చింది. ఆ పసి బాలుని ఏడ్పువిని, ఆ బాటలో వెళ్ళే వారు, బాబు దరిచేరి, వాని దివ్యమొ వెలుగుచూచి, అచ్చెఱువునొంది, వందనం చేసి వెళ్ళిపోతున్నారే కాని, ఏ ఒక్కరూ వానిని ఎత్తుకొనలేదు. కోకిల స్వరంలా శ్రావ్యంగా మధురతరంగా నున్న ఆ బాలుని ఏడుపు వినిన ఓ ముసలమాను, దరి చేరి బాలుని చూచి, ఆ దివ్య తేజస్సుకు సలామ్ జేసి, ప్రేమ పెంపొందగా తన యొడిని చేర్చుకొన్నాడు. ముద్దులు కురిపించి, తల నిమిరినంతనే బాలుడు బోసినవ్వుల మురిపించాడు. ఆతడెంతో సంతసించాడు. ఇది చూచి పింఛం విప్పి మగ నెమలి ఆడింది. కోకిల కూసింది. ప్రకృతి పరవశించింది. లోకైక శంకరుండు, సంబరపడ్డాడు. ఆతని ఒడిలో ఆడుకొన్నాడు.

అబ్బాలుని లేలేత బుగ్గల నిగ్గులు చూచి, ముద్దాడిన ముసలమాను, వానిని తీసికొని ఇంటికి వెళ్ళాడు. సంతోషంతో బాబుని తన భార్య చేతికిచ్చాడు. ఆమె, బాలునెత్తుకొందో లేదో మాతృత్వం ఉప్పొంగింది. అల్లాయే పిల్లలు లేని తనకు బాలుని ప్రసాదించినాడని హృదయానికి హత్తుకొంది. కన్న తల్లిగా భావించటంతో బాబుకు తల్లియై పాలిచ్చింది. ఆ తల్లిపాలు త్రాగిన బాబు బోసి నవ్వులతో వారిని మురిపించాడు. ఆమె సంతోషానికి అవధుల్లేవు. మాతృభావనతో పాలిస్తూనే, ఆ తల్లి పెంచసాగింది. దైవలీలలనూహింప తరమె మనకు?

ఆ స్తనంధయుని అల్లాగా భావించి ప్రేమతో పెంచసాగారా దంపతులు. బాబ! బాబ! అని పిలుస్తూంటే, బాబు బుడి బుడి అడుగులేస్తూ పెరుగుతున్నాడు. తోడి బుడతలతో ఆటలాడుకొంటున్నాడు. పిల్లవాని తీపితీపి తపతప మాటలకు, బుడిబుడి అడుగులకు,

ఆ తల్లి ఎంతగానో మురిసిపోతోంది. దైవలీలచే, కన్న కొడుకుగానే భావిస్తోంది. మాటలు బాగా వచ్చేసాయి. ఎన్నెన్నో పలుకులు, వాని తొలిపలుకులు, మనస్సునూరిస్తున్నాయి. తోడి బాలురతో స్నేహం పెరిగింది. అంతా వాని దరిజేరి ఆటలాడుకొనే వారే! ఇలా నాలుగేండ్లు గడిచాయి.

బాలునకు, ఐదవ ఏడు నడుస్తోంది. తోడి బాలురను పిలచి, దైవతత్త్వము, భక్తితో బోధిస్తున్నాడు. బాలునిలో అల్లాను దర్శించి, ఆ పెంచే తండ్రి అల్లాను జేరాడు. దాంతో తల్లి తల్లడిల్లింది. వెంటనే బాలఫకీరు తల్లికే తత్త్వాన్ని బోధించాడు. విన్న తల్లి, అల్లాను ప్రార్థించింది. ఆమె మనస్సు కుదుటపడింది. అల్లాను భక్తితో తలచుమని, అచటి వారికి బోధిస్తూనే రాముని రక్తితో పిలువుడని, దేవాలయ దర్శనం సుదర్శనమని జీవితానికి ఆదర్శమని, జీవుడే దేవుడని రాముడు అల్లా ఒక్కడేనని, తియ్యని పదార్థాలు వేరు కాని, తీపి ఒక్కటేనని, పిలుపులే వేరని, సత్యమౌ పరబ్రహ్మ ఒక్కడేనని బోధిస్తూ, ఇది తత్త్వదర్శికే తెలుస్తుందనేవాడు. ఈ విషయాలన్నీ విన్న తోడి బాలురు, వారి తల్లిదండ్రులకు పెద్దలకు చెప్పేవారు. ఇందలి సత్యాన్ని తెలిసికోలేని పెద్దలు, బాలఫకీరుని నిందించేవారు. వాని బోధలలోని సత్యాన్ని గ్రహించిన కొందరు అల్లా అని, మరికొందరు రాముడని, కొందరైతే ఏసు అని కీర్తించేవారు.

సత్యం గ్రహింపనివారు, బాలఫకీరుని బెదిరించే వారు. దీంతో గ్రామంలో మత కలహాలు చెలరేగాయి. ఓ రోజున పిల్లలతో బాలఫకీరు గోళీలాడుతూనే, తోడి బాలులందరి గోళీలను గెల్చుకొన్నాడు. ఓ బాలుడు, తన చెంత నున్న గోళీలు అయిపోతే, ఇంటికి వెళ్ళి, ఇంటిలోనున్న సాలగ్రామశిలను తెచ్చి పందెం ఒడ్డి ఓడిపోయాడు. ఆ శిలను గెల్చుకొన్న బాబా, నవ్వుతూ గంతులేశాడు. ఇంతలో ఇంటిలోని సాలగ్రామం తెచ్చినాడని, వాని తల్లి వచ్చి బాల ఫకీరును, ఆ శిలను ఇమ్మని అడిగింది. అంతే బాబా దానిని తన నోట దాచేశాడు. ఆమె, ఇది గ్రహించి, బాబూ, బాబా! నోరు చూపుమని కోరింది. ఆ బాలఫకీరు, ఆమెతో నవ్వుతూనే తన నోటిని తెరచిచూపాడు. నోటిలోనున్న సాలగ్రామ శిలలో యావద్విశ్వాన్నే చూసిందా సాధ్వీమణి. ఆశ్చర్యపడింది. ఇది తన అదృష్టంగా భావించి ఆ బాబ, సాక్షాత్తు శ్రీ కృష్ణ పరమాత్ముడేనని రెండు చేతులు జోడించింది. తన్మయం చెందిన ఆ తల్లి, నాటి యశోద పొందిన అనుభూతిని పొందింది. వానిని సేవించి, పరవశించింది. తాను, హిందువు అయినా సరే, సమయం చూసికొని, బాబా చెంతకు వచ్చి నమస్కరిస్తూండేది. ఇలా బాబాలో బాలకృష్ణుని దర్శించిన ఆ తల్లి, తన పతిసేవలో తరించి, బాలఫకీరు ఆశీస్సులను పొంది, ముక్తి పొందింది.

మతులు మంచివి అయితే, మతాలన్నీ మంచినే బోధిస్తున్నాయనే విషయం తెలుస్తుంది. మత కలహాలు వలదని బోధిస్తూనే బాబా, గుడులలో ఖురాన్ పఠించేవాడు. మసీదులో శివ విష్ణుమూర్తులను పూజించేవాడు. ఏమిటిది? – అని ఆశ్చర్యపడిన ఆ బాబా తల్లి, బాలుని చేష్టల కారణంగా, గ్రామంలో మత కలహాలు వస్తున్నాయని బాధపడి,

"వెంకుసా" గురువు చెంతకు బాబుని తీసికొని వెళ్ళింది. విషయాన్నంతా వివరించింది. బాబు మనోగతాన్ని కూడ చెప్పిందా తల్లి.

బ్రహ్మతేజస్సు గల బాబుని చూసినాడా గురువు. ఎంతగానో ఆనందించాడు. అలనాటి సాందీప మహర్షియైనాడు. బాబుకి ఆత్మవిద్య బోధిస్తాను, ఆశ్రమంలోనే ఉంచి వెళ్ళుమన్నాడా వెంకుసా గురుడు. ఆ తల్లి, అట్లేనని బాలుని, ఆ సద్గురువెంకుసా వారి కప్పగించి, నమస్కరించి, బాలుని ముద్దాడి, ఇంటికి వచ్చి, ఆతని బోధలనే తలచుకొంటూనే, భర్తను తలచి, అల్లాను కొలచినంతనే, బాలఫకీరగు పత్రీసుడు తనను ఒడిలోకి చేర్చుకొని పాలిచ్చిపెంచిన ఆ తల్లికి ముక్తిని ప్రసాదించినాడు. దైవమే, బాబా రూపంలో తన ఆశ్రమానికి వచ్చినాడని, అది తన భాగ్యంగా తలచిన గురువు, ప్రేమతో చెంతకు చేర్చుకొని తత్త్వమంత బోధిస్తూంటే, మిగిలిన శిష్యులకు ఈర్ష్య కల్గింది. వారిలో కొందరు కుట్రపన్నారు. ఒక్కడు బాబా తలపైకి గురిచూసి రాయి విసిరాడు. అది గమనించిన వెంకుసా గురుడు అడ్డురావటంతో, వారికే అది బలంగా తలకు తగిలి గాయమైంది. దాంతో ప్రాణం పోయే పరిస్థితి కల్గింది. కొందరు శిష్యులు బాధ చెంది, గురుని బ్రతికింపుమని, పరమ గురుడగు బాల ఫకీరుని బ్రతిమిలాడారు. శరణు కోరాలే కాని రక్షించే మహానుభావుడే బాబా! బాబా, గురుని రక్షించారు. రాయి విసిరిన బాలుడు వెతచెంది మంచం పట్టడంతో, వానిని కూడ క్షమింపుమని, రక్షింపుమని గురువులు కోరినంతనే, ప్రేమతో అబ్బాలుని కూడ క్షమించి రక్షించారు, బాల ఫకీరు బాబ ! ఐదేండ్లకే సమస్త విద్యల్ని అభ్యసించినాడా బాలఫకీరు. ఆయనెంతో ఆశ్చర్యపడి, ఓ ఇటుక నిచ్చి బాలఫకీరుని దీవించి, వానిని అల్లాగా గుర్తించి నమస్కరించినంతనే, బాలఫకీరు గురువులకు ముక్తిని ప్రసాదించారు. అంతా శివలీల !

బాలఫకీరు, సుమారు పండ్రెండు వసంతాలు గురుబోధ వింటూనే, భూగృహంలో సూక్ష్మ శరీరంతో యోగ నిష్ఠలో తపస్సు చేసి, పదహారేండ్ల వయస్సులో బయలుదేరి సత్యభారతావనిలోని పవిత్ర క్షేత్రాలన్నింటినీ దర్శించారు. ఇలా పర్యటిస్తూంటే, చాంద్ పాటీలు యొక్క బిజిలీ అనే పేరు గల గుర్రం తప్పిపోయిందని విచారిస్తూంటే, వానికి, ఆతని గుర్రాన్ని చూపించారు. వారి కోరిక మేరకు, వారితో శీలధిని చేరిన ఫకీరు, బండి దిగుతూంటే, ఖండోబా దేవాలయంలోని పూజారి మహల్సాపతి, వానిని పార్వతీ పతిగా తలచి, "ఆవో సాయీ" – రండి మహానుభావా ! అని పిలచేసరికి, అందరూ సాయీ (మాత/సాధువు) సాయీ ! అని పిలచుట ప్రారంభించారు. అంత సాయి బాబ, అచటి వేపచెట్టు నీడలోనే ఉండి, అచటి కరవు కాంతను తరిమినారు. మరెందరినో రక్షించారు. అచటి పాడుబడిన మసీదునే తన పడకగా చేసికొన్నారు. గురువులిచ్చిన ఇటుకనే దైవంగా భావించేవారు. ఆ మసీదునే, ద్వారకామాయి యని పిలచి, కొలిచి, భక్త సంరక్షణ చేస్తూ, సాయి బాబాగా కీర్తింపబడుతూ శిరిడీని పవిత్ర క్షేత్రంగా మలచారు. నాటి శీలధియే నేటి శిరిడీ పుణ్యక్షేత్రము మేము దర్శించి ధన్యులమైతిమి. భక్తాళి దర్శించి, తరించండి!! శ్రీ సాయి పుట్టిన కైవల్యధాత్రి పత్రి, పత్రీశ్వరుని పరమ పావన సుందర క్షేత్రము.

శ్రీ సాయిబాబా 1854లోనే శిరిడీలో అడుగిడిననాడు, ఎనభై గృహాలుండేవి. నేడు, ఎన్ని వెలసినవో దేవతలకే తెలియాలి. ఎందుకంటే, అశరీరులు కూడ అచట సాయి సేవకై వసిస్తున్నారు. సర్వ మతాల వారు సాయి భక్తులై, భజిస్తున్నారు. నానాచోప్‌దార్ తల్లి, పూర్వ జన్మసుకృతం వల్ల, బాబా కారణ జన్ముడైన యోగి పుంగవుడని గుర్తించి తరించింది. పుట్టుగ్రుడ్డి కళ్ళను తాకి, దృష్టిని ప్రసాదించిన దయామయుడు సాయి. శిరిడీ ప్రాంతంలో బాబా ఎక్కడ తిరుగుతున్నాసరే, బయాజీ బాయి, వెతుక్కుంటూ వెళ్ళి భోజనం పెట్టే మాతృదేవత. భక్త మహల్సాపతి కట్టెలను ప్రోగుచేసి ఆగ్నేయ మూలపెట్టితే బాబా, అజ్ఞానాంధకారాన్ని పారద్రోలినారు. అదే ధునిలోని బూడిదయే విభూతి. ఇదే ఊదీ. దీని మహిమ అనంతం. ఇది చెంతనుంటే చింతలుండవు, అన్నీ శుభపరంపరలే! విభూతి, ఐశ్వర్యమే !!

పరమం పవిత్రం బాబా విభూతిం. పరమం పవిత్రం లీలా విభూతిం.
పరమార్థ మిష్టార్థ మోక్ష ప్రదాతం, బాబా విభూతిం యిదమాశ్రయామి !..

అని భక్తాళి విభూతిని ధరించి ధన్యత చెందుతున్నారు. విభూతి సర్వరోగ నివారిణి, విజయ ప్రదాత్రి, సకల సౌభాగ్య సంతానకారిణి, సర్వమోక్ష ప్రదాయిని. శ్యామామరదలు ప్లేగు వ్యాధిని ఊదీతో రూపుమాపిన దేవుడే బాబా. మైనతాయి సుఖ ప్రసవ కారిణి ఊదీ, భక్తి శ్రద్ధలతో విశ్వాసం కల్గి ఊదీ ధరిస్తే, అన్నీ మంచి ఫలితాలే ! అన్ని మతాలవారు బాబా పాదాలాశ్రయించేవారు. వారు, అల్లా మాలిక్, నారాయణ నారాయణ, సబ్‌కా ఏక్ మాలిక్ అంటూ దీవించేవారు. దైవానికి, గురువులకు "దక్షిణ" ఇవ్వడము ధర్మమని చేతల ద్వారా బోధించిరి.

బాబా, శాస్త్రోక్తంగా, హిందువుల పండుగలు జరిపించేవారు. శ్రీరామనవమి వేడుక కనుల పండుగగా బాబాయే జరిపించి, అదే రోజున ముస్లిములచే చందనోత్సవం చేయించేవారు. గోకులాష్టమే కాక ఈదుల్ పితర్ పండుగలు చేయించేవారు. తాటియాలో గజ్జెలు కట్టుకొని నృత్యం చేసేవారు. సాయిరామనామ స్మరణే ధన్యోపాయం అంటూనే జ్ఞాన వృద్ధులతో ఎదురాడుట మహాపాపమని, యోగవాశిష్టాన్ని బోధిస్తూ నమ్మకము మీ సొమ్మన్న శిరిడీ వజ్రం బాబా ! మండుచున్న ధునిలో చేయిని పెట్టి, దేన్నో బైటకు తీస్తుంటే, సాయి చేయికాలినది. ఏమిటని ప్రశ్నిస్తే, చేయి కాలితే కాలింది, బిడ్డ దక్కిందన్నారు. అలా నిప్పులో పడబోయే బిడ్డను రక్షించిన అనాధ రక్షకుడు బాబా!

శ్యామా, నానా సాహెబు చాందోర్కరు, తాత్యా, దాసగణు, రాధాకృష్ణమాయి, రామదాసి, కుశాభావు, హేమాడ్ పంతు, మొ॥ వారు బాబా భక్తులే ! శ్రద్ధ, సబూరి, తృప్తి అనేవి శాంతి నిస్తుందనేవారు. మాఘ శీర్ష పూర్ణిమ దత్త జయంతి నాడు సాయి, దత్తునిగా దర్శన మిచ్చి దీవించారు. అవతార పురుషుడైన **బాబా 15.10.1918న** ఆశ్వయుజ శుద్ధ దశమి, విజయ దశమి నాటి మధ్యాహ్నం 2.30 ని॥లకు పార్థివ శరీరం త్యాగం చేసారు. రెండు రోజుల తర్వాత బాబా పార్థివ శరీరం 17.10.1918న

బూటీవాడాలో సమాధి జేరె ! వారు మరలా 8 సంవత్సరాలకు 23.11.1926న పుట్టపర్తిలో సత్యసాయిగ అవతరింతునని తెలిపారు. అలాగే అవతరించి సత్యం, ధర్మం, శాంతి, అహింస, ప్రేమలను మానవతా విలువలు బోధించి, బంగారు, బంగారంటూనే యావద్విశ్వానికే తెలుగభాష మాధుర్యాన్ని తత్త్వజ్ఞానంతో రంగరించి అందించి, మరుజన్మలో ప్రేమసాయిగ అవతరింతునని పల్కి, దీవించి 24.04.2011న సమాధి జేరె ! లోకకళ్యాణార్థం, అవతారమూర్తులకు జయంతులు నిర్వహించి, తరించండి !

శ్రీ శిర్డి సాయి సంభవ కథ విన్నవారు, చదివిన వారు సకల సంపదలు, విజయ పరంపరలు వంశాభివృద్ధితో బాటు సుఖ సంతోషాలు పొంది, ముక్తులవుతారు. మేము రచించిన ఓంకార దర్శన గ్రంధాన్ని బెంగుళూరు వెళ్ళి, బాబావారికి అంకితం చేసిన శుభ సందర్భంలో మా దంపతులకు, భక్తాళికి శిర్డిసాయి మా మదికి తెలిపిన జన్మవృత్తాంతాన్నే రేఖామాత్రంగా పర్తీశులు తెలుపగా, సాయి దివ్యానుగ్రహంతో మా దివ్యానుభూతి విభూతితో ఈ సాయిసంభవ కావ్యం రూపొందింది. పండిత పరమహంసలు, సాయి సంభవ క్షీరామృతాన్ని గ్రోలి మము దీవింప వినమ్ర పూర్వక విజ్ఞప్తి. సర్వేసుజనాః సుఖినోభవంతు ! వందే భారత మాతరం ! హరిః ఓం తత్సత్ ! శ్రీః !! స్వస్తి శ్రీః !!

శ్లో॥ సాయీశ్వర ప్రసాదేన గ్రంథేస్మిన్ గ్రథితేమయా,
అల్పజ్ఞేన గుణా గ్రాహ్యాః క్షీరం హంసైర్యధా బుధైః ॥
పత్రీక్షేత్ర ప్రభవాయ, శిరిడీ సాయి నాధాయ।
మామకాభీష్ట ప్రదాయ, బాబ మహిత మంగళమ్ ॥

భారతీరత్న డా॥ ఆకొండి విశ్వనాథనామధేయ ప్రణీతంబైన సప్తసింధు సంహిత యందలి శ్రీ శిర్డి సాయి దివ్యావతరణ చరిత శ్రీ శిర్డీశ్వర శతక నామంబున సుసంపన్నము.

శ్రీ గరిమెళ్ళ సోమయాజుల శర్మ శ్రీ శిర్డీశ్వర శతక సమీక్ష :

నా బాల్య మిత్రులైన డా॥ ఆకొండి వారు సాయీశ్వరుల దివ్యాశీస్సులొంది విలక్షణ రీతిలో వారి సంభవాన్ని బాబావారు రేఖామాత్రంగా చెప్పిన విషయాన్ని సత్‌గ్రంథముగా రూపొందించుట విశేషము. వీరు దర్శనాది అనేక శాస్త్రములలో తలస్పర్శముగా మధించిన విద్వత్ కవులు. సాయిబాబా శిలను మొదట దాచినపుడు తల్లి నోరుచూపుమనగా, నోటిలో విశ్వమంతయునూ కనుగొనినది. ఈ ఘట్టము యశోదాకృష్ణుల కథను గుర్తుచేయుచున్నది. ఇది పేరునకు శతకమైననూ, భగవంతుని చరిత్రమును కీర్తించిన ఉత్తమోత్తమ గ్రంథము. దీనిని భక్తులందరూ పఠించి, తరింతురు గాక ! సాయిబాబా సంభవమును మనకు అందజేసిన డా॥ ఆకొండి వారికి అభినందనలు. హిందువులకు, ముస్లీములకు, వైష్ణవులకు సామరస్యము కలిగించుటకై బాబా అవతరించినట్లు డా॥ ఆకొండి వారు కావ్యమందు స్పష్టము చేసిరి. ఇట్టి పవిత్ర గ్రంథము పాఠకులకు ముక్తిని ప్రసాదించును. వాస్తవమునకు విశ్వనాథం గారు సహస్రాధిక గ్రంథములు రచించుటకు అన్నివిధములా సహకరించిన వీరి తుల్యశీల శ్రీమతి అమరజ్యోతిర్ విశ్వనాథ సతిగారికే వారి పతి సప్తసింధు కావ్యమును అంకితము చేయుట ముదావహము.

దర్శనాచార్య **డాక్టర్ ఆకొండి విశ్వనాథ** విరచిత

శ్రీ శిరిడీశ్వర శతకము/శ్రీ శిరిడి సాయి సంభవ కావ్యము

శ్రీ శిరిడిసాయి బాబ దివ్యావతరణ చరితామృతము

28.09.1838 శుక్రవారము. రంజాన్ పండుగ, సాయి జయంతి

సాయి గాయత్రి: ఓమ్ పత్రీశ్వరాయ విద్మహే శిర్డి దేవాయ ధీమహి, తన్నస్సాయీ ప్రచోదయాత్

శ్లో॥ పత్రీక్షేత్ర ప్రభవాయ।
శిరిడీసాయి బాబాయ।
శ్రద్ధా సబూరి బోధాయ।
నమోస్తు జ్ఞాన ప్రదాయ।

శ్రీ గణేశుని ప్రార్థించి, సిరిని గొలిచి,
దత్తసాయీశుని మదిని దలచి వలచి,
రక్తిఁ శిరిడీశ్వర శతక రచన జేతు,
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 1

శిరిడి సాయీశ ! లోకేశ ! చిత్ర్ కాశ !
సరస సర్వేశ ! భూతేశ ! సత్కవీశ !
విశ్వనాథ హృదయవాస ! విమత నాశ !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 2

జ్ఞాన మౌ బ్రహ్మమీవ ! విజ్ఞాన మీవ !
నిన్ను వర్ణింప నలవియే నిగమి కైన
నలువ కైన, వేశిరసుల చిలువ కైన ?
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 3

శిరిడి సాయిబాబాయన్న సిరులు కురియు
సాయి, రాముడే యని పల్క హాయి తనియు
భక్తితో "సాయి రా" మన ముక్తి మురియు !
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 4

శివుడు, విష్ణువు, బ్రహ్మయు, సిరియు సాయి !
పార్వతియు, లక్ష్మి భారతి, పరము, సాయి !
సప్తలోకాలు సృజియించి సాకు సాయి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 5

నిన్ను తలచుట తపమంచు నెన్న వాడ !
నిన్ను కొలుచుట జపమంచు నేర్చువాడ !
నిన్ను చూచుట ఫలమంచు నేర్చువాడ !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 6

ఆసలన్నియు నేల ? నీ ధ్యాస చాలు !
క్షణిక సుఖమేల ? సాయి, నీ జపము చాలు !
స్వర్గ సౌఖ్యములేల ? నీ వలపు చాలు !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 7

నాక మే కల్గ నిన్గొల్వ నరున కంటి !
సేవ చేయంగ సాయీశు జేరునంటి !
సాయి నామస్మరణ జేయ హాయిగంటి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 8

జాగరూకుండ వై యేలు జాడగంటి !
మకరిని కరిని బ్రోచిన మహిమ వింటి !
భక్తితో బిల్వ రక్షింతు వంట, వింటి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 9

ముక్తి నిడు సాయి యుగమిది, భక్తి కలిగి
సంశయము వీడి, చేరుడు సాయి పదము !
సాయి, మెచ్చి యిచ్చును హెచ్చ హాయి, భాయి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 10

సాయి ! నీ నామ జపములో హాయి చెలగు !
సాయి ! నీ ధ్యాన గరిమలో శాంతి దొరకు !
సాయి, నా లోన నీ వుండ, స్వస్తి కలుగు !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 11

బ్రతికి యుండ నీ సేవలో బ్రతుక నిమ్ము !
జగతి నుండ నీ గాథలే చదువ నిమ్ము !
మరల జన్మమే లేనట్టి వరము నిమ్ము !
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 12

సాయి ! భవమేల ? ధనమేల ? స్వర్గమేల ?
దేహ మేల ? దుఖంబేల ? దీక్ష లేల ?
సాయి నిలయమై మదియుండ సర్వమేల !
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 13

ఆపదలు రావు నిన్గొల్వ, అమరులంట !
బంటు నేనంట ! వింటి, ముక్కంటి వంట !
సేవ చేయంగ సాయీశుజేరు నంట !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 14

కామితార్థము లీడేర్చు సామి, సాయి !
సుఖము, సిరిసంపదలనిడు, సఖుడు సాయి !
బ్రతుకు బండిని నడపించు, ప్రభువు సాయి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 15

ఆది మధ్యాంత రహితుడనాది యాత్మ !
చావు పుట్టుక లేనట్టి శాశ్వతుండు !
ఆత్మ రూపుడౌ శిరిడీశు నాశ్రయింతు !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 16

మసలు చుంటి, నట్టింటి సమాధినంటి
అస్మదాదుల వెన్నంటి ఆదుకొంటి !
వదల మంటిమి, సాయీశు పాదమంటి !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 17

నిన్నె సతతంబు మదిలోన నిల్పుకొందు
విందు సేయగ నాలోన నుందువందు !
కందు, మున్ముందు కైవల్యమందు విందు!!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 18

సాయి సతతంబు నీ సేవ సలుపనిమ్ము !
మరణమందు నిను దలచు మనము నిమ్ము !
శ్యామునకభయమొసగిన సరళి నిమ్ము !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 19

చిత్త శుద్ధితో సాధన చేసినంత
ఆత్మ తత్త్వంబు తెలియు, సత్యాత్మ తెలియు,
తరువ, తనువు తనువున "తత్త్వమసి" తెలియు
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 20

పాటిలు భయము పోవ, కాపాడు తండ్రి !
ప్రాణములు వీడి, తాత్యాకు బ్రతుకు నిడిన
సర్వ భక్త సంరక్షకా ! సాయి దేవ !
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 21

నీవె, తల్లివి తండ్రివి, నీవె సఖుడ !
నీవె గురుడవు, దైవము, నీవె భవుడ !
నీవె సత్యము నిత్యము, నీవె శివుడ !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 22

శాంతి సౌఖ్యంబు లొన గూర్చు సాయి చరిత
నే బలికిన భవహరమౌ, నిన్ను దలచి
పలికెద శిరిడీశ్వర గాథ, పరముఁ జేర !!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయిబాబ !! 23

<u>శ్రీ శిరిడి సాయి బాబ దివ్యావతరణ గాథ</u>

'పత్రి' - యనుపల్లె నైజాము ప్రాంతమందు
పచ్చదనముతో వికసించి వరలుచుండె !
ప్రకృతి పులకించె, వాసంతి పరువ మందె!! 24

దేవ గిరియమ్మ, సాధ్వియై దేవి దలచి
భర్త, గంగా భవార్యుని భక్తిఁ గొలిచి
పత్రిఁ బడవలే నడపించు పతిని వలచు !!25

పంచ తరువుల సుమవృష్టి పత్రి గురిసె !
దత్తుడవతరించు ననుచు ధరణి మురిసె !
దేవ గంగల యెదలందు దేవి వెలసె !! 26

విప్ర వరుడౌ భవార్యుడు, వేదపఠన
జేయుచు పడవ ననిశంబు కాయు చుండ,
వర్ష మొకనాడధికమౌచు వరదలాయె !!27

వరద నీటికి పోవునో పడవలనుచు
భయము జెందియు, నారేయి పడవ నుండి
కాపు కాయుచు నుండెను కన్ను తెరచి !!28

పార్వతీ పరమేశ్వర భక్తులైన
పుణ్యదంపతులనుచును పూజ సేయు
పత్రి జనులంత సేవింత్రు వారినెపుడు ! 29

భర్త రాకకై, గిరియమ్మ భక్తితోడ
ఆది దంపతుల దలచి, అంజలించి
ప్రణవ జపము చేయుచునుండె, పతిని దలచి 30

దేవగిరియమ్మ యింటనే తిరుగుచుండ
చలికి వణకుచు నొకవృద్ధ తలుపు తట్టి
పండుకొన తావు నిమ్మని పడతి నడిగె ! 31

వణకు వృద్ధుని గాంచి, యా పడతియపుడె
పడక చూపి, పరుండుడు నడవ ననియె !
పాంధు డట్లే పరుండె, క్షుద్బాధ తోడ !! 32
కొంత తడవాగి, ఆకలి కోర్వలేక
అమ్మ ! అన్నము కావలెనమ్మ ! అనియె !
అంత మాతృత్వముప్పొంగ సంతసించె !! 33
కరుణ కలిగిన యా సాధ్వి, కంచ మందు
పిండిని పెరుగున కలిపి పెట్టెనంత
సంతసించి, వృద్ధుడు దాని నంత తినియె! 34
తిండి తిన్నంత, హర్షాన తేలె నతడు !
అంత సంతసమున సాధ్వి, అతని జూచి
నిద్ర పొమ్మని పలికి లోనికిని వెడలె ! 35
హర్ష మొందిన యావృద్ధుడాదరమున
నిద్ర పోవగ రాదాయె నేమి యనగ,
పాదముల నొప్పి బాధింప భయము జెందె !!
36 నొప్పి బాధింప వృద్ధుడు నోరు విప్పి
సోమిదేవిఁ బిల్చి తెలిపె స్వామి వెతను.
పాదముల నొప్పి తగ్గింప పట్టవలెను. 37
నిద్ర పట్టుట లేదమ్మ, నొప్పి తొలగ
నాదు కాళ్ళ నొత్తు మనుచు నాతి నడిగె !
వాని పలుకులా సతి విని లోనికేగె !! 38
సేవ చేయు మన్న వినియు, శివుని దలచి
పూజ గది కేగి, దేవికి పూజచేసి
మనమున పతికి వందన మాచరించె ! 39
పతికి పదసేవ చేయుట సతికి పాడి
పరుల పదసేవ చేయుట పాడియౌనె ?
అతిథి మర్యాద విడనాడు టౌనె పాడి ? 40
అతిథి మర్యాద నేరేతి నాచరింతు
పరుని పదసేవ సాధ్వికి భావ్యమౌనె ?
ధర్మ సంకట మియ్యది, ధరణి యందు !! 41
సంశయము బీర్పవే తల్లి ! శంభు పత్ని !
తల్లి ! శర్వాణి ! శివురాణి ! ధర్మమెద్ది ?
ధర్మ దేవతా ! తెలుపుమా, దయను చూపి, 42
ఇట్లు ధ్యానించు సతి చెంత కేగు దెంచె
వృద్ధురాలు వణకుచు సద్బుద్ధి తోడ !
ఆమెను కనినంత, కరుణ నాదరించె !! 43
అంత ముదిత సంతసమున నామె జూడ
ముదుసలికి 'గిరి' వందనాల్ ముందు జేసి
నంత, నా వృద్ధ బీవింప, నామె పలికె !! 44
తల్లి ! సంశయమ్ము వినుమ ! ధర్మ మిమ్ము !
అనుచు, విషయమ్ము తెలుపగా అవ్వ పలికె
వృద్ధ సేవకు నేను సంసిద్ధురాల !! 45
విని, చకచ్చకిత యగుచు, వేదవతియు
అవ్వ పదములే జగదంబ యాజ్ఞ యనుచు,
వృద్ధ సేవకామోదించె, వృద్ధనంత !! 46
వేద వతికి నభయమిచ్చి వృద్ధ వనిత
నొప్పి తొలగంగ సేవింతునో "గిరమ్మ" !!
దేవ దేవుని సేవయే దివ్యమమ్మ !! 47
పలికి నటులె యావృద్ధుని పాదములను
పట్టి, పరవశించెను వృద్ధ పంచలోన !
దేవగిరియు తలచె పతి దేవునంత !! 48
పార్వతీ పతిని కొలిచి, పతిని దలచి
వృద్ధులను గాంచి, మ్రొక్కి సద్బుద్ధి బలుక
ప్రేమ మీరగ సతిని దీవించి రంత ! 49
సాధ్వి పతి భక్తి కెంతయో సంతసించి,
పార్వతీ పరమేశ్వర భావమొంది
దర్శనంబిచ్చి రావృద్ధ దంపతులును !! 50
అంత వారల జూచి నిర్భ్రాంత మొంది
అర్ధ నారీశ్వరుల జూచి అంజలించె
ఆది దంపతులే వృద్ధులనుచు దెలియ !! 51
అపరిమితమైన యానంద మందినంత
దేవగిరియమ్మ - వృద్ధుడే, దేవ దేవు
డనుచు, వృద్ధ - దేవియనుచు, తనువు మరచె !! 52
ఆది దంపతుల్ సాధ్విని నాదరించి
ధన్యవే దేవ గిరియమ్మ, ధరణి యందు !
సతుల కేడు గడయు భువి పతులు సూవె!! 53

పార్వతీ పరమేశుల పాదములను
క్షీరముల నభిషేకించి, కేలు మోడ్చి
పూర్ణ భక్తినుచిత రీతి పూజ జేసె !! 54
ఆది దంపతుల్ సంతసమంది నంత
దేవ గిరియమ్మ వారికి సేవ జేసి
పండ్లు తినిపించె, ముదముతో పరవశించి! 55
ధన్య జీవివి నీవమ్మ ! ధరణి యందు
పుట్టుదురు పుత్ర పుత్రికల్ ముదిత గుణులు
నీదు గర్భాననని గౌరి నిజము దెలిపె ! 56
సాధ్వి ! మూడవ గర్భాన జనన మొందు
వాడ పుత్రుండనై నీకు, వరము నిచ్చు
చుంటి ననుచు దీవించి, ముక్కంటి పలికె !! 57
సతికి, మూడవ గర్భాన సాంబశివుడె
పుట్టు ననెడి పలుకు విని పుణ్యులగని
గిరియ, మాతృత్వ మూహించి కేలు మోడ్చె !! 58
అంతట శివాభవుల జూచి, సంతసించి
దీవెనలబొంది, కనుమూసి తెరచినంత
వార దృశ్యులైరి ! గిరమ్మ భక్తి వెలిగె !! 59
సంతు కలుగ బోవుననుచు సంతసాన
మనము, పంచాక్షరీమంత్ర మనన సేయ
తన, పతి తలపులో, రేయి తప్పకొనియె !60
అరుణుడుదయ మొందగ యాజి యరుగుదెంచి
సంతసించుచు దరిజేర, జరిగిన కత
తెలుప నద్వితీయానంద తీరమందె ! 61
భానుడేతెంచ, గిరియ సౌభాగ్యమనుచు
పతిని సేవించి, పండ్లిచ్చి పరవశింప
సాధ్వి శుశ్రూష సుంత విశ్రాంతి నొసగె !!62
ధన్య నైతిని సతి ! దైవ దర్శనంబు
నీకు కలిగె, పుణ్యవతివి నీవె నిజము !
ఆది దంపతుల్ దీవించిరార్యరాల !! 63
కలయది ! మహేశ్వరుని మాయ కాదె తలప !
ఏమి యీ వింత ? నా యింతి కేమి భాగ్య
మబ్బె ! పార్వతీ పరమేశు లాదరింప ! 64

ఎంత పుణ్యమ్ము చేసితి వింతి ! దైవ
దర్శనంబాయె ! నా కెట్లు దర్శనంబు
కల్గునో యంచు చింతించు కాంత చెంత! 65
చిన్న నాటి నుండి భవుని చింత జేసి
భక్తి మీరగ పూజింప వ్యర్థమగునే !
లెంక కేల కన్పించడే శంకరుండు !! 66
పార్వతీ పరమేశుల భక్తి గొల్వ
నీలకంఠుడు దయజూప డేల యనగ -
గాఢ మౌ భక్తియే శ్రీశు గలవరించె !! 67
నమక చమకాలు పలియింతు నాట్యలోల !
తీవ్ర కాల ! నయవిశాల ! దీన పాల !!
నిన్ను చూడక నిమిషము నిలువ జాల !! 68
అహరహంబునిన్నే మన మందు దలచి,
పంచ సూక్తాలు పలియింతు పరము వలచి
మల్లె పూవుల నర్చింతు, మదిని మలచి !!69
పాప జన సముదయ భంగ ! పాండు రాంగ !
భద్ర రుద్రాక్ష మాలికా ముద్రి తాంగ !
సాంబ ! దర్శనంబీయవే ! సారసాంగ !! 70
సర్వ సముడవై విషమలోచనుడ వీశ !
వైరికులనాశ ! ఘృష్ణేశ ! భైరవేశ !
కావవే శ్రీశ ! నిర్జిత కాలపాశ !! 71
వారణాసీ పురపతీశ ! భార్గవీశ !!
వామ దేవేశ కామేశ ! భవవినాశ !
ఈశ ! పరమేశ ! గంగేశ ! శ్రీశ ! ధీశ !! 72
కనక లింగేశ ! భూతేశ ! కాళికేశ !
భక్తి కొలది సేవింతుమో పశుపతీశ !
నీటి కొలది తామర గాదె, హాట కేశ !! 73
శ్రీ హవిష ! విశ్వకవి పోష ! శేష భూష !
త్ర్యంబకాతోష ! చిత్పోష ! ఆశుతోష !
శత్రుజనతోష శోష ! సన్మిత్ర పోష !! 74
కాల కుంఠ కంఠోత్కంఠ కంఠ లుంఠ !
వినత దశకంఠ ! వైకుంఠ వినుతి కంఠ !
శుంఠలుంఠన సోత్కంఠ ! సూక్తి కంఠ !!75

అంత కాంత ! గజాంత ! భవాంత కాంత !
అంధకాసుర హంత ! స్వస్సింధు కాంత !
త్రిపుర హంత ! మఖాంత ! రతి పతి హంత !! 76
అత్రిపుత్ర ! పవిత్ర ! విచిత్ర వక్త్ర !
పంచవక్త్ర ! పవనమిత్ర ! వహ్నినేత్ర !
పాహిమాం పాహి ! మాంపాహి ఫాలనేత్ర !! 77
రాజరాజేశ్వరీశ ! కైలాసవాస !
రాస లోకేశ ! సర్వేశ ! రమణవాస !
శర్వ ! రామేశ ! శ్రీశ ! దాసజనవాస !! 78
కన్నతండ్రి వటంచునే నెన్నుకొంటి !
నాకు నీవె దిక్కనుచునే నమ్ముయుంటి !
మున్ను కన్నప్పనే బ్రోచు తెన్నువింటి !! 79
భక్తి డబులువక నీవెట్లు ముక్తి నిడుదు !
అభవ ! భవనాశ ! గంగేశ ! అంబికేశ !
వైరి కులనాశ ! పరమేశ ! పశుపతీశ !! 80
ఓం నమశ్శివాయ, భవాయ, ఓం నమోఽస్తు!
ఓం నమశ్శివాయ, హరాయ, ఓం నమోఽస్తు!
ఓం నమశ్శివాయ, రుద్రాయ, ఓం నమో-స్తు!! 81
పంచ సూక్తాలు పలియించి పరము గెల్తు
నిగమ నిగమాంత సూక్తుల నిన్ను గొల్తు
ననుచు, శివదీక్ష చేపట్టె నార్యుడంత !! 82
కాలమీరీతి గడువంగ, కనెను గిరియ
సుతుని, రెండవ కాన్పున సుతను కనియె !
పసి శిశువులను పెంచుచు పరవశించె !! 83
పిల్ల లిద్దఱు చక్కగా పెరుగుచుండ
పార్వతీ దేవి దీవెన ఫలితమనుచు
మగువ మదిలోన వాసంతి మధువు లొలికె! 84
తిరిగి మూడవ గర్భమ్ము గిరియ దాల్చె
శివుని వరమున పుట్టడే భవుడటంచు,
భర్త గంగా భవార్యుడు భవుని దలచె ! 85
భవునిగాంచ తపము చేతు భక్తి ననుచు
పలికి, వనమున కేగంగ పయనమాయె
భర్త గంగాభవార్యుడు పడతి విడచి! 86
తపము జేసి దర్శించెద ధవళ దేహు
ననుచు, గిరియమ్మతో పల్కినంత, సతియు
పిల్లలిద్దఱను, హితుల పిలచి యిచ్చె ! 87
మీరు దరి లేక నిటనే నిమిషమునైన
నుండ జాలనని సుతుల నుంచి తలచె
భర్త వెన్నంటి వెడలుట భాగ్యమనుచు. 88
నిండు చూలాలు భర్తతో నుండ దలచి
వలచి, శివపార్వతులగొల్చి, పరము దలచి !
శక్తి లేకున్న భక్తితో సాధ్వి కదలె !! 89
భర్త వెనువెంట తానుంట భాగ్యమనుచు
ఇల్లు వాకిలి పసివారి నెల్ల విడచి
వనిత వెడలగ పతివెంట వనమునకును !90
వెలది ఇంటివనము మధ్య విశ్రమించు
నడువ జాలక ముంగిట నలతజెంద
పురిటి నొప్పులధిక మాయె గిరియకపుడు ! 91
ఇంటిముంగిటనే భర్తనంటియుండి
పురిటి నొప్పులకోర్చి, శంకరుని దలప
సుందరసుతుని కనియెనా సుందరమ్మ !! 92
పదియునెనిమిది నూర్ల ముప్పదియెనిమిది
వత్సరాన సెప్టెంబరిర్వది యెనిమిది
శుక్రవారపు రంజాన్‌న సుతుడు పుట్టె !! 93

28.09.1838 రంజాన్ పండుగ, శిర్డిసాయి జయంతి

పుట్టె రంజాన్ దినమునందు పుత్రుడగుచు
హరుడు, సత్యవాది గిరియ హరుని కనియె !
తనకు దర్శింపవలెనను తపన హెచ్చె !! 94
శూలి వరమున గిరియమ్మ సుతుని కనగ
మూడవ ప్రజగ శంభునే ముచ్చటగను,
శివుని కళ జూచి చిత్తాన భవుని మ్రొక్కె !95
సుతుని గాంచి, రుద్రుని రూపుజూచి పలికె -
సాధ్వి ! శివపార్వతుల జూచు సతివ నీవ !
వారి దీవెనల్ పొందగా వలయు నేను ! 96
సుందర సుతుని సాక్షాత్తు సుందరుడని

తలచి, శంకరుడే నీకు తనయుడాయె !
వనిత ! నీవు ధన్యవని భవార్యుడనియె !!97
అభవు, దర్శించు కోరిక అధిక మాయె
శంకరుని జూడ జాలని జన్మమేల !
భక్త గిరిసతి దర్శించె, భవుని గనియె !! 98
సాధ్వి భక్తికి మనమందు సాంజలించి
తనను పరమేశు దర్శించు తపన తరువ
సుతుని వదలు తలపు తెల్పె సతికి పతియు !99
గిరియ భర్త వాంఛ నెఱిగి, గిరిజ దలచి
చీర పొత్తిళ్ళలో నున్న శిశువు జూచి
పాలనిడి జూచె మురిపాల బాలు మోము ! 100
పతిననుసరించి వెడలుట సతికి ధర్మ
మనుచు, నింటి ముంగిటి మార్గమధ్యమందు
బాలునుంచి గిరియ, పతి పదములంటే ! 101
అడవి కేగిన దంపతు లభవుఁగొలచి
తలచి, పంచాక్షరి జపించి, తపము జేసి
శివుని దర్శించి ముక్తులై భవుని జేరె !! 102
దేవ గిరియమ్మ సుతుడౌచు దేవదేవు
డిలను తనతోట బాటలో నేడ్చు చుండ
పక్షులేడ్చె, జంతువులేడ్చె, ప్రకృతి యేడ్చె !103
బాలు నేడ్పు నాదారిలో వచ్చువారు
వినియు దరిజేరి, దివ్యమౌ వెలుగు జూచి
వందనం బాచరించియు వదలి వెడలె !104
పంచమ స్వరమున నేడ్చు బాలు నేల
నేలపైన విడిచిరే ల ? జాలి కలిగి
దారి నేగు ముసలమాను దరిని జేరె ! 105
బాలు జూచి, మోదమలర భాగ్యమనుచు
కరమునెత్తి, సలామ్‌జేసి, కరుణ కరుగ
తన యొడిని జేర్చి ముద్దాడి తలను నిమిరె !! 106
శిశువు నవ్వుల మురిపింప, శిఖయు నాడె !
కోకిలలు కూసె, ప్రకృతియే కూర్మిఁబలచె !
సంతసించెనే లోకైక శంకరుండు !! 107
శిశువు లేలేత బుగ్గలు శిరముఁ జూచి
బాలుని మరల ముద్దాడి భద్రుడనుచు
నింటి కేగి, సతికినీయ నెత్తుకొనియె !! 108
దైవమని హత్తుకొనినంత, దైవమహిమ
జిబి పాలిచ్చి ప్రేమతో పెంచ సాగె !
దైవ లీలల నూహింప తరమె మనకు ! 109
సంతులేని లోటును దీర్చె సంతునొసగె
నిటుల, 'అల్లా' యనుచు పాల నిచ్చిపెంచ !
ప్రేమతో స్తనంధయుడాడె, ప్రీతి జెంది. 110
ఆతడల్లాయని దలచి హత్తుకొనుచు
పెంచ సాగిరి దంపతుల్ ప్రేమ మీర !
"బాబ" యనిపిల్చి ముద్దాడు భక్తి తోడ !! 111
బుడిబుడి యడుగుల్ వేయుచు బుడతడెదుగ
నచటి బుడుతలందఱు జేరి యాటలాడు,
ఇటుల నాల్గేండ్లు గడచెనే యింటి చెంత !!112
బాలుడు పెరుగనైదేండ్ల వయసు నందు,
ఊరు వారల నొకచోట జేరిచి, పసి
వాడు దైవతత్త్వము దెల్పు భక్తితోడ ! 113
వాని బెంచిన తండ్రి అల్లాను జేర
పిల్ల వాని జూచుచు తల్లి తల్లడిలగ
బాబ! అల్లాను దలచి తత్త్వంబు తెలిపె !114
వినిన తోడి బాలురు, తల్లి విధిని దలచి
దైవ మల్లాను ప్రార్థించె కావు మనుచు,
బాబ, పరమాత్మను నుతించి, భజన చేసె ! 115
రామచంద్రుని తలచుడో రక్తి మీర
దైవ మల్లాను భక్తితో తలచుడయ్య !
దైవ మొక్కడే సత్యంబు తరచి చూడ !! 116
తోడి సఖులార ! దైవమే తోడు మనకు
రాముడల్లాయు నొక్కడే ! రండి, వినుడు
తియ్యని పదార్థములు వేరు, తీపి యొకటె !!117
పిలుపులే వేరు సత్యమౌ వలపు నలువ !
తత్త్వ దర్శియే దర్శించు ధర్మమిదియ !
భేద భావంబు చూపక పేర్మి నిమ్ము !! 118
పలుకు దైవ మొకడెయని బాబ తెలుప,
తల్లిదండ్రుల కెఱిగింప పిల్లలంత
వారి పెద్దలు తిట్టిరి వాని నంత ! 119

బాబ బోధల సత్యంబు బయలు పడగ
కొందరల్లా యనుచు మరికొందరేను,
రాముడనుచు కీర్తించిరి రక్తితోడ ! 120
కొందలీ సత్యము గనక, కోరి కోరి
బాబ నదలించి బెదిరించి పలుకుచుండ
గ్రామమున మత కలహాలు కలుగు చుండె !121
ఒక్కనాడు గోళీలాడుచుండ, బాబ
అన్ని గోళీలను గెలిచి నంత, నొకడు
నింటనున్న సాల గ్రామ శిలను దెచ్చె !! 122
శిలను దెచ్చి పందెముగ నా శిలను నుంచి
ఆట లాడగ, నతడోడినంత నదియు
బాబ వశమాయె, చిరునవ్వు బాబ విసరె! 123
అదియె బాబ గెల్చుకొనగ నతని తల్లి
వచ్చి యడుగ, శిలను దాచె బాబ నోట !
బాబ ! నోరు చూపుమనగ, భక్తి జూపె ! 124
నోటిలో విశ్వమంతయును కనుగొనిన
కాంత, యచ్చెఱువున చేతులంత మోడ్చి
బాబ, కన్నడేయని కొల్చి పరవశించె !! 125
తాను హిందువగుట చేత తరుణ మరసి
బాబకు నమస్కరించుచు పరము తలచు
భర్తనే బాబగ తలచి భజన చేయు ! 126
సాయి రాముని భజియించి సత్యమఱసి
తత్త్వమంత బాబాయని తరుణి తలచి
దేహమును వీడి కైవల్య తీరమొందె !! 127
మతము లెన్నియున్న, మతులు మంచివైన
మతములన్ని మంచివిసుమా! మనుజులార!
మత కలహమేల వలదను మనిషి బాబ !! 128
దైవమే మనీషిగ మారి, దయను జూప
బాబగ మన చెంతకువచ్చె భాగ్యమొసగ !
భక్తి కల్గి భజన చేయ ముక్తి కలుగు !! 129
గుడులలో ఖురాను పఠించు కూర్మి బాబ
పొరి మసీదున శివవిష్ణుమూర్తులకు స
మర్చనము సేయ నాశ్చర్యమందె తల్లి! 130
గ్రామ మందు బాలుని చేష్ట కారణముగ
కలహములు కల్గి, తల్లియు కలత చెంది
'వెంకుసా' యను గురునకు విన్నవించె !!131
బ్రహ్మ తేజస్సు కల్గిన బాలు జూచి
ఆశ్రమంబున నుంచు మా, ఆత్మ విద్య
తెలిపెదనన, గురువు నట్లె తెలుపు మనియె !! 132
బాలు నట నుంచి, దేశిక పదముమ్రొక్కి,
తల్లినై పెంచి తల్లాను, ధన్యననుచు,
భక్తి దెలిసి, సత్యమరసి, ముక్తి బడసె ! 133
దైవమే మనీషిగ మారి దయను చూపి
'బాబ'గ మన చెంతకు వచ్చె, భాగ్యమనుచు
గురుడు తలచి బోధింప సద్గురుడు వినియె !! 134
బాబ! యేది చెప్పిన నది పలుకువాడు
గురువు తెల్పిన సత్యంబు మరల తెలుప
దైవమాతడేనని గురుదైవ మెఱిగె ! 135
వెంకుసా గురువర్యుండు వేదవిదుడు
బాబ యేయని గ్రహియించి భక్తి కలిగి
తత్త్వమంత బాబాయని తలచి పలుకు!! 136
బాబ, యందు గురుని ప్రేమ పడుట చూచి
ఈర్ష్య చెందిన శిష్యులే యిచట నుండి
బాబ దరిమికొట్టగ కుట్ర పన్నిరంత !! 137
ఒక్కనాడొక యిట్టుక నొక్క బాబు
బాబ తలపైకి విసరగా బాబ చూచె
అడ్డు వచ్చిన గురునిపై నదియు తగిలె !!138
గురువునకు గాయమాయె, కంగుతినె బాబు !
బ్రతిమలాడిరి బ్రతికింప, పరమ గురుని !!
గాయమును తాకి నెతమాన్పి కరముమోడ్చె139
శరణు కోరిన రక్షించు గురుడె బాబ !
యనుచు వెంకుసా వెతవీడి యతని కనియె !
బాలు రక్షింపు మా ప్రేమ భావ మొలుక !140
సర్వ రక్షకుడవు నీవ ! శరణు బాబ !
బాలుని, బ్రతికింపుమనుచు భజన సేయ
బాబ కరుణించె, బ్రతికెనే బాలుడంత !! 141

వెంకుసా పల్కు మీఱక లెంక యగుచు
బాబ, విద్యల నెన్నియో పఠన జేసె
పదియునైదేండ్ల ప్రాయంబు వచ్చు వరకు! 142
పెద్దలంత ఫకీరంచు పేర్మి పిలువ
భక్త వెంకుసా మరణింప ముక్తి నొసగి
పదియునారేండ్ల వయసున పయనమయ్యె! 143
స్వచ్ఛ భారతావని లోన, పావనంబు
లైన క్షేత్రములన్నియున్ తానె తిరిగి
"శీలధి" ని జేర బావన క్షేత్రమాయె!! 144
"శీలధి"యె పావనంబగు "శిరిడి" నేడు
శిరిడి చేరి బాబయు వేప చెట్టు నీడ
విశ్రమింపంగ, నెందఱో వివరమడగ !!145
బాబ బ్రహ్మతేజము జూచి భక్తితోడ
బాధలను తెల్ప, పసరిచ్చి బాధమాన్ప
వైద్యుడే బాబయని పల్కె భక్త జనము! 146
మూడువత్సరాలెచటనో మోదమలర
తపము జేసి, శిరిడి జేరె తప్పినట్టి
గుఱ్ఱమును తెల్పె పాటిలు కోరినంత ! 147
బండి దిగుచున్న బాబాను "పతి"యు జూచి
ఆయియే బాబ ! సాయియటంచు పలుక
సాయి నామమే పాడిరి సర్వ జనులు ! 148
పాడు బడిన మసీదునే పడక జేసి
ద్వారకామాయి పేరున దాని బిలచి
భక్త రక్షణ చేయుచు బాబ గడపె !! 149
పరమ శివునవతారమౌ పరమ గురుని !
సాయి బాబాగ కీర్తింప సకల జనులు !
శిరిడి విశ్వాన పావన క్షేత్ర మాయె !! 150
ద్వారకామాయి నే సాయి వాసముంట
భక్తులచటనే దర్శింప ముక్తులంట
ధరణిజులు సాయి స్మరణచే ధన్యులంట !! 151
ఎనుబది గృహాలు నాడు, నేడీ దినాన,
ఎన్ని వెలసెనో శిరిడిలో యెవరికెఱుక ?
దేవతలు కూడ వసియింత్రు దివ్యులగుచు! 152
శీలధియె నేడు భరతోర్వి సేవలంది
శిరిడి పేరున విఖ్యాతి జెంది యుండె !
శ్యామ, దాసాది గణములు సాయి గొలిచె !153

16 వత్సరాల వయస్సులో శ్రీసాయి 1854 శిరిడీ ప్రవేశం.

పదునెనిమిది వందలకు నేబదియు నాలు
గవ వసంతమునన్ బాబ కనగ వచ్చె
శిరిడిని పదియారేడుల చిరయశస్వి !! 154
నింబవృక్షపు నీడలో సాంబసాయి
తపము జేయ, కరువుకాంత తరలెనంత !
శాంతి చెందిరి ప్రజలంత సాయి చెంత !!155
సర్వమతముల వారంత, "సాయి" చెంత
భక్తులై మెలంగిరి, మానవత్వమనుచు,
ధర స్వయంభువునకు నసాధ్యంబు గలదె? 156
భక్త జనముల రక్షించు పరమపురుష !
శిరిడి సాయివై వెలసిన చిత్స్వరూప !
మహిమ లెన్నియో చూపుచు మసలి నావ! 157
మార్గశీర్ష పూర్ణిమ నాడమరె జయంతి !
మూడు తలల దత్తుండవై మూర్తిదాల్చి
దర్శనంబిచ్చి దీవింప దత్త సాయి !! 158
విజయ దశమినాడు సమాధి వేదికాగ
బాబ ! సమ చిత్తుడాయెనే భక్త తతికి !
జనన మరణాలు సృజియించు జనకుడతడె !! 159
పంచ భూతాత్మ కంబైన బాబ దేహ
మంతయు సమాధి జేరగా చింతజెందె !
భక్త హృదయాలు చింతింప బాబ పలికె ! 160
తిరిగి ఎనిమిది వత్సరాల్ మరలినంత
పుట్టపర్తి నవతరింతు పుణ్యులార !
సత్యసాయిగ దర్శించి నిత్యులగుమ !! 161
సత్య ధర్మాలు బోధింతు, శాంతి బెంచి,
ప్రేమఁజూపి నహింసను, వేదవిహిత
మానవత్వమే బోధింతు మాన్యులార ! 162

నేను నప్రమత్తుండనే నిజము తెలియ
నమ్ముడనెడి మాటలు వినినంత, చింత
తొలగె, భక్తాళి భజనలో కలత తొలగె ! 163
పదియుతొమ్మిది వందల పదియు నెనిమి
దవ వసంతాన, అక్టోబరందున పది
యు నయిదవ తేది, దసరాన యోగి వెడలె !! 164

15.10.1918 ఆశ్వయుజ శు॥ దశమి విజయదశమి మ॥ 2.30 ని॥లకు యోగి శ్రీ శిరిడి సాయిబాబ పార్థివ శరీరం వీడి, 17.10.1918న సమాధి జేరె !

శ్రీ పుట్టపర్తి సత్యసాయి జయన్తి 23.11.1926
24.04.2011 శ్రీ సత్యసాయి సిద్ధి పొందిరి !

విశ్వనాథుడాకొండి శిర్డీశ్వర శతి
గొనుమ, విధుడి కోనూలు పోగుగను సాయి !
సాయి దివ్యావతరణమ్ము ! హాయి ! భాయి !! 165
హేమలంబ వాసంతికా రామ మొప్ప !
సుకవి యాకొండి శిర్డీశు సూక్తులొప్పె !!
శంకరప్ప ! గోవిందప్ప ! లెంకనప్ప !! 166
ఎవ్వడీ సాయి సంభవమిచ్చ జదువు
నాయురారోగ్య సంపత్తులతడు పొందు
జ్ఞానమందు శిర్డీశ్వర ధ్యానమందు ! 167
మంగళము శిర్డి సాయీశ ! మంగళమ్ము !
మంగళము విశ్వ కవిపోష ! మంగళమ్ము
మంగళము విశ్వ మాకొండి మంగళమ్ము!!
శరణు, శ్రీ శిరిడీశ్వరా ! సాయి బాబ !! 168

శ్లో॥ సర్వేశ్వరం, సదానందం,
శాన్తిరూపం సురేశ్వరం !
మోక్షసాధన సిద్ధ్యర్థం,
సాయిదేవం నమామ్యహమ్ !! 169

శ్లో॥ సత్య విగ్రహం, శాంతి నిగ్రహం,
ధర్మ బోధకం, ప్రేమ సాధకం !
మోహ నాశకం, చిత్ప్రకాశకం,
సాయి దర్శనం సన్నిదర్శనమ్ !! 170

శ్లో॥ సాయీశ్వర ప్రసాదేన
గ్రంథేస్మిన్ గ్రథితే మయా !
అల్పజ్ఞేన గుణాగ్రాహ్యాః
క్షీరం హంసైర్యథా బుధైః ॥ 171

శ్లో॥ సావిత్రీ జననీసాధ్వీ,
పితా నారాయణ స్సుధీ ।
మమ జాయామర
జ్యోతిరాకొండి విశ్వనాథోఽహమ్॥

శ్లో॥ పత్రీక్షేత్ర ప్రభవాయ।
శిరిడీసాయి బాబాయ।
శ్రద్ధా సబూరి బోధాయ।
జ్ఞాన ప్రదాయ మంగళమ్ ।

భారతీరత్న డా॥ ఆకొండి విశ్వనాథ నామధేయ ప్రణీతంబైన సప్తసింధు సంహిత యందలి శ్రీ శిర్డి సాయి దివ్యావతరణ చరిత శ్రీ శిర్డీశ్వర శతక నామంబున సుసంపన్నము.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

సరస సంగీత సాహిత్య సారమొలుక
సంస్కృతీ సంప్రదాయాలు సరస నిలువ,
ఆంధ్ర భాషావధూటికో యార్యులార !
పద్య గద్యగేయాదుల పరవశించి,
యిచ్చ వచ్చిన యట్లు మీ నచ్చినట్లు
నగలు నానెమ్ములను పెట్ట తగును సతము !
సుకవులార ! తెండు తెలుగు కిక యశస్సు !
కొనుమ ! ఆకొండి విశ్వనాథుని నమస్సు !
జయము ! జైహింద్ ! తెలుగు తల్లి !
జయము జయము !!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

డాక్టర్ ఆకొండి విశ్వనాథ విరచిత

కన్యకాపరమేశ్వరీ శతకమునకు భూమిక

శ్రీ పుష్పగిరి సంస్థాన పండితులు, సహజ పాండిత్య,తర్కకోవిద
విద్యా విభూషణ **బ్రహ్మశ్రీ గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజులుశర్మ**

సహస్రాధిక గ్రంథకర్తలగు, ఆకొండి విశ్వనాథం గారు రచించిన ద్వాదశ శతకములలో కన్యకాపరమేశ్వరీ శతకము విలక్షణమైనది.ఈ శతకమునకు కవి పెట్టిన పేరు కన్యకాపరమేశ్వరీ శతకము. కాని మొదటి పద్యములో చెప్పిన పేరు వాసవీ శతకము. అనగా, ఆ అమ్మవారి పూర్తిపేరు వాసవీ కన్యకా పరమేశ్వరి.ఈ అమ్మవారు పశ్చిమ గోదావరీ జిల్లా పెనుగొండలో వెలసి, భక్తులచే నిత్య పూజలందు కొనుచున్నది. ఈమెయే వైష్ణవీ శక్తియని, రాజరాజేశ్వరీ దేవియని, శ్రీకృష్ణ సోదరియని, త్రేతా యుగములో జమదగ్ని పత్నియైన రేణుకా దేవియని, ద్వాపర యుగములో శ్రీకృష్ణ సోదరియని, కలియుగములో కన్యకా పరమేశ్వరీ దేవియని ఈ కవి బహువిధములుగా భావించి, వర్ణించినారు.

ఈ శతకములో ప్రతి పద్యమునందు, కేలు మోడ్చెద వాసవీ ! కీరపాణి!
కన్యకా పరమేశ్వరీ ! కావుమమ్మ !! అనునది మకుటము.

మకుటము, అనునది శతకము నందలి అన్ని పద్యములందు నుండును. సాధారణముగా శతకములోని పద్యములు ముక్తకములుగా నుండును. కాని, ఈ శతకములో శతక నియమములకు విలక్షణముగా, "వాసవీ కన్యకాదేవి వ్రతము జేసి (39) కన్యకా పరమేశ్వరీ కరము మోడ్తు 105వ పద్యము వరకు మకుటములేక కన్యకాపరమేశ్వరి కథయంతయు గీతమాలికగా సాగినది. ఇది శతకములలో క్రొత్త పద్ధతి.

కన్యకా పరమేశ్వరీ కథా సంగ్రహము

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ వ్రతము జేసి ఆమెను దర్శించి, ఆమె వర ప్రభావముచే సురథుడు శత్రువులచే పోగొట్టుకొనబడిన రాజ్యాన్ని పొంది రాజైనాడు. సమాధి, తన వైశ్య కులము నంతటికి ముక్తిని ప్రసాదింపుమని ఆమెను కోరి కలియుగములో పెనుగొండ పట్టణమున కుసుమ శ్రేష్ఠిగ పుట్టినంత శ్రీ వాసవీదేవి తానే కుమార్తెగ పుట్టి, వైశ్య కులమునకు ముక్తిని ప్రసాదింతునని వరమొసంగినది. పుడమిలో, సమాధి కుసుమ శ్రేష్ఠిగ పుట్టినాడు.

కైలాసమున, శ్రీ కన్యక పుజా ఫలముగ, వైశ్య దంపతులకు శంభుశ్రేష్ఠి, సోమకాంతులను కవలలు జన్మించిరి. శంభుశ్రేష్ఠికి ప్రభావతితోను, సోమకాంతునకు సుశీలతోను వివాహాలు జరిగినవి. దేవి, దివ్యానుగ్రహముతో, శ్రేష్ఠికి 612 మంది, సోమ కాంతునకు 102 మంది అయోని సంభవులుగ బాలురుద్భవించారు. సుశీలకు, కీర్తి కాంత పుట్టినది. కీర్తి, అందచందాలు వర్ణనాతీతము. ఆమె పలుకులు విని కోకిల చినబోయినది. ఆమె, అడుగు చూచి హంస తడబడినది. ఉద్యానవన విహారము చేయు

కీర్తి అందచందాలు చూచి, వేటకై వచ్చిన చిత్రకంఠుడనే గంధర్వుడు, కీర్తిని పట్టబోయినాడు. తాను దైవాంశ సంభూతురాలనని, ఎన్ని విధాల చెప్పినను, ఆ మోహాంధుడు వినక పోవుట వలన, కైలాస మందాతడుండ తగడని, భూలోకమందు విష్ణువర్ధనునిగ జన్మింపుమని శపించినది. ఆతని కోర్కెను వైశ్యులంత తిరస్కరించుటచే వారందరు భూలోకాన జన్మింతురని, ఆమె కూడ పెనుగొండలో పుట్టునని, అంత నామెకేలు పట్టుదునని ప్రతిశాపం బిడినాడు. ఇరువురును భూలోకమున పుట్టినారు.

శాప వశమున చిత్రకంఠుడే, సప్తసింధు గోదావరీ తీరమందలి రాజమహేంద్ర వరమును రాజధానిగా జేసికొని పరిపాలించు చంద్ర వంశజుడైన విజయార్కుడను మహారాజునకు పుత్రుడై జన్మించెను. ఆతడే విష్ణువర్ధనుడు. తండ్రి పిమ్మట రాజై, దండయాత్రలు చేయుచూ, నొకవనము జేరి, దాని సౌందర్యమునకు ముగ్ధుడాయెను. అచటి యుద్యానవనమందొక యందాలరాశిని గాంచి, మోహించినంత, నామె గమనించి, తన యింటి కేగి, రాజు మనము తెలిపినది. కుసుమ కన్యనిమ్మని ఆ రాజు మంత్రిని పంపినాడు. వారలంగీకరింప లేదని మంత్రి ద్వారా తెలిసికొని భుజబలముతో వారి నోడించి, కన్యను చేపట్టెదననినాడు. వైశ్య శ్రేష్ఠులు, కన్యకా రక్షకై రాజుతో యుద్ధము చేయుదుమనిరి. కన్యక వలదని వారిని వారించి, అగ్ని ప్రవేశమొనర్చి, తానాత్మార్పణ మొనర్చుకొందునని, తానెపోవ సమస్య సమసిపోవు నన్నది. 102 గోత్రాలలోని వృద్ధులు కన్యకతో అగ్ని ప్రవేశమొనర్చుటకై సిద్ధపడిరి. 612 గోత్రాల వారు పారి పోయిరి. అగ్నిలో దూకి **ఆత్మార్పణ** చేసికొన్నది కన్య. ఆరోజే **మాఘ శుద్ధ విదియ.** ఆమె విశ్వరూపము జూపినది. నాడే, రాజు మరణించినాడు. ఒక తార రాలిపోయినది. కన్యక మరణింప నొక తార గగనమెక్కినది. ఆమెతో కూడి భస్మమైనవైశ్యులు, భవునిలో కలసిరి. విష్ణువర్ధన మహారాజు కుమారుడగు రాజ రాజ నరేంద్రుడే, తండ్రికి దహన సంస్కారములు చేసి, రాణి రత్నాంగితో రాజమహేంద్రవరము రాజధానిగా జేసికొని చక్కని పరిపాలన చేసి, ఆది కవి నన్నయ భట్టారకునిచే ఆంధ్రమహాభారతమునకు శ్రీకారము చుట్టించి, "జయము" ను వెలుగులోనికి తెచ్చినాడు.రాజ రాజు, కన్యక యన్న విరూపాక్షుని, వైశ్య ల యువరాజుగ ప్రకటించినాడు. చతుర్దశ భువనములకు మహారాజ్ఞియైన శ్రీవాసవీ కన్యకాదేవి పట్టాభిషేకము భాస్కరాచార్యుల వారి ఆధ్వర్యవములో, వేద విహితముగ జరిపించిరి. ఆమె చింతామణి పీఠముపై ప్రతిష్ఠ చేయబడి, దివ్య కాంతులను విరజిమ్ముచుండగా, ఆమెయే ప్రత్యక్షమై సోదరునకు అభేధ్య ఖడ్గమును ప్రసాదించినది. యువరాజును భద్రగజముపై యూరేగించిరి. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి, ఆర్య వైశ్యకుల దేవతయై 102 గోత్రముల వారి పూజలనందు కొనుచు, వారికి సమస్త భోగభాగ్యములను, ఆయురారోగ్యములను, ముక్తిని ప్రసాదించుచున్నది.

విష్ణువర్ధనుని కుమారుడే, ఆంధ్ర సాహిత్యమును మొట్టమొదట పోషించిన రాజరాజనరేంద్రుడు. ఈ రాజుని బట్టియే, రాజమహేంద్రవరము వెలసినది. రాజరాజనరేంద్రుడే రాజమహేంద్రవరములో పట్టాభిషిక్తుడై, నన్నయభట్ట నారాయణ భట్ట,

పావులూరి మల్లనాది విద్వత్కవుల నాదరించిన వాఙ్మయపోషకుడు. రాజరాజ నరేంద్రుని ప్రార్థన సంగీకరించి నన్నయ భట్టారకుడు మహాభారమునకు శ్రీకారము చుట్టి, ఆది సభాపర్వములు పూర్తిగాను అరణ్యపర్వములో సగముదాక ఆంధ్రీకరించెను. సంస్కృత మహాభారతమునకు జయమని పేరు.

శ్లో॥ నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్ ।

దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ॥ –

అని వ్యాస భారతములో చెప్పబడినది. మహాభారతమునకు **జయము** అను సంజ్ఞ కలదు. ఈ విషయమంతయు, "రాజమహేంద్రవరమను రాజధాని, జాయ రత్నాంగితో నేలె జయము వెలుగ" అను పద్యములో ధ్వనించుచున్నది. సంస్కృత భాషకు వాల్మీకివలె, కన్నడ భాషకు పంపమహాకవి వలె, ఆంధ్ర భాషకు నన్నయ భట్టారకుడు, ఆదికవి. సంస్కృతములో వాల్మీకి రామాయణము వలెనే తెలుగులో నన్నయ భారతము ఆది కావ్యము.

నేడు కన్యకాపరమేశ్వరి, వైశ్యులచే దేవతగా పూజింపబడుచున్నది. కాని, ఈ అమ్మవారు, వైశ్యకులమునకే పరిమతము కాదు. కన్యకాపరమేశ్వరిని, అన్ని కులముల వారు సేవించి తరింపవచ్చును. అందువలననే, "విశ్వమునకు మహారాజ్ఞి వేదమాత.

వాసవీ కన్యకాదేవి పరమునొసగు ! 100అని ఈ కవి కన్యకాపరమేశ్వరీ దేవిని, విశ్వదేవతగా దర్శించి, వేదమాతగా వర్ణించినారు. ఆకొండి విశ్వనాథం గారు, పెనుగొండలో మండల దీక్ష చేపట్టి, తీవ్రతర తపమాచరించి, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ వ్రత కల్పమును రచించి, 2005 లోనే ప్రచురించి, పంచినారు. అందు కథ కూడ కలదు.

కన్యకాపరమేశ్వరీ జీవితమును గూర్చి శ్రీదోమా వేంకటస్వామిగుప్త మహాకవి కన్యకాపురాణము – అను పేరుతో బృహత్ కావ్యము రచించినారు. పెద్ద పెద్ద గ్రంథములు పఠింప లేనివారికి భగవద్భక్తిని ప్రభోధించుటకై తెలుగు వాఙ్మయములో శతకము లుద్భవించినవి. అట్లే ఈ వాసవీ కన్యకాపరమేశ్వరీ శతకము కూడ, కన్యకా పరమేశ్వరీ సంపూర్ణ జీవిత చరిత్ర సులభ శైలిలో ప్రతిపాదించి, భగవద్భక్తిని బోధించుచున్నది.

విశ్వనాథం గారు, ఈ శతకముననే, "శ్రీ వాసవీ నమోస్తుతే" అను మకుటముతో సంస్కృత భాషలో ఒక చక్కటి అష్టకము రచించినారు. ఈ అష్టకములో కూడ కన్యకాపరమేశ్వరి, ఆదిశక్తియని, పరాశక్తి యని, మహాశక్తి యని, జగన్మాతయని, మణిద్వీప నిలయయని, అమ్మవారితో అభేదమున వర్ణించినారు. ఈ అష్టకము, ఈ శతకము నకనుబంధముగా జేర్పబడినది. ఈ శతకమును అష్టకమును వైశ్యులేకాక సమస్త జనులు పఠించి, శ్రీ వాసవీ కన్యక కరుణా కటాక్ష వీక్షణములకు పాత్రులై తరింతురు గాక.

...శ్రీమత్పరమేశ్వరార్పణ మస్తు...

డా॥ ఆకొండి విశ్వనాథ విరచిత **కన్యకా పరమేశ్వరీ శతకము**

శ్రీ గణేశుని ప్రార్థించి, సిరిని దలచి,
వాసవీ శతకంబునే వ్రాయుచుంటి !
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 1

ఆర్య వైశ్యకులోద్భవీ ! అమల వమ్మ !
విశ్వజనని ! సుభాషిణీ ! విమల వమ్మ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 2

కోర్కెలీదేర్చు మా పెనుగొండ తల్లి !
విష్ణువర్ధన మర్దనీ ! వీర వల్లి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 3

పుడమి కుసుమాంబ పుత్రివై పూజలందు
విష్ణు సోదరి ! ఈశ్వరీ ! విజయ వందు !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 4

హేమ భూషణ భూషితా ! హైమ వీవ !
భాస్క రాచార్య తోషిణీ ! పరము నీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 5

కుయి బృహచ్ఛిల యను పెనుగొండ లోన,
వెలసి నావమ్మ వైష్ణవీ ! విద్రుమాభ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 6

కోర్కె లీడేర్చు పెనుగొండ కోమలాంగి !
కన్యకా ! కోరి సేవింతు కాంచనాంగి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 7

సకల సద్భక్త హృదయ వాంఛా ప్రదాత్రి
ప్రణవ గాత్రి ! శ్రుతి సుగాత్రి ! ప్రణుత ధాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 8

వేద వేదాంత వర్ణిత విపులగాత్రి !
స్మృతి పురాణాగమాది సత్కృతి సుగాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 9

శ్రీ త్రిభువనైక సౌందర్య సీమ వీవ !
శీల సంరక్ష జేసెడి శ్రీవి నీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 10

ఇలను సౌశీల్య మహిమను తెలిపినావ !
అగ్ని నే పునీతను జేసి యలరి నావ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 11

కలియుగపు ధర్మదేవతా ! కాలహంత్రి !
భక్త సంరక్ష కారక భవ్య గాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 12

దుష్ట శిక్షణ చేసిన దుర్గవీవ !
శిష్ట రక్షణ చేసెడి సిరివి నీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 13

సర్వ వేదాంత సంవేద్య సత్యమీవ !
వేద వేదాంత వర్ణిత నాద మీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 14

రాజ రాజేశ్వరీ దేవి ! రాజ్యలక్ష్మి !
దక్ష యజ్ఞ విధ్వంసినీ ! దక్షలక్ష్మి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 15

మాతృ కావర్ణ రూపిణీ ! మాతవమ్మ !
వీర మాతా వియత్ప్రసూ ! ధీరవమ్మ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 16

జన్మ మృత్యు జరాతప్త జన విరామ !
సామ గాన ప్రియా ! సరసాళి రామ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 17

మృత్యుదారు కుఠారికా ! మృదులవమ్మ !
శాశ్వతైశ్వర్య దాయినీ ! శాంతి వమ్మ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 18

సవ్య దక్షిణసేవితా ! సారసాక్షి !
నిత్య చైతన్య రూపిణీ ! నీరజాక్షి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 19

శంకరార్ధాంగ సౌందర్య సరసహార !
స్థూల ముక్తాఫలోదార సుమ విహార !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 20

కన్యకా ! ధర్మ దేవతా ! ధన్య చరిత !
శరణు వేడెద, రక్షించు శాంతి వనిత !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 21

కంస సంహార కారక కారిణీవ !
దుష్ట రాక్షస సంహార ధూప మీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 22

సిరివి శ్రీకృష్ణ సోదరీ ! శ్రీవి నీవ !
వాంఛి తార్థ ప్రదాత్రివి ! వంద్య వీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 23

నామ పారాయణ ప్రీత నాద మీవ !
బ్రహ్మ చారిణీ ! మంత్ర నివాస వీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 24

సర్వ శత్రు వినాశినీ ! స్వర్ణ గర్భ !
శ్రీ కటాక్ష ప్రదాయినీ ! సిద్ధి గర్భ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 25

భుక్తి ముక్తి ప్రదాత్రివి ! పూర్ణ వీవ !
సర్వ సౌభాగ్య జనయిత్రి, సర్వమీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 26

వేద వేదాంత వర్ణిత వేదివీవ !
శంఖ చక్ర గదాహస్త, సత్య మీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 27

విష్ణు వక్ష స్థలారూఢ విద్యవీవ !
బ్రహ్మ ముఖమున కీర్తించు బ్రాహ్మివీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 28

కృత యుగంబున శుంభాది దితిజహంత్రి
త్రేత జమదగ్ని పత్నివై ధీర వైతి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 29

ద్వాపరంబున కృష్ణ సోదరివి నీవ !
కలియుగాన కన్యకవైతి, కరుణ జూప !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 30

గృహ వితర్ది శోభాకరీ ! కాంతివీవ !
అనఘ సోదరి ! శ్రీకరీ ! అంబ వీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 31

భక్త నయన వశంకరీ ! భాగ్యధాత్రి !
భక్తి నర్చింపగా నిచ్చు ముక్తి దాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 32

పూర్ణకరుణాంతరంగ, ప్రపూర్ణ ధిషణ !
సుజనహిత వరదాయినీ ! భుజగ వేణి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 33

వైశ్య సత్కుల క్షీరాబ్ధి దృశ్యజాత !
పతిత పావని కన్యకా ! భాగ్యధాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 34

అందమంతయు నీయందె, అమరి యుండె !
దంత కాంతులు, చాంద్రిని తరుముచుండె !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 35

సూర్యకాంతులు నినుజూచి స్రుక్కుచుండె !
రంగు రూపులు ప్రకృతికే రంగమాయె !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 36

సుగుణసాంద్ర, లలిత నుత సుచరిత నిధి !
ధర్మ సఖి! చంద్రముఖి ! శుభ కర్మ సుముఖి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 37

కన్య ! శుంభ నిశుంభాది ఖలుల గూల్చి
చండ మహిషాసురాదుల చంపినావ !
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 38

వాసవీ కన్యకాదేవి వ్రతము జేసి
సురధుడాయె రాజు, సమాధి సుమతి యయ్యె 39

వనము కోరినట్టి సమాధి పరము తలప !
వాని వంశమే కైవల్య పధమునొందె !! 40

కన్యక ! సమాధి భక్తికి కరుణ కలిగి,
కలిని, శ్రేష్ఠిగ పెనుగొండ గడ్డ బుట్టు !! 41

అంత నీ పుత్రి నై పుట్టి యాదరింతు,
మీ కులము నుద్ధరింతును మేలు జరుగు !!42
శిష్ట రక్షణ జేతును దుష్ట శిక్ష !!
త్యాగ మూర్తులౌ వైశ్యులందరికి రక్ష !! 43
జగతి, ముక్తినిడుదు, వైశ్య జాతి మేలు
కోరి దుష్ట శిక్షణజేతు కోర్కెమీర !! 44
కన్య పలుకులువిని నంత కరము మోడ్చె !
పుడమి పులకించె, వారలు పూజ్యులైరి ! 45
భువి సమాధి సఫలుడయి పుడమియందు
పుట్టెను కుసుమ శ్రేష్ఠిగ పూజ్యుడగుచు !!46
భువిని కైలాస గిరియందు పూజ్యులైన
వైశ్య దంపతులు గలరు, వంద్యులగుచు 47
సోమ కాంత పత్ని సుశీల సుతులు నూట
యిద్దరె అయోనిజల్ పుట్టిరెలమి తోడ. 48
శ్రేష్ఠి కారువందల మించి శిశువులుద్భ
వించిరధ్వర శిఖి నుండి ప్రేమ పంచ ! 49
సోమకాంత సతి సుశీల సుతను కనగ
కీర్తి కాంత పేరున పెంచ కేలు నొసగె !50
కీర్తి కాంతకు విద్య సత్కీర్తి నొసగె !
అంద చందాలు మురిసెనే యామె చెంత !! 51
కోకిల చినబోయెను కీర్తి కూజితమున
హంసతడబడెనక్కాంత యడుగుజూచి ! 52
చెంగుచెంగున గెంతుచు చెలుల గలసి
నాటలాడుచు జలకాల పాటతేలె ! 53
పూలు మురిసె, తేనె కురిసె, చేలు విరిసె !
ప్రకృతి పరవశించె, శిరసు వంచె రతియు !! 54
పూలు కోసి, కొప్పున నుంచి, వాలు చూపు
కీర్తి వయ్యారమును జూచి కేకులాడె ! 55
వేటకై వచ్చి, వనమందు వెలదిఁ జూచి
నట్టిగంధర్వుడామెను పట్టబోయె !! 56
చిత్రకంఠ ! గంధర్వుడా ! చెయిదమేమి ?
మంచి నడవడి మేలయ్య యెంచిచూడ !57
రాజ ! దైవాంశ సంభూతు రాలనయ్య !
అయ్య ! కామింప వలదయ్య ! జియ్యవయ్య !! 58
ఎన్ని రీతుల బోధింప నన్ని వినక
కనుచు కామాంధుడై జేరె కాంక్ష కల్గి !! 59
దుర్మదాంధుని శపియించె, దుష్టుడిపుడె
విష్ణువర్ధనునిగ పృధ్వి వెలయునంచు !! 60
చిత్రకంఠు డలిగినంత ! చిత్తమంత
క్రోధ పూరితంబాయె, ముక్కోపి యగుచు !61
వైశ్యులంత తిరస్కరింపగ నతండు
వారు పుడమి పుట్టుదురని పలికినాడు !!62
కీర్తి పెనుగొండలో పుట్ట కేలుపట్టు
వాడ ననుచు శాపంబీయ పలికెనామె ! 63
నన్ను పెండ్లాడ దలచిన నిన్ను నేను
చంపెదనను కీర్తి పలుకు జగతి వినియె !!64
ధరణిలో భుజ బలమంత తప్పకుండ
చూపు వాడనని పలికె సొగసు చూసి !! 65
శీల మహిమ చూచెదవీవు బేలవగుచు
గర్వమంతయును మదాంధ !! ఖర్వమౌను !! 66
శాప, ప్రతి శాపములు దైవ శాసనమున
జరుగ, భువిలోన పుట్టిరి జగతి నేల !! 67
అదియె రాజమహేంద్రవరాఖ్య నెనరు
చంద్ర వంశజ నగరి ! ముచ్చటల మురియు !! 68
విజయుడను రాజు పాలించు వేదియదియ
అతనికి చిత్రకంఠుడే యవతరించె !! 69
అతడె విష్ణువర్ధన నాముడగుచు పెరిగి
తండ్రి తదుపరి రాజుగ ధరణి నేలె ! 70
భుజ బలముజూపి పుడమిలో గజ బలాన
దండ యాత్రలు చేయుచు ధరణి నేలు !!71
రాజ రాజనరేంద్రుని రాజు జేసి
తండ్రి దిగ్విజయ మొనర్ప తరలినాడు !!72
దిగ్విజయ యాత్ర జేసియు తిరికి వచ్చు
చు నొక వనములో విశ్రమించుచు తలంచె !! 73

ఏమిటీ నందనోద్యాన రామణీయ
కంబనుచు దాని శోభను గాంచె విభుడు !74
ప్రకృతి యందచందాలకు పరవశించి
అటవసించి మురిసినాడె యవని ధవుడు !! 75
దివ్య సౌందర్య రాశియౌ నవ్య కన్య
నచట చూచి మోహించి రాజబలజేరె !! 76
రాజు మోహము గమనించి రామ వెడలి
నగరమును జేరి తెలిపెనే రాజు మనము77
కుసుమ కన్యక యనివిని కూర్మి పేర్మి
మనముదెలుప, శ్రేష్ఠిదరికి మంత్రి నంపె !! 78
మంత్రి, శ్రేష్ఠితో తెలిపెను, మంచి జరుగు
రాజునకు కన్యక నొసంగి రాణిజేయ !! 79
భాస్కరాచార్య వర్యుల భక్తి గొలిచి
బాంధవాళిని సంప్రదింపవలయుననె !! 80
మంత్రి వలననిది వినగ మదము పెరుగ
భుజ బలాన నోడించెద పోరిపట్ట !! 81
శక్తి నారాధనము సేయు సద్గుణవతి
కన్య కన్నియగ బ్రతుకు కాంక్ష తెలిపె !!82
వినిన వైశ్యులు, యుద్ధమే వేదికాగ
సోదరిని రక్ష జేతుము వాదమేల ? 83
యుద్ధమొనరింతు మనుమాట యోధులనగ,
వినిన కన్యక వలదంచు వేడు కొనియె !!84
రక్త పాతమేలను సోదర వరులార !
రెండు పక్షాల వీరులు నిండుకొనరె !! 85
హింస వలదు, నా కొఱకు నహింస మేలు !
మీరు, నాకై మరణమొంద మేలు కాదు !!86
నేనె అగ్నిప్రవేశింప తానె పోవు
సమసి పోవు సమస్యయు సత్యమిదియ !!87
నూట రెండు గోత్రములందు నున్న వృద్ధు
లంత కన్యతో వెడల ప్రయాణమైరి !! 88
పారిపోయి రార్నూరుల యారు రెండ్ల
వైశ్యులెల్ల బ్రతుకు తీపి వలన గాదె !! 89
ఆత్మ బలిదాన దీక్షతో నగ్ని దూకె
కన్య చల్లబడియె వృద్ధ జనము దూక !! 90
కన్య విశ్వరూపము జూపి కామకుడగు
రాజు తలవేయి ముక్కలౌ రోజు నేడు 91
మాఘ శుద్ధ విదియ నాటి మహిమ వినగ
రాజు మరణించె నొకతార రాలిపోయె !!92
కన్య మరణింప నొకతార గగనమెక్కె
కన్య ఆత్మార్పణ దినాన ధన్యయయ్యె !! 93
కన్య కాజ్ఞతో వారల కాయములను
భస్మ మొనరింప, వైశ్యులు భవుని జేరె !!94
వాసవీ కన్యక జ్యోతి పరము జేరె !
కన్య వలన వైశ్యవరులు ధన్యులైరి !! 95
రాజ రాజనరేంద్రుడే రాజునకును
దహన సంస్కారములు జేసె తనయ విధిని !! 96
రాజమాహేంద్ర వరమను రాజధాని,
జాయ రత్నాంగి తో నేలె 'జయము' వెలుగ !! 97
రాజు పెనుగొండ జేరియు, రక్తి కన్య
సోదరుడగు విరూపాక్ష శూరు గలసె !! 98
కన్యదలచి, శిరమువంచి, కన్య అన్న
వైశ్యుల యువరాజని పల్కి భక్తిజరిపె !! 99
విశ్వమునకు మహారాజ్ఞి వేదమాత
వాసవీ కన్యకాదేవి పరమునొసగు 100
రాజరాజ నరేంద్రుడే రక్తి తోడ
ఆమె పట్టాభిషేకంబునచట జరిపె !! 101
అంత, కన్యదర్శనమిచ్చి చెంత నిలిచి
భ్రాతకునభేద్య ఖడ్గంబు భక్తి నొసగె !! 102
భద్ర గజముపై నూరేగె భద్రుడగుచు
నా విరూపాక్ష యువరాజు నాటి నుండి !! 103
ఆర్య వైశ్యుల దేవతయై వెలింగె
కన్యకాపరమేశ్వరీ కాంత భువిని !! 104
వైశ్య కులదేవతామూర్తివై వెలసిన
కన్యకాపరమేశ్వరీ కరముమోడ్తు !! 105

రత్నమాణిక్య భూషిత రాజ్ఞివీవు
అష్ట సిద్ధి ప్రదాయినీ ! అభయ వీవు !!106
నిత్య మంగళరూపిణీ ! సత్యమీవ !
సర్వమంగళ మంగళా ! సర్వమీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 107

సర్వ రక్షా స్వరూపిణీ ! శాంతివీవ !
ముక్తి కామ్యార్థ సిద్ధిదా ! మోక్షమీవ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 108

సర్వభూత హితప్రదా ! శంభుపుత్రి
సర్వయంత్రాధి నాయికా ! శాస్త్రగాత్రి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 109

భక్తిగన్నప్ప దలపంగ భారతప్ప !
ముక్తిపొందును కన్యకా మోదమొప్ప !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 110

పద్మకోటినిభావనా ! ప్రాణరూప !!
పద్మ కేసర మందిరా ! భావనీయ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 111

అగ్ని కోటి భయంకరీ ! అభవ జనని !
సూర్యకోటి ప్రచండికా ! శౌర్యరూప !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 112

కోన సీమను కాత్రేని కోనవాడ !
కూర్మి వాసవీ కన్యకన్ గొలిచినాడ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 113
అవని నాకొండి విశ్వనాథాఖ్య వాడ !
వాసవీ శతకంబునే వ్రాసినాడ !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 114
సర్వజిత్తు వైశాఖ దశమి జయంతి
విశ్వనాథుడాకొండి, దేవికిడెనుకృతి !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 115
కన్య కాపరమేశ్వరీ కావ్య పఠన
నాయురారోగ్య భోగ భాగ్యాలనందు !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 116
మంగళము వాసవీ కన్య ! మంగళమ్ము !!
మంగళము పరమేశ్వరీ ! మంగళమ్ము !!
కేలు మోడ్చెద వాసవీ ! కీర పాణి !
కన్యకాపరమేశ్వరీ ! కావుమమ్మ !! 117

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవ్యష్టకము

శ్రీ కన్యా,కన్యకాంబా త్వం,
కన్యకాపరమేశ్వరీ !
మహామాయా మహా శక్తిః
శ్రీవాసవినమోస్తుతే !! 118
మహా గిరి పురీ గేహే,
సర్వలోక శుభప్రదే !
కుసుమార్యసుతే మాతః,
శ్రీ వాసవి, నమోస్తుతే !! 119
ఆది శక్తిః పరాశక్తిః
జగన్మాతా జగన్మయీ !
జ్వాలాత్వం జ్వాలినీ దేవీ !
శ్రీ వాసవి నమోస్తుతే !! 120
మణిద్వీపాది వాస్తవ్యా,

విశ్వవిశ్వంభరాత్మికా !
సర్వాంతర్యామినీ మాతా,
శ్రీ వాసవి నమోస్తుతే !! 121
కన్యాచానన్య సామాన్యా,
మాన్యా ధన్యా మహాసనా
ఆర్యా ! శ్యామా ! సతీసౌమ్యా,
శ్రీ వాసవి నమోస్తుతే !! 122
చిదానందే చిదాధారే,
చిదాకాశే చిదాలయే !
చింతామణి మహాపీఠే,
శ్రీ వాసవి నమోస్తుతే !! 123
అచింత్యరూప ధారిణీ !
ఘనాఘ సంఘనాశినీ !
మహా ప్రమోద దాయినీ,
శ్రీ వాసవి నమోస్తుతే !! 124
జయన్తీ మంగళా కాళీ,
సర్వలోక వశంకరీ !
భక్తి ముక్తి ప్రదాసిత్వం
శ్రీ వాసవి నమోస్తుతే !! 125

ఫలశ్రుతి

శ్రీ విశ్వనాథ ముఖ పంకజ నిర్గతేన
కన్యాష్టకేన రసపూర్ణ సువర్ణ కేన !
కంఠ స్థితేన కలిదోష నివారణేన
లక్ష్మీ ప్రదాభవతి వాసవి కన్యకాంబా !! 126
ఆకొండి విశ్వనాధేన రచితం కన్యకాష్టకం !
మణిద్వీపే పఠన్ విందాత్,
వాసవీ దేవ్యనుగ్రహమ్ !! 127
ఆకొండి విశ్వనాథేన శ్రీకన్యకాష్టకమ్‌కృతమ్ !
యే పఠన్తిచ శృణ్వంతి
తేషాం ముక్తి పదం ధ్రువమ్ !! 128
శ్రీ మత్యై కుసుమ శ్రేష్ఠి పుత్రికాయై శుభాత్మనే !
విద్యామయ్యై వికాసాయై విశ్వాయై జయ
మంగళమ్ !! 129
విష్ణువర్ధన దుష్కామ త్యాగిన్యై శుచయై శ్రియై !
చిత్రకంఠ నిఘాదిన్యై కన్యాయై జయ మంగళమ్!
130
సిత భస్మాంగ రాగాయై
నాగ భూషా ప్రకృతయే
శ్రీకన్యా పరమేశ్వర్యై
నిత్యం భవతు మంగళమ్ !! 131

ఇతి శ్రీమదాత్రేయార్చనానన శ్యావాశ్వత్థార్షేయ ప్రవరాన్విత ఆత్రేయస గోత్ర ఆశ్వలాయన సూత్ర పవిత్ర ఋగ్వేది ఆకొండి వేంకట శాస్త్రి ప్రపౌత్ర, శంకరశాస్త్రి పౌత్ర, దుడ్డు బ్రహ్మయ్య శాస్త్రి దౌహిత్ర, శ్రీమతి సావిత్రీ సూర్యనారాయణ ద్వితీయ పుత్ర, అమరజ్యోతిః కళత్ర, విద్వత్కవిమిత్ర విద్యా విభూషణ, సువర్ణ గండపెండేర విభూషిత మకుట ధారణ కనకాభిషిక్త, నవరత్నాభిషిక్త, సహస్రాధిక గ్రంథకర్త, భారతీరత్న దర్శనాచార్య ఆకొండి విశ్వనాథ నామధేయ ప్రణీత సప్త సింధుసంహితాయామ్ "కన్యకా పరమేశ్వరీ" శతకమ్ సుసంపన్నమ్ !

స్వస్తిశ్రీః
ఓం శాంతి
శ్శాంతి
శ్శాంతిః॥

డా॥ ఆకొండి సాహిత్య పరిశోధనాత్మక రచనల నుండి కొన్ని రసజ్ఞులకు..

దేశభాషలలోన తియ్యటి భాష! తెల్గుతేజమ్మునే తెల్పెడి భాష!
దేశ సంస్కృతి దెల్ప దీటైన భాష! దివ్యతత్త్వమ్మునే దిద్దెడి భాష!
కాశినే మరపించి కవ్వించు భాష! కైవల్యపదమిచ్చు కవనీయ భాష!
దేశాన తరువోజ దీవించు భాష! తెలుగు వెల్గుల నింపదే తెల్గు భాష!!

నన్నయార్యుడు భారతంబున నాటె సూక్తులు తెల్గులో
అన్నతిక్కన యాజి బ్రహ్మగ నద్దె నానుడి తెల్గులో
ఎన్న నెఱ్ఱన గ్రంథ బంధము నెంచి పల్కెను తెల్గులో
చిన్నసూరియు నీతి చంద్రిక చిందు లేసెను తెల్గులో!!

తెల్గు తల్లికి పుట్టినాడవు తెల్గు భాషను పెంచుమా!
తెల్గువాడవు దేశమందున తెల్గు సంస్కృతి పంచుమా!
తెల్గు బిడ్డలు నేర్చునట్లుగ తెల్గు మాటలు తెల్పుమా!
తెల్గువారలు తెల్గులోననె తెల్పునట్లుగ దిద్దుమా!!

తిర్పతి కవులు చేసిరి తెలుగుసేవ!
తీర్చె శ్రీశ్రీ, సినారెలు తెలుగు ఋణము!
తెలుగు గానాన వినిపించె తెలుగు లెంక!
విశ్వనాథ వేయి కృతుల వెలిగె తెలుగు!

పద్య కవిత కెపుడు పట్టాభిషేకంబు !
పద్య కవిత పల్కి పరవశింతు !
పద్య కవిత యన్న పరమాన్నతుల్యంబు !!
పద్య విద్య కిడుదు వందనములు!

ఆంగ్ల భాషలో చదువేల ఆది నుండి
పది వరకు తెల్గులో నేర్వ, పర్వమదియె !
తెలుగు బిడ్డలేయాంగ్లాన పలుకు చుండి,
తెలుగు రాదన నేడ్వదే తెలుగు తల్లి !

కాట్రేని కోన నుమతో
కాట్రేడౌ యీశ్వరుండు, కనికేశ్వరుడై
వట్రిల్ల క్షేత్ర పంచక
కాట్రేనియు మోక్ష భూమి, కనికతపముచే!!

కనిక లింగేశ ! కళ్యాణ, కార్తికేయ,
కాటిరాయ్డు మావూళ్ళమ్మ కనకదుర్గ
వెలయ, కాట్రేని కోనముక్తులను చేయు
పంచక క్షేత్రముగ ధన్య, భారతమున !!

చేతులారంగ వతిని పూజింప వలయు !
నోరు నొవ్వంగ సతికీర్తి నుడువ వలయు !
ధరణిc దాంపత్య ధర్మంబు నెఱవ వలయు !
పుట్టి పురుషార్థ సిద్ధినే పొందవలయు !!
జ్యోతిర్విశ్వాకొండీ !
ఆతత శుభములు కలుగ శతాధిక రచనల్
మీతో వ్రాయించె గిరిజ !
మాతో వ్రాయించె వేయి, మంగళగౌరీ !!
నీటిపై నౌక యెట్లేగు, నీవు నటులె
నీటి వంటి ధనము పైన నేగ వలయు !
కాని, నీలోన నది రాగ మున్గి పోవు !
నిజము తెలిసి మనలు వాడె నీలగళుడు !!

నీ।। విశ్వనాథుడ నేను, విశ్వనాథుడ వీవు
పేరులో భేదంబు వెలయు నొక్కో!
జ్యోతిరీశుడ నేను, జ్యోతిరీశుడ వీవు
దేహంబులో వాసి తెలియునొక్కో!
కొమరు లిద్దఱునాకు, కొమరులిద్దరు నీకు
కన్నబిడ్డల వాసి గాంతుమొక్కో!
నీళ్ళు మోయుడు నేను, నీళ్ళు మోయుడువీవు
కష్టంబులో వాసి గాంతు మొక్కో!

గీ।। ఏను జీవాత్మ పరమాత్మ వీవుచూడ, దేహ భేదంబు జూవట్టు - దేహి భేద
మఱయ, యద్వైతమందుననమరునొక్కో! కాన,నాశ్రుతినీశ్రుతి గలయదొక్కో!
నదుల జలములు జలధిలో కలియునట్లు, విశ్వనాథ సుకవినాథ! విశ్వనాథ!!

ఎఱ్ఱన్న పీఠ సంస్థాపకులు డా।। ఆకొండి విశ్వనాథం వారికి, అద్దంకి సృజన సాహితీ సంస్థ వారొసంగిన ఎఱ్ఱన సాహితీ పురస్కార సదస్సులో, పద్యసారస్వత పరిషత్ అధ్యక్షులు "పద్యభారతి" శ్రీ చదలవాడ లక్ష్మీనరసింహారావు కులపతులు, "అభినుతాకొండి వంశదుగ్ధాబ్ధి చంద్ర!..**సింహ కంకణ రత్న భూషిత నమోస్తు.**"..అంటూ నుతించిన పద్యరత్నాల నుండి సాహితీ రిరంసువుల కోసం మచ్చునకొక్కటి..

నీ।। ఎఱ్ఱన్న పీఠమ్ము నెవ్వాడు వెలయించి
వంగవోల్ సాహితీ ప్రతిభ గాంచె,
ఎఱ్ఱన స్తూపమ్ము నెవ్వాడు గుడ్లూరు
నీలకంఠేశుని మ్రోల నిలిపె,
ఎఱ్ఱన్న రచనల నెవ్వాడు శోధించి
సుందర వ్యాఖ్యాన శోభ గూర్చె
ఎఱ్ఱన్న శుభవాణి నెవ్వాడు నన్నయ
దివ్యాంశ ఫలమని తేట పరచె

గీ।। అతడె,"ఆకొండి" వంశాబ్ధి కమ్యుతకరుడు,
విశ్వనాథుండు, విద్వత్కవీశ్వరుండు,
గండపెండేర భూషితోద్దండ విభుడు
నాతడెఱ్ఱన సత్కృతి నందుకొనుట
సకల సాహితీ జగతికే సమ్ముదమ్ము!
-- కులపతి చదలవాడ లక్ష్మీనరసింహారావు.

వేదకాలంలోనే వెలుగుచూసిన తెలుగు వారి భాష : డా. ఆకొండి

సంస్కృత భాషలో గల వైదిక లౌకిక భాషలే ప్రాచీనములనే అభిప్రాయం, నేటి వరకు ఉంది. నిజానికి, తెలుగు భాష తెలుగు సంస్కృతి, తెలుగు జాతి వేదకాలంలోనే వెలుగుచూసినట్లు, ఈ గ్రంధంలో సోదాహరణంగా శ్రీవారు వివరించారు ద్రావిడ భాషా శాస్త్రజ్ఞులు, సాహితీరిరంసువులు, శ్రీవారి రచనలోని విషయాల్ని నిష్పక్షపాతంగా పరిశీలిస్తే, ఇవి సత్యమనే అంగీకరిస్తారు.

మూల తెలుగు (Proto Telugu) మూల ద్రావిడ భాష ఊహాజనితం కాదు. ఋగ్వేద మంత్రాలను విశ్లేషిస్తే స్పష్టమౌతుంది! వేదాలు కూడ, వెలుగులోకి వచ్చింది. తెలుగు నేల పైనే! అది కూడ గోదావరీ తీరంలోనేనని శ్రీవారు నిరూపించారు. యజ్ఞయాగాది క్రతువులు నేటికీ జరుగుతున్న ప్రాంతం సప్తగోదావరీ తీరంలోనే. వేదార్థాలు చెప్పిన పండితులు వసించిన ప్రాంతము గోదావరీ తీరమేనన్నది నిజం! నాడు, దక్షప్రజాపతి యజ్ఞం చేసిన పుణ్యధాత్రి ద్రాక్షారం, నేటికీ ప్రత్యక్ష సాక్షిగా ఉంది. తెలుగు భాష ఏనాటి నుండో ఉన్నప్పటికి, రెండువేల సంవత్సరాల నుండి ఈ కలిలో వెలుగు చూసినట్లు లభించిన శిలాతామ్ర శాసనాలను బట్టి తెలుస్తోంది. 269 శాసనాలు లభించినా, 187 శాసనాల్లో కొన్ని భాగాలు మినహా, తెలుగులోనే ఉన్నాయి. ఇవన్నీ శాసన ప్రబంధాలే! పూర్వాపర సంబంధాల్ని తెలియజేసేవి – ఈ శాసన ప్రబంధాలు. 6వ శతాబ్దం నాటి కలమళ్ళ శాసనం, ఎఱ్ఱగుడిపాడు శాసనాలు తెలుగు ప్రబంధాలే! క్రీస్తు పూర్వం నాటి శాసనాల్లో కూడ తెలుగు పదాలున్నాయి. క్రీ.శ. పూర్వం, ఆంధ్ర శాతవాహనులు కొందరు భారతదేశాన్నే పాలించి, శకసేననువశం చేసికొని, శకనిర్దేశికులైనారు. క్రీ.శ. పూర్వం ఆంధ్రరాజులు పాలించినట్లు బౌద్ధగ్రంధాలు, పురాణాలు చెప్తున్నాయి. "లాధార్" లో దొరికిన ముహింజోదార్ఫలకాల పై గల అక్షరాలు, ద్రావిడ నాగరికతను సూచిస్తున్నాయని పురాతన వస్తు పరిశోధక శాఖ డిప్యూటీ డైరక్టర్ రామచంద్రన్ గారు చెప్పారు. అశోకుని కాలం నాటి లలిత విస్తర గ్రంధంలో దక్షిణ లిపి ఉన్నట్లున్నది అదే మూల తెలుగు లిపి కావచ్చు! అమరావతీ స్థూపం పై "నాగబు" – అనే తెలుగు పదం ఉంది. క్రీ.పూ. 4వ శతాబ్దివాడైన భరతుడు, తన నాట్య శాస్త్రంలో ఆంధ్ర భాష ఉన్నట్లు వ్రాశాడు. ఆంధ్ర జాతి కూడ ఉన్నట్లు తెలియజేసాడు. ఆది కావ్యం వాల్మీకంలోనే ఆంధ్ర జాతి, ఆంధ్ర భాష ఉన్నట్లుంది. "ఆంధ్రాంశ్చ" – రామా. కి.కాం. 41–12 శ్లోకం. త్రేతాయుగం నాటికే ఆంధ్ర జాతి భాషా సంస్కృతులున్నట్లు రామాయణమే సాక్ష్యము. చాణూరుడు – ఆంధ్రుడని భాగవతం వల్ల తెలుస్తోంది. ద్వాపరంలో అవతరించిన శ్రీకృష్ణుడు, చాణూరుడను పేరుగల ఆంధ్రమల్ల యోధుని సంహరించినట్లు మహాభారతం వల్ల స్పష్టమౌతోంది." చాణూరాంధ్ర నిషూదనః– విష్ణుసహస్రనామస్తోత్రం 825 వ నామం, 101 శ్లో.

ఋగ్వేదకాలంలో అగ్నిని ఆరాధించే వారు ద్రావిణులుగా పిలువబడినట్లు ఋగ్వేద మంత్రాల వల్ల తెలుస్తోంది. ద్రవిణమంటే అగ్ని. హవిస్సును ఇచ్చేవాడు అగ్ని. హవిర్దాత ద్రావిణుడే / ద్రావిడుడే. ద్రవిణమని హవిస్సునకు పేరు. హవిస్సు – అన్నమే! దీన్నే "అంధ" – అని మూల తెలుగు భాషలో అంటారు. దీన్నే సంస్కృతం చేసి అంధస్సు. అన్నారు. భూసురుడైన విశ్వామిత్ర మహర్షి, యయాతి కుమార్తె మాధవిని వివాహమాడి, నూర్గురు పుత్రుల్ని పొందాడు. వారిలో పెద్దవాడే అష్టకుడు. తన కుమారులలో కొందరిని

పిలిచాడు. హవిర్దాతలగు ఆంధ్రులుకండు – అని విశ్వామిత్రుడు పిలిచిన తన పుత్రుల్ని దీవించాడు. కొందరు వైశ్వామిత్రులు దస్యులు కూడ అయ్యారు! అని ఋగ్వేదంలోని ఐతరేయ బ్రాహ్మణాన్ని బట్టి తెలుస్తోంది. ఇది విశ్వామిత్రుని శాపం మాత్రం కాదు. అలా అని కొందరు భ్రమపడి మరోలా అర్థం చెప్పారు. అన్నాన్ని వృద్ధిపొందించి, యజ్ఞయాగాది క్రతువులు చేయుడనేది, మహర్షి దీవెన. "ఏతే ఆంధ్రాః ఇత్యుదన్త్యాబహవో భవన్తి!

వైశ్వామిత్రా దస్యూనాం భూయిష్ఠాః – అని శునశ్శేపుని కథ.

ఇది ఋగ్వేదంలోనిది కనుక, నాటి కాలంలో ఆంధ్రులున్నట్లు, వారు అన్నాన్ని ఉత్పత్తి, చేసి ఆంధ్రులైనట్లు, వారున్న ప్రాంతమే ఆంధ్ర ప్రాంతంగా పిలువబడినట్లు తెలుస్తోంది. "అగ్నిం ద్రావిణో దసమాహేతి, ఋత్విజోఽత్ర ద్రవిణో దసఉచ్యన్తే" – అని వేదాంగమగు నిరుక్తంలో యాస్కమహర్షి చెప్పారు. మూల ద్రావిడ పదం దవ్/ద్రవ్ – ఇల – ద్రవిల/ద్రవిడ/ రసవంతమైన భూమిగ చేయువారే ద్రావిడులు.

హవిర్దాతలగు వీరే ద్రావిడులుగా/అంధకులుగా/ఆర్యకులుగా/ఆర్యులుగా వేదకాలంలోనే ఉన్నారు. క్రీ.పూ. మూడు వేల సంవత్సరాల నాటి, భాష ఇలమైట్. ఇలమ్ – భాషలో గల 'ఇల' పదం మన తెలుగు పదమే! సుమేరియన్ భాషలో కూడ మూల తెలుగు పదాలు ఉన్నాయి. మన పూర్వీకులైన తెలుగు వారే, అనేక ప్రాంతాలకు వెళ్ళి మన భాషా సంస్కృతులను విస్తరింపజేసారు. తెలుగు నేల పై పుట్టిన తెలుగు వారే ప్రపంచ దేశాలకు వలస వెళ్ళి, మరల కొందరు మాత్రమే వెనక్కురావటం జరిగి ఉండవచ్చు!

అరక దున్ను అరకాడు (కర్షకుడు) లే ఆరకులుగాను/ఆర్యులుగాను పిలువబడి నారు. ఆర్ – మూల ద్రావిడ పదం! అరకాడులే ఆర్యకులు/ఆర్యులుగా పిలువబడ్డారు. వీరే అగ్న్యారాధకులై భారతులని పిలువబడినట్లు, వారే ఆంధ్రులని శ్రీవారు చెప్పారు. వేదకాలంలోనే తెలుగు భాష వెలుగు చూసినట్లు శ్రీవారు సోదాహరణంగా నిరూపించారు.

672. ద్రావిడ భాష పుట్టిల్లు తెలుగు నేల : డా. ఆకొండి

వింధ్యకు దక్షిణ దేశంలో నివసించు ద్రావిడులు, పంచ ద్రావిడులుగా ధర్మప్రదీపంలో ఉంది. ఉత్తరవాసినులు పంచగౌడులని చెప్పబడింది.

కర్ణ టాశ్చైవ తైలంగా గుర్జరా రాష్ట్రవాసినః

ఆంధ్రాశ్చ ద్రావిడాః పంచ వింధ్య దక్షిణవాసినః :– స్కాందవచనం. వీరంతా మూల తెలుగు/ద్రావిడ భాష మాట్లాడువారు. వీరు వివిధ ప్రాంతాలలో స్థిరపడటంతో, భాషలలో కొన్ని మార్పులు వచ్చాయి. వీరందరి భాష ద్రావిడ భాషయే. అదే మూల ద్రావిడ భాష వీటన్నింటికి పుట్టిల్లు తెలుగు వారి నేలకావటం విశేషం. ఇప్పటికే అంతటా మూలం తెలుగు సంస్కృతియే, నిలిచింది. వీరంతా తెలుగు నేల పై వసించినపుడు ఆర్యకులు/ ఆర్యులు గా నున్నవారే, ఉత్తర దేశాన ఆర్యులమని చెప్పికొన్నారు. ద్రావిడ భాష, వేదకాలం నుండే ఉన్నది. నాడు ద్రావిణులని పిలువబడేవారని, ఋగ్వేద మంత్రాల వల్ల తెలుస్తోంది. తెలుగు నేల పై నేటికి ద్రావిడులలో ఆర్య సోమయాజులవారున్నారు. వీరందరూ అగ్న్యారాధకులే! శంకర భగవత్పాదాలు తాము ద్రవిడ శిశువునని సౌందర్యలహరిలో చెప్పినారు. శ్లో॥ తవస్తన్యం... ద్రవిడ శిశుః...సౌం.ల. 75 శ్లోకం॥ ఇలా ఎన్నో విషయాలు చర్చించి, ద్రావిడ భాష పుట్టిల్లు తెలుగు నేలయని ద్రవిడ శిశువు శ్రీవారు వివరించారు.

హిందూ ధర్మమే సనాతనం:
హిందూధర్మరక్ష.. సర్వజగద్రక్ష - *డా॥ ఆకొండి*

ఎల్లప్పుడూ ఉండేది హిందూ ధర్మమొక్కటే! సదాతనం - సనాతనం!! తొలి మానవుని జన్మస్థలి, సనాతన సప్త సింధు గోదావరీ తీరమే! ఇచటనే తొలి పలుకులు వినపడ్డాయి. ఆ వేద భారతి వాక్కులు విని, అందలి సత్కర్మలాచరించి, భరతులుగా శ్రుతిచే పిలువబడ్డారు. అగ్నికార్యాలు చేసే వారే భరతులు. భరతులు వసించు దేశమే భారతదేశంగా, వేదకాలం నుండే వినబడుతోంది. ఈ భరతులు, సప్తసింధుతీరంలో అంటే సప్త సింధు గోదావరీ తీరంలో తొలుత పుట్టిన వారు. వీరే అరకులు కట్టి, అంధస్సునుత్పత్తి చేసిన ఆంధ్రులు. వీరును అరకాడులుగాను ఆరకులు / ఆర్యులుగా పిలువడిన ఈశ్వర పుత్రులైన భరతులు. వీరే ఋక్కులు విని, తదర్థాలను గ్రహించారు. దుష్కార్యాలను దూషించారు. వాటిని తిరస్కరించారు. మంచి పనులను ఆదరించారు. వేదధర్మాలను ఆచరింపజేయించిన వారవటం చేతనే, నాటి సప్త గోదావరీ తీరస్థులైన ద్రవిణారాధకులగు ఆర్యులు, తామే హిందువులమని సగర్వంగా చాటి చెప్పినట్లు మేరుతంత్రాది గ్రంథాల్లో గల హిందూ శబ్దాన్ని బట్టి తెలుస్తోంది.

భారతదేశమందలి, సరస్వతీ నదీ తీరమే తొలిప్రాణి జన్మస్థలియని, అదే ఆర్యుల జన్మభూమియని, దానినే ఆర్యావర్తంగా చెప్పేవారని, వారే అచట తొలుత వేదాలు విన్నారని, ఆ ఋగ్వేదకాలం నాటి ఆర్యుల తొలి నివాసం సప్త సింధు దేశమని కొందరు ధ్రువపరచారు. ఋక్కులు పుట్టిన కాలాన, సరస్వతీ నది సముద్రంలో కలియుచున్నట్లు, ఋగ్వేదమంత్రమే సాక్ష్యం. **"ఏకా చేతత్ సరస్వతీ నదీనాం శుచిర్యాతి గిరిభ్యః ఆసముద్రాత్-"** ఋక్ 7-95-2. ఇతర నదులన్నింటిలోను మిక్కిలి పవిత్రమైన సరస్వతీ నది పర్వతాల నుండి సముద్రం వరకు ప్రవహించుచున్నదని శ్రుత్యర్థం. నాటి ఆర్యులకు సముద్రం తెలిసినట్లు వారు నౌకాయానం చేసినట్లు ఋగ్వేదంలోనే ఉంది.

"రాయః సముద్రాంశ్చతురోఽస్మభ్యం సోమ విశ్వతః" - ఋక్ 9-33-6, వారు నివసించు ప్రదేశం సప్త నదులు (సింధు) ప్రవహించు సప్త సింధు దేశం. ఇదే పారశీకులు. జెండవెస్తాలో "హప్త హిందు" గా పేర్కొన్నారు. అదే హిందూ దేశంగా ఇండియాగా ప్రసిద్ధిచెందింది. ఆ సప్త సింధువే సప్త గోదావరీ సరస్వతి - అనేది సూక్ష్మ పరిశీలన వల్ల సుస్పష్టమవుతోంది. దీన్నే ఆర్యావర్తమంటారని పూర్వీకులెందరో చెప్పారు. శ్రీనాధాది కవులు వర్ణించారు. ఇదే హిందుస్తాన్! ఈ దేశం పేరుతో పిలువబడే హిందు మహాసముద్రమొక్కటే విశ్వంలో ప్రసిద్ధిగాంచింది", సత్కర్మలనాచరింపజేయించు హైందవ సంస్కృతియే, విశ్వమానవాభ్యుదయానికి ప్రతీక! శ్రీవారి నిర్విరామ భారతభారతీ వరివస్యయే పతాక!! సప్త సింధు గోదావరి సరసవతియే సత్కృతాభిషేక.

హింసయాదూయతే యశ్చ సదాచరణతత్పరః
వేద గోప్రతిమాసేవీ సహిందూ ముఖవర్ణభాక్ – వృద్ధస్మృతి
హిమాలయం సమారభ్య యావదిందు సరోవరం,
తద్దేవ నిర్మితం దేశం హిందూ స్థానం ప్రచక్షతే।। – బార్హస్పత్యం!
"హీనంచ దూషయత్యేవం హిందూ రిత్యుచ్యతే బుధైః – మేరుతంత్రం
హినస్తి తపసాపాపాన్ దైహికాన్ దుష్టమానసాన్
హేతిభిః శత్రువర్గశ్చ సహిందూరభిధీయతే – పారిజాతాపహరణ నాటకం
"ఓంకార మూలమంత్రాధ్యః పునర్జన్మధృధాశయః
గోభక్తో భారత గురుః హిందుర్హింసక దూషకః" – మాధవ దిగ్విజయం

హిన్+దు – హిందువనిరి. వీరే భరతులు , ఆర్యులు, వీరు వేద ధర్మాలను ఆచరించి, ఆచరింప జేయిస్తూ, గోసంపదను రక్షిస్తూ, హిందూ ధర్మాన్ని కాపాడుతున్నారు. ఇదే మానవాభ్యుదయానికి మూలధారం! శ్రుతి ధర్మాలనాచరించే వారంతా హిందువులే! భరత గడ్డ పై పుట్టిన ప్రతి బిడ్డ భారతుడే!! ఇండియన్! స్వచ్ఛభారతులు కలదియే స్వచ్ఛభారత్! ఇదియే ప్రపంచదేశాలకు, ఆదర్శదేశం! పరమ పవిత్ర ప్రదేశం!! త్రివర్ణ పతాక నిర్మాత పింగళి వెంకయ్య 1876 – 1963 వీరి జన్మస్థలి భట్ల పెనుమర్రు. హిందూ దేశానికి స్వతంత్రం తేవాలని వందేమాతరం ఉద్యమం ప్రారంభమైంది. వందేమాతరం సుజలాం సుఫలాం మలయజ సీతలాం, సస్య శ్యామలాం మాతరం, వందే మాతరం... అంటూ 1875లో బకించంద్ చటర్జీ అక్షర రూపాన్నిచ్చారు! రవీంద్రనాథ్‌ఠాగూర్, "జనగణమన అధినాయక జయహే! భారత భాగ్య విధాతా... జయహే జయహే! జయహే, జయజయ జయహే!! అంటూ జాతీయ గీతం రచించి ఆలపించారు.! మా తెలుగు తల్లికి మల్లెపూ దండ, మా కన్న తల్లికి మంగళారతులు – అంటూ శంకరంబాడి సుందరాచారి, రచించి పాడారు. 1982 లో ప్రకాశం జిల్లా ప్రగతికి ప్రపథమంగా అక్షర రూపాన్నిస్తూ... శ్రీవారు, "ప్రకాశజనయిత్రీ, పవిత్రధాత్రీ!, ఓ ఆంధ్ర పుత్రీ ! భారతదౌహిత్రీ!..(71)అంటూ పాట రచించి, పాడి పరవశించారు. **గోవంశ సంరక్షణ, హైందవధర్మం, గోవు, అఖిలబ్రహ్మాండ స్వరూపిణియని త్రిమూర్తులు, ముక్తకంఠంతో స్తుతించారు.**

శ్లో।। త్వం మాతా సర్వదేవానాం, త్వంచ యజ్ఞస్వకారణం,
త్వం తీర్థ సర్వతీర్థానాం, నమస్తేస్తు సదా నధే।..

ఓ గోమాతా! సర్వదేవతలకు నీవే తల్లివి. పంచగవ్యాల నొసంగు తల్లివై యజ్ఞానికి కారణం నీవే! తీర్థములన్నింటిలో నీవే మహాతీర్థం! నీకు సదా నమస్కారం. అంతటి గోమాతను రక్షిస్తేనే విశ్వశాంతి! విశ్వమానవాభ్యుదయం.

శ్రీరామసేతు రక్ష, గోసంరక్షయే, భారతదేశానికి శ్రీరామరక్ష !!!, అంటారు **శ్రీవారు.**

సిద్ధాంతత్రయి : శ్రీవారు, అద్వైత విశిష్టాద్వైత ద్వైత సిద్ధాంతత్రయిని గురించి ఆచార్యత్రయం ప్రతిపాదించిన విషయాలను సమన్వయపరచి, ఆయాసిద్ధాంతాలు ఆయాకాలాలననుసరించి శ్రుతిసమ్మతంగానే వెలసినట్లు, ఇందు ప్రతిపాదించారు. మానవాభ్యున్నతికి ఈ సిద్ధాంతాలు కూడ కావాలి. అయితే, బ్రతకటంలో ద్వైత భావన ఉండాలి– అది విశిష్టమైన అద్వైత భావనతో ముందుకుసాగాలి. ఓ స్థితికి వచ్చాక అద్వైతాన్ని ఆశ్రయించి, జ్ఞానియై ముక్తుడుకావాలంటారు శ్రీవారు. జీవుడు – దృక్ స్వరూపమగు బ్రహ్మయే! ఈ సత్యాన్ని తెలిపి, మిథ్యాభూతజగత్తే దృశ్యమని నిరూపించి, జీవన్ముక్తులను గావించి, శాశ్వత బ్రహ్మానందం అందజేయుటయే లక్ష్యంగా సిద్ధాంతత్రయిని రసజ్ఞులకంద జేసారు శ్రీవారు.

సర్వశ్రీ శంకర రామానుజ మధ్వాచార్యత్రయం తెలుగు వారేనంటారు శ్రీవారు. శంకరుల తాతముత్తాతలు పిఠాపురం సమీపానగల సర్పవరపు వాస్తవ్యులు. తర్వాత వీరు కేరళభూపాలుని ఆహ్వానం పై వెళ్ళి కాలటిలో స్థిరపడ్డారు. అక్కడే ఆర్యాంబా శివగురువులకు క్రీ.పూ 509 లో శంకరులవతరించారు. అద్వైతసిద్ధాంతాన్ని స్థాపించి 32 వసంతాలు జీవించి, క్రీ.పూ. 477లో కైలాసగిరిచేరారు. శివైక్యంచెందారు!!

రెండు వేల నాలుకలు గల ఆది శేషుడే భగవద్రామానుజాచార్యులుగ, క్రీ.శ. 1019లో కాంచీ సమీపాన గల పెరుంబుదూరున కాంతిమతి, కేశవాచార్యుల ముద్దు బిడ్డగ పుట్టి 120 సంవత్సరాలు శరీరధారియై విశిష్టాద్వైత సిద్ధాంతం స్థాపించి, అష్టాక్షరీమంత్రాన్ని ఉపదేశించి క్రీ.శ. 1139లో వైకుంఠం ప్రవేశించారు. నాడు వారు పుట్టిన జన్మస్థలి తెలుగునేలయే!

మధ్వాచార్యుల పూర్వీకులు, కోనసీమ వాస్తవ్యులే! నడిమింటి (మధ్యగేహ) వారు' నాటి మయూరవర్మ ఆహ్వానం పై అచటికేగి, నడిమింటిని మధ్యగేహగా సంస్కృతీకరించి, మధ్యగేహభట్టుగా స్థిరపడిన వంశంలో సాక్షాత్తు ప్రాణవాయువే క్రీ.శ. 1199లో ఉడిపిచెంత గల "వేలి" గ్రామంలో వేదవతి–మధ్యగేహ భట్టు దంపతులకు పూర్ణప్రజ్ఞులై పుట్టిరి. ఆరోజే మధ్వ నవమి ! వాసుదేవుడనే పేరు గల వీరే మధ్వాచార్యులు. వీరు వంద వసంతాలు జీవించి ద్వైత సిద్ధాంతాన్ని స్థాపించి. క్రీ.శ. 1299లో వాయువులో లీనమైనారు. వీరే పూర్వజన్మలలోహనుమద్భీములుగా అవతరించి దుష్ట శిక్షణ గావించారు!

ఆచార్యత్రయం ద్రావిడులే! అగ్ర్యారాధకులే! స్వతఃప్రమాణవాదులే! ఆర్షేయధనాన్ని రక్షించుటయే కాదు, తమ భాష్యాల ద్వారా, ప్రచారాల ద్వారా, హైందవ ధర్మాన్ని నిలబెట్టి, విశ్వశాంతికి కారకులైనారు. **హిందూధర్మమే, మానవాభ్యుదయానికి మేలు బంతి!,** వేదాలతో బాటే వ్యాప్తిచెందిన వైదికధర్మమే హిందూధర్మం! సుమారు రెండు వందల కోట్ల సంవత్సరాల చరిత గల హిందూ ధర్మాన్ని, కలిలో పుట్టిన మతాలన్నీ ఘట్టకుటీ ప్రభాత న్యాయంలా ఆశ్రయించి ముక్తి పొందాల్సిందే! అభివృద్ధిని, శాంతి సౌఖ్యాల్ని కోరేది.

ప్రపంచ శాంతి కోరి వెలువడిన శ్రుతిధర్మాలు గలది, చెడును దూషించి, వేదధర్మాల నాచరింప చేయించటంచే హిందూ ధర్మమని పలుకబడే సనాతన సంప్రదాయం జగత్ ఉత్పత్యాది కారణం పరమేశ్వరుడని వేదాంత వేద్యుడనేవి మతత్రయసమ్మతాలు. జీవేశ్వరులకు ఐక్యం అంగీకరించుటచే శంకరమతమే అద్వైతం! సూక్ష్మచిత్ అచిత్ విశిష్ట – సూక్ష్మచిత్ అచిద్విశిష్మలకు ఐక్యాన్ని అంగీకరించటంచే రామానుజ మతం విశిష్టాద్వైతం! జీవేశ్వరులకు భేదం, స్థూలసూక్ష్మ చిదచిద్విశిష్ట భేదాలు నిరూపించటంచే ఆనందతీర్థమతం ద్వైతం. వీరి సిద్ధాంతత్రయిని శ్రీవారు చక్కగా ఈ గ్రంథంలో వివరించారు.

"భారత"దేశమనే పేరు ఎలా వచ్చింది?

Bharatha Desam and its Significance - Dr. Akondi Viswandham's Research Book.

ISBN -978-93-5361-878-0, ఈ పృధ్వి పుట్టాక, ప్రాణి పుట్టుకకు యోగ్యమైన సప్త సప్తసింధు గోదావరీ ప్రాంతంలో తొలి మానవుడు పుట్టాక, వాని సంతతి పెరిగింది! అరకలతో దున్నుకొని అంధస్సును పండించి, హవిస్సులతో దేవతలను తృప్తులను గావించుటకై వేదాలు వినబడ్డాయి. ఆ వేదాలకు "భారతి" శ్రుతి, అనే పేర్లు దశాధికంగా ఉన్నాయి. "భారతీః"–తై.బ్రా.2–6–17–6. "భారతీమహీః"– తై.బ్రా.2–6–7–1, "భారతి" గా పిలువబడే వేదం వినబడి, వ్యాప్తి చెందిన ప్రదేశమే భారతదేశంగాను, అందువసించుచు, "అగ్నిర్భారతః"– అగ్న్యారాధకులైన వారే భారతీ ప్రజగా ప్రసిద్ధిచెందారు. అదే భరత ఖండంగా శ్రుతులలో చెప్పబడింది! కనుక వేదాలు వినబడిన కాలం నుండే, శ్రుతి చేతనే ప్రతిపాదింపబడిన ప్రదేశమే "భారత" దేశం! అందువసించువారంతా భారతీయులే! ఇండియన్స్. ఉత్తిష్ఠత! జాగృధ! ప్రాప్యవరాన్ని బోధత"–కఠశ్రుతి లేవండి, మేల్కొనండి, సరియైన బోధపొంది గమ్యస్థానంచేరండి. ఏ మతస్థులైనా, ఆ తల్లి గౌరవాన్ని కాపాడే పిల్లలే ధన్యులు!

పురాణాలను పరిశీలిస్తే, ఋషభపుత్రుడైన భరతుని పాలన వల్ల, "భరతు"డగు మనువువలన, దుష్యంత కుమారుడైన భరతుడు పరిపాలించినందు వలన, ఈ దేశానికి భారతవర్షమని, అందువసించే ప్రజలకు భారతీ ప్రజయని పేరువచ్చినట్లు తెలుస్తోంది. వారి వలననే వస్తే, వారి పూర్వీకులు కూడ "భారత" దేశంగానే వ్యవహరించారు. సృష్ట్యాది నుండే "వేదాలు" – భారతులుగా ఇచటి ప్రజను సంబోధించాయి! అయితే, వారి వారి పాలనా సామర్థ్యాన్ని బట్టి, భారత దేశ మనే పేరు మరింతగా వెలుగులోకి వచ్చియుండవచ్చు! శ్రుతులు వినబడి నప్పటి నుండి, వేదవిహితములైన అగ్నికార్యాలు చేస్తూ భరతులుగా కీర్తింపబడి, భరతులై, భారతదేశాన్ని ప్రభావితం చేసినట్లు శ్రీవారు, చారిత్రక సత్యాన్ని తెలిపారు. శ్రీవారి కృషి ఎంత వరకూ సఫలీకృతమైందో నిగ్గుతేల్చాల్సింది సద్వైమర్శిక బ్రహ్మలే!!

వేదభారతియే, భారతవర్షంగా కీర్తించిన పుణ్యభూమి మనది! ఎన్నోలోకాలున్నా, భూలోకమే గొప్పదని శ్రుతి. పుణ్యంచే స్వర్గం ప్రాప్తించినా, పుణ్యం

క్షీణించాక స్వర్గ వాసులు కూడ ఈ కర్మభూమి యందే జన్మించి సత్కర్మలాచరించి, భక్తి కల్గి, జ్ఞానాన్ని పొంది, ముక్తులు కావాలనేది శ్రుతి రహస్యం... అంటారు శ్రీవారు!

ఈ పుణ్యధాత్రికి'. భారత "వర్షమని, ఇందువసించువారు భారతీయులని వ్యాసపురాణాలు చెప్తున్నాయి." వర్షంతత్ భారతం నామ, యత్రేమాః భారతాః ప్రజాః! భరణాత్తు ప్రజానాంవై నను భారతముచ్యతే" – అని వివరిస్తూనే, నిరుక్తవచనాన్ని బట్టి – "భారతం స్మృతం" అన్నారు. స్మృతులు భారతదేశ" వైభవం తెలిపాయి!

ఉత్తరం యత్ సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణం!
వర్షం తత్ భారతం నామ నవసాహస్ర విస్తృతం" – అగ్నిపురాణము.

యజ్ఞార్హమైన కర్మభూమియే భారతఖండమని శ్రుతిస్మృతి పురాణాలు తెలిపాయి.

చరిత్రకారులు, భరతులంటే పురోహితవర్గమన్నారు. ఈ అర్ధం ఆశబ్దాలకు లేదు! ఋత్విజులనే భారతులంటారు. యజ్ఞాలు నిర్వహించేవారిని, యజ్ఞాలు చేసే యజమానులకు ఋత్విజులు/భరతులు/భారతులు అని సాయణభాష్యం "అమందిష్టాం, భారతారేవదగ్నిం" **– ఋగ్వేదం 3-23-2**

కృత్స్నవేదరాశియౌ భారతి వినబడిన కర్మభూమి కావుననే "భారత" దేశమని, శ్రుతి. భారతియందు తెలుపబడిన ధర్మాలను, యాగాదులను సత్కర్మలను ఆచరిస్తూ భారత భూమి యందు వసించు ప్రజకు భారతీయులని ప్రసిద్ధికల్గెనని శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాల వలన స్పష్టమౌతోంది.

ఈ భారత గడ్డ పై పుట్టిన బిడ్డలు కొందరు, వేదధర్మాలనాచరింపక, దుష్కార్యాలు చేస్తుంటే వలదనివారించి, వేదవిహిత కర్మలనాచరింప చేయించటం చేతనే వారు హిందువులమని, తాము తెలిపేది హిందూ ధర్మమని ప్రచారం చేసారు. సర్వభూతాల్ని ధరించటం చేత "ధర్మః– అని పరమేశ్వరుని పిలుస్తారంటారు శంకరులు! హిందూ ధర్మాలనాచరించే పుణ్యభూమికి హిందూదేశమని వ్యవహరించారు. ఇట దైవాంశతో పుట్టిన మహనీయులు, భారతనామంతో ప్రసిద్ధిచెందారు. భారతులుగా కీర్తింప బడ్డారు. శ్రీకృష్ణుడే, పార్థుని, "భారత" అని సంబోధించారు. ఋషభపుత్రుడు, దుష్యంతపుత్రుడు, వైవస్వతమనువు – భరతనామంతో పాలించారు. సుపరిపాలనచేసి భారతదేశానికి మరింతగా కీర్తి ప్రతిష్ఠలు తెచ్చారు. వేదధర్మాలనాచరించే స్వాములను, విద్యా నృసింహ భారతీ స్వామిగా పిలుస్తున్నారు!

"ఉత్తిష్ఠత! మా స్వప్త అగ్ని మిచ్ఛధ్వం భారతాః అని తైత్తిరీయారణ్యక(శ్రుతిలో 1-27-27. భారతులారా! లెండు, నిదురింపకుడు, అగ్నిస్వరూప పరమాత్మనారాధింపుడు... అని వేద భారతి, భారతీయులను హెచ్చరించినది. భారతుల కథ కలది కనుకనే మహా భారతమైంది.! అదే 'జయం'! శ్రుతి స్వరూపిణిగా భావించి, వాగ్దేవిని "భారతి" అంటున్నారు!. ఆర్షేయ ద్రవిణమును పొందిన వారగుటచే ద్రావిణులు భరతులని, యజ్ఞాలు చేసేవారు కనుక యజ్ఞాగ్నికి భరతుడని, దానిని సేవించు వారే భారతులని వేదనాదం. "తస్మాత్ అగ్నిర్భారతః" – ఋక్ 4-25-4." అగ్నిం ద్రావిణోదసమాహేతి, ఋత్విజో ఽ త్ర

ద్రవిణోదస ఉచ్యన్తే – నిరుక్తం. ద్రవిణారాధకులే ద్రావిణు(డు)లు. వీరు భారతులే! దక్షిణ భారతాన పంచ ద్రావిడులుగా స్థిరపడినట్లు స్కాందపురాణం!! వేదభారతిసేవలో భారతులుగా కీర్తింపబడి, వసించు దేశాన్ని భారతదేశంగా శ్రుతి పలికింది. అపౌరుషేయ అనంత సనాతన శ్రుతియే మనకు పరమ ప్రమాణం!! విశ్వరూపుని హృదయమే భారతదేశం.

వేద విద్యా భావ పరిపూరుఁడై, సమస్త భారాలను వదలేసి, దుఃఖభారం ఎరుగనివాడు "భారతి" యని శబ్దకల్ప ద్రుమం వివరించినట్లు భరతగడ్డ పై పుట్టిన ప్రతి భారతీయుడు, సార్థకనామధేయులు కావాలన్నదే శ్రీవారి ఆకాంక్ష ! భావరాగతాళ యుక్తంగా ధర్మంతో కూడిన అర్థ కామాలను అనుభవిస్తూ, భరతగడ్డ పై పుట్టిన బిడ్డలంతా భారతులై స్వధర్మపాలన చేస్తూ, ఆర్షధర్మోద్ధారకులై మానవాభ్యుదయానికై సహకరిస్తే భరతులు ధన్యులే! స్వచ్ఛ భారతీయులు, ప్రపంచమంతా (జగత్తంతా) ఒకే కుటుంబమంటారు, శ్రీవారు. భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమైన, విశ్వజ్యోతియై విశ్వశాంతిని ప్రసాదిస్తుందని శ్రీవారు వేద భారతిని ప్రశంసించి, తామాచరించియే హిందుధర్మాన్ని ఆచరించి, తరింపుడని బోధించి, దేశభక్తితో భారతమాతను నుతించారు, జీవన్ముక్తులై తరించాలని జగన్మాతను ప్రార్థించారు. ఆంధ్రమాతను స్తుతించారు. సప్తసింధు గోదావరీమతల్లిని కీర్తించారు.జై హింద్!

శ్లో।। రత్నాకరా ధౌతపదాం, హిమాలయ కిరీటినీమ్।
బ్రహ్మరాజర్షి రత్నాఢ్యాం, వందేభారత మాతరమ్।।

శ్లో।। ఆకొండి విశ్వనాథేన 'సప్తసింధు' కథా కృతమ్ ।
యే పఠన్తి చ శృణ్వంతి తేషాం ముక్తిపదం ధ్రువమ్ ।।

మంగళము గణ్పతికి, మంగళము నాంధ్రులకు, మంగళము సూక్తికి రసశ్రీ
మంగళము వాణికిని మంగళముమాపతికి, మంగళము సాయికి గురుశ్రీ
మంగళము కన్యకకు మంగళము గౌతమికి మంగళము భారత రమాశ్రీ
మంగళము గోవులకు మంగళము ద్రష్టలకు, మాన్యులకు మంగళ మహాశ్రీ !

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం, న్యాయేన మార్గేన మహింమహీశాః
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం, లోకాః సమస్తాః సుఖినోభవన్తు। స్వస్తిశ్రీః

ఓం శాంతిః శాంతిః శాంతిః

9 789354 734090
BAR Code of Sapta Sindhu

QR Code of Sapta Sindhu

QR Code of Bharata Deesam and its Sifnificance

9 789353 618780
Bar Code of Bharata Deesam and its Sifnificance

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఆకొండి వారి వంశవృక్షం

★ బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఆకొండి వేంకటసోమయాజులు-సోమిదేవమ్మ, 17వశతాబ్ది.
ఆత్రేయార్చనానస శ్యావాశ్వ త్రయార్షేయ ప్రవరాన్విత ఆత్రేయస గోత్రోద్భవులు
ఆశ్వలాయన సూత్రులు, ఋగ్వేదులు, కాట్రేనికోనసీమవాసులు.

సూర్యనారాయణమూర్తి

★ సూరప్పయాజులు - సూరమ్మ
★ వేంకప్పయాజులు - సోమిదేవి / సోమమ్మ
★ శంకరప్పయాజులు - పేరమ్మ

శ్రీమతి ఆకొండి సావిత్రి

శ్రుత్యవధాని, సుప్రసిద్ధ గీర్వాణాంధ్ర పండితులు, వేంకటేశ్వర శతకాది గ్రంథ కర్తలు,
★ వేంకటావధానులు / వేంకటశాస్త్రి - భాస్కరమ్మ / బాచమ్మ
★ 1.శంకరశాస్త్రి-మహాలక్ష్మి 2.నరసింహశాస్త్రి-సూరమ్మ 3.ప్రకాశశాస్త్రి-కామేశ్వరి
1.లో..1. వ్యాసమూర్తి-వేంకమ్మ 2. వేంకటశాస్త్రి-సీతమ్మ 3. సూరమ్మ-కాశన్న
4. బాచమ్మ- తాతపూడి సీతయ్య 5. సుబ్బన్న-రామలక్ష్మి 6. సింహాద్రి-అచ్యుతాంబ
7. ★ **సూర్యనారాయణ మూర్తి** జననం : 26.1.1919 - 28.7.2015 నిజ ఆషాడ శు.ద్వాదశి
సూర్యనారాయణమూర్తి సతి - శ్రీమతి సావిత్రి జననం 1920-28.6.2009 ఆషాఢశుద్ధ సప్తమి
బ్రహ్మశ్రీ వేదమూర్తులైన దుద్దు బ్రహ్మయ్యశాస్త్రి-పర్వత వర్ధనమ్మలసప్తమ పుత్రిక, సమనస గ్రామము
7.లో1.వేంకటసూర్యనారాయణమూర్తిశ్రీమతిసూర్యకాంతం,(ఆణివిళ్ళజోగయ్యశాస్త్రిపుత్రి)రవి,డా॥లక్ష్మి
2. శ్రీమతి పర్వతవర్ధనమ్మ తాతపూడి సుబ్బారావు, వశిష్ఠ మైత్రావరుణ కౌండిన్య, వశిష్ఠస
3. శ్రీమతి వ్యాసమ్మ పెద్దింటి మహదేవుడు, భార్గవ జామదగ్ని ఆపవన ఔరస చ్యవన, శ్రీవత్సస
4. ★ డా. విశ్వనాథం, డా. శ్రీమతి అమరజ్యోతి(శ్రీమతిరామలక్ష్మి/అమ్మలు,జడ్జి మంథా
శ్రీధరరావుల పుత్రి, సభాపతి పౌత్రి, వేంకన్న పంతుల ప్రపౌత్రి, కర్రి సూర్యనారాయణ
మూర్తిదౌహిత్రి, శ్రీమతిమనోరంజని, శ్రీమంథా శ్రీనివాసరావు,శ్రీమతిఅనూరాధల అక్క)
★ ప్రథమపుత్రుడు శివకుమార్ శ్రీమతికనకలక్ష్మి, కాకరపర్తి సత్యనారాయణమూర్తి పుత్రి.
★ ద్వితీయ పుత్రుడు డా.ఆచార్య శ్రీకాంత్ శ్రీమతి కీర్తిప్రియ, పొన్నపల్లి రవిశంకర్‌పుత్రి.
★ అవ్యయ్, అనఘాన్వికశ్రీకాంత్ కీర్తిప్రియల సంతానం, శ్రీమతి అమరజ్యోతిర్విశ్వనాథుల పౌత్రులు.
5. శ్రీమతి సూర్యకాంతం పురాణపండ చలపతిరావు,ఆంగీరస
బార్హస్పత్యభారద్వాజ,భారద్వాజస
6. శంకరశాస్త్రి శ్రీమతి సావిత్రి, (తాతపూడి సుబ్బారావు పుత్రి) పుత్రి అరుణ భార్గవి
7. శ్రీకృష్ణమూర్తి, వర్ణి... ఆత్రేయస గోత్రోద్భవుడు,
8. శ్రీమతి వరలక్ష్మి సన్నిధి సత్తిబాబు, శ్రీవత్సస గోత్రం. పుత్రి:ప్రసన్న, పుత్రః రాజగోపాల్
9. డా.శ్రీరామచంద్రమూర్తి శ్రీమతి గీతాకుమారి (ప్రయాగ ప్రకాశరావుపుత్రి),పుత్రఃసూరజ్.

శ్లో॥ మైత్రేయీ, జానకీ, భైమీ, సావిత్రీ, భారతీ, సతీ ।
అమరజ్యోతిరాకొండి నందనీయా నిరంతరమ్ ॥
శ్లో॥ ఆకొండి విశ్వనాథాయ, బ్రహ్మణ్యాయ మహాత్మనే ।
నారాయణ తనూజాయ, జ్యోతిర్నాధాయ మంగళమ్ ॥

శాంతస్య సతతమ్ సుఖం - డా॥ ఆకొండి
శతమానం భవతి శతాయుః పురుష శ్శతేంద్రియ ఆయుష్యే వేంద్రియే ప్రతితిష్ఠతి.